సమీక్ష
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
23-2-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 23, పేజీలు : 10+6 వెల : 6.50

**ఉక్రెయిన్, రష్యా యుద్ధం ముగింపులో భారత్ సాయం కోరిన ఫ్రాన్స్** 5లో

**కేంద్రంలో వచ్చేది సంకీర్ణమే: ఖర్గే**

## ఢిల్లీ మేయర్ పీఠం 'ఆప్'దే

### 34 ఓట్ల మెజార్టీతో షెల్లీ ఓబెరాయ్ ఎన్నిక



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశ రాజధాని ఢిల్లీలో హోరా హోరీగా జరిగిన మేయర్ ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది. ఆ పార్టీకి చెందిన షెల్లీ ఒబెరాయ్ బిజెపి అభ్యర్థి రేఖాగుప్తాపై 34 ఓట్ల తేడాతో గెలుపొందారు. షెల్లీ ఒబెరాయ్‌కు 150 ఓట్లు రాగా రేఖాగుప్తాకు 116 ఓట్లు వచ్చాయి. దీంతో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆప్ శ్రేణులు సంబరాల్లో మునిగితేలాయి. కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహించిన ఈ ఎన్నికల్లో కొత్త మేయర్‌గా ఎన్నికైన షెల్లీ ఒబెరాయ్‌కు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా అభినందనలు తెలిపారు. ప్రజలు గెలిచారు. ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఆప్‌ను గెలిపించిన కార్యకర్తలు, ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆప్ తొలి మేయర్ షెల్లీ ఒబెరాయ్‌కు హృదయ పూర్వ అభినందనలు అని ట్వీట్ చేశారు. గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ ఘన విజయం సాధించిందిన విషయం తెలిసిందే. మొత్తం 250 వార్డుల్లో మెజార్టిమార్క్‌దాటి ఏకంగా134 స్థానాలు కైవసం చేసుకుంది. మెజారిటీ ప్రకారం మేయర్ పదవి ఆప్‌కే దక్కే అవకాశాఉలు ఉంటాయి. కానీ, లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నియమించిన 10 మంది నామినేటెడ్ కౌన్సిలర్లతో ప్రిసైడింగ్ అధికారి ప్రమాణ స్వీకారం చేయించడం వివాదానికి దారి తీసింది. అయితే దీన్ని ఆప్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ క్రమంలోనే ఆప్, బిజెపిమధ్య వాగ్వాదం జరిగి ఈ ఎన్నిక ప్రక్రియ మూడుసార్లు వాయిదా పడింది. దీంతో మేయర్ ఎన్నికను బిజెపి అడ్డుకుంటోందని ఆరోపిస్తూ ఆప్ మేయర్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. మేయర్ ఎన్నికలో నామినేటెడ్ సభ్యులు ఓటు వేయరాదని తేల్చి చెప్పింది. అంతేగాక ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశానికి 24 గంటల్లో నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. దీంతో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం బుధవారం నిర్వహించేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా అనుమతించడంతో తొలి సమావేశంలోనే మేయర్ ఎన్నిక నిర్వహించగా ఆప్ విజయం సాధించడంతో 15 ఏళ్లతర్వాత తొలిసారిబిజెపినుంచి మేయర్ పీఠం చేజారినట్లయింది.

# లాయర్ల సంక్షేమానికి 100 కోట్లతో నిధి

## బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో జమ

## మూడున్నరేళ్లలో 4248 మందికి లబ్ది

## లా నేస్తం కార్యక్రమంలో సిఎం జగన్



**విజయవాడ, ఫిబ్రవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవాద వృత్తి అత్యంత భాద్యతగా,అంకిత భావంతో నిర్వర్తించవలసిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. న్యాయవాదుల సంక్షేమం కోసం మరో గొప్ప అడుగు ముందుకు వేసి, రూ.100కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసామన్నారు. న్యాయవాద వృత్తి ఎంచుకుని, మన రాజ్యాంగాన్ని, చట్టాన్ని అధ్యయనంచేసి లాయర్స్‌గా స్థిరపడటానికి ముందుకు వచ్చిన యువతీ,యువకులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. న్యాయవాద వృత్తిని ఎంచుకున్న పేదవర్గాలకు చెందిన యువతకు "లా నేస్తం" పథకం ద్వారా ప్రభుత్వం వారికి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు.చట్టాన్ని చదువుకుని న్యాయవాదులుగా స్థిరపడడానికి సిద్ధమైన యువతకు మూడు సంవత్సరాలు ఈ పథకం ఆసరాగా ఉంటుందన్నారు.

తనపాదయాత్రలో చాలాసందర్భాల్లో యువన్యాయవాదులు తమ ఇబ్బందులు తన దృష్టికి తీసుకుని వచ్చారని వివరించారు.రాష్ట్ర వ్యాప్తంగా 2,011 మందిఅర్హులైన జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లో 'లా నేస్తం' నాలుగువవిడత కార్యక్రమంలో భాగంగా రూ.1,00,55,000లను క్యాంపు కార్యాలయంలో కంప్యూటర్‌బటన్ నొక్కి జమ చేసారు.ఇందుకు సంబంధించిన భారీ మొత్తానికి సంబంధించి నకలు చెక్కును సిఎం జగన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఎం జగన్ వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల మంత్రులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు, లబ్ధిదారులతో మాట్లాడుతూ దేవుడి దయతో మంచి కార్యక్రమాన్ని గత మూడు సంవత్సరాలుగా చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం ద్వారా న్యాయవాదులకు తోడుగా ప్రభుత్వం ఉందన్న సంకేతాన్ని గట్టిగా చెప్పడం కోసం తానీ రోజున లానేస్తంలో పాలు పంచుకుంటున్నా అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటి వరకు 4,248 మంది లాయర్లుకు లబ్ది కల్పించామన్నారు.వారిని ప్రతి నెలా ఆదుకున్నామన్నారు. రూ.35.40 కోట్లు సహాయంగా అందించామన్నారు. ఇప్పటికి 2011 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులు ఈ పథకంలో కొనసాగుతున్నారన్నారు. వీరికి ఇవాళ దాదాపు రూ.1కోటికి పైగా జమ చేస్తున్నామన్నారు.వీళ్ల మీద మరింత దృష్టి పెట్టడంతో పాటుగా ప్రభుత్వం తోడుగా ఉందన్న భావన వారిలో రావాలన్న ఉద్దేశంతో ఈ పథకంలో కొన్ని మార్పులు తీసుకుని వచ్చామన్నారు. ఆరునెలలకు ఒక సారి, సంవత్సరానికి రెండు సార్లుగా ఇచ్చేటట్లుగా లా నేస్తం సహాయం అందిస్తున్నామన్నారు.ఒకే సారి పెద్ద మొత్తం ఇస్తే వాళ్ళ అవసరాలకు కుడా ఉపయోగపడుతుందన్నారు. ఆ ఉద్దేశంతోనే ఈ ఆలోచనల్లో మార్పు తీసుకుని వచ్చామన్నారు.

లా నేస్తం ద్వారా వాళ్లకాళ్ల మీద వాళ్లు నిలబడే ఒక గొప్ప వ్యవస్థ అన్నారు. వీళ్లు బాగా ఉండి, మంచి న్యాయవాదులుగా స్దిర పడితే లాయర్ వృతిలో వీళ్లకు మంచి జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేసిన ఈ మంచి ద్వారా వాళ్ల మనస్సుల్లో ఒక స్థానం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం తోడుగా నిలబడ్డంవల్ల డబ్బులేని పేదవాడికి సహాయం చేయగలుగుతారనే విశ్వాసం ఉందన్నారు. ప్రభుత్వం కుడా మనకి ఈ మాదిరిగానే తోడుగా నిలబడిందికదా, మనంకుడా అలా పేద వాడికి సాయం చేయాలన్న తలంపు మన ≫2



నూతన గవర్నర్ అబ్దుల్ నసీర్‌కు స్వాగతం చెబుతున్న సిఎం జగన్

## కొత్త గవర్నర్ నసీర్‌కు సాదరస్వాగతం

### రాజ్‌భవన్‌కు చేరుకున్న గవర్నర్ దంపతులు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి గవర్నర్‌గా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నసీర్‌కు విజయవాడ విమానాశ్రయంలో బుధవారం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఘన స్వాగతం పలికారు. సంప్రదాయక రీతిలో గవర్నర్‌గా నూతనంగా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నశీర్‌కు ప్రభుత్వ సంప్రదాయక పద్ధతుల్లో స్వాగతం లభించింది. పోలీసులు గౌరవవందనం చేసారు. గవర్నర్‌గా నూతనంగా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నశీర్ రాకపట్ల సిఎం జగన్ అమితానందాన్ని వ్యక్తం చేసారు. విమానం దిగినవెంటనే గవర్నర్‌గా నూతనంగా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నశీర్‌కు శాలువాకప్పి సిఎం జగన్ రాష్ట్ర ≫2

# కొండెక్కుతున్న దివ్యదర్శనం?

## లాక్‌డౌన్ తరువాత టోకెన్ల ఊసేలేదు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రియ భక్తులు సమర్పించే మొక్కుబడుల్లో నిలువుదోపిడీ తరువాత కాలినడకన వచ్చే భక్తులపై మెండైన ఆశీస్సులుంటాయనేది పూర్వకాలంనుంచి భక్తుల విశ్వాసం. అదే విశ్వాసంతో దేశవిదేశాలనుండి భక్తులు ప్రతిరోజూ తమ కోర్కెలు ఫలించాయనో, తమకు కలిగిన కష్టాలనుంచి గట్టెక్కించాడనో,ఈతి బాధల నుంచి విముక్తికలిగిందనే మొక్కుబడుల్లో ఆపదమొక్కులవాడుకి కాలినడకన వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్న వేలాదిమంది భక్తులు నేటికీ యధావిధిగా వస్తున్నారు. వీరికోసం ప్రత్యేకంగా కొండకు చేరుకున్న రెండు మూడు గంటల్లోపే కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం జరిగేలా దశాబ్ధకాలం క్రిందట 'దివ్య దర్శనం' పేరుతో మెట్ల మార్గంలో కాలినడకన వచ్చే భక్తులకు ప్రత్యేక టోకెన్లు జారీచేశారు. అప్పటి పాలకమండలి ఛైర్మన్ కనుమూరి బాపిరాజు, టిటిడి అధికారులు దివ్య దర్శనం టోకెన్లను ప్రారంభించారు. తిరుపతి అలిపిరినుంచి కాలినడకన గాలిగోపురం మెట్ల మార్గంలో వచ్చే భక్తులతో బాటు చంద్రగిరి శ్రీనివాసమంగాపురం సమీపంలోని శ్రీవారిమెట్లు మార్గంలో నడకదారి భక్తులకు ఈ టోకెన్లు జారీచేసేవారు. దాదాపు 9కిలోమీటర్లు దూరం ఉన్న అలిపిరి కాలినడక మార్గంలో గాలిగోపురంవద్ద, 2కిలోమీటర్లు దూరం ఉన్న శ్రీవారిమెట్ల మార్గంలో 1300 మెట్లవద్ద ఈ దివ్యదర్శనం ఉచిత టోకెన్లు జారీచేసేవారు.ఈ టోకెన్లు అందుకున్న భక్తులకు ఒక ఉచిత లడ్డూతో బాటు సబ్సిడీ క్రింద 20 రూపాయలకు 2 లడ్డూలు, 70 రూపాయలు 4లడ్డూలు అందుకునే వెసలుబాటు ఉండేది. దీనివల్ల మొక్కు బడుల్లో భాగంగా నడచివచ్చే భక్తులేగాక అధికశాతంమంది భక్తులు ఉచిత లడ్డూతోబాటు సబ్సిడీ లడ్డూలకోసమే కొండపైకి వస్తున్నట్లు అప్పట్లో టిటిడి వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేశాయి.

అయితే భక్తులు మాత్రం టిటిడి వాదనలు, ఆరోపణలను తోసిపుచ్చేవారు. సరాసరి 20వేల మందికి తగ్గకుండా రోజు వారీగా భక్తులు రెండు మార్గాల్లో కాలినడకన మెట్లమార్గంలో తిరుమలకు చేరుకునేవారు. ఈ విధానంలో వేకువ జామున 4గంటల నుంచి అర్ధరాత్రి వరకు భక్తులు 20వేలమందికిపైగానే చేరుకునేవారని టిటిడి వర్గాల గణాంకాలు. వారాంతంలో నడక మార్గాల్లో భక్తుల రద్దీ పెరిగినా టోకెన్లు లేకున్నా కొండకు చేరుకుని దాదాపు పదిగంటల వరకు వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో వేచిఉండి ఇష్టదైవమ్ దర్శనం చేసుకుని వెళ్లేవారు.

**లాక్‌డౌన్‌తో 'దివ్యదర్శనానికి"మంగళం!**

2019వ సంవత్సరం ఆఖరులో కోవిడ్19 లాక్‌డౌన్‌తో దాదాపు నాలుగు నెలలపైగా అన్ని రకాల దర్శనాలను టిటిడి రద్దుచేసి, భక్తులను తిరుమలకు నిలుపుదలచేశారు. ఆ తరువాత మెట్లమార్గంలో పూర్తిగా 2021 వరకు భక్తులను అనుమతించలేదు. మూడేళ్ల క్రిందటే మెల్లగా పరిస్థితులు అనుకూలించినా దివ్యదర్శనం టోకెన్లు జారీ నిలుపు ≫2

## పట్టాభి సహా అందరినీ రాజమండ్రి జైలుకు తరలింపు

**గన్నవరం(కృష్ణా), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** గన్నవరం టిడిపి కార్యాలయంపై వంశీ అనుచరులు దాడులు చేసిన ఘటనలో పోలీసులు అరెస్ట్ చేసిన టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాబికి గన్నవరం కోర్టు 14రోజుల రిమాండ్ విధించింది. గన్నవరం సిఐ కనకరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టాభితోపాటు మరో 10మందిపై హత్యాయత్నం, పోలీసుల విధులను అడ్డుకోవటం, కులం పేరుతో దూషించటం తదితర సెక్షన్‌ల ప్రకారం గన్నవరం పోలీసులు కేసులు నమోదు చేసారు. ఈ11మందిని మంగళవారం సాయంత్రం గన్నవరం జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో ప్రవేశపెట్టగా పట్టాభి తనను పోలీసులు కొట్టారని న్యాయమూర్తికి ఫిర్యాదు చేసారు. దీంతో నిందితులందరికి 14రోజుల రిమాండ్ విధించిన న్యాయమూర్తి పట్టాభికి వైద్య పరీక్షలు నిర్వహించి రిపోర్టుతోపాటు కోర్టులో ప్రవేశపెట్టాలని ఆదేశించారు. దీంతో బుధవారం ఉదయం విజయవాడ ప్రభుత్వ వైద్యశాలలో పట్టాభికి వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం వైద్యపరీక్షల నివేదికలతోపాటు ఆయనను కోర్టులో ప్రవేశపెట్టారు. పట్టాభి వంటిపై గాయాలు లేవని, కేవలం మణికట్టు వద్ద వాపు మాత్రమే ఉందని వైద్యులు నివేదిక ఇవ్వటంతో న్యాయమూర్తి ఆయనను రిమాండ్‌కు తరలించాలని ఆదేశించారు. దీంతో గన్నవరం సబ్‌జైల్‌కు తరలించారు. గన్నవరం సబ్‌జైల్‌లో ఉంటే శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని భావించిన పోలీసులు ఇదే విషయాన్ని న్యాయమూర్తికివివరించి రాజమండ్రి కేంద్ర కారాగారానికి తరలించేందుకు అనుమతించాలని కోరారు. పోలీసులు విజ్ఞప్తిపై నిందితులకు రాజమండ్రి సెంట్రల్‌జైల్‌కు తరలించాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఈమేరకు బుధవారం సాయంత్రం మొత్తం 11మంది నిందితులను ప్రత్యేక వాహనంలో రాజమండ్రి తరలించారు.

**టిడిపి కార్యాలయంపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : మాజీ యంపి కొనకళ్ల డిమాండ్**

టిడిపి కార్యాలయంపై దాడులకు పాల్పడిన వంశీ అనుచరులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు టిడిపి నాయకులు బుధవారం సాయంత్రం గన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేసారు. టిడిపి కార్యాలయంపై విధ్వంసానికి పాల్పడిన వంశీ అనుచరుల పేర్లతో సహా మొత్తం 5 ఫర్యాదులు చేసారు. వీటిని బుధవారం రాత్రి బందరు మాజీ యంపి ≫2



బుధవారం పాపానాయుడు పేట సభలో మీసం తిప్పుతున్న లోకేష్

## మీసం తిప్పిన లోకేష్

### పాదయాత్రపై రాళ్లురువ్వడంతో ఆగ్రహం

**శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మూడు రోజులుగా సాఫీగా సాగిన నారాలోకేష్ పాదయాత్రలో బుధవారం సాయంత్రం మర్రిమంద పంచాయతీ సమీపంలో ఉద్రిక్తతకు దారి తీసింది. ఆయన పాదయాత్రను అడ్డుకోవటానికి ప్రయత్నం జరిగింది. దాంతో ఆగ్రహావేశుడైన నారాలోకేష్, మీసం రువ్వుతూ, తోడకొడుతూ 'నేనూ రాయలసీమ బిడ్డనే, రండి ఎంత మంది వస్తారో రండి తేల్చుకుందాం. అన్నింటికి సిద్ధపడే పాదయాత్ర చేస్తున్నాను. పిరికి పందలుగా వ్యవహారించటం కాదు. రోషం పౌరుషం ఉంటే బాహాబాహికి నేను సిద్ధం మీకు రోషంపౌరుషం ఉంటే రండి తెల్చుకుందామని ఛాలెంజ్ విసిరారు. అయితే ఆకతాయిల ఆగడాలను పసికట్టిన 'యువదళం'కార్యకర్తలు సమర్థవంతంగా ఆకతాయిల ఆగడాలను ఎదుర్కొన్నారు.లోకేష్ స్టూల్ ఎక్కితే కేసు, తమపై దాడికి వైఎస్సార్సీ కిరాయి గుండాలు దాడి చేయటానికి సిద్ధపడితే పోలీసులు మద్దతు ఇస్తున్నారు. డివైయస్‌పి పై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సౌండ్ బాక్స్ నటసారభౌమ నటరత్న అందించారు. అగదు. మైకు ఇవ్వటానికి సిఎం భయపడుతున్నాడు. ఎంత పిరికి వాడో చూడండి. రాయలసీమ బిడ్డఅయితే ఎంత మాట్లాడుతావో మాట్లాడు సమాధానం చెబుతాను అనాలి.ఈ నియోజకవర్గ బడాచోర్ కథ తెల్చుతాను. చట్టాలు కొంత మంది చుట్టాలుగా మారుతున్నాయి. లోకేష్ స్టూల్ ఎక్కితే కేసు, కానీ ఈ నియోజక ≫2

## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మరో భారతీయుడు

# వివేక్ రామస్వామి



**వాషింగ్టన్, ఫిబ్రవరి22:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భారతీయ సంతతికి చెందిన మరో వ్యక్తి పోటీకి సై అంటున్నారు. భారత సంతతికి చెందిన రిపబ్లిక్ నేత, ప్రముఖ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రామస్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో తన పోటీ గురించి అధికారికంగా వెల్లడించారు. ఇప్పటికే భారత సంతతి మహిళ, రిపబ్లికన్ పార్టీ నిక్కీ హేలీ ఎన్నికల్లో పోటీపై తన మనసులో మాటను బయటపెట్టారు. ఆమె తర్వాత ఈ ప్రకటన చేసిన రెండో భారత సంతతి నేత వివేక్. అమెరికా ఆదర్శాలను పునరుద్ధరించేందుకు అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ ప్రకటన చేయడం పట్ల గర్వంగా ఉంది. ఇది కేవలం రాజకీయ ప్రచారం మాత్రమే కాదు. తర్వాతి తరం అమెరికన్లకు కొత్త కలలను సృష్టించేందుకు చేస్తున్న సాంస్కృతిక ఉద్యమం. నేను అమెరికాకు మొదటి స్థానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. అయితే అంతకంటే ముందు అమెరికా అంటే ఏమిటో తిరిగి తెలుసుకోవాలి. అలాగే చైనా నుంచి ఎదురవుతోన్న ముప్పును ఎదుర్కొనడంతో పాటు ఆ దేశంపై ఆధారపడటాన్ని తగ్గిస్తాను అని వెల్లడించారు. మనం జాతీయ గుర్తింపు సంక్షోభం మధ్యలో ఉన్నాం. ఇక్కడ మనం చాలా కాలంనుంచి విభేదాలతో గడుపుతున్నాం. 250 సంవత్సరాల కిందట సాధారణ ఆదర్శాలకు కట్టుబడి ఉన్న అమెరికన్ల సిద్ధాంతాలను, మార్గాలను మరచిపోయాం. జాతివివక్షత దేశానికే ముప్పు. నేను ఈ దేశంలో ఆ ఆదర్శాలను పునరుద్ధరించడానికి అమెరికా అధ్యక్ష పదవికి పోటీ ≫2

## ఢిల్లీ, చెన్నై, యుపి, నేపాల్‌లలో భూప్రకంపనలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశంలోని పలు చోట్ల భూప్రకంపనలు ఆందోళన కలిగిస్తున్నాయి. బుధవారం దేశ రాజధాని ఢిల్లీతోపాటు చెన్నై, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, నేపాల్‌లలో భూకంపం సంభవించింది. ఢిల్లీలో సంభవించిన భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.4గా నమోదైంది. హరిద్వార్‌లో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. చెన్నైలోనూ భూప్రకంపనలు సంభవించాయి. మౌంట్ రోడ్, వైట్స్ రోడ్‌లో భూమి కంపించింది. దీంతో భయభ్రాంతులకు గురైన జనాలు పరుగులు పెట్టారు. మరోవైపు నేపాల్‌లోని బజూరాలో 5.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో భూప్రకంపనలు ఏర్పడినట్లు అక్కడి అధికారులు తెలిపారు. అయితే ఈ భూకంపాల కారణంగా ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని సమాచారం. కాగా టర్కీ, సిరియాలో ఇటీవల సంభ వించిన భూకంపం సృష్టించిన విలయం ప్రపంచవ్యాప్తంగా ≫2



## విజయసాయి రెడ్డికి సన్సద్ రత్న అవార్డు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నేత సారథ్యం వహిస్తున్న పార్లమెంటరీ స్టాండింగ్‌కమిటీ (రవాణా),పర్యాటకం, సాంస్కృతిక వ్యవహారాలు)కు ప్రతిష్టాత్మక సన్సద్ రత్న (పార్లమెంట్‌రత్న)- 2023 అవార్డు విజయసాయిరెడ్డికి వరించింది. సన్సద్ అవార్డుకు ఎంపికైన వారిలో 8 మంది లోక్‌సభ సభ్యులు, 5 మంది రాజ్యసభ సభ్యులు, 2 పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు, ఒక లైఫ్ టైం అవార్డు గ్రహీత ఉన్నారు. ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అవార్డును ఎంపికైన సహచర పార్లమెంటేరియన్లకు అభినందనలు తెలుపుతూ బుధవారం ప్రకటనలు విడుదల చేశారు. ఎంపికైన సభ్యులు, కమిటీలు పార్లమెంట్ ప్రొసీడింగ్స్ మరింత అర్థవంతంగా, సుజావుగా సాగేలా సహకరిస్తారని భావిస్తున్నట్టు ప్రధాని మోడీ తెలిపారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డికి ప్రతిష్టాత్మక సన్సద్ రత్న అవార్డు రావడం పట్ల ప్రధాని మోదీకి విజయసాయిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

23-02Pg2exHMNWJQE:Layout 1 2/23/23 12:16 AM Page 1






లా నేస్తం నిధులకు సంబంధించి భారీ నకలు చెక్కు ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

# లాయర్ల సంక్షేమానికి 100 కోట్లతో నిధి

≫ స్సులో రావాలన్నదే తమ ఆరాటమన్నారు.చదువు పూర్తి చేసుకుని న్యాయవాద వృత్తిలోకి వచ్చిన తరువాత తొలి మూడు సంవత్సరాలు,వారు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం తోడుగా ఉందనే భరోసా ఇవ్వడం కోసం లానేస్తం అనే పథకాన్ని తీసుకొచ్చామన్నారు. ఇది వాళ్ల వృత్తిలో ఊతమివ్వడంతో పాటు స్థిరపడ్డానికి కుడా సహకరిస్తోందన్నారు.కోవిడ్ సమయంలో కుడా కార్పస్ ఫండ్ అందుబాటులో ఉన్న సందర్భంలో దాదాపు రూ.25 కోట్లల మేరకు మంచి చేయగలిగామన్నారు.ఇందులో అడ్వొకేట్ జనరల్ ఆధ్వర్యంలో లా ఫైనాన్స్ సెక్రటరీ సభ్యులుగా ఉంటూ అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్టీని నిర్వహిస్తున్నామన్నారు. దీని కోసం లా సెక్రటరీకి నేరుగా దరఖాస్తు చేసుకోవడంతో పాటు ఆన్‌లైన్ లా సెక్రటరీ మెయిల్ ఐడికి కుడా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఆంగ్లంలో ఎస్ఇసి.ఎల్ఎడబ్ల్యూ ఎట్‌దా రేట్ ఆఫ్ఎపి..జీవోవి.ఐఎన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అదే విధంగా లా నేస్తం పథకానికి ఎవ్వరైతే దరఖాస్తు చేసుకోవాలను కుంటున్నారో,దాని కోసం కుడా పారదర్శకంగా దరఖాస్తు చేసుకునే వెసులబాటు ఉందన్నారు. పేదవాడి పట్ల యువ న్యాయవాదులు అంకిత భావం చూపాలన్నారు.

# వివేకా రాజకీయాలు అవినాష్, భాస్కర్‌రెడ్డిలకు నచ్చలేదు

## సునీల్ ఇతర నిందితులతో కలిసి వివేకాను హత్య చేశాడు

## బెయిల్ పిటీషన్‌పై హైకోర్టులో కౌంటరు దాఖలు చేసిన సిబిఐ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి22:** వివేకా హత్య కేసు నిందితుడు సునీల్ యాదవ్ బెయిల్ పిటీషన్‌పై సిబిఐ తెలంగాణ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది. వివేకాను సునీల్ యాదవ్ ఇతర నిందితులతో కలిసి హత్య చేశాడని, హత్య జరిగిన రాత్రి సునీల్,వైఎస్ అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి ఇంటికి వెళ్లాడని సిబిఐ పేర్కొంది. అవినాశ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివశంకర్ రెడ్డితో వివేకాకు రాజకీయ వైరుధ్యం పెరిగిందన్న సిబిఐ.... ఎంపీటికెట్ అవినాష్‌కుబదులుగా తనకు ఇవ్వాలని వివేకాకోరుకున్నారని వివరించింది. ఎంపీ టిక్కెట్ షర్మిల లేదా విజయమ్మ లేదా తనకివ్వాలని వివేకా కోరినట్లు సిబిఐ వెల్లడించింది. వివేకా రాజకీయ వ్యూహాలు అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డికి నచ్చలేదని... శివశంకర్‌రెడ్డితో కలిసి అవినాష్, భాస్కర్‌రెడ్డి కుట్రపన్నినట్లు కనిపిస్తోందని దర్యాప్తులో సిబిఐ తేల్చింది. వివేకా రాజకీయ ప్రణాళికలు అవినాష్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డికి నచ్చలేదని ప్రస్తావించిన సిబిఐ... సాక్ష్యాల ప్రకారం శివశంకర్ రెడ్డితో కలిసి అవినాశ్, భాస్కర్ కుట్ర పన్నినట్లు కనిపిస్తోందని పేర్కొంది. ఐదుగురితో కలిసి అవినాష్‌రెడ్డి హత్యా స్థలానికి వెళ్లారన్న సిబిఐ... వివేకా గుండెపోటుతో మరణించినట్లు అవినాష్‌రెడ్డి స్థానిక సిఐకి సమాచారం ఇచ్చారని తెలిపింది. అవినాష్‌రెడ్డి 9000266234కు ఫోన్‌చేసి కాసేపు మాట్లాడినట్లు తేల్చింది.అవినాష్‌రెడ్డి ఉద్దేశ పూర్వకంగా వివేకాను హత్యను దాచిపెట్టేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోందని సిబిఐ పేర్కొంది. కుట్రలో భాగంగానే గుండె,రక్తవిరేచనాల కథ అల్లినట్లు కనిపిస్తోందని పేర్కొంది. నిందితులు వివేకా హత్య జరిగిన స్థలాన్ని శుభ్రం చేశారన్న సిబిఐ, వివేకా శరీరంపై గాయాలు కనిపించకుండా బ్యాండేజ్ కట్టారని కోర్టుకు సమర్పించిన కౌంటర్‌లో సిబిఐ పేర్కొంది. తేల్చింది.

# తరలింపు

≫ కొనకళ్ల నారాయణ, టిడిపి నాయకులు కె.హెచ్.కోటేశ్వరావు, కోనేరు పెద్దబాబు తదితరులు గన్నవరం స్టేషన్‌కు చేరుకుని ఈఫిర్యాదులు అందించారు. ఈసందర్భంగా కొనకళ్ళ మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే గన్నవరంలో ఇటువంటి అరాచకాలు చూడటం ఇదే తొలిసారని ఆవేదన వ్యక్తం చేసారు. రాజకీయ విమర్శలకు సమాధాలు చెప్పలేక ఈవిధంగా వ్యక్తిగత ఆరోపణలు, పార్టీ కార్యాలయాలపై దాడులకు వై.కాంగ్రెస్ నేతలు పాల్పడుతుండటం దారుణమన్నారు. ఈఘటనల్లో పాల్గొన్నవారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. టిడిపి నాయకుల ఫిర్యాదులు తీసుకునేందుకు పోలీసులు తటపటాయించారు. దాదాపు గంటసేపు నాయకులను వేచి చూసిన తరువాత ఫిర్యాదులు తీసుకున్నారు. ఈసందర్భంగా గన్నవరం టౌన్ ఎస్ఐ శ్రీనివాస రావు టిడిపి నాయకులపై దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా పోలీసు స్టేషన్ ఆవరణలో టిడిపి నాయకులను ఫోటోలు తీస్తున్న ఓ దినపత్రిక విలేఖరి ఫోన్‌ను ఎస్ఐ శ్రీనివాస్ లాక్కున్నారు. స్టేషన్‌లోకి రావాలంటేనే తన అనుమతి తీసుకోవాలని, అలాంటిది ఇక్కడ ఫోటోలు తీస్తావాఅంటూ గదమాయించాడు. పలువురు పాత్రికేయులనుసైతం స్టేషన్ బయట ఉండాలంటూ హుంకరించాడు. దీంతో పాత్రికే యులు ఆందోళన చేసేందుకు సిద్ధం కాగా విషయం తెలుసుకున్న సిఐ నరసింహమూర్తి ఫోన్‌లో పాత్రికే యులకు సర్ది చెప్పి లాక్కున్న ఫోన్‌ను తిరిగి ఇప్పించారు.

# మీసం తిప్పిన లోకేష్

≫ వర్గ బడా చోర్ ఇసుకను యంత్రాలతో తరలిస్తున్నారు. మా పార్టీ కార్యలయంపై దాడి చేస్తే కానీ నో కేస్ అని వ్యాఖ్యానించారు. మాపై దాడి చేసిన వారిని ఊరికే వదలిపెడతానా? అధికారంలోకి వచ్చాక వారిని కట్ డ్రాయర్లపై ఊరేగిస్తానని హెచ్చరించారు.

**మర్రిమంద వద్ద రాళ్లు:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మూడు రోజులుగా తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్ర చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయనకు గ్రామాల్లో జనం జేజేలు పలుకుతున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం వరకు ఏర్పేడు మండలంలోని పలు గ్రామాల్లో పాదయాత్ర సాగింది. అయితే సాయంత్రం మరో వర్గంతో సమావేశం అయి విడిదికి చేరుకోవాల్సి ఉండగా మర్రిమంద పంచాయతీ వద్దకు సర్పంచ్ కుమారుడు రాళ్ళు కుప్ప వేసుకొని కొందరుయువకులతో పాఠశాల వద్ద కూర్చొన్నారు.యువదళం పాదయాత్ర అక్కడకు రాగానే వారు రాళ్ళు రువ్వటానికి సమాయత్తమై ఓ రాయి విసిరినట్లు చర్చించుకుంటున్నారు.నారాలోకేష్ గోబ్యాక్ అంటూ రాసి విసిరారు.అయితే వారిని స్కూల్‌లో పెట్టి తలుపులు బిగించారు. దాంతో ఆగ్రహావేశుడైన లోకేష్ తాను రాయలసీమ బిడ్డేనని సవాల్ విసురుతూ మీసం తిప్పారు. తొడ కట్టారు.బయటకు రండి తేల్చుకుందామని ఛాలెంజ్ విసిరి కార్యకర్తల్లో జోష్ పెంచారు. దాడులకు పాల్పడిన వారెవరో వారికి మద్దతు ఇస్తున్న పోలీసు అధికారులు బయటకు రండి ఇక్కడే ఉంటానని లోకేష్ సవాలు విసిరారు.దాంతో కొంత సేపు ఉద్రిక్తత పరిస్థితి చోటు చేసుకుంది. అక్కడే ఉన్న పోలీసు అధికారికి సవాల్ విసురుతూ నేను చట్టాన్ని ఉల్లంఘించాననుకుంటే కేసు పెట్టుకో నన్ను మాట్లాడవద్దనటానికి నువ్వెరు డివైయస్‌పి అంటూ నిలదీశారు.పోలీసులు అధికార పార్టీ నాయకుల మాట విని తెలుగుదేశం కార్యకర్తలపై నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తే రాబోయేది మా ప్రభుత్వం తరువాత పని చేయాలనే అంశాన్ని మరచిపోవద్దని హెచ్చరించారు.

# భూప్రకంపనలు

≫కలకలం రేపింది. 40వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోగా మరెంతో మంది క్షతగాత్రులయ్యారు. టర్కీ, సిరియా తరహాలోనే భారత్‌లో భారీ భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎన్‌జిఆర్ఐ చీఫ్ సైంటిస్ట్ డా.పూర్ణ చంద్రరావు హెచ్చరించిన విషయం విదితమే. భూమి పొరలలోఉండేప్లేట్లు నిరంతరంకదులుతూ ఉంటాయి. ఈ క్రమంలో భారత్ భూభాగంలో కింద దాగి ఉన్న ప్లేట్ ప్రతియేడాది ఐదు సెంటీమీటర్లవేగంతో కదులుతోంది. దీంతో హిమాలయాలపై ఒత్తిడిపెరిగి హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో త్వరలో భారీ భూకంపం వచ్చే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.



నామినేషన్ అందిస్తున్న మురళి

# నామినేషన్ దాఖలు చేసిన మేరుగ మురళి

**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి22, ప్రభాతవార్త:** ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంభందించి వైసీపి అభ్యర్థి మేరుగ మురళి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.వైసీపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి,తిరుపతి ఎంపీ గురుమూర్తి,జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ,ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డితో కలిసి నెల్లూరులోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన మేరుగ మురళి రిటర్నింగ్ అధికారి అయిన జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌కు మూడు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మేరుగ మురళీ విజయం లాంఛనమేనన్నారు.

# సాదరస్వాగతం

≫ నికి ఆహ్వానించారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఆయనను సంప్రదాయక పద్ధతిలో ఆలింగనం చేసుకున్నారు. అక్కడి నుంచి గవర్నర్ దంపతులురాజ్‌భవన్‌కు చేరుకున్నారు. రాజ్‌భవన్ దర్బారులో సిఎం జగన్, జస్టిస్ అబ్దుల్ నశీర్ మార్గనిర్దేశనం, సమన్వయంలో రాష్ట్రం మరింత అభివృద్ధిని సాధిస్తుందనే ఆకాంక్షను వ్యక్తం చేసారు.జస్టిస్ అబ్దుల్ నశీర్ శుక్రవారం అధికార లాంఛనాలతో పదవి బాధ్యతలను స్వీకరిస్తారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయించే అవకాశాలున్నాయి.జస్టిస్ అబ్దుల్ నశీర్‌కు స్వాగతంపలికినవారిలో మంత్రులు. ప్రజాప్రతినిధులు, పలువురు అధికార,అనాధికారిక ప్రముఖులు పాల్గొన్నారు.



గవర్నర్‌బిశ్వభూషణ్ హరిచందన్‌కు వీడ్కోలు పలుకుతున్న సిఎం జగన్

# గవర్నర్ బిశ్వభూషణ్‌కు ఘనంగా వీడ్కోలు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి గవర్నర్‌గాపనిచేసి బదిలీపై ఛతీస్‌గడ్‌కు వెళ్తున్న బిశ్వభూషణ్ హరిచందన్‌కు సిఎం జగన్ స్వయంగా విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా పోలీసుల నుంచి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ గౌరవవందనం స్వీకరించారు. మూడున్నర ఏళ్లకుపైగా గవర్నర్‌గా బిశ్వభూషణ్ హరిచందన్ బాధ్యతలు నిర్వహించారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు వీడ్కోలు చెప్పే సందర్భంలో సిఎం జగన్ భావోద్వేగానికి లోనయ్యారు.ఆప్యాయంగా బిశ్వభూషణ్ హరిచందన్‌కు సిఎం జగన్ పాదాభివందనం చేసారు.ఆయనను ఆలింగనం చేసుకుని తన ప్రేమను వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా పూర్వానుభవం లేకుండా నేరుగా ముఖ్యమంత్రి బాధ్యతలను స్వీకరించిన తనకు మూడున్నర ఏళ్ల కాలంలో ఒక తండ్రి మాదిరిగా మార్గనిర్దేశనం చేసిన బిశ్వభూషణ్ హరిచందన్ తమ హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని వ్యాఖ్యానించారు.బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకోసం సిఎం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుండటం సంతోషదాయకమని పునరుద్ఘాటించారు.

సమాజంలో ఏ వర్గాన్ని విస్మరించకుండా సంక్షేమ పథకాలను అందిస్తుండటంతో నిజంగా ఆశ్చర్యమన్నారు.ఈ పథకాలపై అమలు అనేక పర్యాయాలు చర్చించుకున్నామన్నారు.ఇన్ని సంక్షేమ పథకాలన సక్రమంగా అమలు చేసేందుకు అన్ని నిధులు ఎలా సమకూరిస్తున్నారని ముఖ్యమంత్రి జగన్‌ను అడిగితే అంతా దేవుడి ఆశీర్వాదమని వినమ్రంగా బదులిచ్చారని బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.ఆయన చిత్తశుద్ధితో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు.గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు వీడ్కోలు అనంతరం సిఎం జగన్ నేరుగా తాడేపల్లి నివాసగృహానికి చేరుకున్నారు.

# రేపు నూతన గవర్నర్‌గా జస్టిస్ నసీర్ బాధ్యతలు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త గవర్నర్‌గా నియమితులైన సుప్రీం కోర్టు పూర్వపు న్యాయమూర్తి జస్టిస్ అబ్దుల్ నసీర్ ఈ నెల 24వ తేదిన బాధ్యతలను స్వీకరించనున్నారు.ఎపీ గవర్నర్‌గా ఇప్పటికి వరకు పనిచేసిన విశ్వభూషణ్ హరిచందన్ ఛతీస్‌గఢ్‌కు బదిలీ అయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు బుధవారం ఘనంగా వీడ్కోలు ఏర్పాటు చేసింది.సిఎం జగన్ స్వయంగా విశ్వభూషణ్ హరిచందన్ విజయవాడ విమానాశ్రయానికి వెళ్లి వీడ్కోలు పలికారు. నసీర్ ఒక్కరోజు గడువు తీసుకుని శుక్రవారం నూతన గవర్నర్‌గా బాధ్యతలను స్వీకరిస్తారు. ఆయన చేత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణ స్వీకారం చేయించే అవకాశం ఉంది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:22/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 168657
2nd Prize Rs.7000/- 96380
3rd Prize Rs.3500/-
01605 05656 17133 18501 26486
33291 68324 69256 85752 99635
4th Prize Rs.200/-
2173 2228 2741 4678 5426 5654 6322
6666 8217 8373
5th Prize Rs.100/-
0095 0567 1501 4025 4466 5295 6263
6424 7497 9003
6th Prize Rs.50/-
0041 1692 2742 4157 5497 7747 9186
0215 1781 2938 4303 5530 7969 9279
0384 1944 3156 4458 5554 8116 9321
0403 1960 3189 4559 5828 8194 9338
0449 1993 3318 4834 5993 8203 9622
0534 2004 3353 4872 6010 8206 9800
0541 2084 3411 4889 6197 8229 9871
0687 2137 3518 5189 6310 8392 9888
0698 2298 3532 5252 7082 8440 9896
0742 2353 3929 5265 7199 8500 9910
0753 2390 3930 5283 7232 8554
1021 2465 3958 5296 7284 8700
1340 2468 3981 5362 7420 8959
1504 2509 4092 5444 7491 9115
1570 2626 4151 5467 7709 9178

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 321994
2nd Prize Rs.7000/- 36467
3rd Prize Rs.3500/-
07289 26267 46777 48429 50859
57879 84898 90057 93289 98037
4th Prize Rs.200/-
0803 1061 1164 2447 5359 6500 6591
6872 7513 8009
5th Prize Rs.100/-
0240 0894 1772 3772 4331 4727 5332
7446 7583 9257
6th Prize Rs.50/-
0113 1711 3207 4668 6484 7894 8878
0125 1722 3414 4698 6543 8032 9180
0132 1917 3469 4819 6611 8213 9201
0421 1980 3514 4826 6685 8242 9323
0556 2080 3707 4975 6739 8270 9439
0654 2178 3775 4995 6844 8300 9705
0934 2454 3839 5173 6943 8351 9726
0957 2464 3965 5222 7159 8386 9769
1118 2543 4038 5245 7179 8407 9858
1197 2561 4100 5904 7447 8408 9910
1374 2591 4187 5920 7475 8453
1384 2645 4271 6112 7612 8508
1390 3098 4373 6187 7693 8590
1420 3173 4462 6239 7720 8597
1652 3181 4586 6393 7756 8606

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:22/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 498738
2nd Prize Rs.7000/- 01131
3rd Prize Rs.3500/-
00255 08519 41684 47867 64736
68004 69466 72294 90692 97660
4th Prize Rs.200/-
0252 0370 1507 1888 2043 3501 5265
5474 6406 6541
5th Prize Rs.100/-
0545 1035 1513 3533 4043 6041 6574
6606 7079 9542
6th Prize Rs.50/-
0228 1318 2922 4191 5236 7204 8874
0248 1454 2925 4211 5351 7221 8889
0266 1547 3024 4252 5409 7609 8938
0273 1562 3041 4310 5495 7613 8967
0475 1795 3257 4336 5872 7658 9019
0483 2035 3516 4379 5918 7661 9170
0569 2036 3588 4594 6096 7667 9230
0620 2153 3666 4630 6137 7768 9289
0762 2241 3723 4712 6447 8179 9521
0855 2429 3806 4840 6564 8278 9668
0945 2450 3904 4846 6634 8307
1103 2529 3964 4979 6786 8388
1157 2654 3970 5065 7094 8428
1207 2848 4084 5096 7117 8482
1263 2889 4184 5127 7186 8756

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 937286
2nd Prize Rs.7000/- 52593
3rd Prize Rs.3500/-
04456 13561 20470 23007 38291
59274 61498 67139 69894 72791
4th Prize Rs.200/-
1497 1904 3301 6346 7205 7266 7493
8184 9438 9716
5th Prize Rs.100/-
0320 1765 1912 3846 5472 5628 6822
6880 9532 9928
6th Prize Rs.50/-
0251 1884 3820 5107 6614 7787 8867
0273 1956 3898 5238 6641 7865 9013
0487 2003 3912 5248 6667 8045 9149
0592 2152 4001 5638 6705 8204 9251
0691 2248 4046 5762 6807 8288 9300
0707 2359 4073 5895 6914 8298 9329
0941 2405 4441 5916 6916 8455 9563
0952 2709 4492 5945 6973 8562 9642
1003 2734 4495 6289 7055 8601 9821
1216 3038 4663 6318 7114 8669 9846
1232 3164 4722 6362 7296 8671
1334 3255 4801 6391 7302 8728
1463 3496 4928 6417 7412 8813
1525 3601 4937 6422 7554 8825
1678 3731 4984 6483 7594 8830

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:22/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 564129
2nd Prize Rs.7000/- 46202
3rd Prize Rs.3500/-
11818 35561 42956 53504 62516
70972 73278 79657 80670 84873
4th Prize Rs.200/-
0116 0383 1984 3497 3861 3981 7729
8132 9153 9512
5th Prize Rs.100/-
0627 2206 3508 5152 5311 5668 5673
6663 8957 9664
6th Prize Rs.50/-
0227 1584 3106 4085 5805 7129 8999
0289 2084 3138 4101 5902 7222 9216
0308 2090 3313 4167 5952 7475 9242
0345 2116 3371 4340 6162 7533 9297
0482 2223 3437 4419 6350 7707 9460
0618 2344 3568 4619 6354 7726 9534
0867 2362 3576 4903 6417 7882 9709
0872 2472 3617 4952 6424 7892 9804
0920 2494 3752 4958 6460 8078 9872
1027 2519 3788 5005 6489 8126 9991
1118 2573 3805 5204 6755 8322
1258 2763 3856 5255 6863 8557
1357 2789 3866 5386 6980 8562
1435 2872 3931 5556 6992 8911
1551 3003 4079 5592 7055 8980

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 826543
2nd Prize Rs.7000/- 38961
3rd Prize Rs.3500/-
00866 23147 37879 45372 50669
60220 67726 83411 95185 95258
4th Prize Rs.200/-
0191 0198 0999 2528 5327 5857 6189
8619 8745 9462
5th Prize Rs.100/-
2128 2294 3282 5422 5712 7022 8038
8642 9603 9636
6th Prize Rs.50/-
0029 1324 2605 3991 5485 7489 9052
0097 1365 2608 4026 5567 7548 9109
0439 1377 2753 4088 5663 7552 9388
0509 1379 2836 4128 5781 7662 9444
0680 1479 2855 4158 6005 7780 9467
0750 1518 2976 4189 6054 7781 9512
0806 1520 2992 4279 6063 7974 9749
0831 1607 3039 4363 6590 8115 9832
1103 1685 3126 4504 7017 8391 9881
1122 1790 3169 4863 7311 8509 9918
1180 1988 3303 4988 7354 8542
1195 2188 3424 5259 7376 8578
1232 2341 3642 5328 7400 8664
1266 2493 3734 5332 7418 8717
1286 2598 3947 5351 7427 8921

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:22/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 142763
2nd Prize Rs.7000/- 69392
3rd Prize Rs.3500/-
04130 06780 22054 30608 42713
51176 52984 57369 89758 96361
4th Prize Rs.200/-
0502 0777 0870 1155 2841 4022 5879
6629 8490 9441
5th Prize Rs.100/-
1135 1385 3472 4086 4833 5146 5459
7478 9609 9734
6th Prize Rs.50/-
0020 1494 3610 5116 6517 7578 8668
0108 1576 3667 5149 6518 7604 8740
0306 1755 3803 5152 6520 7679 8765
0736 2271 3981 5235 6531 7701 8922
0749 2281 4056 5415 6777 7705 9327
0892 2348 4065 5531 6842 7804 9548
0906 2607 4090 5641 6900 7808 9799
0978 2627 4100 5662 7155 7812 9877
1270 2774 4104 5818 7171 7957 9924
1288 2857 4306 5921 7240 8171 9930
1318 2939 4378 6200 7342 8302
1323 3061 4741 6260 7379 8306
1394 3179 4744 6279 7434 8424
1399 3245 4761 6403 7459 8489
1449 3384 4765 6495 7545 8537

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 751469
2nd Prize Rs.7000/- 68815
3rd Prize Rs.3500/-
10034 21031 26421 26708 36016
42717 48880 92917 94772 98549
4th Prize Rs.200/-
0316 0516 3223 4168 4329 5371 5385
6156 6701 9539
5th Prize Rs.100/-
1621 3174 3716 5303 5676 6177 7205
7836 8382 9368
6th Prize Rs.50/-
0060 1368 2760 4111 5463 6932 8934
0262 1420 2864 4112 5626 7103 8984
0320 1442 2924 4299 5680 7120 9300
0347 1747 3062 4448 5762 7126 9326
0505 1826 3094 4546 5989 7304 9550
0614 1848 3199 4560 6117 7395 9603
0792 2111 3216 4561 6131 7491 9609
0807 2256 3235 4632 6294 7818 9688
0819 2296 3352 4682 6309 7930 9747
0909 2381 3508 4897 6317 7939 9921
0999 2441 3565 5033 6486 8127
1024 2480 3690 5085 6530 8178
1096 2512 3787 5197 6580 8233
1284 2520 3865 5290 6584 8281
1306 2695 3969 5384 6641 8346

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:22/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 738442
2nd Prize Rs.7000/- 58555
3rd Prize Rs.3500/-
07929 13989 14822 44211 49491
63661 68780 75872 78408 95610
4th Prize Rs.200/-
1019 1045 3365 3990 4341 6679 7428
7717 8046 9840
5th Prize Rs.100/-
0165 0547 3183 4395 6201 6739 8348
8773 9234 9830
6th Prize Rs.50/-
0028 1159 3531 4428 6385 7962 9121
0183 1205 3545 4446 6797 7983 9147
0280 1288 3671 4528 6804 8144 9248
0288 1397 3689 4686 6939 8167 9424
0401 1429 3697 4907 6994 8203 9508
0424 1516 3825 4930 7021 8233 9711
0426 1560 3879 5003 7060 8237 9743
0610 1634 3916 5137 7090 8388 9778
0670 2217 3969 5497 7331 8420 9802
0680 2234 4045 5821 7441 8522 9964
0877 2327 4131 6181 7648 8645
0925 2594 4144 6194 7737 8693
0930 2764 4292 6213 7750 8849
0992 2844 4352 6331 7867 8927
1070 3529 4403 6357 7944 9068

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 536127
2nd Prize Rs.7000/- 46352
3rd Prize Rs.3500/-
03869 05519 17585 22499 34224
43673 52924 61292 76301 87533
4th Prize Rs.200/-
1470 3379 3776 5515 6581 6670 8063
8880 9262 9773
5th Prize Rs.100/-
1127 1322 6274 6853 7445 8342 8933
8980 9202 9389
6th Prize Rs.50/-
0035 1517 2938 4244 6360 8147 8950
0092 1563 2995 4415 6368 8224 9064
0234 1596 3135 4567 6506 8261 9218
0264 1687 3251 5006 6543 8353 9276
0353 1819 3382 5044 6728 8363 9278
0446 1999 3458 5075 7089 8443 9392
0667 2138 3559 5076 7109 8481 9454
0735 2156 3597 5326 7193 8550 9510
0810 2189 3717 5366 7332 8582 9737
0833 2195 3875 5506 7397 8680 9935
0868 2293 3990 5859 7717 8681
1040 2393 4119 5982 7723 8755
1079 2435 4152 6118 7731 8842
1203 2666 4205 6305 7848 8874
1504 2855 4236 6329 8138 8926

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:22/02/23

SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 831608
2nd Prize Rs.7000/- 97721
3rd Prize Rs.3500/-
18301 18911 29612 31223 31417
42530 53809 64294 75400 86931
4th Prize Rs.200/-
0081 1464 1757 1764 2046 4864 6162
6858 8952 9259
5th Prize Rs.100/-
0993 3803 5999 6405 6596 6794 6850
8439 9159 9342
6th Prize Rs.50/-
0098 1850 3354 4967 6605 7994 9471
0110 1863 3562 4986 6743 8107 9528
0197 1954 3589 5147 6751 8244 9540
0225 2026 3731 5410 6840 8253 9565
0416 2315 3864 5550 6912 8338 9571
0447 2361 3936 5773 6914 8390 9584
0519 2429 3960 5812 7123 8506 9654
0718 2731 4048 5865 7146 8597 9734
0813 2783 4184 5933 7315 8998 9973
0973 2806 4666 5944 7358 9029 9990
0980 2822 4691 5961 7464 9042
1345 3008 4712 6189 7471 9133
1381 3042 4787 6468 7611 9172
1546 3117 4847 6490 7862 9306
1617 3281 4882 6501 7975 9349

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 241414
2nd Prize Rs.7000/- 63204
3rd Prize Rs.3500/-
17100 28331 39556 41830 52783
63992 74377 74896 85222 85905
4th Prize Rs.200/-
1110 1238 2439 3735 4340 4977 8290
8429 9220 9963
5th Prize Rs.100/-
0293 1992 2017 2676 2993 5539 5615
7217 7376 9216
6th Prize Rs.50/-
0100 1538 2531 4318 5760 7200 8667
0126 1544 2582 4341 5910 7270 8720
0374 1730 2628 4389 5918 7319 9026
0726 1803 2631 4448 5934 7374 9114
0815 1866 2667 4475 5952 7383 9447
0830 1867 3302 4497 6025 7395 9476
0855 1932 3436 4556 6091 7422 9632
0871 1951 3486 4617 6173 7808 9683
0973 1960 3551 4635 6190 7842 9817
1043 2022 3617 4645 6561 8070 9865
1204 2066 3738 5297 6648 8193
1231 2217 3845 5309 6764 8423
1322 2254 3886 5366 6912 8579
1473 2433 3957 5460 7043 8596
1494 2520 4152 5639 7124 8648

# వివేక్ రామస్వామి

≫పడుతున్నానని ఈ రాత్రి చెప్పడానికి గర్వపడుతున్నాను అని అన్నారు. భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామి ఒహాయోలో 1985లో ఆగస్టు 9న జన్మించారు. ఆయన వయసు 37 ఏళ్లు. రామస్వామి తల్లిదండ్రులు కేరళకు చెందినవారు. సోషల్‌మీడియాలో తనను తాను క్యాపిటలిస్ట్, సిటిజెన్‌గా రామస్వామి అభివర్ణించుకుంటారు. హార్వర్డ్, యేల్ యూనివర్సిటీల్లో విద్యాభ్యాసం చేశారు. 2014లో రోవాంట్‌సైన్సెస్ బయోటెక్ సంస్థను స్థాపించి రామస్వామి పలు వ్యాధులకు ఔషధాలను రూపొందించారు. ఎఫ్‌డిఎ అనుమతితో క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి అందుబాటులోకి తెచ్చారు. లింక్డిన్ ప్రొఫైల్ ప్రకారం గత ఏడాది ఆయన స్ట్రైవ్ అసెట్ మేనేజ్‌మెంట్‌ను స్థాపించారు. దీని ద్వారా అమెరికన్ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తోన్న కీలక సంస్థల్లోని పౌరుల గొంతుకను వినిపించేందుకు కృషి చేస్తున్నారు. 2016లో ఫోర్బ్స్ గణాంకాల ప్రకారం ఆయన ఆస్తుల విలువ 600 మిలియన్ డాలర్లు. దీంతో 40 ఏళ్లలోపు వయసున్న సంపన్నుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. నిక్కీహేలీ, ట్రంప్‌తో పాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్ డెసాంటిస్, ట్రంప్ హయాంలో ఉపాధ్యక్షుడిగా పనిచేసిన మైక్‌పెన్స్ తదితరులు రిపబ్లిక్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థి రేసులో ఉండనున్నారు. తాజాగా ఆ జాబితాలో వివేక్ రామస్వామి చేరారు.

# కొండెక్కుతున్న దివ్యదర్శనం?

≫ దలచేశారు. ఇప్పటికీ ఈ ప్రత్యేక దర్శన టోకెన్లను సామాన్యభక్తులకు పునరుద్దరించలేదు. ఇదే నేపధ్యంలో 2019లో రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వంతో టిటిడి పాలకమండలి కూడా కొత్తగా కొలువుదీరింది. పాత విధానాలను సమీక్షించి కొన్ని రకాల దర్శన విధానాలను రద్దుచేసింది.

2020 జనవరి 20న అప్పటి, ప్రస్తుత టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి నేతృత్వంలోని సభ్యులు లడ్డూ జారీ విధానంలో పూర్తిగా మార్పులుచేసింది. దివ్యదర్శనం, సర్వదర్శనం టైమ్‌స్లాట్, ఆర్జితసేవల భక్తులకు ఒక్కో దర్శనం భక్తులకు ఒక్కోరకమైన లడ్డూప్రసాదాల జారీపై కన్నెర్రజేశారు. అన్ని దర్శనాలకు, తిరుమలకు వచ్చి గోవిందుని దర్శించుకునే భక్తులకు అందరికీ సమానంగా ఒక ఉచిత లడ్డూ జారీ చేసేలా నిర్ణయించారు. ప్రస్తుతం తిరుమలలో భక్తులకు అందరికీ ఒకే ఉచిత లడ్డూ అందజేస్తున్నారు. అదనంగా లడ్డూలు కావాలన్న భక్తులు ఒక్కోలడ్డూ 50 రూపాయలు చెల్లించి కొనుగోలుచేస్తున్నారు. కల్యాణోత్సవసేవకు గృహస్థభక్తులకు ఇచ్చే స్వామివారి ప్రసాదాలకు తిలోదకాలిచ్చేశారు. ప్రస్తుతం సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు వారంలో మూడురోజులు 15వేలు, మిగతా నాలుగురోజులు 25వేలు కేటాయిస్తున్నారు. ఇంకా కాలినడకన కూడా సరాసరి 20వేలమంది భక్తులుపైగానే తిరుమలకు వస్తున్నారనేది టిటిడి వర్గాల సమాచారం. ఇప్పటికే దివ్యదర్శనం టోకెన్లు పునరుద్దరణపై పలువురు భక్తులు "డయల్ యువర్ ఇఒ"కు ఫోన్‌చేసి విజ్ఞప్తి చేస్తున్నారు. భక్తుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుంటున్న ఇఒ ఏవి ధర్మారెడ్డి కూడా సానుకూలంగానే స్పందిస్తూ ఆ దిశగా కార్యరూపంలో అమలుచేస్తున్నారు. దివ్యదర్శనం టోకెన్లు పునరుద్దరణపై కూడా భక్తుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుంటారనే పలువురు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల కొండకు వచ్చిన రెండుమూడు గంటల్లో వెంకన్న దర్శనమ్ చేసుకునే వెసలుబాటు కలుగుతుందనేది భక్తుల కోరిక.

## వారం - వర్జ్యం

**23-2-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
తదియ ఉ.07-33; త.చవితి తె.06-10
ఉత్తరాభాద్ర ఉ.08-56
వర్జ్యం రా.08-35 ల 10-08
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**వృషభం:** సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు. సమస్యలు పరిష్కారం.

**మిథునం:** భోజన సౌఖ్యం. ధన లాభం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కర్కాటకం:** వ్యాపారంలో సామాన్య ధన లాభం. పుణ్యకార్యం చేస్తారు.

**సింహం:** ఆదాయం బాగుంటుంది. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. పై అధికారులను కలుస్తారు.

**తుల:** ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులతో మనస్పర్థలు వచ్చే అవకాశం.

**వృశ్చికం:** కుటుంబ సమస్యలుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి రుణాలు మంజూరు.

**ధనుస్సు:** సమస్యలు పరిష్కరించుకుంటారు. రుణాలు తీరుస్తారు.

**మకరం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** పనులు పూర్తవుతాయి. సామాన్య ధన లాభాలుంటాయి.

**మీనం:** దుర్వ్యసనాలకు ఖర్చు చేస్తారు. రుణాలు తీరుస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కైలాసగిరిప్రదక్షిణలో ఆదిదంపతులు

## శివనామస్మరణతో ప్రతిధ్వనించిన దక్షిణ కైలాస పర్వత శ్రేణులు



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలకు భక్త జనం నుంచి విశేష స్పందన వచ్చింది. బుధవారం జరిగిన గిరి ప్రదక్షిణకు జనం తండోపతండాలుగా కదలివచ్చారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వి కె సాగర్‌బాబు, ఎఇఓ సతీష్‌మాలిక్ వారి సిబ్బంది వెంట రాగా 22 కిలో మీటర్ల గిరి ప్రదక్షిణ ఎంతో ఆనందంగా సాగింది.

దక్షిణ కైలాసనాధుడు, భూతనాధుడు, కరిచర్మం భాధారి, స్వయంభువు శ్రీకాళహస్తీశ్వరుడు కైలాస పర్వత శ్రేణుల్లో విహరిస్తూ భక్త జనాన్ని కరుణా కటాక్షాలతో అనుగ్రహించాడు. ఆదిదంపతులు నవ వధువులుగా కళ్యాణోత్సవం అనంతరం కైలాసగిరి పర్వతాల్లో గిరిప్రదిక్షణ చేస్తూ గంధర్వకిన్నెర పురుషార్థ మునిమహర్షులతో పాటు సామాన్య పామర్లకు స్వయంగా తరలివచ్చి దర్శన భాగ్యం కల్పించారు. భక్తజన బాంధవుడిగా బాసిల్లుతున్న సర్వేశ్వరుడు తన భక్తుల కోసం స్వయంగా తరలివచ్చి దివ్యఅనుగ్రహాన్ని అందించడం గమనిస్తే భక్తుల పట్ల సర్వేశ్వరునికి వున్న ప్రేమ, కరుణాతత్వం ఏపాటిదో చాటిచెబుతుంది. మూగజీవాలకు మోక్షం ఇచ్చి వాటి పేరుతోనే వెలసిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ప్రతి ఉత్సవం భక్తునికే అగ్రపీఠం వేయడం విశేషం. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఋషిరాత్రిగా పేర్కొంటూ మంగళవారం విశిష్టమైన కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించారు. ఆలయంలోని అలంకార మండపంలో స్వామిఅమ్మవార్లకు విశేష అలంకారాలుచేసి సప్పరాల్లో వుంచి బోయిలు మోస్తూ గిరిప్రదక్షిణకు తీసుకొని వెళ్లారు. స్వయంగా శ్రీకాళహస్తీశ్వరుడే గిరిప్రదక్షిణకు బయలుదేరడంతో స్వామిఅమ్మవార్ల వెంట అశేష భక్త జనం శివనామ స్మరణలు చేస్తూ గిరిప్రదక్షిణకు తరలివెళ్లారు. స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను పట్టణ పురవీధుల మీదుగా నూతనంగా ఏర్పాటు చేసిన దేవుని బాట మీదుగా గిరిప్రదక్షిణ సాగింది. ఆయా మండపాల్లో సాంప్రదాయ పద్దతుల్లో స్వామి అమ్మవార్లను కొలువుదీర్చి విశేష పూజలను నిర్వహించారు. దారిపొడవునా గిరిప్రదక్షిణకు విచ్చేసే భక్త జనాలకు అటు దేవస్థానం, ఇటు స్వచ్ఛంద సంస్థలు మరో వైపు ఆయా గృహస్తులు మంచినీరు, మజ్జిగ, పండ్లు, ప్రసాదాలు, అన్నదానాలు విరివిగా అందించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి గిరిప్రదక్షిణకు అశేషంగా భక్తజనం తరలివచ్చారు.

**ఆకట్టుకున్న సంప్రదాయ కళలు:**

శ్రీకాళహస్తిలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో గ్రామోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతి రోజు ఉత్సవాలోతో పాటు కోలాటాలు,చెక్క భజనలు,తప్పెట్లు మోతతో, కేరళ పంచవాయిద్యాలు, భజంత్రీలతో సాగుతున్నాయి. ఇక బాణ సంచా కన్నులు మిరుమిట్లు కొల్పుతుంది. ఇలా సాగే ఉత్సవాల్లో బుధవారం స్వామి అమ్మ వార్ల గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది. కళ్యాణం రోజు ప్రజాప్రతినిధులు ఆనందోత్సాహాలతో నాట్యాలు చేస్తే సాగగా, గిరిప్రదిక్షణ రోజు ఉభయదారులు బియ్యపు మధుసూధనరెడ్డి దంపతులు ఎంతో ఉత్సాహంగా కోలాటాలు అడుతూ స్వామి అమ్మ వార్ల గ్రామోత్సవాన్ని సాగించారు. ఈ ఉత్సవ సంబరం చూసిన వారు పాలకులు ఉత్సహంతో పాటు పాలు పంచుకున్నారు.

**సహపంక్తి భోజనాలు:**

శ్రీకాళహస్తిశ్వరాలయంలో జరుగుతున్న మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం గిరి ప్రదక్షిణం జరిగింది.ఈ సందర్భంగా అంజూరు వారి మండపం వద్ద ప్రతి ఏడాది మాతయ్య భక్తులకు బోయిలకు భోజనాలు చేశారు.ఈ కార్యక్రమాల్ని ఇఓ వికె సాగర్‌బాబు, శాసనసభ్యుని తనయ బియ్యపు పవిత్రారెడ్డి,ఆకర్షరెడ్డి సేవలందిస్తూ పంపిణి ప్రారంభించారు. స్వామి అమ్మవార్లను మోసే బోయిల గురించి మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాకముందే బోయి లకు సంబంధించి ఇఓ పలుసూచనలు తమ సిబ్బందికి చేశారు. అందులోభాగంగా మొదట సుమారు 22 కిలో మీటర్లు స్వామి అమ్మవార్లను మోసే బోయిలకు 'పంచభక్ష పరమాన్నాలు' పెట్టాలని ఆదేశించారు.

**నేడు త్రిశూల స్నానం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం స్వామి అమ్మవార్ల ధ్వజావరోహణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ధ్వజారోహణంలాగే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మొదట త్రిశూలాన్ని, పంచమూర్తుల్ని పట్టణంలో ఊరేగిస్తారు.దీనిని దేవరాత్రి అంటారు. ఉదయం కేడిగం వాహనంలో స్వామి అమ్మవార్లు దర్శనమిస్తారు. రాత్రి సింహాసనం, కామధేను వాహనాల్లో స్వామి అమ్మవార్ల దర్శనమిస్తారు. సన్నిధివీధిలోని జలవినాయక ఆలయం వద్ద వెలసిన వసంత మండపం వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇక్కడ స్వామి అమ్మవార్లకు షోడషాభిషేకాలు నిర్వహిస్తారు. ఆలయంలో ధ్వజవరోహణకార్యక్రమాలు జరుగుతాయి.



మాతృభాషా దినోత్సవ సభలో మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్, పక్కన ఎంఎల్ఎ డాక్టర్ అరుణ్‌కుమార్

# మాతృభాషను విస్మరిస్తే చరిత్ర హీనులవుతాం

## మండలి బుద్ధ ప్రసాద్

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృభాషను విస్మరిస్తే చరిత్ర హీనులవుతామని ఏపీ అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షులు అన్నారు.నందిగామలో బళ్ళారి రాఘవా కళాసమితి అధ్యక్షులు బబ్బెళ్ళపాటి శ్రీగోపాలకృష్ణసాయి,రంగం ప్రజాసాంస్కృతిక సంస్థ సంయుక్త మాతృభాషా దినోత్సవం రాత్రి ఘనంగా నిర్వహించారు.తెలుగు ఆటపాట పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలి మాట్లాడుతే మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అయ్యదేవర కాళేశ్వరరావు, మాడపాటి హనుమంతరావు, కొమర్రాజు లక్ష్మణరావు,రావూరి భరద్వజ వంటి సాహితీ మూర్తుల,స్వాతంత్రసమరయోధులకు జన్మస్థలం అన్నారు.వారిపేరటి స్థానిక ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్ వారి విగ్రహాలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఇది చారిత్రకంశం అన్నారు. తెలుగు భాషాభ్యున్నతికి రాజకీయాలకతీతంగా భాషాభిమానులు పరిశ్రమించారు.శాసనమండలి సభ్యుడు మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగు భాషావికాసానికి అన్ని విధాలు చర్యలు తీసుకుంటామన్నారు.భాషోద్యమకారులను వారి విగ్రహాలు ప్రతిష్టించి. కీలకరోడ్లకు వారి పేర్లు పెట్టి గౌరవిస్తామన్నారు. ఎపిసీసీ సభ్యులు,మాజీ మంత్రి డాక్టర్ తులసీరెడ్డి మాట్లాడుతూ మాతృభాషకు అందరు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.పాఠశాలల్లో తెలుగుకు ప్రాధాన్యత లేకుండా చేయడంసరికాదన్నారు. ప్రాథమిక విద్యలో తెలుగుకే ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.

నందిగామలో లిమ్కా బుక్ రికార్డు స్థాయిలో 30 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తామని అరుణ్ ముందుకు రావడం పట్ల వక్తలు సంతోషాన్ని వ్యక్తం చేసారు.ఇందుకు రాజకీయాలకతీత కృషి జరగాలన్నారు. ఉప్పుటూరి వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన సభలోరంగం రాజేష్, తెలుగు కోకిల భూదేవి, బుర్రకథాకళారిణి మాగావు హేమకుమారి తమ పాటలు,ఆటలతో ప్రజలను అలరించారు.



# గోఆధారిత ప్రకృతి వ్యవసాయంపై ప్రోత్సాహం

## బారామతి కృషి విజ్ఞాన కేంద్రంలో టిటిడి అధికారులు

**తిరుమల, ఫిబ్రవరి 22ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులకు మెళకువలు, సాంకేతికను జోడించి సంప్రదాయ వ్యవసాయం చేయడంపై ప్రోత్స హించే దిశగాతిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. ఇప్పటికే గోఆధారిత ప్రకృతి వ్యవసాయం చేయడంపై రైతులను ప్రోత్సహిస్తూ, వారికి శిక్షణా కార్యక్రమాలు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తోంది. ఇందుకు దేశీయ గోజాతుల అభివృద్ధి, డెయిరీల నిర్వహణపై మహారాష్ట్రలో క్షేత్రస్థాయి అధ్యయనం టిటిడి జెఇఓ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావు, ఎస్వీగోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాధరెడ్డి, ఎస్వీ పశువైద్యవిశ్వ విద్యాలయం విస్తరణ సంచాలకుడు డాక్టర్ వెంకటనాయుడు బృందం బుధవారం పర్యటించింది. బారామతిలోని కృషి విజ్ఞానకేంద్రంలో క్షేత్ర స్థాయి అధ్యయనం చేసింది. జన్యుప్రక్రియ ద్వారా దేశీయ గోజాతులను పెద్దఎత్తున అభివృద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించింది.

దేశీయ గోజాతుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,యాజమాన్య పద్దతులు, స్వచ్ఛమైన పాల దిగుబడికి అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసింది. టిటిడి గోశాలలో రోజుకు 4వేల లీటర్ల స్వచ్ఛమైన దేశవాళీ ఆవు పాలను దిగుబడి చేసుకోవడానికి అనుసరించాల్సిన విధానంపై శాస్త్రవేత్తలతో, అధికారులతో చర్చించారు. రైతులను సంప్రదాయ వ్యవసాయంపై ప్రోత్సహించడానికి బారామతిలో పాటిస్తున్న మెళకువలను తెలుసుకున్నారు.

# తెలుగు భాషాభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## విద్యామంత్రి బొత్స సత్యనారాయణ



భాషా శిరోమణి అవార్డులు అందిస్తున్న విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, పక్కన అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాషాభ్యున్నతి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని,పాలనా వినియోగంలో మాతృభాషకే ప్రాధాన్యతను ఇస్తున్నామని విద్యామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.అన్ని స్థాయిల పాలనా వినియోగంలో తెలుగును అమలు చేస్తున్నామన్నారు. కవులు, కళాకారులు, సాహితీ వేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.మాతృభాషా పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. సిఎం జగన్ పాలనా వ్యవస్థను తెలుగులో అమలు చేయాలని కీలకాదేశాలు జారీచేసారన్నారు. తెలుగుకు ప్రాధాన్యతను ఇస్తునే అన్ని భాషలను అధ్యయనం చేసే అవసరాన్ని గుర్తించారన్నారు. ఆంగ్లం నేర్చుకున్నంత మాత్రన తెలుగు విస్మరించాలన్న అభిప్రాయం ముఖ్యమంత్రికి లేదని వివరించారు.తెలుగువారు ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా తలెత్తుకుని తిరిగేలా విద్యావిధానంలో సమూలమార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. తమ ప్రభుత్వం తెలుగుభాష పట్ల చూపిస్తున్న ఆదరణకు ఇలాంటి కార్యక్రమాలు ఉదాహరణలన్నారు.గత ప్రభుత్వం ఆటకెక్కించిన అధికార భాషాసంఘాన్ని పునరుద్దరించి తెలుగు భాషకు ప్రాచుర్యాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రపంచ మాతృభాషా దినోత్సవాన్ని రాష్ట్ర అధికార భాషా సంఘం. ఎపి ఎడిటర్ అసోషియేషన్ సహకారంతో విజయవాడ మంగళవారం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, మరాఠీ, పంజాబి, ఒరియా, తమిళం,మలయాళం తదితర భాషా రంగాలకు చెందిన ప్రముఖులకు అధికార భాషా సంఘం 30మందికి మాతృభాషా శిరోమణి అవార్డులను ఇచ్చి సత్కరించారు.వారిలో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత వెంపల్లి షరీఫ్,మల్లెతీగసంపాదకుడు కలిమిశ్రీ తదితరులున్నారు.

ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ విద్యాలయాల్లో ఆంగ్ల మాధ్యమం ఉన్నా సమాంతరంగా తెలుగును ప్రోత్సహిస్తూ ద్విభాషలో పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు మాట్లాడుతూ తెలుగు ఇంకా విస్తృతంగా ప్రచారంలోకి వెళ్లాలంటే కొన్ని సంస్కరణలు అవసరమన్నారు.తెలుగు మృతభాష అవుతుందనే అంశాన్ని ఆయన ఖండించారు.బహుభాషావాదానికి మద్దతు ఇవ్వడం ద్వారా కనుమరుగవుతున్న భాషలను పునరిద్దరించ వచ్చునన్నారు.

# శ్రీవాణి బ్రేక్ కరెంట్ బుకింగ్ పునఃపారంభం

## ఆఫ్‌లైన్‌లో రోజుకు 150 టిక్కెట్లు జారీ

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** పలు కారణాలతో శ్రీవాణి ట్రస్ట్ దాతల భక్తులకు తిరుమలలో జారీఅవుతూ నిలుపుదల చేసిన శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్ల కౌంటర్‌ను ఎట్టకేలకు బుధవారం ఉదయం పునఃప్రారంభించారు. తిరుమలలో అదనపు ఇఒ కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్లలో రోజుకు 150 టిక్కెట్లు కేటాయిస్తారు. తొలిరోజు పునఃప్రారంభమైన కౌంటర్‌నుంచి రాత్రి వరకు 70టిక్కెట్లు భక్తులు అందుకున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ భక్తుల నుంచి స్పందన ఉండటంతో మార్చి 1వతేదీ నుంచి 400 టిక్కెట్లు రోజువారీగా శ్రీవాణి బ్రేక్ దర్శనమ్ జారీకి చర్యలు తీసుకుంటారు. శ్రీవాణి బ్రేక్ దర్శనమ్ టిక్కెట్ల విషయంలో (10వేల రూపాయలు విరాళం),500 రూపాయలు టిక్కెట్‌కు చెల్లిస్తారు. గతంలో ఆఫ్‌లైన్ విధానంలోనే రోజుకు 2,500 టిక్కెట్లు కొండపైనే జారీచేసేవారు. ఆతరువాత గదుల కొరతతో ఈ టిక్కెట్లు తిరుపతిలోని మాధవం విశ్రాంతి భవనంకు కౌంటర్లు మార్పుచేశారు. ఇక్కడా రోజుకు 2,500వరకు టిక్కెట్లు జారీచేశారు. అయితే గతంలో బ్లాక్‌మార్కెటింగ్ చేస్తున్నారనే ఆరోపణలతో 2022 డిసెంబర్ 29న ఆఫ్‌లైన్‌లో కరెంట్ బుకింగ్ కౌంటర్‌ను మూసివేశారు. ఏకంగా టిక్కెట్ల కోటాను తగ్గిస్తూ తిరుపతి విమానాశ్రయంలో ఈ శ్రీవాణి బ్రేక్ టిక్కెట్ల కౌంటర్‌ను ప్రారంభించారు.500 ఆన్‌లైన్‌లో, 250 ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్నారు. ఇందులో విమానాశ్రయంకు కేటాయించిన టిక్కెట్లు మిగిలిపోతుండటం, చాలావరకు ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి పలురకాలుగా తిరుమలకు చేరుకున్న భక్తులు ఆఫ్‌లైన్‌లో శ్రీవాణిబ్రేక్‌పై సుముఖత చూపుతుండటం, టిటిడికి భక్తుల నుంచి విజ్ఞప్తులు పెరగడంతో కరెంట్ బుకింగ్‌ను బుధవారం పునరుద్దరించారు. 28వతేదీ వరకు రోజుకు 150 టిక్కెట్లు లెక్కన తిరుమలలో,రేణిగుంట విమానాశ్రయంలో 100 టిక్కెట్లు కేటాయిస్తారు.





గుంతకల్లు రైల్వే డివిజన్లో జరిగిన అంతర్జాతీయ ఆలోచన దినోత్సవ కార్యక్రమం

# ఆలోచన ఒక మానసిక ప్రక్రియ

## సానుకూల ఆలోచనలు అభివృద్ధికి సోపానాలు

### రైల్వేలో ఘనంగా 166వ అంతర్జాతీయ ఆలోచన దినోత్సవం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** మానవ జీవితంలో సానుకూల ఆలోచనల పాత్ర విశిష్టమైందని వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ 166వ ఆలోచన దినత్సవ వేడుకలు బుధవారం స్థానిక రైల్వే డివిజనల్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆడంబరంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గుంతకల్లు రైల్వే జిల్లా కమిషనర్ కె.సూర్యనారాయణ (ఎడిఆర్‌ఎం), రైల్వే జిల్లా క ఆర్గయర్సి జయశంకర్ చౌహాన్( సీనియర్ డిపిఓ), దక్షిణ మధ్య రైల్వే జోనల్ గైడ్స్ విభాగం ఎస్‌టిసి కమిషనర్ విజయకళ, స్కౌట్స్ విభాగం డివిజనల్ డిఓసి ఎడ్వర్డ్ తదితరులు స్కౌట్స్ గైడ్స్ వ్యవస్థాపకులు బడెన్ నాదెళ్ల చిత్రపటాలకు పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. పతాకాన్ని ఆవిష్కరించి, మాట్లాడుతూ.. సాధారణంగా సమస్యలు ఏర్పడినప్పుడు ఆలోచనలు ప్రారంభమవుతాయని, ఆలోచన అనేది మానసిక అంతర్గత సోపానంలో జరిగే ప్రక్రియ అని అన్నారు. ఆలోచనల్లోమానసిక అన్వేషణ ప్రధాన పాత్ర పోషిస్తుందని, బయటకు వినిపించని సంభాషణ అని, ఆలోచనలలో తరచుగా మార్పులు ఉంటాయని, జీవితాన్ని మలిచేది, సమయాన్ని మార్చేది, కష్టాలను తుంచేది, కన్నీళ్లను తుడిచేది ఓ మంచి ఆలోచన అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇటీవల జరిగిన జాతీయ, అంతర్జాతీయ జాంబూరీలలో పాల్గొన్న వారికి అదనపు డిఆర్‌ఎం సూర్యనారాయణ, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్‌లు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో భారత స్కౌట్స్, గైడ్స్‌కు చెందిన సీనియర్లు బాబు, మారెప్ప, కమల, షాహిదా, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సుధాకర్, రైల్వే ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, దాదాపు ఆరు వందల మందికిపైగా స్కౌట్స్, గైడ్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల గుర్తింపులో వలంటీర్ల పాత్రపై స్పష్టత

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల గుర్తింపులో వాలంటీర్ల పాత్రపై స్పష్టత ఇవ్వాలని ఏపీ ప్రభుత్వాన్ని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది.ఇందుకుగాను గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ(సెర్ప్) సీఈవో ఈనెల 28న తమ ముందు విచారణకు హాజరు కావాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది.వైఎస్ఆర్ చేయూత పథకం కింద గతంలో లబ్దిపొందిన తమను రాజకీయ కారణాలతో అర్హుల జాబితా నుంచి తొలగించారంటూ పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం గారపాడు గ్రామానికి చెందిన వసంతలక్ష్మి, మరో 26 మంది హైకోర్టును ఆశ్రయించారు.ఇందుకు సంబంధించి జరిగిన విచారణలో ఫిర్యాదు తరపు న్యాయవాది జి.అరుణ్‌శౌరి న్యాయస్థానంలో వాదన విన్పించారు.

గ్రామ స్థాయి లబ్దిదారులను గతంలో పంచాయతీ కార్యదర్శి గుర్తించే వారని వివరించారు. ప్రస్తుతం వాలంటీర్లు రాజకీయ కారణాలతో అనర్హులను చేస్తున్నారని తెలిపారు.ఆయన వాదనలకు న్యాయమూర్తి బట్టు దేవానంద్ స్పందిస్తూ అసలు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల గుర్తించే, అర్హతను నిర్ణయం నిర్ణయించే అధికారం వాలంటీర్లకు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. ఇందుకు చట్టబద్దత ఏమిటో కోర్టులో స్పష్టీకరించాలని కోరారు.

# బాబు రావాలి! రైతు బాధలు తీరాలి!!

## రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే బాధ్యత మాది!: నారాలోకేష్



రైతు సమావేశంలో మాట్లాడుతున్న నారాలోకేష్

**శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** 'రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసే దిక్కులేదు. రైతు భరోసా కేంద్రాలు నామమాత్రంగా మారాయి.రైతులకు ఇచ్చేది పది రూపాయలు ప్రభుత్వం దొబ్బేది వంద రూపాయలని జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధన కార్యదర్శి నారాలోకేష్ శివమెత్తారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రైతులతో ఆయన బుధవారం ముఖాముఖి కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు.ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి ఈప్రాంతంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు.ఈ సందర్భంగా నారాలోకేష్ పలు ప్రాంతాల రైతులు విన్నవించిన బాధలను విన్నారు.ఏర్పేడు మండలం మడిబాక గ్రామ పొలిమేరల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు.

**బాబు అంటే భరోసా:**

తెలుగుదేశం అధికారంలో ఉన్నపుడు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసామని లోకేష్ రైతులకు వివరించారు. అయితే ఒక్క అవకాశం కోరిన జగన్‌కు పట్టం కట్టారని అయితే ఆయన నేడు 'కొత్త పథకం ప్రారంభించు! అందినంత దోచుకో' అన్నట్లు మారారు.రాష్ట్ర ప్రజలు నారాచంద్రబాబునాయుడు అంటే జవాబుదారి తనంతో పని చేసే నాయకుడని భరోసా అని వివరించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల బాధలు తొలగాలంటే మళ్లీ బాబు రాజ్యం రావాలని పిలుపు నిచ్చారు. తాను 24 రోజులుగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పర్యటిస్తున్నానని ఒక్క 'రైతు భరోసా కేంద్రం' వద్దనైనా రైతులు కనబడలేదని వివరించారు.రైతులు వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన సరకుల మీద కూడా 'జియస్‌టి' విధించి వసూలు చేసుకుంటున్నారని తమ బాధలనువివరించారు. అలాగే పండించే సమయంలో ఒక ధర చివరకు అమ్ముకునే సమయానికి మరో ధర ఉంటుందని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది కానీ ఏ ఒక్కరు అమ్ముకునే స్థితిలో లేదన్నారు. రైతు నుంచి దళారులు పండించే పంటలను తీసుకొని చివరకు సొమ్ములు చెల్లించక అప్పుల బాధ భరించలేక, వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని లోకేష్ దృష్టికి తీసుకురాగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నపుడు ఎప్పుడైనా ఇలా జరిగిందా? అని ప్రశ్నించారు.

**ఆయన పాదయాత్రలో అందలం: ఆచరణలో పాతాళం**

నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి నాడు ప్రతి పక్షనాయకుని హోదాలో పాదయాత్ర చేసినపుడు రైతులకు ఎన్నో ఆకర్షణలతో కూడిన హామీలు ఇచ్చారని వాటిని అమలు చేసారా? అని లోకేష్ ప్రశ్నించినపుడు రైతులు లేదులేదు అని సమాధానం చెప్పారు. ఆయన ప్రతిఏడాది జనవరి 1న రైతులకు అందించే వెసులుబాట్ల క్యాలండర్ విడుదల చేస్తామన్నారు. విడుదల చేసారా?రైతులను ఆదుకొనుటకు రైతు సంక్షేమ నిధిగా రూ.3500 కోట్లు కేటాయిస్తామన్నారు. ఒక్క పంటకైనా ఇచ్చారా? చివరకు కేంద్రం రైతులకు అందిస్తున్న పథకాలనుకూడా తన సొంత పథకాలకు వాడుకునే దుస్థితి చోటు చేసుకుంది. ప్రతి ఒక్క ధర పెరిగింది. కారణమేమిటో తెలుసా? డీజిల్ పెట్రోల్ ధరలు పెంచటంతో మిగిలిన అన్ని నిత్యావసరసరకుల ధరలు పెరిగాయని లోకేష్ రైతులకు వివరించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నపుడు తలసరి అప్పు 70వేలు నేడు అది కాస్త మూడేళ్లలో రూ.2.5లక్షలకు పెరిగింది. ఇది కేవలం ప్రభుత్వం చేత కాని తనానికి నిదర్శనం అన్నారు.

**చక్కెర ఫ్యాక్టరీల మనుగడను మంట కలిపారు:**

మూడున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో రైతుల జీవితాలను అస్తవ్యస్తంగా చేసిన ఘనతను జగన్‌రెడ్డి ప్రభుత్వం దక్కించుకుందని లోకేష్ శివమెత్తారు. నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు చక్కెర ఫ్యాక్టరీలు అప్పుల పాలైతే ఆదుకున్నారు.పెట్టుబడులు తగ్గించుకొనుటకు చంద్రబాబునాయుడు నాడు సేంద్రీయ వ్యవసాయం అమలు చేసారని కానీ నేడు పరిస్థితి ఆగయ్యగోచరంగా మారిందని ధ్వజమెత్తారు. రైతు బాధల గురించి పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. 'స్కీం పెట్టు కోట్లు కొట్టు'అన్నట్లు ప్రభుత్వం తీరు మారిందన్నారు.

**మీటర్లు పెడితే పగుల గొట్టండి**

అసలే రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా పండించిన పంటలకు గిట్టుబాటు ధరల్లేక, పెట్టుబడులు పెట్టలేక వ్యవసాయంమానుకోలేక రైతన్నలు తల్లడిల్లుతుంటే ఇప్పటికే విద్యుత్ చార్జీలతో సతమతమౌతున్న రైతులకు వ్యవసాయ మోటార్లకు సంబంధించి 'మీటర్లు పెడతారట' అదే జరిగితే వ్యవసాయానికి ఉరి బిగించినట్లే అన్నారు. ఎక్కడైనా మీటర్లు పెడితే రైతులు పగుల గొట్టండి. మీకు అండగా తెలుగుదేశం ఉంటుంది. తిరగబడనిదే ఈ ప్రభుత్వానికి పాలకులకు బుద్దిరాదని లోకేష్ పిలుపు నిచ్చారు.

# మార్చి 2 నుంచి పిఠాపురం శ్రీవేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుమల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా కాకినాడజిల్లా పిఠాపురంలోని శ్రీపద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 2వతేదీ నుండి 8వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.ఈ బ్రహ్మోత్సవాలకు మార్చి 2వతేదీ గురువారం సాయంత్రం 6గంటలకు మృత్సంగ్రహణం, అంకురార్పణ నిర్వహిస్తారు. మార్చి 3వతేదీ ఉదయం 8గంటల నుంచి 8.45గంటల వరకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం 6గంటలనుంచి రాత్రి 9గంటలవరకు శ్రీవారి కల్యాణోత్సవంనిర్వహిస్తారు. 4న సాయంత్రం 6.30గంటల నుంచి రాత్రి 8.30గంటల వరకు గరుడసేవ, 5,6 తేదీల్లో సాయంత్రం 6.30నుంచి 7.30గంటల వరకు ఊంజల్‌సేవ చేపడతారు. మార్చి 7న ఉదయం 10.30నుంచి 11.15గంటల వరకు చక్రస్నానం, సాయంత్రం 5గంటల నుంచి ధ్వజావరోహణం నిర్వహిస్తారు. చివరగా 8వతేదీ సాయంత్రం 6గంటల నుంచి పుష్పయాగం జరుగుతుంది.

# పయ్యావుల కేశవ్‌కు భద్రత కల్పించండి:హైకోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్,ఉరవకొండ శాసన సభ్యుడు పయ్యావుల కేశవ్‌కు భద్రత కల్పించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.భద్రతకు సంబంధించి పయ్యావుల కేశవ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.గతంలో ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంలో కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.ఈ క్రమంలో వాయిదా అనంతరం బుధవారం విచారణకు వచ్చిన ఈ కేసులో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదు.ఉరవకొండలో పరిస్థితులు ఏమిటో తెలుసనని,అయినప్పటికి కౌంటర్ దాఖలు చేయకపోవడమేమిటనీ న్యాయస్థానం ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేశవ్‌కు వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని ఆదేశించింది.

ఇందుకు గాను ఆరుగురు భద్రతా సిబ్బందిపేర్లు ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. అందులో ఇద్దరిని సెక్యూరిటీగా నియమించేందుకు తగిన ఆదేశాలు ఇస్తామని న్యాయస్థానం వెల్లడించింది. గతంలో కేశవ్‌కు టు ప్లస్ టు సెక్యూరిటీ సిబ్బంది ఉండేది.ఇటీవల వివిధ కారణాల రీత్యా ప్రభుత్వం కేశవ్‌కు భద్రతను తొలిగించింది.

వార్త

పోరాడి సాధించిన విజయాలే అత్యంత ప్రీతిపాత్రమైనవి.

-హెచ్.డబ్ల్యు. బీచర్

# ప్రాణాలు తీస్తున్న వీధికుక్కలు!

పట్టపగలు జనారణ్యంలో కుక్కల గుంపు దాడిలో నాలుగేళ్ల బాలుడు మృత్యువాతపడ్డాడు. ఇదెక్కడో అడవుల్లోనో, నిర్జన ప్రదేశంలోనో జరిగిందికాదు. విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాజధాని హైదరాబాద్ నడిబొడ్డులో ఆదివారం మధ్యాహ్నం జరిగింది ఈ ఘోర సంఘటన. రెక్కాడితే డొక్కాడని దంపతులు నిజామాబాద్ జిల్లా నుంచి కడుపుచేతపట్టుకొని భాగ్యనగరానికి వచ్చి పని చేసుకుంటున్నారు. వారి నాలుగేళ్ల కుమారుడిపై గుంపులుగా వచ్చిన వీధికుక్కలు చుట్టుముట్టాయి. జంతువును వేటాడినట్లు ఒక్కసారిగా విరుచుకుపడ్డాయి. ఎక్కడపడితే అక్కడ కొరికాయి. పులినోట చిక్కిన లేడి పిల్లలా తప్పించుకోలేని దీనపరిస్థితి ఆ చిన్నారిది. నడి రోడ్డుపై కుక్కలు విచక్షణారహితంగా కరుస్తుంటే ఆ బాలుడు చేస్తున్న ఆర్తనాదాలు అరణ్యరోదనగా మిగిలిపోయాయి. ఎవరూ అడ్డుకొని కాపాడలేకపోయారు. తీరా తండ్రి వచ్చి అడ్డుకునే సరికి జరగాల్సింది జరిగిపోయింది. రక్తపుమడుగులో రోడ్డుపై కొన ఊపిరితో కొట్టుకుంటున్న బాలుడిని తండ్రి భుజానవేసుకొని ఆగమేఘాలపై ఆస్పత్రికి చేరినా ఫలితం దక్కలేదు. ప్రాణాలు పోయాయి. హృదయవిదారక దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో చూసిన ఎంతటి బండగుండె అయినా కన్నీటిపర్యంతంకాక తప్పదు. కుమారుడిపై గంపెడు ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. ఎవరు ఏమిచ్చినా, మరెన్ని ఓదార్పు మాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. ఆ తల్లిదండ్రుల గర్భశోకాన్ని తీర్చలేవు. కుక్కల దాడిలో మరణించడం ఇది మొదటిదికాదు, చివరిది కూడా కాకపోవచ్చు. ఎన్నో జరుగుతున్నాయి. కుషాయిగూడాలో గతంలో ఇలాంటి సంఘటనలో ఎనిమిదేళ్ల బాలికను వీధికుక్కలు అత్యంత దారుణంగా కొరికి చంపాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కూతవేటు దూరంలో ఉన్న అడవి తక్కెళ్లపాడు గ్రామంలో గతంలో ఇలాంటి ఘోర సంఘటనే చోటు చేసుకున్నది. దంపతులు ఇరువురు కూలిపని కోసం వెళ్లిన సమయంలో ఇంటిముందు ఆడుకుంటున్న వారి నాలుగేళ్ల కుమారుడిపై కుక్కల గుంపు దాడి చేసి ఇష్టానుసారంగా కొరికి చంపేశాయి. ఆ సమయంలో ఆ బాలుడు చేసిన ఆర్తనాదాలు ఎవరి గుండెను కరిగించలేకపోయాయి. అంతకుముందు విశాఖపట్నంలో ఒక ఇంటిముందు ఉన్న ఒకటిన్నర సంవత్సరం శిశువును వీధికుక్కలు మూకుమ్మడిగా దాడిచేసి ముఖం నుంచి కాలిగోటి వరకు దాదాపు రెండువందలయాభై గాట్లతో బీభత్సం సృష్టించాయి. శరీరాన్ని ముక్కలు ముక్కలుగా కొరకడంతో చిన్నారి పొట్టనుంచి పేగులు కూడా బయట పడ్డాయి. ఇలా ఎందరో ప్రాణాలను హరిస్తున్నాయి. ఇక దాడుల సంగతి అటుంచితే కుక్క కరిస్తే తద్వారా వ్యాపించే రేబీస్ వ్యాధి ప్రాణాంతకంగా తయారవుతున్నది. కుక్క కాటుతో వచ్చే రేబీస్ వ్యాధితో సంభవిస్తున్న మరణాలు అధికశాతం భారతదేశంలోనే ఉన్నాయి. ఈ విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎన్నోసార్లు హెచ్చరించింది. వ్యాధి నిరోధక అనువైన టీకాలను సామాన్యులందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు చేసే ప్రయత్నాలు అంతగా ఫలించడంలేదు. తెలుగురాష్ట్రాల్లో అనేక ఆస్పత్రుల్లో కుక్క కరిచిన తర్వాత జరగాల్సిన చికిత్సకు అవసరమయ్యే మందులు లేవనే చెప్పొచ్చు. తెలంగాణలోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ వీధికుక్కల బెడద రాను రాను పెరిగిపోతున్నది. 2021లో ఇరవైనాలుగువేలమంది కుక్కకాటుకు గురికాగా 2022నాటికి అది ఎనభైవేలకు పైగా పెరిగిపోయింది. మొత్తం తెలంగాణలో ఇరవై, ఇరవై ఐదు లక్షలవరకు వీధి కుక్కలు ఉండవచ్చునని అంచనా. హైదరాబాద్‌లోనే ఐదులక్షల డెబ్బైఐదువేల వీధికుక్కలున్నట్లు మున్సిపల్ అధికారులు చెప్తున్నారు. వీటిని నియంత్రించేందుకు స్టెరిలైజేషన్ కార్యక్రమం చేస్తున్నట్లు రికార్డుల్లో రాసుకుంటున్నా పెరుగుతున్న కుక్కల సంఖ్యను పరిశీలిస్తే వాస్తవాలకు దూరంగా ఆ లెక్కలు ఉన్నాయేమోననిపిస్తున్నది. కుక్కల పునరుత్పత్తి ప్రక్రియను నియంత్రించేందుకు స్టెరిలైజేషన్ కార్యక్రమానికి ఈ ఐదేళ్లలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టారు. హైదరాబాద్‌లో నాలుగు లక్షల కుక్కలకుపైగా స్టెరిలైజేషన్ చేసినట్లు అధికారికంగానే ప్రకటిస్తున్నారు. ఇక రేబీస్ నిరోధక టీకాల కొనుగోలు, సరఫరా అంతా ఒకమిథ్యగా మారిపోతున్నది. కోట్లాది రూపాయల వ్యయం చేసి కొన్నట్లు చెప్తున్న మందులు మాత్రం అందుబాటులో ఉండడం లేదు. వీటి కొనుగోళ్లలో కూడా అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అటు మున్సిపాలిటీలు కానీ, ఇటు పంచాయతీలు కానీ నిర్దిష్టమైన కార్యక్రమాలు తీసుకోకపోవడంతో పెరిగిపోతున్నాయి. గ్రామాల్లో మనుషులపైనే కాదు పశువులపైన, గొర్రెలు, మేకలపై కూడా దాడులు చేసి తీవ్రంగా నష్టంచేస్తున్నాయి. తెలుగురాష్ట్రాల్లో అనేక మంది బాలబాలికలతోపాటు ఎంతోమంది ఈ కుక్కలబారిన పడి ప్రాణాలు వదులుతున్నా పాలకులు అంతగా శ్రద్ధ తీసుకోవడం లేదనే వాదన జరుగుతున్న సంఘటనలకు బలం చేకూరుస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు దేశంలోని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ కార్యాలయం రూపొందించిన మార్గదర్శక సూత్రాలను త్రికరణశుద్ధిగా అమలుకు అన్నిస్థాయిల్లో ప్రయత్నాలు జరగాలి. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకోవాల్సిన అవసరంఉంది. రేబీస్ చికిత్సకు అవసరమైన అన్ని మందులు మండల, కేంద్రాల్లోని అన్ని ఆస్పత్రుల్లోనూ అందుబాటులో ఉంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కుక్కకాట్లు, తద్వారా వచ్చే రేబీస్‌వ్యాధి మరెందరినో కబళించకతప్పదు.

యుద్ధ సమయంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ బ్యారన్

సరైన ప్రదేశంలో, సరైన విషయం చెప్పడం ఎంత అవసరమో, తగని చోట, తగనిమాట చెప్పకుండా ఉండటం కూడా అంతే అవసరం.



ఎమర్సన్

## ప్రజావాక్కు



### వీధి కుక్కల బెడద

గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. ప్రధానంగా కాలనీలలో వీధి కుక్కల సంచారంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా సంచరిస్తూ, వింత అరుపులతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వీటి కాటుకు గురవుతున్న వారి సంఖ్యరోజురోజుకు పెరిగిపోతోంది. ప్రతి రోజు ఏదో ఒకచోట కుక్కకాటుకు గురైన వార్తలే వినిపిస్తున్నాయి. నిన్నటి వరకూ కుక్కలు కరిచేవి. ఇప్పుడు పసిపిల్లల ప్రాణాలు తీస్తున్నాయి. మూగజీవులను ఏమీ చేయవద్దని చెప్పే పెద్ద మనుషులు, అవి పిల్లల ప్రాణాలు తీస్తుంటే నోరు మెదపకపోవడం శోచనీయం. అధికారులు చోద్యం చూస్తున్నారు ఇప్పటికైనా అధికారులు మేల్కొని కుక్కల నియంత్రణకు తగు చర్యలు చేపడితే బాగుంటుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### దేశంలో రోజుకో రాజకీయ వేడి

రాష్ట్రాభివృద్ధి, ఢిల్లీ మేయర్ ఎన్నిక మూడు సార్లు వాయిదా పడి సుప్రీంకోర్టు జోక్యంతో ఒక కొలిక్కి వచ్చింది. లెఫ్టినెంట్ గవర్నర్‌ద్వారా అక్కడిఇతర ప్రజాప్రతినిధుల్నిఎన్నికకు ముందే నామి నేట్‌చేసి, వారిసంఖ్యాబలంతో పదవిని లాక్కుందామనుకుంది. అయితే నామినేట్ అయిన సభ్యులకు ఓటింగ్ హక్కు ఉండదు. ఆ నియమాన్ని వేరేలా నిర్వహించి లాభం పొందుదామన్న ఆశని సుప్రీంకోర్టు స్పష్టంగా కొట్టిపడేసింది. ఆ నగరపాలక సంస్థలో మేయర్‌ని ప్రజల ద్వారా ఎన్నికయిన వారికే వారితరపునఎన్నుకునే హక్కుందనినామినేటెడ్ సభ్యులకు అలాంటి హక్కులేదని చెప్పి ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడింది. ఢిల్లీ మేయర్ ఎన్నికల విషయంలో బిజెపిని తప్పుపట్టగలం కానీ శివసేన విషయంలో అలాఅనలేం. ఈ కేసు కూడా సుప్రీం దగ్గరకు చేరింది. ఏతావాతా అనుకునేదేమిటంటే దేశంలో రాజకీయంగా అనవసరపు వేడి పెరిగింది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వేసవి జాగ్రత్తలు

రాష్ట్రంలో వేసవి ఉష్ణోగ్రతలు ఫిబ్రవరినెల నుండే ఎక్కువగానమోదు అవుతున్నాయి. ఆరోగ్యశాఖ తగు సూచనలు ఇవ్వాలి. వడగాలులు ఇంకా ఎక్కువగా అయ్యే అవకాశం ఉంది. కరోనాసమయంలో వలే ఆరోగ్యసూత్రాలు పాటించాలి. చంటిపిల్లల నుండి వృద్ధుల వరకు శారీరకంగా ఎండ వేడికి తట్టుకోలేనివారి గురించి ప్రభుత్వం ఆలోచించి నూతనసంక్షేమపథకం ప్రారంభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### విద్యాసంస్థల్లో కుల వివక్ష?

ప్రతిష్టాత్మక జాతీయ విద్యాసంస్థలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు నాలుగురోజుల వ్యవధిలో ఆత్మహత్యలకు పాల్పడటం కలవరపరుస్తోంది. ఒత్తిడినంతటినీ అధిగమించి ఐఐటిలలో సీటు సంపాదించడం సాధారణ విషయంకాదు. ఇలాంటి ముగ్గురు విద్యార్థులు ఈ నెల ప్రతిష్టాత్మక బాంబే మద్రాస్ ఐఐటిలు, కాలికట్ ఎన్ఐటిలో ప్రాణాలు తీసుకున్నారు. ఉన్నత విద్యాసంస్థల్లో వ్యవస్థాగతఅసమానతలు, వివక్ష, విద్యకు సంబంధించిన తీవ్రమైన ఒత్తిడి బలవన్మరణాలకు ప్రధాన కారణమని ప్రాథమికంగా తేలింది. ఇందులో ఒక విద్యార్థి కులం ఆధారంగా తీవ్ర వివక్షకుగురవడం, ర్యాగింగ్‌వల్లే దర్శన్ బలవన్మరణానికి పాల్పడ్డాడంటున్నతోటివిద్యార్థులు, అక్కడిఅధ్యాపకుల వాంగ్మూలాన్ని తీసుకుని దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయించడం అత్యవసరం. ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సైతం సంస్థాగత అసమానతలు, వివక్ష కొనసాగుతున్నాయి. ఫలితంగా విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు. ఇప్పటికైనా పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ద్వంద్వ ప్రమాణాలు తగదు!

ముఖ్యమంత్రిగారు పన్నుల భారం పెంచి ప్రజలకు చేసింది ఏమీ లేకపోగా తరచూ తమ పార్టీ నేతలను ప్రజల మధ్యకు వెళ్లమంటున్నారు. మరి అదే ప్రతిపక్షాలు వెళుతుంటే పలు ఆంక్షలు పెట్టి వారిని వేధింపులకు గురిచేస్తున్నారు. బెయిల్ మీద ఉన్న ముఖ్యమంత్రి రాజకీయ అధికారంతో ప్రత్యర్థులపై తప్పుడు కేసులు బనాయించి, వేధింపులకు గురి చేయడం సబబు కాదు. ఇంకా అధికారంలో కొనసాగేది కొద్దికాలమే! ఇలాంటి దుర్మార్గపు పోకడలకు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### అనైతిక చర్య

రాష్ట్రంలో కొన్ని నగర పాలక సంస్థలు స్మశానాల్లో శవం దహనానికి మూడు నుండి ఐదు వేల దాకా పేద, గొప్పా అన్న బేధం లేకుండా అధికారికంగా వసూలు చేస్తున్నారు. ఇటువంటి నిర్ణయంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతున్నాపాలకులు వెనుకడుగు వేయకపోవడం ఆందోళనకరం. పట్టణ, స్థానిక సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా కొన్ని సేవలు ఉచితంగా అందించాల్సి ఉంది. స్మశాన సేవలు ఈ ఉచిత కోవలోకే చెందుతాయి. ప్రజల నుండి భారీగా వసూలు చేసే పన్నులను ఈ ఉచిత సేవలకు వినియోగించాల్సి ఉంది.

-ఎన్. రామారావు, శ్రీకాకుళంజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పెరుగుతున్న ధరలను నియంత్రించలేరా?

**ప్రభుత్వమే తమ వద్ద నిలువ ఉన్న ధాన్యాన్ని విదేశీ మారకద్రవ్యం కోసం అమ్ముతుంది. ఈ లాభాపేక్ష లేకుండా నిల్వపెట్టిన సరుకులను మార్కెట్లోకి తరచుగా విడుదల చేస్తే ధరల పెరుగుదల నుంచి ప్రజలను కాపాడవచ్చు. ఇప్పటికే భారతదేశం నుండి ఇతర దేశాలకు యువత ఎక్కువ శాతం వలసపోతుంది. 36శాతం ప్రజలు ఇతర దేశాల్లో నివసించడానికి ఇష్టపడుతున్నారని ఇంటర్నేషనల్ సంస్థ ఒకటి పేర్కొంది. దేశంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులున్నాయని ప్రజలు ఎంత మొత్తుకున్నా ప్రభుత్వాలు మాత్రం ఎన్నికలపైనే దృష్టి కేంద్రీకరించి ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి, మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.**

డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి

భారత ఆర్థిక వ్యవస్థ పర్చేసింగ్ పవర్ ప్రాపర్టీ (పిపిపి) లెక్కలను బట్టి 3.36 ట్రిలియన్ డాలర్ జిడిపితో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. డాలర్ మారక ద్రవ్య విలువను బట్టి చూసినా భారత్ 691.87 బిలియన్ డాలర్ల జిడిపితో ప్రపంచంలో ఐదవ స్థానంలో ఉంది. నేటి భారత ఆర్థికవ్యవస్థ పెరుగుదలకు సేవల రంగమే దోహదపడుతున్నప్పటికీ పనిచేసే జనాభాలో మూడింట రెండువంతుల మంది వ్యవసాయంలోనే నిమగ్నమై ఉన్నారు. ప్రపంచ బ్యాంకు తలసరి ఆదాయ ప్రాతిపదికన నాలుగు విధాలుగా విభజించింది. నిమ్మ వర్గ దేశాలు తలసరి వార్షిక ఆదాయం 875 డాలర్ల కంటే తక్కువగా ఉండడం, అల్ప మధ్యస్థ ఆదాయ వర్గ దేశాల తలసరి వార్షిక ఆదాయం 875-3465 డాలర్ల మధ్య ఉండడం, అధిక మధ్యస్థ ఆదాయవర్గ దేశాల తలసరి ఆదాయం 3465-10,725 డాలర్ల ఉన్నాయి. అధిక ఆదాయ వర్గ దేశాల తలసరి వార్షిక ఆదాయం 10,726 డాలర్ల కంటే ఎక్కువగా ఉండడం. 2005 భారత తలసరి వార్షిక ఆదాయం 720 డాలర్లు. కనుక భారత్ నిమ్మ ఆదాయవర్గ దేశంగా పరిగణించబడుతుంది. దేశ పారిశ్రామిక జనాభాలో 58శాతం మంది ప్రాథమిక రంగంలో నిమగ్నమై ఉన్నారు. స్థూల జాతీయ ఉత్పత్తిలో 19.4 శాతం ఆదాయం వీరి ద్వారా లభిస్తుంది. ఉక్రెయిన్ యుద్ధప్రభావంగా ప్రపంచవ్యాప్తంగానే కార్మిక వ్యవస్థలపై ప్రభావం చూపింది. ప్రాశ్చాత్య దేశాలేకాకుండా దక్షిణాసియా కూడా దీనిబారిన పడింది. శ్రీలంక ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉంది. వివిధకారణాల వల్ల పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ కూడా క్షీణదశకు చేరుకుంది. బంగ్లాదేశ్ ఎకానమీ మాత్రం చాలా విషయాల్లో రాణిస్తుంది. సవాళ్లను కూడా ఎదుర్కొంటుంది. దక్షిణాసియా దేశాల్లో భారతదేశ ఆర్థిక వ్యవస్థ మిగతా వాటికన్నా మరింత స్థిరంగా మెరుగైన స్థితిలో ఉంది. అయితే ఇతర దక్షిణాసియా దేశాలతో భారత్‌ను పోల్చలేం అని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం పాశ్చాత్య దేశాల ఆర్థిక వ్యవస్థలో క్షీణదశ ఉంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ మాత్రం పురోగమిస్తుంది. కానీ భారత ప్రజల వ్యక్తిగత ఆదాయం పాశ్చాత్య దేశాల స్థాయికి చేరుకోవడానికి చాలా సమయం పడుతుంది. భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో ఎన్నో ఏళ్ల ప్రభుత్వ సామ్యవాద విధానాన్ని ఆచరించడమే కాక ప్రైవేట్ సెక్టార్ విదేశీ వాణిజ్యం విదేశీ పెట్టుబడులను నియంత్రించింది. 1990 మొదలు ఆర్థిక సంస్కరణల ద్వారా ప్రభుత్వం విదేశీ వ్యాపారంపై నియంత్రణలు తగ్గించి మార్కెట్ వ్యవహారాలను సులభతరం చేసింది. అయితే ప్రభుత్వ ఆధీనంలోని పరిశ్రమలను ప్రైవేటీకరణ మాత్రం నెమ్మదిగాసాగుతుంది. పెరుగుతున్న జనాభాకు మౌలిక వసతుల కొరత, పెరుగుతున్న అసమానత, నిరుద్యోగం 1980 నుండి పది శాతం మాత్రమే తగ్గినా పేదరికం ఇవన్నీ భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న ఆర్థిక సామాజిక సమస్యలు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం పరిస్థితుల



కారణంగా కొన్ని దేశాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ యేడాదిలో మాంద్యం మరింత తీవ్రంగా ఉండవచ్చునని ఆర్థికనిపుణులు హెచ్చరిస్తున్నారు. 2022 ప్రపంచ వృద్ధిరేటు 2.2 శాతం, 2023లో ఇది 2.7శాతానికి పడిపోతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) నిరుడు అక్టోబరులోనే వెల్లడించింది. ఈ లోగా డలర్ సాధారణంగానే బలపడుతుంది. 2008- 09 ఆర్థిక మాంద్య కాలంలో డాలర్ సూచి 71 నుంచి 89కి పెరిగింది. ఆ తర్వాత కిందికి వచ్చింది. అంటే సాధారణంగా మాంద్యం సమయంలో డాలర్ తొలుత బలపడి తర్వాత బలహీన పడుతుంది. విదేశాలపై ఉన్నట్టే ఒకవేళ భారత్‌పైన మాంద్య ప్రభావం ఉంటుందని భావించినా ఆర్థిక మాంద్యకాలం నుంచి విదేశీ పెట్టుబడులు భారత్‌లో విశేషంగా ప్రవహించి ఆ ప్రభావం కొన్నాళ్లు కొనసాగుతుందని చరిత్ర చెబుతుంది. 2008-09 ఆర్థిక సంక్షోభ సమయంలో భారత్ నుంచి 1200 కోట్ల డాలర్ల మేర ఈక్విటీ వెనక్కి తరలిపోయింది. 2009లో మార్చి, జూన్ మధ్య తిరోగమనం పట్టడంతో తిరిగి ఈక్విటీ రూపంలోపెట్టుబడులు భారత్‌లోనికి రావడం మొదలయ్యాయి. అదేయేడాది మార్చి, డిసెంబర్ కాలంలో 1800 కోట్ల డాలర్ల మేర విదేశీ పెట్టుబడులు భారత్‌లోకి వచ్చాయి. దీన్నిబట్టి మాంద్యప్రభావం తీవ్రరూపం దాల్చడానికి స్వల్పకాలమే ఉంటుందని చెప్పవచ్చు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఈ యేడాదిలో ముగిస్తే చమురు ధరలు మళ్లీ పెరిగే అవకాశం లేకపోలేదు. అంతర్జాతీయ మార్కెట్లో భారత్ రూపాయి కొంతకాలంగా పతనమవుతూ వచ్చింది. డాలర్ బలపడడం ముడి చమురు ధరలు విపరీతంగా పెరగడం, విదేశీ పెట్టుబడులువెనక్కి తరలిపోవడమే ఇందుకు ప్రధాన కారణాలు. గత సంవత్సరకాలంగా నిత్యావసరాల ధరలు అన్ని పెరిగిపోతుంటే ప్రభుత్వం చేష్టలు డిగి ఉండిపోయింది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ప్రభుత్వ చర్యలు మాత్రం ప్రజలకు ఉపయోగపడే విధంగా లేవని నిపుణులు అంటున్నారు. దేశంలో ప్రజలందరికీ కావాల్సిన నిత్యావసరాలను మనమే పండిస్తున్నాం. కావున ధరలు పెరగకూడదు. కానీ జరుగుతున్నది అదే. మార్కెట్ తాలూకా కొనుగోళ్లు, అమ్మకాలు సాఫీగా జరగడానికి బాధ్యత వహించాల్సిన ప్రభుత్వాలే స్వయంగా వ్యాపార వర్గాల అనుకూలతలను చూడడం వల్ల వ్యాపారులు ఇష్టానుసారంగా సరుకులు నిల్వ చేస్తూ కొరతలను సృష్టిస్తూ ధరలను పెంచుతున్నాయి. పైగా ప్రభుత్వమే తమ వద్ద నిలువ ఉన్న ధాన్యాన్ని విదేశీ మారకద్రవ్యం కోసం అమ్ముతుంది. ఈ లాభాపేక్ష లేకుండా నిల్వపెట్టిన సరుకులను మార్కెట్లోకి తరచుగా విడుదల చేస్తే ధరల పెరుగుదల నుంచి ప్రజలను కాపాడవచ్చు. ఇప్పటికే భారతదేశం నుండి ఇతర దేశాలకు యువత ఎక్కువ శాతం వలసపోతుంది. 36శాతం ప్రజలు ఇతర దేశాల్లో నివసించ డానికి ఇష్టపడుతున్నారని ఇంటర్నేషనల్ సంస్థ ఒకటి పేర్కొంది. దేశంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులున్నాయని ప్రజలు ఎంత మొత్తుకున్నా ప్రభుత్వాలు మాత్రం ఎన్నికలపైనే దృష్టి కేంద్రీక రించి ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి, మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# సెల్ మత్తులో యువత చిత్తు

ఐ.పి.రావు

నేటి ప్రపంచానికి పెను సవాలుగా పరిణమించిన నూతన నిశబ్ద సమస్య సెల్ వినియోగం. ఎంతో మంచికి దోహదం చేస్తుంది అని భావించిన సెల్‌ఫోన్ నేడు ఇదో పెద్ద సమస్యగా మారుతుంది. ముఖ్యంగా యువత జీవితాలను ప్రభావితం చేస్తుంది. శారీరక మానసిక అనారోగ్యాలకు కారణమవుతున్నది. మనదేశంలో సగటున యువత రోజుకు 9 గంటలకుపైగా సెల్ వాడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఐదు గంటలు దాటి సెల్‌వాడితే 'సెల్ అడిక్షన్'గా భావించాలని మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు. 8-12 సంవత్సరాల పిల్లలు రోజురోజుకు 8 గంటలు సెల్ వాడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దేశంలో 4.7 శాతం జనాభా రోజుకు 9 గంటలు సెల్ మత్తులో జోగుతున్నారు. దీంతో భవిష్యత్తులో యువత శారీరక మానసిక అసహజ లక్షణాలతో అనారోగ్యాలకు గురవుతున్నారు అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో భారత్‌లో ప్రజలు 12 శాతం సెల్ అడిక్టెడ్‌గా మారనున్న నేపథ్యంలో ఇకనైనా తల్లిదండ్రులు తమ పిల్లల సెల్ వినియోగంపై దృష్టి సారించాలి. లేకపోతే పెను అనారోగ్యాలతోపాటు, అసాంఘిక శక్తులుగా మారే అవకాశం కనబడుతుంది. ఇప్పటికే బ్రిటన్‌లో 10శాతం జనాభా సెల్ అడిక్టెడ్ అయ్యారు. సెల్ వినియోగంతో ప్రపంచ కుగ్రామంగా మారి అనేక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలు మనకు అందుబాటులోకి వచ్చాయి. కానీ అదే సమయంలో యువత, పిల్లలు, సోషల్ మీడియాలో సంచరిస్తూ వారి భవిష్యత్తును పణంగాపెట్టడం, కెరీర్ పాడుచేసుకుంటున్నారు. కరోనా కాలంలో 'ఆన్‌లైన్ చదువులు' పేరిట సెల్‌ఫోన్లు ప్రతీ ఒక్కరికీ చేరువైంది. ముఖ్యంగా విద్యార్థుల చేతిలో ఆయుధంగా మారింది. చదువుల మాట అలావుంచితే ఎక్కువ మంది వీడియోగేమ్స్, పోర్న్‌సైట్లు, రకరకాల వెబ్‌సైట్లు చూస్తూ కాలక్షేపం చేయడం జరుగుతుంది. చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లు, స్నేహాలపై శ్రద్ధపెట్టకపోవడం పెద్ద లోపం. తల్లిదండ్రులతో కలిసి ఉన్నా, ఎవరి సెల్‌తో వారు కాలక్షేపం చేయడంతో, వారి మధ్య ఉండే ప్రేమ, అనురాగం, మానవీయ కుటుంబ సంబంధాలు క్షీణించి, చివరికి ఒంటరి



జీవితాలుగా దుర్భరం అవుతున్నాయి. చివరికి పెళ్లిళ్లు వద్దు, ఒంటరి జీవితాలు ముద్దు అనే స్థాయికి నేటి యువత దిగజారడం బాధాకరమైన విషయం. అలాగే ఇతరులు వ్యక్తిగత జీవితంలో ప్రవేశించి, అనేక జీవితాలను అస్తవ్యస్తం చేయడం జరుగుతుంది. అక్రమ సంబంధాలు, సైబర్‌క్రైమ్, టెర్రరిజం, మత్తుదందాలకు సెల్ ఆలంబనగా మారుతుంది. ఫేక్‌న్యూస్, ఫ్లాష్ న్యూస్ వంటి సమాచారాలతో తప్పుడు ప్రచారంచేయడం, సమాజంలో రకరకాల ఉద్రిక్తతలకు కారణం అవుతుంది. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ముఖ్యంగా కరోనా కాలంలో సెల్ ఎంత ఉపయోగపడిందో, సరైన పద్ధతిలో వాడకపోతే అంతకంటే ప్రమాదాలకు కారణం అవుతుంది అందరూ గ్రహించాలి. వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రాం వంటి సామాజిక మాధ్యమాల్లో సంచరిస్తున్న పిల్లలారా, యువత తమ కెరీర్ మలచుకోవడంలో ఈ నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మంచి ఉన్నతస్థాయిలో ఉండేవిధంగా తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలి. ఇప్పటికే కొంతమంది సృజనాత్మకతతో ముందుకు సాగుట అభినందనీయం. అయితేఎక్కువ మంది సెల్ దుర్వినియోగం చేస్తున్నారు. బాత్‌రూంలో కూడా నూటికి 40 శాతం మంది, పడుకునే వరకు 71 శాతం మంది సెల్ వాడకం చేస్తున్నారు అని సమాచారం. దీంతో శారీరక మానసిక అశాంతికి లోనవుతున్నారు. ముఖ్యంగా తరచూ చికాకు పడటం, కోపానికి గురవుతున్నారు. సెల్‌ఫోన్ వినియోగం కూడా చట్టానికి అనుగుణంగా ఉండాలి. లేనట్లయితే శిక్షలకు గురయ్యే పరిస్థితి ఉంది అని ప్రతి వినియోగదారులు గ్రహించాలి. ఫేక్ న్యూస్, వివక్షత, ఉద్రిక్తతలకు కారణం అయ్యే సమాచారం, విద్వేష ప్రసంగాలు ప్రసారం చేయరాదు. ఫార్వర్డ్ చేయరాదు. ప్రభుత్వం నిషేధించిన వెబ్‌సైట్లు, యాప్‌లు, వ్యక్తులు, సంస్థలతో సంబంధాలు కలిగి ఉండరాదు. ముఖ్యంగా మనకు తెలియని వారితో సమాచారసంబంధాలు కలిగిఉండరాదు. ఏమైనాతప్పుడు సమాచారం, బెదిరింపులు మన దృష్టికివచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. అవసరమైనన్యాయపరమైన సలహాలు సూచనలు తీసుకోవాలి. నేటి బాలలే రేపటి పౌరులు అని అంటారు. కావున నేటితరాన్ని సక్రమమార్గంలో పయనించడానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి, మంచి మేధావులుగా తయారవడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు తమదైనరీతిలో కీలకపాత్ర పోషించాలి. ●

# మావోల మరణ మృదంగం ఇంకానా?



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

మతిలేని మావోయిస్టుల మరణ మృదంగం కొనసాగుతోంది. హింసా ఘటనలు పెచ్చరిల్లుతున్నాయి. ప్రపంచం గొప్ప పరివర్తన చెంది పయనిస్తుండగా ఈ వికృత అనాగరిక, అహేతుక మారణకాండ ఏ రకంగా ఆమోదించదగ్గ అంశమవుతున్నదన్న వివేకం మరిచి దశాబ్దాలుగా ఇలా అంధత్వంతో సాగితే ఏ ప్రజలకు మేలు జరుగుతోంది? ఇది మిలియన్ డాలర్ల ప్రశ్న! తాజాగా ఛత్తీస్‌గఢ్ రాజ్‌నంద్‌గావ్, బీజాపూర్ జిల్లాల్లో ముగ్గురు భద్రతా జవాన్లను పొట్టన పెట్టుకున్నారు. ఒకే రోజు ఈ రెండు జిల్లాల్లో వేర్వేరు ఘటనల్లో మావోయిస్టులు ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారు. రాజ్‌నంద్‌గావ్ జిల్లా బోకతలాబ్ పోలీసుస్టేషన్ పరిధిలోని గొందియా చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసులపై ఉదయమే దాడి చేయగా ఇద్దరు జవాన్లు అక్కడికక్కడే మరణించారు. వారి ద్విచక్ర వాహనాన్ని దగ్ధం చేశారు. అలాగే బీజాపూర్ జిల్లాలో ఓ వివాహ వేడుకలో పాల్గొన్న జవాన్ గొంతుకోసి కిరాతకంగా హతమార్చారు. బీభత్సం సృష్టించారు. పన్నీరాం అనే జవాన్ బెల్జార్ అనే గ్రామంలో బంధువుల ఇంట్లో పెళ్లికి వెళ్లగా అక్కడే మావోయిస్టులు అతడిని హతమార్చారు. ఇది ఏ రకమైన 'వర్గకసి' అనిపించుకుంటుందో, ఎలాంటి మర్యాదనో మావోయిస్టులకే తెలియాలి. ఓవైపు అనేక మంది మావోయిస్టులు లొంగిపోతుండగా, అరెస్టు అవుతుండగా ఆ ఉద్యమం పట్ల విరక్తి చెందిన వారు విరమించుకుంటుండగా ఇలా హత్యాకాండకు పాల్పడితే ఏటి అర్థం? ఇవి నైరాశ్యంతో చేసిన దాడులని భావించాలి. ఛత్తీస్‌గఢ్‌లో ఇటీవలనే 34 మంది మావోయిస్టులు లొంగిపోయినట్టు పోలీసులు ప్రకటించారు. వీరిలో కొందరు కీలక మావోయిస్టులు, లక్ష రూపాయల రివార్డు గల నలుగురు మావోలు పురుషులు-స్త్రీలు ఉన్నారు. జన మిలీషియా, దండకారణ్య గిరిజన (ఆదివాసీ) రైతు కూలీ సంఘం నాయకులు, లోకల్ గెరిల్లా స్క్వాడ్ (ఎల్‌జిఎస్) దళసభ్యులు సైతం లొంగిపోయిన వారిలో ఉండటం గమనార్హం. ఒక ప్రముఖ పత్రిక కథనం ప్రకారం ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఒడిశా రాష్ట్రంలోని ఒక్క మల్కన్‌గిరి జిల్లాలోనే ఇటీవలకాలంలో 900 మంది మావోయిస్టు మిలీషియా కార్యకర్తలు పోలీసులకు లొంగిపోయారు. ఈ క్రమంలో ఆయుధాలు-యూనిఫారాలు సైతం పోలీసులకు అప్పగించారు. క్రియాశీలక కార్యకర్తలు మావో కార్యక్రమాల పట్ల తమకు విశ్వాసం లేదని, తమ జీవితాలను వారు బాగుపరచలేరని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. ఇది కేవలం ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఏఓబి, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ తదితర ప్రాంతాలలోనే కాదు అంతటా కనిపిస్తున్న దృశ్యం. వినిపిస్తున్న మాటలు. ఛత్తీస్‌గఢ్‌లో ప్రవేశపెట్టిన 'లోన్‌వరాటు' (మీ ఇంటికి మీరు తిరిగిరండి' అన్న పథకం మావోయిస్టుల్లో చేరిన ఆదివాసీలను విశేషంగా ఆకర్షిస్తోంది. అలా లొంగిపోయిన వారికి పెద్దఎత్తున సహాయసహకారాలు అందిస్తూ జనజీవన స్రవంతిలో వారు గౌరవంగా జీవించేందుకు అవసరమైన వనరులను ప్రభుత్వం కల్పిస్తుండడంతో ఎక్కువ మంది మిలీషియా సభ్యులు, దళ సభ్యులు లొంగిపోతున్నారు. ఈ రకమైన సమాచారం పత్రికల్లో తరచూ కనిపిస్తూనే ఉంది.



ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో సైతం ఈ రకమైన దృశ్యాలు కనిపిస్తాయి. గత డిసెంబర్ ఆఖరులో 34 మంది మిలీషియా సభ్యులు లొంగిపోయినట్టు, వారి వద్ద నుంచి పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు, మరెంతో కీలక సమాచారం సేకరించినట్టు ఆ జిల్లాఎస్పీ సతీష్‌కుమార్ ప్రకటించారు. గత జూన్‌లో మరో 33 మంది మావోయిస్టులు కూడా లొంగిపోయారు. వారిలోనూ కొందరు కీలక మావోయిస్టు సభ్యులు, దళాల్లో పనిచేసిన వారున్నారు. వీరిలో చాలామంది తాము 'అభివృద్ధి'ని కోరుకుంటున్నామని విధ్వంసాన్ని కాదని నిర్ద్వందంగా ప్రకటించడం గమనార్హం. రోడ్లు, పాఠశాలలు, వైద్యసౌకర్యాలు, రవాణా సదుపాయాలు కావాలని కోరుతున్నారు. పెదబయలు, జాడిగూడ తదితర మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల ప్రజల్లో పెద్ద ఎత్తున 'మార్పు' కనిపిస్తోంది. బయటి ప్రపంచాన్ని దగ్గరగా చూస్తూ తమకూ అలాంటి సౌకర్యాలు సదుపాయాలు ఉండాలని ఆశిస్తున్నారు. ఈ రకమైన భావన కేవలం ఏఓబి, దండకారణ్య ప్రాంతంలోనే కాదు అంతటాకనిపిస్తోంది. ఆదివాసీలు ఈ విధమైన ఆకాంక్షను అనేక మాధ్యమాల ద్వారా వెలిబుచ్చుతున్నారు. లొంగుబాట్ల సమయంలో పోలీసుల ముందు వ్యక్తపరుస్తున్నారు. స్థానిక మీడియా, యూట్యూబ్ ఛానళ్లతో మాట్లాడుతూ యువత ఇదే అభిప్రాయం ముక్తకంఠంతో చెబుతోంది. అభివృద్ధి అంతగా లేని సమయం, సందర్భంలో మావోయిస్టుల మాటలు, పాటలు ఆకర్షించడంతో అటుగా వెళ్లిన వారు ఇప్పుడు కళ్లముందు కనిపిస్తున్న అభివృద్ధి, సౌకర్యాలను తిలికిస్తూ, తమ పిల్లలయినా సౌకర్యవంతంగా, ప్రశాంతంగా జీవించాలన్న ఆశ-ఆకాంక్షలతో మావోయిస్టుల ప్రభావం నుంచి బయటపడుతున్నారు. ఇది పెద్ద ఎత్తున ప్రారంభమవడంతో సాయుధ మావోయిస్టుల కాళ్ల కింద భూమి కంపించసాగింది. ఆదివాసీలపై ఇంతకాలం ఉందనుకున్న పట్టుసడలుతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరో పక్క సిఆర్‌పిఎఫ్ క్యాంప్‌లు దండకారణ్యం అంతటా వెలుస్తూ ఉండడంతో, ప్రజలతో వారు మమేకమై వైద్యశిబిరాలు నిర్వహిస్తూ ఉపాధి మార్గాలు చూపుతూ, వారితో కలిసి వేడుకల్లో పాల్గొనడం పెరగడాన్ని జీర్ణించుకోలేని మావోయిస్టులు ఇలా జవాన్లను హతమారుస్తున్నారు. ఇది మతిఉన్న చర్యగా మెడమీద తలకాయ ఉన్నవారెవరూ భావించరు. ఇన్నాళ్లుగా మావోయిస్టులు చెప్పిందేమిటి? చెబుతున్నదేమిటి? దండకారణ్యంలో సమాంతర ప్రభుత్వం తమ ఆధ్వర్యంలో కొనసాగుతోందని పెద్దఎత్తున ప్రచారం చేసుకున్నారు. అది పూర్తిగా డొల్ల అని తేలిపోయింది. వందలాది, వేలాది మంది మిలీషియా సభ్యులు లొంగిపోతూ ఉంటే వేలాది సిఆర్‌పిఎఫ్ క్యాంప్‌లు వెలుస్తుంటే సమాంతరం ప్రభుత్వానికి తావెక్కడిది? ప్రజాస్వామ్యంలో విమర్శకు తావుంటుంది తప్ప ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి తావు ఉండదు. ఈ మౌలిక విషయాన్ని విస్మరించి మావోయిస్టులు ఇంకా, ఇంకా మరణ మృదంగాన్ని కొనసాగించడంలో ఇసుమంతైనా విజ్ఞత కనిపించదు. ప్రజలు నగరాల్లో, పట్టణాల్లో, పల్లెలు, ఆదివాసీ గూడాల్లో ఎక్కడ ఉన్నా అందరి క్షేమం, సంక్షేమం, అభివృద్ధికోసం పాటుపడటంలో అర్థం, పరమార్థం ఉంది తప్ప హత్యాకాండ, విధ్వంసకాండలో కాదు. పేదల పక్షపాతంతో పనిచేస్తామని చెప్పుకునే వారు ఈ విషయంలో మరింత మెలకువ ప్రదర్శించాల్సిన అవసరముంది. ప్రపంచమిప్పుడు కృత్రిమమేధ, టెక్నాలజీ ఇరుసుపై తిరుగుతోంది. సేవల ద్వారానూ సంపద సృష్టిస్తున్నారు. ఈ గొప్పమార్పును పరిణామాన్ని మావోయిస్టులు పరిగణనలోకి తీసుకోకుండా ఇంకా కాలం చెల్లిన సిద్ధాంతాలు, సూక్తుల ఆధారంగా ప్రణాళికలు రచిస్తే ఎలా? కాలానుగుణమైన మార్పును ఆహ్వానించడం అందరికీ శ్రేయస్కరం! ప్రజాక్షేమం అభివృద్ధి కొరవడినప్పుడు మార్క్సిజంఎందుకు? మావోయిజం ఎందుకు? అన్న ప్రశ్నలు సహజంగానే పెల్లుబుతాయన్న మాటను మావోయిస్టులు ఇప్పటికైనాగ్రహిస్తారని విశ్వసిద్దాం. ●

# రష్యాలో చైనా దౌత్యవేత్త వాంగ్‌యీ పర్యటన

# ఉన్నతస్థాయి నేతలతో భేటీ



## ఉక్రెయిన్ విషయంలో రష్యాకు చైనా మద్దతు?

**మాస్కో, ఫిబ్రవరి 22:** ఉక్రెయిన్‌పై రష్యా చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్ మొదలై యేడాది పూర్తికానున్నవేళ చైనా ఉన్నతస్థాయి దౌత్యవేత్త వాంగ్‌యీ మాస్కోను సందర్శించారు. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభమైన తర్వాత చైనా నుంచి ఉన్నతస్థాయి దౌత్యవేత్త రష్యాకు వెళ్లడం ఇదే తొలిసారి. గత నెలలోనే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్..వాంగ్‌ను విదేశీ వ్యవహారాల సలహాదారుగా నియమించారు. దాంతో, ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. వాంగ్ 8 రోజులుగా అంతర్జాతీయ పర్యటనల్లో ఉన్నారు. ఇప్పటికే ఫ్రాన్స్, ఇటలీ, హంగేరీలను ఆయన సందర్శించారు. జర్మనీలోని మ్యూనిక్‌లో ఇటీవల జరిగిన సదస్సులో కూడా వాంగ్ పాల్గొన్నారు. తాజాగా మాస్కోకు వెళ్లారు. ఈ పర్యటనలో వాంగ్..రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ నికోలాయ్ పత్రు షేవ్‌తో భేటీ అయ్యారు. ఈ విషయాన్ని చైనా విదేశాంగశాఖ పేర్కొంది. ప్రచ్ఛన్న యుద్ధ(కోల్డ్‌వార్) మనస్తత్వం, కూటమి ద్వారా ఘర్షణలు పడే ధోరణిని వ్యతి రేకించాలని ఇరువురు నేతలు అంగీకారానికి వచ్చినట్లు వెల్లడించింది. ఈ మాటలు అమెరికాను లక్ష్యంగా చేసుకొని వాడినట్లు అనిపిస్తోంది. నాటో కూటమిలో అమెరికా కీలక భాగస్వామి అన్నది తెలిసిందే. గతంలో ప్రపంచ ఆధిపత్యం కోసం రష్యాతో కోల్డ్‌వార్ జరిపిన నేపథ్యం కూడా అమెరికాకున్నది. బుధవారం రష్యా విదేశాంగమంత్రి లవ్రోవ్‌తోనూ వాంగ్ భేటీ అయినట్లు రష్యా అధికారిక మీడియా టాస్ తెలిపింది. ఓవైపు ఉక్రెయిన్ విషయంలో అమెరికా, రష్యా మధ్య మాటల యుద్ధం..మరోవైపు చైనా నిఘా బెలూన్ల విషయంలో అమెరికా హెచ్చరికలు..ఈ నేపథ్యంలో శత్రువుకు శత్రువు తమకు మిత్రుడు అన్న సంప్రదాయిక సూత్రీకరణ రష్యా, చైనాల మధ్య మైత్రికి కారణం కాగలదని అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. చైనా నుంచి రష్యాకు మద్దతు లభించే అవకాశమున్నదని అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇప్పటికే అంచనా వేశారు. ఉక్రెయిన్‌పై ముప్పేట దాడుల కోసం చైనా నుంచి రష్యాకు ప్రమాదకర ఆయుధాలను తరలించే అవకాశమున్నదని కూడా బ్లింకెన్ నుంచి అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ విషయంలో తాము అప్రమత్తంగా ఉన్నామని చెప్పిన బ్లింకెన్.. రష్యాకు సహకరిస్తే తీవ్ర పరిణామాలుంటాయని చైనాను హెచ్చరించారు.



# ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ముగింపులో

# భారత్‌సాయం కోరిన ఫ్రాన్స్

**పారిస్, ఫిబ్రవరి 22:** ఉక్రెయిన్‌పై రష్యా చేపట్టిన యుద్ధానికి దాదాపు యేడాది పూర్తికావస్తున్న నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానానికి ముందు కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. యుద్ధాన్ని ముగించేలా సాయం చేయాలని ఫ్రాన్స్ దౌత్యవేత్తలు భారత్‌ను కోరారు. ఆ దేశ దౌత్య వర్గాల కథనం మేరకు భారత్, రష్యా ప్రభుత్వాల మధ్య కీలక సంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంబంధాలను వాడుకొని శాంతిని నెలకొల్పేలా సాయం చేయాలని భారత్‌ను కోరాం. కానీ అది సుదీర్ఘ ప్రక్రియ' అని ఆ వర్గాలు వెల్లడించాయి. భారత్-ఫ్రాన్స్ మధ్య మంచి సంబంధాలున్నాయి. దీంతో ఈ రెండు దేశాలు అన్ని రకాల అంశాలపై చర్చించుకొంటాయని ఫ్రాన్స్ అధికారులు పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండిస్తూ త్వరలో ఐక్య రాజ్యసమితిలో తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. దీనికి భారత్ గైర్హాజరయ్యే అవకాశాలపై ఫ్రాన్స్ అధికారులను ప్రశ్నించగా, ఆచితూచి స్పందించారు. భారత్ ఎప్పుడూ ఏదో ఒక పక్షాన చేరాలని అనుకోదని అభిప్రాయపడ్డారు. సమతౌల్యంపైనే ఎప్పుడు ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. మేము భారత రాజకీయ నాయకత్వంతో చర్చలు జరుపుతున్నాం. ఆ దేశ విధానం ఏమిటనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. అది ఒక వేళా తీర్మానం ఓటింగ్‌కు గైర్హాజరైనా, ఉక్రెయిన్ సమస్యపై పనిచేస్తుంది. మేం ఇప్పటికే వాస్తవిక ధోరణిలో చర్చలు జరుపుతున్నాం. దాచేందుకు ఏమీ లేదు. ఆ తర్వాత నిర్ణయం వారి ఇష్టం' అని ఫ్రాన్స్ దైత్యవర్గాలు వెల్లడించాయి.

# సిసోడియాను మరో కేసులో విచారించేందుకు

## సిబిఐకి కేంద్ర హోంశాఖ అనుమతి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను మరో కేసులో విచారించేందుకు సిబిఐకి కేంద్ర హోంశాఖ అనుమతి ఇచ్చింది. ఫీడ్‌బ్యాక్ యూనిట్(ఎఫ్‌బియు) స్నూపింగ్ కేసులో అవినీతి నిరోధక చట్టం కింద సిసోడియాను విచారించేందుకు కేంద్ర హోంశాఖ బుధవారం అనుమతి మంజూరు చేసింది. ఈ కేసులో సిసోడియాతోపాటు ఎఫ్‌బియు డైరెక్టర్, ఇంకా ఇతరుల పాత్రపై దర్యాప్తు చేయడానికి అనుమతి ఇవ్వాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను సిబిఐ కోరింది. అందుకు సానుకూలంగా స్పందించిన సక్సేనా..దానిని కేంద్రం హోంశాఖకు పంపారు. ఈ క్రమంలో హోంశాఖ నుంచి అనుమతి లభించిందని ఎల్‌జి కార్యాలయవర్గాలు పేర్కొన్నాయి.



వివిధ శాఖల ఉద్యోగుల అవినీతి, వారి పనితీరుపై సమాచారం సేకరించి, తగిన చర్యలు తీసుకునేలా సూచనలు చేయడానికి ఎఫ్‌బియును ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ప్రభుత్వం 2015లో ఏర్పాటు చేసింది. దీని కోసం రూ.కోటి నిధుల్ని కేటాయించింది. 2016 నుంచి ఎఫ్‌బియు పని చేయడం ప్రారంభించింది. అయితే, అవినీతికి సంబంధించిన సమాచారాన్ని సేకరించడం కోసం 60 శాతంమేర మాత్రమే ఎఫ్‌బియు పని చేసిందని, మిగతా 40 శాతంమేర ఆప్ రాజకీయ అవసరాలు తీర్చడం కోసం పని చేసిందని సిబిఐ ఆరోపించింది. ప్రత్యర్థి పార్టీలపై నిఘా కోసం ఎఫ్‌బియును ఆప్ ప్రభుత్వం ఉపయోగించుకున్నదన్నది సిబిఐ ఆరోపణ. అందుకోసం(రాజకీయ నిఘా కోసం) రూ.36 లక్షలు దుర్వినియోగం చేసిందని కూడా సిబిఐ ఆరోపించింది. ఎఫ్‌బియును నడపడంలో సిసోడియాది కీలక పాత్ర అని సిబిఐ పేర్కొన్నది. తనపై తాజా కేసుపై సిసోడియా స్పందించారు. ప్రత్యర్థులపై కేసులు బనాయించడం, బలహీనుల పిరికి మనస్తత్వానికి నిదర్శనమని సిసోడియా విమర్శించారు. ఆప్ ఎదుగుతున్నాకొద్దీ ఇలాంటి కేసులు వస్తూనే ఉంటాయని ఆయన ట్వీట్ చేశారు. ఆప్ నేతలు సిసోడియాకు మద్దతుగా నిలిచారు. లక్షల కోట్ల రూపాయాల కుంభకోణాలకు పాల్పడినప్పటికీ అదానీ గ్రూప్‌పై ఒక్క ఎఫ్ఐఆర్ కూడా ఇప్పటివరకు నమోదు కాలేదని, కేజ్రీవాల్‌నూ, ఆప్‌నూ చూసి బిజెపి భయపడుతోందని ఆప్ ఎమ్మెల్యే దుర్గేశ్ పాథక్ అన్నారు. 2015కు సంబంధించిన కేసులో ఇప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయడమంటేనే అది బోగస్ కేసు అని ఆయన విమర్శించారు. సిబిఐ, ఇడి, ఢిల్లీ పోలీసులు ఇప్పటివరకు తమ నేతలపై 163 కేసులు నమోదు చేయగా, ఏ ఒక్కటీ రుజువు చేయలేకపోయారని ఆప్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఉన్నప్పటికీ, ఆ రాష్ట్ర పోలీస్‌శాఖ ఎల్‌జి ఆధ్వర్యంలో పని చేస్తుందన్నది గమనార్హం.



# కేంద్రంలో వచ్చేది సంకీర్ణమే!

## ఎన్నికలపై మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు

**నాగాల్యాండ్,ఫిబ్రవరి 22:** ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో బిజెపిని గద్దెదింపుతూ కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వమే వస్తుందని జోస్యం చెప్పారు. ఈ సంకీర్ణ ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకత్వం వహిస్తుందన్నారు. కలిసి వచ్చే ప్రాంతీయ పార్టీలను కలుపుకొని వెళతామని అన్నారు. మోడీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్న ఆయన ప్రజలే బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ మేరకు నాగాలాండ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ 2024లో కేంద్రంలో కాంగ్రెస్ నేతృతనంలోని కూటమి ప్రభుత్వం వస్తుందని అన్నారు. తమ పార్టీ ఇతర పార్టీలతో చర్చలు జరుపుతోందని వెల్లడించారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి రాకుంటే దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం లేకుండా పోతుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి మెజారిటీ రాదని, కాంగ్రెస్, మిత్రపోలలన్నీ కలిస్తే మెజారిటీ సాధిస్తుందని పేర్కొన్నారు. 100 మంది మోడీలు, అమిత్ షాలు వచ్చినా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఖర్గే స్పష్టం చేశారు.' దేశాన్ని ఎదుర్కోగల ఏకైక వ్యక్తిని నేనే, ఇతరులెవరూ నన్ను తాకలేరంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక సార్లు అన్నారు. ప్రజాస్వామ్యవాది ఎవరూ ఇలా మాట్లాడరు. మీరు ప్రజాస్వామ్యంలో ఉన్నారని గుర్తుంచుకోండి. మీరు నియంత, నిరంకుశ వ్యక్తి కాదు. ప్రజలనేత ఎన్నుకోబడిన వారు, ప్రజలే మీకు గుణపాఠం చెబుతారు' అని మండిపడ్డారు.

# ప్రపంచదేశాల్లో 67.89 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 67.92 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 22:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. పెరుగుదల స్వల్పమే అయినా చిన్నదేశాల్లో ఈ వైరస్‌పట్ల మరింత కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి ప్రపంచదేశాల్లో 67.89 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.92 లక్షలమంది చనిపోయారు. మరో 40,689 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.17 కోట్లవరకూ నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.15 లక్షలమంది చనిపోయారు. మరో 6458 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.86 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.43 కోట్లకుపైగా కరోనాకేసులుంటే16.08 లక్షల మరణాలు సంభవించాయి. మరో 7827 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.57 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.41కోట్లమందికి వైరస్‌సోకింది. వారిలో 15.35 లక్షలమంద ఇచనిపోయారు. మరో 15,586 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.79 కోట్లమంది కరోనాసోకి వారిలో 13.49 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,45,438 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 2,58,575 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,57,982 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.39 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 25,968 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకపైగా నమోదుకాగా మరో 1,19,477 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.



# ఎయిర్ ఇండియా విమానం ఇంజిన్ నుంచి ఆయిల్ లీక్

## స్టాక్‌హోంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్

**స్టాక్‌హోమ్, ఫిబ్రవరి 22:** సాంకేతికలోపంతో ఎయిరిండియా విమానం స్వీడన్ రాధాని స్టాక్‌హోమ్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ అయింది. అమెరికాలోని నెవార్క్ నుంచి ఢిల్లీలోకి 300 మంది ప్రయాణికులతో బయలుదేరిన ఎయిరిండియా విమానం గాల్లో ఉండగా సాంకేతికలోపం తలెత్తింది. విమానంలోని ఒక ఇంజిన్ నుంచి ఆయిల్ లీక్ కావడంతో దారి మళ్లించినట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. అత్యవసరంగా స్టాక్‌హోం విమానాశ్రయానికి తరలించారని వివరించారు. పైలట్ సమాచారంతో అప్రమత్తమైన విమానాశ్రయ వర్గాలు పెద్ద సంఖ్యలో ఫైరింజన్లు సిద్ధం చేశాయి. ఆయిల్ లీక్ కావడంతో ఒక ఇంజిన్ పనిచేయడం ఆగిపోయింది. దీంతో అప్రమత్తమైన పైలట్ విమానాన్ని స్టాక్‌హోంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. తనిఖీల్లో భాగంగా ఒక ఇంజిన్ నుంచి ఆయిల్ చిమ్మడం గుర్తించినట్లు పేర్కొన్నారు. విమానం పరిశీలన ఇంకా కొనసాగుతోందని చెప్పారు. పైలట్ గమనించడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులంతా సురక్షితంగా ఉండటంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఎయిరిండియా విమానం ఒకదాన్ని దారిమళ్లించారు. న్యూయార్క్ నుంచి ఢిల్లీకి వస్తున్న విమానంలో వైద్య అత్యవసర పరిస్థితి తలెత్తడంతో లండన్‌లో అత్యవసరంగా దిగింది. కాగా, ఫిబ్రవరి 21 రాత్రి ఢిల్లీ, ముంబయి ఎయిరిండియా విమానం నాలుగు గంటలు ఆలస్యంగా బయలుదేరడంతో ప్రయాణికులు, సిబ్బంది ఢిల్లీ నుంచి షెడ్యూల్ ప్రకారం విమానం బయలుదేరాల్సి ఉంది. తొలుత రెండున్నర గంటలు ఆలస్యంగా బయలుదేరుతుందని ప్రకటించారు. కాసేపటి తర్వాత 11.35కి షెడ్యూల్ చేసి చివరకు 1.48 గంటలకు విమానం బయలుదేరింది. సిబ్బంది ఆలస్యంగా వచ్చారని, అందువల్లే విమానం నిర్ణీత సమాయనికి బయలుదేరలేదని అధికారులు ఇచ్చిన వివరణపై ప్రయాణికులు మండిపడ్డారు. కట్టుకథలతో మమ్మల్ని ఫూల్ చేశారని ఓ ప్రయాణికుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. అయితే పైలట్ ఉన్నట్లుండి అనారోగ్యానికి గురికావడంతోనే విమానం ఆలస్యంగా బయలుదేరినట్లు ఎయిరిండియా ఉద్యోగి ఒకరు తెలిపారు.



# ముగ్గురు భార్యల సంపాదనతో రాజభోగం!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** ఒక్క భార్యతోనే వేగడం కష్టమంటే ఏకంగా ముగ్గుర్ని పెళ్లాడి వారి సంపాదనతో దర్జాగా బతుకుతున్నాడు ఓ వ్యక్తి. తనను చదరంగం ఆటలో రాజుతో పోల్చుకుంటూ రాజు ఎక్కడైనా కష్టపడతాడా అని ప్రశ్నిస్తున్నాడు అమెరికాకు చెందిన నిక్ డెవిస్. తన ముగ్గురు భార్యలు ఉద్యోగాలు చేసి సంపాదిస్తుంటే అతడు హాయిగా ఇంట్లో ఉండి రాజభోగాలు అనుభవిస్తున్నాడు. పదిహేనేళ్ల కిందట మొదటి భార్యను పెళ్లిచేసుకున్నాడు. ఆమెను ఓ యూనివర్సిటీలో కలిసి తొలిచూపులోనే మనసుపడ్డాడు. ఇక తొమ్మిదేళ్లకిందట ఆమె సమ్మతితోనే జెన్నీఫర్ (32) అనే మరో మహిళను జీవితంలోకి ఆహ్వానించాడు. ముచ్చటగా మూడోసారి ఇద్దరు భార్యల సమక్షంలో డానియేల్ (22)ను మనువాడాడు. ఈ ముగ్గురూ ఒకే ఇంట్లో కలసిమెలిసి అన్యోన్యంగా కాపురాలు చేసుకోవడం విశేషం. నా కల నిజమైంది. ఇది నా అదృష్టం అని మురిసిపోతున్నాడు. ముగ్గురు భార్యలను కలిగి ఉండటం, వారందరూ ఒకే దగ్గర ఉండాలని కోరుకున్నాను, నమ్మశక్యం కాని నా కల నిజమైంది అని అన్నారు. వీరికి ఓ కుమారుడు ఉండగా గతేడాది జూన్‌లో మరో చిన్నారి పుట్టింది. ముగ్గురు భార్యలతో కలిసి ఉండటం అంటే నిక్‌కు చాలా ఇష్టమని జెన్నీఫర్ చెబుతోంది. ఆమె చాలా గొప్ప వ్యక్తి. బుర్రలో బోలెడన్ని తెలివితేటలు ఉన్నాయి. తనంటే నిక్‌కు చాలా ఇష్టం. జెన్నీఫర్‌ను పదేళ్ల కిందట కలిశారు. ముగ్గుర్నీ హ్యాండిల్ చేయడం నిక్‌కు చాలా సులభం. గతేడాది టిఎల్సీ కార్యక్రమానికి ఇద్దరు భార్యలతో హాజరైన నిక్ అక్కడే డానియల్‌ను పెళ్లి చేసుకున్నాడు. అప్పటికే ఆమె గర్భవతి కావడం గమనార్హం.

# జార్ఖండ్‌లో బర్డ్‌ఫ్లూ కలకలం

**రాంచీ, ఫిబ్రవరి 22:** జార్ఖండ్ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ కేసులు కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న కోళ్లఫామ్‌లో బర్డ్ ఫ్లూ కేసులు వెలుగులోకి వచ్చాయి. బొకారో జిల్లాలోని ఫౌల్ట్రీ ఫామ్‌లో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కావడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. లోహాంచల్‌లోని ప్రసిద్ధ కడక్ నాథ్ కోళ్ల మాంసంలో హెచ్5ఎన్1 వేరియంట్ ఉన్నట్లు నిర్ధారించారు. లోహాంచల్‌లోని ప్రభుత్వ పౌల్ట్రీ ఫారంలో బర్డ్ ఫ్లూ కారణంగా కడక్‌నాథ్ కోళ్లు చనిపోయాయి. అధిక ప్రొటీన్లు ఉండే కడక్ నాథ్ కోళ్లలో ఈ వేరియంట్‌ను గుర్తించారు. ఒక కిలోమీటర్ పరిధిలోని ప్రాంతాలను ప్రభావిత జోన్‌గా ప్రకటించారు. పౌల్ట్రీకి 10 కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాల్లో నిఘాను పెంచారు. ప్రభావిత ప్రాంతాల్లో కోళ్లు, బాతుల అమ్మకాలతో పాటు మాంసం అమ్మకాలను కూడా ప్రభుత్వం నిషేధించింది. బర్డ్‌ఫ్లూ విషయంలో రాష్ట్రం అప్రమత్తంగా ఉందని ఆరోగ్య శాఖ అదనపు ముఖ్యకార్యదర్శి అరుణ్ కుమార్ వెల్లడించారు. బొకారో జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసినట్లుగా అధికారులు వెల్లడించారు. పెద్ద పౌల్ట్రీ ఫారమ్ కోళ్లు, బాతుల నమూనాలను పరిశీలించడానికి ఓ వైద్య బృందాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పాటు వ్యాధి సోకిన జోన్‌లో నివసిస్తున్న వ్యక్తుల నమూనాలను సేకరించాలని అధికారులు వైద్య బృందాన్ని ఆదేశించారు. కొన్ని రోజుల పాటు చికెన్, బాతు మాంసాన్ని తినడం మానేయాలని ప్రజలకు హెల్త్ అధికారులు సూచించారు. మనుషుల్లో ఈ వ్యాధి వస్తే, తీవ్రమైన వెన్నునొప్పి, జ్వరం, దగ్గు, శ్వాస ఆడకపోవడం, జలుబు, కఫంలో రక్తం వంటి లక్షణాలు ఉంటాయి. ఎవరికైనా బర్డ్‌ఫ్లూ లక్షణాలు ఉంటే చికిత్స కోసం ముందస్తుగానే ఆస్పత్రిలో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు.

# బెంగళూరులో విద్యార్థులు, మహిళా ఉద్యోగులకు

## ఉచిత బస్సు ప్రయాణం



**బెంగళూరు, ఫిబ్రవరి 22:** పాఠశాల విద్యార్థులు, మహిళా ఉద్యోగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించనున్నట్లు కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై ప్రకటించారు. ఏప్రిల్ 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందన్నారు. కెఎస్ఆర్‌టిసి వోలోవ బస్సుల ప్రారంభోత్సవం సందర్భంగా ఈ హామీ ఇచ్చారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మహిళా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కొత్త పథకంలో భాగంగా విద్యార్థుల కోసం మరిన్ని మినీ బస్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్లు సిఎం చెప్పారు. ఇక్కో తాలుకాలో కనీసం ఐదు బస్సులు నడిచేలా చూస్తామన్నారు అవసరమైతే దీని కోసం అదనపు నిధులు విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధిలో రవాణా ముఖ్యపాత్ర పోషిస్తుందని బొమ్మై చెప్పారు. అందుకే తాము అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. మహిళా ఉద్యోగులు, విద్యార్థులకు ఉచిత పాసులు ఇస్తామని బడ్జెట్ సమావేశాల్లోనే చెప్పినట్టు గుర్తు చేశారు.

# ఉక్రెయిన్‌లో జోబైడెన్ పర్యటన వేళ ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిన రష్యా

## పరీక్ష విఫలమైందన్న అమెరికా
## ఇదే మొదటి పరీక్ష కాదంటున్న నిపుణులు

**మాస్కో, ఫిబ్రవరి 22:** అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సోమవారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో ఉన్న సమయంలోనే..రష్యా అత్యంత శక్తిమంతమైన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి(ఐసిబిఎం)ని పరీక్షించింది. ఇరు దేశాల మధ్య గతంలో జరిగిన ఒప్పందాల నేపథ్యంలో ఈ ప్రయోగం విషయాన్ని ముందే అమెరికాకు కూడా తెలియజేసింది. అత్యంత భారీ క్షిపణిగా పేరున్న ' సర్మత్‌ను రష్యా పరీక్షించిన విషయాన్ని అమెరికా కూడా అంగీకరిస్తోంది. అయితే, ఆ పరీక్ష విఫలమైందని చెబుతోంది. అందుకు తమకు లభ్యమైనా ఫోటో(క్షిపణి పరీక్ష సమయంలో సమీపంలోని వ్యక్తులు తీసిన ఫోటోల్లో ఒకటి) సాక్ష్యాన్ని కూడా చూపుతోంది. అది విఫలమైనందునే మంగళవారం పుతిన్ తన ప్రసంగంలో ఆ క్షిపణి పరీక్ష గురించి ప్రస్తావించలేదని కూడా అమెరికా అధికారులు విశ్లేషిస్తున్నారు. తన ప్రసంగంలో అమెరికాతో గతంలో చేసుకున్న ' న్యూస్టార్ట్ ఒప్పందం నుంచి తాత్కాలికంగా వైదొలుగుతున్నట్లు పుతిన్ ప్రకటించారు. ఆ ఒప్పందం ప్రకారం ఇరు దేశాలు పరిమిత సంఖ్యలోనే అణ్వాయుధాలు కలిగి ఉండాలి. పరస్పరం తనిఖీలకు అనుమతించాలి. తాజాగా జరిగిన క్షిపణి పరీక్ష వల్ల తమ దేశానికి ఎలాంటి అదనపు ముప్పు లేదని అమెరికా అంటోంది. కాగా, సర్మత్ ఖండాంతర క్షిపణి పరీక్ష ఇదే ప్రథమం కాదన్నది గమనార్హం. ఈ క్షిపణిని 2016లో మొదటిసారి పరీక్షించారు. గతేడాది ఏప్రిల్‌లోనూ ఈ క్షిపణిని పరీక్షించినట్లు పుతిన్ వెల్లడించారు. 11000 కిలోమీటర్లమేర ఈ క్షిపణి ప్రయాణిస్తుందని అంచనా. 36 మీటర్ల పొడవుండే ఈ క్షిపణి 100 టన్నుల వార్‌హెడ్‌తో గంటకు 25 వేల కిలోమటర్ల వేగంతో దూసుకువెళ్తుంది. ఒకేసారి 16 అణు వార్‌హెడ్‌లను మోసుకువెళ్లగలదు. అవి ఒక్కొక్కటీ ఒక్కో లక్ష్యాన్ని ఛేదించేలా రిమోట్‌తో నిర్దేశిస్తారు. భూమండలం మొత్తాన్నీ సర్మత్ తాకగలదని రష్యా గతంలో ప్రకటించింది.



రష్యా నుంచి ప్రయోగిస్తే అది అమెరికాలోని టెక్సాస్‌ను తుడిచిపెట్టగలదని యుద్ధ నిపుణులు విశ్లేషిస్తున్నారు. నేటి ప్రపంచం అమెరికాను అగ్ర రాజ్యంగా భావిస్తోంది. కానీ, రోదసిలోకి మొదటి అడగు వేసింది రష్యా అన్నది గమనార్హం. స్పేస్‌లోకి పంపే రాకెట్ సాంకేతికత, యుద్ధాలలో ఉపయోగించే క్షిపణి సాంకేతికత ఒకటేనన్నది కూడా అర్థం చేసుకోవాలి. స్పేస్ రాకెట్లు నిలువుగా ప్రయాణిస్తే, యుద్ధాల్లో ఉపయోగించే క్షిపణులు భూమిపై నిర్దేశిత లక్ష్యాల్ని తాకేలా రూపొందిస్తారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 125, మృతి ఒకరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,85,257

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 125 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,257కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,560 మంది కోలుకోగా 1935 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,762కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,433కి చేరగా,79,88,891 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,433కి చేరింది.అందులో 67,57,598మంది కోలుకున్నారు.71,581మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,471చేరింది.అందులో 40,32,989మంది కోలుకున్నారు.40,310మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,791కి చేరింది.అందులో 35,56,689 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ఉద్ధవ్ థాకరేకు సుప్రీంకోర్టులో షాక్

## ఇసి నిర్ణయంపై స్టేకు కోర్టు నిరాకరణ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ఉద్ధవ్ థాకరే వర్గానికి సుప్రీంకోర్టులో బుధవారం చుక్కెదురైంది. ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని శివసేన వర్గానికే అధికారిక పార్టీ గుర్తింపుతోపాటు ఎన్నికల గుర్తు విల్లు, బాణం చెందుతుందని కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలపై స్టే ఇవ్వాలని ఉద్ధవ్ వర్గం సుప్రీంకోర్టును కోరగా.. అందుకు నిరాకరించింది. అయితే, ఈ అంశంలో సమగ్ర విచారణకు చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం అంగీకరించింది. ఈ నెల 17న షిండే వర్గానికి అనుకూలంగా ఇసి ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ ఉద్ధవ్ వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఉద్ధవ్ వర్గం పిటిషన్‌పై రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఇసితోపాటు షిండే వర్గాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఉద్ధవ్ వర్గం శివసేన(బాలాసాహెబ్ థాకరే) పేరుతోపాటు కాగడా గుర్తుతో త్వరలో జరిగే ఉప ఎన్నికల్లో పోటీ చేయవచ్చునని సుప్రీంకోర్టు తెలిపింది. మహారాష్ట్ర అసెంబ్లీలో అత్యధిక స్థానాలున్న షిండే వర్గానికే శివసేన అధికారిక గుర్తింపు వర్తిస్తుందని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఇసి నిర్ణయాన్ని ఉద్ధవ్ వర్గం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఇసి నిర్ణయం లోపభూయిష్టమంటూ పిటిషన్‌లో పేర్కొంది. ఓవైపు షిండేసహా ఆయన వర్గం ఎమ్మెల్యేల అనర్హత అంశం కోర్టు పరిశీలనలో ఉండగా, ఇసి అధికారిక గుర్తింపుపై ఎలా నిర్ణయం తీసుకున్నదని పిటిషన్‌లో ప్రశ్నించారు. అంతేగాక, శాసనమండలిలోనూ, రాజ్యసభలోనూ తమకే మెజార్టీ ఉన్నదని ఉద్ధవ్ వర్గం పేర్కొంది.

# ఢిల్లీ రావాలంటే ఇబ్బందిగా ఉంది

## ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** భారతదేశంలో వాస్తవంగా అవినీతి, మురికి రోడ్లు, కాలుష్యమేనని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి గతంలో అన్నారు. ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీ గురించి కొన్ని సంచనల వ్యాఖ్యలు చేశారు. దేశ రాజధానిలో ట్రాఫిక్ ఉల్లంఘనల ఉదాహరణగా ప్రస్తావిస్తూ ఢిల్లీలోని పరిస్థితిని వివరించారు. తాను ఢిల్లీకి రావడం అసౌకర్యంగా భావిస్తున్నానని అన్నారు. క్రమశిక్షణా రాహిత్యం ఎక్కువగా ఉండే నగరం ఢిల్లీ కావడం విచారణంగా ఉందన్నారు. ఆల్ ఇండియా మేనేజ్‌మంఎట్ అసోసియేషన్ (ఏఐఎంఎ) వ్యవస్థాపక దినోత్సవంలో మూర్తి మాట్లాడుతూ, ఢిల్లీలో ఎవరూ ట్రాఫిక్ నిబంధనలు సరిగా పాటించరని, అందుకే ఇక్కడికి రావాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుందన్నారు. నేను విమానాశ్రయంలో దిగి కారులో హోటల్‌కు వెళ్తున్న సమయంలో మధ్యలో ఎన్నో రెడ్ సిగ్నల్స్ పడ్డాయి. కానీ ఎవరూ వాహనాలు ఆపడం లేదన్నారు. అలాగే ముందుకెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఆ సమయంలో కారు, బైక్, స్కూటర్ డ్రైవర్లు ఎలాంటి ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా సిగ్నల్ జంప్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకట్రెండు నిమిషాలు కూడా ఆగకపోతే ఎలా? అంటూ ఆయన అసహనం వ్యక్తంచేశారు. కనీసం ట్రాఫిక్ సిగ్నల్ వద్ద డబ్బులు వేస్తే అప్పుడైనా ఆగుతారేమోనని వ్యాఖ్యానించారు. సమాజంలో ఎలా ప్రవర్తించాలో చిన్నప్పటి నుంచే పిల్లలకు నేర్పించాలన్నారు.

## నేడు అయోధ్య నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం, వారి సూచనల మేరకు 23న గురువారం ఉదయం 9నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు 11కెవి హిల్-1 ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం అయోధ్య నగర్, ఆర్‌టిసి కాలనీ, మానం ఆంజనేయుల కాలనీ, సాక్షి పేపర్, నగరం పాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ నిలుపుదల చేయబడునని ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్ ఆపరేషన్ ఏఇఇ ఎస్.వి.ఎస్.రామమూర్తి తెలిపారు.

## ఉపాధి హామీ సొమ్ము 2 కోట్లు గోల్మాల్‌పై నిగ్గు తేల్చండి

### అధికారం మీ చేతుల్లో ఉంది ప్రకటనలు వలన ఉపయోగం లేదు

### -సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాంగి ధనుంజయ్ డిమాండ్

చింతపల్లి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధి హామీ పథకం సొమ్ము రెండు కోట్లు గోల్మాల్‌పై విచారణ జరిపి నిగ్గు తేల్చాలని సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాంగి ధనుంజయ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నిధులు గోల్మాల్‌పై అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధి పత్రిక ప్రకటన ఇవ్వడం ఆశ్చర్యంగా ఉందన్నారు. 2020 నుండి 2023 అంటే గత మూడు సంవత్సరాలుగా వైసీపీ పార్టీనే పాలిస్తుంది. అందులో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, 17 పంచాయితీల్లోని ప్రజాప్రతినిధులకు తెలియకుండానే ఈ నిధులు దుర్వినియోగం జరిగిందా అని ఆయన తెలిపారు. మండలంలో దాదాపు మెజారిటీ పంచాయితీల్లో అధికార పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులుగా ఉండి వారికి తెలియకుండా నిధులు గోల్మాల్ అంటే ప్రజలెవరు నమ్మరన్నారు. అంతేకాకుండా ఒకప్రక్కేమో పంచాయితీ నిధులు, జల్ జీవన్ మిషన్ వంటి నిధులు ఇచ్చినట్లు ఇచ్చి తిరిగి పంచాయితీల నుండి తీసేసుకొంటున్నారని ఆయన ఆరోపించారు. క్రింది స్థాయిలో ఈనిధులు ఎవరు దోచేస్తున్నారో నిగ్గు తేల్చాల్సిన బాధ్యత అధికార పార్టీపై, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా ఇవ్వకపోగా పంచాయితీలకు రావాల్సిన కేంద్రం నుంచి విడుదలైన నిధులు కూడా లాగేసుకుంటుంటే ఇంకెక్కడ అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు. అందుకోసం ఈ రెండు కోట్ల ఉపాధి హామీ నిధులు గోల్మాల్‌కి కారకులెవరో బట్టబయలు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో మరుగుదొడ్ల కుంభకోణం పైన సిపిఎం పార్టీగా వినతులు ఇచ్చినప్పటికీ అప్పటి ప్రజాప్రతినిధులు ఏమీ తేల్చలేదని అటువంటి పరిస్థితి లేకుండా ఈ రెండు కోట్ల రూపాయలు ఎవరు కాజేశారో తేల్చాలని డిమాండ్ చేశారు.

## పొదల్లో సగం కాలిన మృతదేహం... భయంతో స్థానికులు

యలమంచిలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



యలమంచిలి జాతీయ రహదారి ఎర్రవరం సమీపంలో రోడ్డు పక్కన పొదలలో బుధవారం ఉదయం సగం కాలిన మృతదేహాన్ని చూసినవారు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ సంఘటనా స్థలానికి చేరుకుని ఉన్నతాధికారులకు సమాచారాన్ని చేరవేశారు. సంఘటనా స్థలానికి అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి సాలి, పరవాడ డిఎస్పీ శ్రీనివాసరావు పరిశీలించారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమిసాలి పోలీస్ అధికారులకు కొన్ని సూచనలను సలహాలను చేశారు. అనంతరం క్లూస్ టీం వారు వచ్చి మృతదేహాన్ని పరిశీలించగా అది ట్రాన్స్ జెండర్‌గా తేలింది వయసు 30 నుంచి 35 మధ్యలో ఉంటుందని, స్థానిక పోలీసులు పట్టణంలో ఉన్న ట్రాన్స్ జెండర్స్‌ను తీసుకొచ్చి మృతదేహాన్ని పరిశీలించమనగా తమ వారిది కాదని చెప్పడంతో ఈ మృతదేహం ఎవరో చంపి ఇక్కడ పడేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు అధికారులు తెలియజేశారు. సంఘటన స్థలానికి యలమంచిలి రూరల్ ఎస్సై సన్నీబాబు, రాంబిల్లి ఎస్ఐ, యలమంచిలి పట్టణ ఇన్‌ఛార్జి చేస్తే వెంకట్రావు టౌన్, రూరల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీచుపరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు గ్రామంలోని పీచు పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. బుధవారం తెల్లవారు ఝామున ఒంటి గంట సమయంలో శ్రీ శ్రీనివాసా క్వాయర్ ఇండస్ట్రీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో పీచు బేళ్ళు కట్టే యంత్రం పూర్తిగా దగ్ధమయింది. కరోనా కాలం నుండి పీచుపరిశ్రమలు దివాళా తీసే స్థితికి చేరుకుంటున్న దశలో మూలిగే నక్కమీద తాటిపండు పడ్డ చందాన అగ్నిప్రమాదాలు మరింత నష్టాల బారిన పడేలా చేస్తున్నాయని ప్రొప్రయిటర్ పిన్నంరాజు సుజాత వాపోయారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు నలభై లక్షల రూపాయలు ఆస్థి నష్టం వాటిల్లినట్లు పిన్నంరాజు సత్యన్నారాయణరాజు తెలిపారు. ప్రమాదవార్త తెలిసిన వెంటనే యలమంచిలి అగ్నిమాపక అధికారి డి.రాంబాబు నక్కపల్లి అగ్నిమాపక సిబ్బంది ఎం.రాజశేఖర్ జి.రాము ఏ రామారావు ఎం.అప్పారావులు ఏడు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

## చెరువుల సుందరీకరణకు ముమ్మర చర్యలు

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాలలోని చెరువుల సుందరీకరణ పనులు చేపట్టినట్లు ఈవోపిఆర్ అండ్ ఆర్డీ జి.సత్యన్నారాయణ తెలిపారు. బుధవారం ఈ కార్యక్రమంలో భాగంగా మొదట కొరుప్రోలు గ్రామ నడిబొడ్డున ఉన్న ఊరచెరువు లోపల ఉన్న చెత్తా చెదారం ముళ్ళ చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని గడచిన నాలుగురోజులుగా చేపట్టామన్నారు. చెరువు చుట్టూ పచ్చదనం పరిశుభ్రంతో పాటు ప్రజలు వాకింగ్ చేసేందుకు వీలుగా ట్రాక్ నిర్మాణం చేపట్ట నున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో బెంచీల ఏర్పాటు చేయడమే కాక, ఒక రోల్ మోడల్‌గా చెరువు అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గ్రామస్తులు చెరువు అభివృద్ధికి తమవంతు సహాయసహకారాలు అందించాలన్నారు. చెరువును మరుగుదొడ్డిగా వినియోగించడం, చెత్త వేయడం చేయరాదని సూచించారు. ఈయన వెంట కార్యదర్శి రామలక్ష్మి సచివాలయ సిబ్బంది అప్పారావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో చోరీ

నక్కపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త





మండలంలోని ఉపమాక గ్రామంలో మంగళవారం రాత్రి రెండు ఆలయాల్లో దొంగతనాలు జరిగాయి. శివాలయానికి ఆనుకుని వున్న కామాక్షి అమ్మవారి ఆలయంలో ప్రవేశద్వారం, గర్భగుడి తలుపులను దొంగలు పగులగొట్టారు. లోపల వున్న ఇనుప హుండీని సైతం పగులగొట్టి అందులో వున్న నగదు పట్టుకుపోయారు. సుమారుగా రూ.4వేలు నగదు పోయివుంటుందని ఆలయ కమిటీ ప్రతినిధులు భావిస్తున్నారు. అయితే ఆలయంలో అమ్మవారి మెడలో ఎటువంటి వెండి, బంగారం ఆభరణాలు లేకపోవడంతో భక్తులు ఊపిరిపీల్చుకున్నారు. అదేవిధంగా దుర్గాదేవి ఆలయం బయట వున్న హుండీని పగులగొట్టి అందులో వున్న నగదు పట్టుకుపోయారు. ఇక్కడ కూడా సుమారు రూ.3వేలు నగదు పోయివుంటుందని భావిస్తున్నారు. దీనిపై ఆలయ కమిటీ ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## మావోయిస్టు ముఖ్యనేత జనుమురి శ్రీనుబాబు అరెస్ట్

### ఐఈడి, తుపాకీ, పేలుడు సామాగ్రి, విప్లవ సాహిత్యం, నగదు స్వాధీనం -అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడి

పాడేరు, ఫిబ్రవరి22,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో గల అటవీ ప్రాంతంలో సీపీఐ మావోయిస్టు పార్టీ ఎఓబిఎస్‌జెడ్‌సికు చెందిన డివిజన్ కమిటీ మెంబర్ (డిసిఎం) జనుమూరి శ్రీనుబాబు అలియాస్ సునీల్, అలియాస్ రైనును మావో యిస్టులకు పోలీసులకు జరిగిన ఎదురు కాల్పులు సమయంలో అరెస్టు చేశామని అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అరెస్టు అయిన మావోయిస్టు రైను ఒక ఐఈడి, తుపాకీ, పేలుడు సామాగ్రి, విప్లవ సాహిత్యం, నగదు ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. జనుమూరి శ్రీనుబాబు అలియాస్ సునీల్, రైను 2000 ఏడాదిలో మావోయిస్టు పార్టీలో చేరి ఎల్లవరం, గుర్తేడు, నందాపూర్ దళాల్లో పనిచేశాడన్నారు. అదేవిధంగా ఎఓబి టెక్నికల్ టీమ్‌లో సీఆర్సీ 3వ కంపెనీ కమాండర్‌గా ఆర్కే ప్రొటెక్షన్ స్క్వాడ్ కమాండర్‌గా ఎఓబీ మిలటరీ ప్లాటూన్ కమాండర్‌గా వివిధ హోదాలో జనుమురి శ్రీనుబాబు పనిచేశారని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్ ఘడ్, రాష్ట్రాల్లో అనేక హింసాత్మక ఘటనల్లో, యాక్షన్ ప్లానింగ్ లలో నేరాల్లో ముఖ్య పాత్ర మావోయిస్టు శ్రీనుబాబు పోషించారని ఎస్పీ వెల్లడించారు. 2018 అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్య కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్నా డని ఎస్పీ తెలిపారు. ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి, కోరాపుట్టు జిల్లాలో జరిగిన అనేక హింసాత్మక ఘటన ల్లో ముఖ్యపాత్ర పోషించాడని ఆయన అన్నారు. అంబుషలలో ముఖ్యమైన యాక్షన్‌లలో ఇతను కీలక పాత్ర పోషించాడన్నారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టుగా ఉన్నాడని ఇతనిపై గతంలో 5 లక్షల రివార్డు ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. పట్టుబడిన మావోయిస్టు జనుమురి శ్రీనుబాబు అలియాస్ సునీల్, రైనును కోర్టుకు హాజరు పరచనున్నామని ఎస్పీ సతీష్ కుమార్ స్పష్టం చేశారు.

## ఏజెన్సీ పాఠశాలలు కొనసాగించాలి

పాడేరు, ఫిబ్రవరి22,ప్రభాతవార్త




పాడేరు మండలంలో వణుగుపల్లి పంచాయితీలో వి.కనకపుట్టు, గడ్డిబంధలు, బడిమేల పంచాయితీలో వల్లాయి, బర్సింగి పంచాయితీలో గడ్డివలస, గ్రామాలలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కొనసాగించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎల్.సుందర రావు, గిరిజన సమైక్య మండల కార్యదర్శి కూడా రాధాకృష్ణ డిమాండ్ చేశారు. తక్కువమంది విద్యార్థులు ఉన్నారని ఈ పాఠశాలలను మూసేయాలని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని కోరారు. బుధవారం వి.కరకపుట్టు పాఠశాల వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సుందరరావు, రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో 50 కుటుంబాలు జీవిస్తున్నారని, 6గురు విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. స్కూల్ ఎతేవేస్తే మూడు కిలోమీటర్ల పరిధిలో ఉన్న మినుములూరుకు వెళ్ళవలసి వస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలలు మూసేస్తే వారంతా చదువుకు దూరమై డ్రాపౌట్స్ కావడంతో పాటు నిరక్షరాస్యులుగా మిగిలిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య సంస్కరణలో భాగంగా నూతన ఎడ్యుకేషన్ పాలసీ పేరుతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గిరిజన ప్రాంతంలో ఒక్కొక్క ప్రభుత్వ పాఠశాలలు మూసివేయాలని నిర్ణయం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం ఆదేశాలు జరిచేసి ఏజెన్సీ వ్యాప్తంగా 87 పాఠశాలలు ఎత్తేస్తున్నా ప్రజా ప్రతినిధులు పట్టించుకోకవడం దారుణమన్నారు. మన్యం వాసుల ఓట్లతో గెలుపొందిన ప్రజా ప్రతినిధులు పాఠశాలాలు మూసివేతపై తమ వైఖరి ఏంటో స్పష్టం చెయ్యాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యకు ముడిపెట్టి పాఠశాలల మూసేయలని ప్రతిపాదనలు తక్షణమే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు బి.నరేష్, రమేష్, సూర్యం, రాము, కొండబాబు, కరకపుట్టు, బందపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## సచివాలయ వాలంటీర్లను తక్షణం సర్వీస్ కండిషన్ రూపొందించి రెగ్యులర్ చేసి కనీస వేతనం ఇవ్వాలి

పాడేరు, ఫిబ్రవరి22,ప్రభాతవార్త

గ్రామ సచివాలయ వాలంటీర్లను తక్షణం సర్వీస్ కండిషన్ రూపొందించి రెగ్యులర్ చేసి కనీస వేతనం చెల్లించాలని సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం పత్రిక ప్రకటనలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ తెలిపారు. ఈ నెల 21న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సచివాలయాలు వాలంటీర్లు అధికారాల గురించి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని సచివాలయ వాలంటీర్లకు సర్వీస్ కండిషన్లు లేకుండా అధికారాలు ఎలా ఉంటాయని తెలియజేసింది. అందుకు తక్షణం రాష్ట్ర ప్రభుత్వానికి వాలంటీర్ల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే తక్షణం గ్రామ వాలంటీర్లను సర్వీస్ కండిషన్లో రూపొందించి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వాలంటరీ చేత గొడ్డు చాకిరి చేయించుకుంటున్నారని వారి పనికి తగ్గ ప్రతిఫలం దక్కడం లేదని అన్నారు. ఇప్పటికి మూడు సంవత్సరాలు సర్వీస్‌లో ఉన్నారని తెలిపారు. ఒకరోజు వాలంటీర్లు విధులు బహిష్కరిస్తే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నవరత్నాలు పథకాలు ఆగిపోతాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వం మారితే వాలంటీర్లు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అందుకే ప్రభుత్వం తక్షణం సర్వీస్ కండిషన్ రూపొందించి కనీస వేతనాలు ఇస్తూ రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు.


## ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ఎంపిటిసి పరామర్శించిన దేశం నాయకులు

పాడేరు, ఫిబ్రవరి22,ప్రభాతవార్త

సలుగు పంచాయితీ మాజీ ఎంపీటీసీ వనుగు దేముడు బుధవారం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. జిల్లా ఆస్పత్రిలో దేముడు చికిత్స పొందుతున్నట్టు సమాచారం తెలుసుకున్న మాజీమంత్రి మత్స్యరాస మణికుమారి, మాజీ జెడ్పీచైర్మన్ వంజంగి కాంతమ్మ, రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరమణి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు.

## గిరిజన రైతులకు ల్యాడర్స్ (దాపలు) పంపిణీ

పాడేరు, ఫిబ్రవరి22,ప్రభాతవార్త



ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో ల్యాడర్స్ (దాపలు) పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఏకలవ్య ఫౌండేషన్ 2019సం. నుండి మినుములూరు, వనగుపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని 20 గ్రామాలలో మినుములూరు వాటర్షెడ్ అభివృద్ధి పథకాన్ని అమలు పరుస్తున్నదని పేర్కొన్నారు. ఈ పథకంలో భాగంగా ఊటల నుండి వృధాగా పారుతున్న నీటిని వ్యవసాయానికి మళ్ళించడానికి చెక్‌డాంలు, కాలువల నిర్మాణం చేసి 760 ఎకరాలకు సాగునీరును అందించారు. భూమిలేని 162 మంది నిరుపేద గిరిజన కుటుంబాలకు మేకలు, కిరాణా, కుట్టు మిషన్లను అందించి, జీవనో ఉపాధి కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా మిరియాలు సులభంగా సేకరించడానికి 13 గ్రామాల గిరిజన రైతులకు (40-పది పిట్లు) (40-ఇరవై ఫీట్లు) 80సెట్లు ల్యాడర్లను పంపిణీ చేశారు. మినుములూరు సర్పంచ్ లంకెల చిట్టమ్మ, వణుగుపల్లి సర్పంచ్ ఆనంద్, ప్రాజెక్ట్ హెడ్ బి.విజయ్, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## గర్భిణుల కాన్పు వార్డును పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సి.జమాల్ భాషా

పాడేరు, ఫిబ్రవరి22,ప్రభాతవార్త



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ ఆదేశానుసారం అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధి పాడేరు జిల్లా ఆసుపత్రిలో గల గర్భిణుల కాన్పు వార్డును పరిశీలించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సి.జమాల్ భాషా తెలియ జేశారు. జిల్లా ఆసుపత్రిలో ఉన్న అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్‌ను పరిశీలించడం జరిగిందని గర్భధారణా పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ (లింగ ఎంపిక నిషేధచట్టం 1994 ప్రకారం మాత్రమే పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించాలని తెలియజేశారు. గర్భిణులకు పరీక్షలు నిర్వహిస్తున్న రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్, జిల్లా ఆసుపత్రి గైనికాలజిస్ట్ వైద్యాధికారి డా.టి.నరసింగరావు ఇతర సిబ్బందితో చర్చించారు. మాతా శిశు మరణాల నియంత్రణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. సుఖ ప్రసవాల కొరకు ఆసుపత్రులకు వచ్చే గర్భిణులు అన్ని వసతులు ఏర్పాటు చెయ్యాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.కృష్ణారావుని ఆదేశించారు. కాన్పు కొరకు వచ్చే గర్భిణుల ఆరోగ్య స్థితిని వైద్యాధికారులు, సిబ్బంది నిరంతర పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. విధినిర్వహణలో ఆలసత్వం ప్రదర్శించే వైద్య సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కే.లీలాప్రసాద్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె కృష్ణారావు, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్, జిల్లా ఆసుపత్రి వైద్యాధికారి డా.టి.నరసింగరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కుంభా రవికి జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతుల అభినందనలు

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబుని గవర్నర్ కోటాలో శాసన మండలి సభ్యులుగా ఎంపిక చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మూర్తి దంపతులు కుంభా రవిబాబుని ఆయన స్వగృహంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ గిరిజనులకు శాసన మండలిలో సభ్యత్వం కల్పించినందుకు గాను ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గిరిజన ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారని చెప్పారు. దివంగత నేత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గిరిజన పక్షపాతిగా పని చేస్తున్నారని చెప్పడానికి ఇదొక నిదర్శనమని పేర్కొన్నారు.

## కాపు సంక్షేమ సేన జిల్లా సోషల్ మీడియా యూత్ ఇన్‌చార్జ్ మారిశెట్టి రాజా

నర్సీపట్నం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



కాపు సంక్షేమ సేన అనకాపల్లి జిల్లా సోషల్ మీడియా యూత్ ఇన్‌చార్జ్ నర్సీపట్నంకు చెందిన మారిశెట్టి రాజాను కాపు సంక్షేమ సేన రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్ చాగొండి నాని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర కాపు సంక్షేమ సేన మహిళా అధ్యక్షురాలు కళావతి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ కాపు సంక్షేమ సేన సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తానన్నారు.

## పాఠశాలలకు క్రీడా సామాగ్రి పంపిణీ

మాడుగుల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు బుధవారం క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి కే. గంగరాజు ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వీటిని అందజేసి సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిపిఏ నాయుడు, ఎంఐఎస్ శంకర్, సిఆర్ పి.శ్రీను, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కుంభ రవిబాబును ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం పట్ల హర్షం

### ముంచంగిపుట్టు మండలం వైఎస్ఆర్సిపి నాయకులు

ముంచంగిపుట్టు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

కుంభ రవిబాబుకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వైఎస్ఆర్సిపి మండల నాయకులు మాజీ ఎంపీపీ వెచ్చంగి పద్మ మాజీ సర్పంచ్ పి.కేశవరావు పిఎసిఎస్ డైరెక్టర్ వి.నానిబాబు మాజీ సర్పంచ్ ఎస్.పరశురాం మాజీ ఎంపిటిసి జి.గెన్ను ఎంపీటీసీ కే.రాములమ్మ సర్పంచ్ ఎం.గంగమ్మ డైరెక్టర్ బి.విజయ్‌కుమార్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వెచ్చంగి సుభాష్‌చంద్ర ఎస్.దామోదరంతోపాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుంభ రవిబాబును ఎంపిక చేయడం అత్యంత గర్వకారణం అని గిరిజన షెడ్యూల్ తెగలకు రాజకీయంగా ఉన్నత పదవులు సామాజిక న్యాయం చేకూర్చిన ఘనత కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని వారన్నారు. గత 30సం.ల నుండి గిరిజనులకు సేవలు అందిస్తున్న కుంభా రవిబాబుకు సముచిత స్థానం కల్పించడం హర్షణీయమని వారన్నారు. అదేవిధంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు కుంభా రవిబాబుపై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైవేటు విధానాన్ని చక్కదిద్ది ప్రజల ఆస్తులను కాపాడే విధంగా కృషిచేయాలే తప్ప ఇటువంటి చౌకబారు ఆరోపణలు చేయడం తగదని వారన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి తప్ప చౌకబార్ విమర్శలు చేయకూడదని వారన్నారు.

## రెల్లి కులస్తులకు అన్యాయం

### రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు

నర్సీపట్నం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



రెల్లి కులస్తులకు ఒక్క ఎమ్మెల్సీ స్థానం కల్పించకపోవడం అన్యాయమని రాష్ట్ర రెల్లిహక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు అన్నారు. బుధవారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీలో అన్ని కులాల వారికి ప్రాధాన్యత కల్పించిందని చెప్పుకుంటున్న వైసిపి ప్రభుత్వం రెల్లి కులస్తులకు ఒక్క ఎమ్మెల్సీ స్థానం కల్పించకపోవడం ఏంటని ప్రశ్నించారు. మా ఓట్లతో గద్దెనెక్కుతూ మమ్మలను మోసం చేస్తున్నా ప్రభుత్వం కూడా మా కులస్తుడిని అభ్యర్థిగా పోటీ చేయించి రెల్లిల సత్తా చాటుతామన్నారు. ఎస్సీ సామాజిక వర్గంలో అన్ని రంగాలలో వెనుకబడిన రెల్లి సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ స్థానం కల్పించి ఉంటే సమస్యల కోసం చట్టసభల్లో ప్రశ్నించేవారన్నారు. తమకు అవకాశం ఇవ్వకపోవడంతోనే తగిన గుర్తింపు లేదని, తగిన గుర్తింపు లేదని, తగిన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెల్లి కులస్తులకు ఎమ్మెల్సీ స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఏ పార్టీ మాకు స్థానం కల్పిస్తుందో ఆ పార్టీకే మద్దతు తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు యర్రంశెట్టి పెదరాజు, వడ్డాది అప్పలనాయుడు, నరసింహమూర్తి స్వామి, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ఏజ్ కేర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలపై అవగాహన సదస్సు

నర్సీపట్నం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రగతి సిరి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయం వద్ద స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ ఆర్క్ స్వచ్ఛంద సేవ సంస్థ చోడవరం వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా ఆర్క్ సంస్థ డైరెక్టర్ డి.ఎస్.ప్రసాద్ హాజరై మాట్లాడుతూ ఏజ్ కేర్ ఫౌండేషన్ వారు చేస్తున్న కార్యక్రమాల గురించి వృద్ధాప్యంలో ఉన్న వారి గురించి వారికి చేసే సేవ గురించి వివరించారు. వృద్ధాప్యంలో ఉన్నవారు. అనేక అనారోగ్యానికి గురవుతారని, అలా అని చెప్పి వారిని చిన్నచూపు చూడడం మంచిది కాదన్నారు. వయసులో ఉన్నప్పుడు వారు కూడా మనలాంటి ఎన్నో అనుభవాలను అనుభవించారన్నారు. ఈరోజు వారి స్థితిలో మనం ఉన్నా అదే పరిస్థితి కాబట్టి వృద్ధాప్యంలో ఉన్నవారికి భరోసా కల్పించడంలో స్నేహ సంధ్య హెల్త్ కేర్ సెంటర్, స్వచ్ఛంద సంస్థలు పనిచేయడం జరుగుతుందన్నారు. వారి కోసమే మన వంతు సహకారం అందరికి ఉండాలని మీడియా ప్రతినిధులకు, సోషల్ వర్కర్స్‌కు, మహిళా యువజన సంఘాలకు తెలియజేశామన్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేయడం ఎంతో సంతోషకరమన్నారు. ఇలాంటి సేవా భావంతో చేసే కార్యక్రమాలను ఆర్క్ సంస్థ డైరెక్టర్ ప్రసాద్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ప్రగతి సిరి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి గెద్దం విజయలక్ష్మి, ఆర్వైడీఓ సంస్థ కార్యదర్శి ఆడారి సూరిబాబు, వికాసవాణి సంస్థ కార్యదర్శి రెళ్ళు జగ్గారావు, గొలుగొండ మండలం కార్యకర్త ఎత్తులు నవీనకుమారి, నర్సీపట్నం టౌన్ కార్యకర్త జె.శిరీష, నర్సీపట్నం రూరల్ కార్యకర్త వి.సంధ్య సంస్థ కార్యకర్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### బ్రిటీషు పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసిన మన్యం ప్రాంత విప్లవ వీరుడు

## అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ముసుగు


నర్సీపట్నం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



విగ్రహాలు వాటి అంతట అవి పుట్టవు. ప్రజల శ్రేయస్సు కొరకు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎదురు నుంచోని ప్రాణాలు అర్పించిన మహానుభావులు. అటువంటివారు ప్రజల మనసులు గెలుచుకొని విగ్రహరూపంలో వెలిశారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొన్నాడు. నేడు రాజకీయ ప్రలోభాలు కోసం ఆటబొమ్మలుగా వాడుకోవడం సిగ్గుచేటు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికారులు అనాలోచిత ఆలోచనతో నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదుట గల విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ముసుగు వేసి అవమానించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం కేవలం రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు, ఫ్లెక్సీలు తొలగింపు వంటి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉండగా అల్లూరి విగ్రహానికి ముసుగు వేయడంతో పలువురు తీవ్ర స్థాయిలో అధికారులపై మండిపడుతున్నారు. ఎన్నికల కోడ్ అమలు బాధ్యతను అధికారులు పట్టించుకోకుండా కిందిస్థాయి ఉద్యోగులకు అప్పగించడం వలన ఇటువంటి దుశ్చర్య నెలకొందని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. తొలుత అధికారులు గుర్తించలేదని, టీవీ ఛానల్లో ట్రోలింగ్‌లు వచ్చేంతవరకు వారు స్పందించలేదన్నారు. ఆ తరువాత జరిగిన పొరపాటును అధికారులు సరిదిద్దినప్పటికీ, దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయస్సులో ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహానికి. జరిగిన అవమానానికి ఎవరు బాధ్యత వహిస్తారని పడాల ప్రశ్నించారు ఇందుకు బాధ్యులైన వారిపై తగు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన అనకాపల్లి జిల్లా కలెక్టర్‌ను కోరారు. నర్సీపట్నంలో ఎన్నికల నియమావళి అమలు పట్ల గతవారం రోజులుగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న అధికారులు బుధవారం అందుకు శ్రీకారం చుట్టి తొలిరోజే పెద్ద తప్పిదం చేశారని అల్లూరి అభిమానులు వాపోతున్నారు. ఇన్నాళ్లు పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్న అల్లూరి చివరకు ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యానికి కూడా గుర్తింపు కోల్పోతున్నారని వీరభద్రరావు వ్యాఖ్యానించారు.

## నర్సీపట్నం అబిడ్స్ సెంటర్‌లో సర్వే

నర్సీపట్నం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



నర్సీపట్నం మునిసిపాలిటీ కేంద్రంలో రోడ్డు విస్తరణలో భాగంగా వెడల్పు కొలతలు తగ్గించాలని షాపుల యజమానులు డిమాండ్ చేస్తున్నారు. వారంరోజుల నుంచి షాపుల యజమానులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పట్టణంలో ఇప్పటికే రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మించారు. నూతనంగా రోడ్డు వెడల్పునకు రోడ్డు మధ్యలో నుంచి 50 ఫీట్లను తీసుకున్నారు. దీంతో పట్టణంలో దాదాపు 500 షాపు యజమానులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉండడంతో వారు మనోవేదనకు గురవుతూ ఎవరికి మొర పెట్టుకోవాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. రోడ్డుపై ఉన్న షాపులు విలువ కోట్ల రూపాయలలో ఉండడంతో తీవ్రంగా నష్టపోతామని బాధితులు వాపోతున్నారు. డివైడర్ ఏర్పాటు చేసేందుకు ఒకవైపు ఎక్కువ, మరో వైపు తక్కువ వచ్చే విధంగా మునిసిపల్ అధికారులు కొలతలు చేయిస్తున్నారని వారు పేర్కొన్నారు. అందరినీ దృష్టిలో పెట్టుకుని న్యాయం చేయాలని కోరారు. బాధితుల పక్షాన నిలబడి తాము నష్టపోకుండా చూస్తే వచ్చే ఎన్నికల్లో మీకు అండగా ఉంటామని చెప్పినట్లు తెలిసింది.

## జీరుపేటలో శ్రీసీతారామ ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట

భీమునిపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త





8వ సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా బుధవారం జీరుపేట గ్రామంలో శ్రీ సీతారామ ఆలయంలో విగ్రహాలు ప్రతిష్టించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపించారు. భక్తులు స్వామివారికి పూజా కార్యక్రమాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 4గం.ల నుండి జీరుపేట, చిల్లపేట, సరగడ ఆదిమూర్తి దాసు, చిల్ల సూరిబాబు శిష్యుల భజన బృందాల వారితో బైఠో భజన కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భజన బృందం వారు ఉచితంగా సహకరించారని వీరికి ఆలయ కమిటీ అభినందనలు తెలిపారు.

# మంత్రి అమర్నాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కోలా గురువులు



విశాఖపట్నం, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యేల కోటా లో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కోలా గురువులు అభ్యర్థిత్వాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో కోలా గురువులు మిందిలోని మంత్రి అమర్నాథ్ క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కులుసుకున్నారు. గురువులు మంత్రి అమర్నాథ్ అభినందించారు.

# విజయసాయిరెడ్డికి ప్రతిష్టాత్మక సన్సద్ రత్న అవార్డు



విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు వెఎస్సార్సీపీ పార్లమెంట్ పార్టీ నేత సారధ్యం వహిస్తున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (రవాణా, పర్యాటకం సాంస్కృతిక సన్సద్ రత్న (పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ (రవాణా, పర్యాటకం సాంస్కృతిక వ్యవహారాలు)కి ప్రతిష్టాత్మక సన్సద్ రత్న 2023 అవార్డు వరించింది సన్సద్ అవార్డును ఎంపికైన వారిలో 8మంది లోక్‌సభ సభ్యులు 5మంది రాజ్యసభ సభ్యులు 2 పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు ఒక లైఫ్ టైం అవార్డు మిగతా11లో

## సన్సద్ రత్న అవార్డు గ్రహీతలకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు



జగదాంబ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

సన్సద్ రత్న అవార్డు గ్రహీతలకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలిపారు. వారు తమ గొప్ప అంతర్ దృష్టితో పార్లమెంటరీ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేశారు. వారందరికీ నా హృదయ పూర్వక శుభాకాంక్షలు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పార్లమెంట్‌లో తన వాణి వినిపించి ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషిని చేసిన వారందరికీ ఈ అవార్డు రావడం ఆనందదాయకం.

# నామినేషన్ల పరంపర..

## భారీ ర్యాలీతో వచ్చిన వివిధ పార్టీల నాయకులు

## సీతంరాజు నామినేషన్‌కు భారీగా తరలివెళ్ళిన ఉత్తర నియోజకవర్గం శ్రేణులు







విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మార్చి 13న జరగనున్న ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయుచున్న సీతంరాజు సుధాకర్ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గం శ్రేణులు సత్యం జంక్షన్ నుంచి కారులు, ఆటోలు, బైకులుపై భారీగా ర్యాలీ గా వెళ్లారు. ముందుగా సత్యం జంక్షన్ నుంచి సంపత్ వినాయక గుడి వరకు వెళ్లి అక్కడ స్వామివారిని దర్శించుకుని అనంతరం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ నామినేషన్ కార్యక్రమంలో విశాఖ అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు, జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, వివిద కార్పరేషన్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీర్యాలీగా వెళ్లి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద్, బర్కత్ అలి, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్ రాజు, పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, శ్రీనివాస్, పి ఉషశ్రీ, కామేశ్వరి, వి ప్రసాదర్, రెయ్యి వెంకటరమణ, చల్లా రజిని, ఈశ్వరవు కె వి యస్ శశికళ, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, సీనియర్ నాయకులు దేముడు బాబు మాస్టర్ వార్డు అధ్యక్షులు గుజ్జం మిగతా11లో

# ఉపమాక వెంకన్న పెండ్లిరాట మహోత్సవం

## గోవింద నామస్మరణతో మారుమోగిన వెంకన్న ఆలయం

నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మార్చి 2వ తేదీ నుంచి ఉపమాక క్షేత్రంలో ప్రారంభం కానున్న వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాలకు సంబంధించిన బుధవారం ఉదయం 7.58 గంటలకు పెండ్లి రాటోత్సవం భక్తులు సమక్షంలో నేత్రపర్వంగా సాగింది. ముందుగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి పెండ్లిరాటోత్సవంలో భాగంగా ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, భాగవతం సాయి గోపాలా చార్యులు ఇల్లింద గోపాలాచార్యులు, విశ్వక్సేన పూజ పుణ్యావాహచనం నిర్వహించి ప్రత్యే క హారతులిచ్చారు.





ముహూర్తం ప్రకారం భక్తులు గోవిందనామస్మరణ చేస్తుండగా అంగరంగ వైభంగా పెండ్లిరాటోత్సవం జరిగింది. అనంతరం భక్తుల ప్రసాదాలు పంపిణీ చేశారు. ఇందులో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఆలయ మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు, శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, డాక్టర్ అనిల్ వర్మ, యువీఎస్ రావు, సిద్దాబతుక్తల కృష్ణ గరుభవానీ దవరసింగి రాంబాయి, సింగరాచార్యులు, రంగబాయి, గరగ సూర్యనారాయణ సిద్దాబత్తులు కృష్ణ, నున్న కాశీ గోర్స అప్పల చారి, మీగడ ఈశ్వరరావు, కిరణ్ జగదీశ్వరరావు డీవీఎస్ రావు, గోర్స మిగతా11లో

# అభివృద్ధి కార్యక్రమాలే విజయ సోపానాలు

## -ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీదే విజయం-పార్టీ నేతలు ఆశాభావం

## -నామినేషన్ దాఖలు చేసిన సీతంరాజు



విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే రానున్న ఏ ఎన్నికలలోనైనా వైయస్ఆర్‌సీపీ విజయానికి దోహదపడ తాయని వైసీపీ ఉమ్మడి విశాఖ జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ తిరుమల తిరుపతి దేవ స్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. ఉత్తరాంధ్ర పట్టబద్రు నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం వై.వి.సుబ్బారెడ్డి ఉపముఖ్యమంత్రులు బూడి ముత్యాల నాయుడు,పీడిక రాజన్న దొర, మంత్రులు బోత్స సత్యనారాయణ గుడివాడ మిగతా11లో

# గాజువాక భూ సమస్య పరిష్కరించిన సీఎంకు కృతజ్ఞతలు

## గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

గాజువాక భూ సమస్య పరిష్కరించిన సీఎం జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి. బుధవారం నగర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 25సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు వేసిన హౌస్ కమిటీ వల్ల వేలాది కుటుంబాలు కష్టాలు పడ్డాయి అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గాజువాక భూ సమస్య పరిష్కరిస్తూ సీఎం జగన్మోహన్‌రెడ్డి జీవో ఇవ్వడం చారిత్రక నిర్ణయం అని అన్నారు. చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన జీవో 301 తో కొత్త సమస్యలు సృష్టించారు. చంద్రబాబు అంటే అబద్ధం...అబద్ధం అంటే చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. గాజువాక లో చంద్రబాబు హయాంలో ఇచ్చిన పట్టాలు నాలుక గీసుకోవడానికి కూడా పనికిరావు అని అన్నారు. అము మ్మకోవడానికి కూడా పనికిరావు అని అన్నారు.

## రుషికొండ వెంకటేశ్వర స్వామి, సంపత్ వినాయక

# దేవాలయంలో ప్రత్యేక పూజలు

## -అధిక సంఖ్యలో వైసీపీ శ్రేణులు-నామినేషన్ వేసిన సీతంరాజు సుధాకర్



విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



నామినేషన్ వేసేందుకు భారీ ర్యాలీగా వైఎస్ఆర్‌సీపీ నాయకులు, సీనియర్ నాయకులు, పార్టీ అగ్రనేతులు, మంత్రులు, వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు మద్దతుగా బహిరంగా ర్యాలీగా పాల్గొని సీతంరాజును నామినేషన్ పర్వం ముగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పధకాలు వలన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు అత్యంత సౌమ్యుడు,సేవా తత్పరుడు, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన మిగతా11లో

# సీతంరాజు సుధాకర్‌కు వెల్లివిరిసిన మద్దతు

## జనసంద్రంగా మారిన విశాఖ కలెక్టర్ ఆఫీస్



విశాఖపట్నం/జగదాంబ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మార్చి 13న జరగనున్న ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయుచున్న సీతంరాజు సుధాకర్ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనసంద్రం మద్య లో నామినేషన్ వేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లోను, వ్యక్తిగతంగాను చేసిన సేవా సహాయ కార్యక్రమాలతో ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్న వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజుసుధాకర్‌కు పలువురి మద్దతు వరించింది. బుధవారం ఆయన ఎమ్మెల్సీగా నామినేషన్ వేయడానికి విచ్చేసినప్పుడు పార్టీవర్గాలు,అన్ని రకాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మిగతా 9లో

# మాతృభాషా పరిరక్షణకు అందరూ కదలాలి

## - అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాల ముగింపు సమావేశంలో వక్తలు




విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ప్రతి తెలుగు బిడ్డ తెలుగులోనే మాట్లాడి, తెలుగు కనుమరుగయ్యే ప్రమాదం నుంచి కాపాడాలని ప్రముఖ భాషా వేత్త ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు భాషను ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని, దానివల్ల భాషను రక్షించడమే గాక వారి భవిష్యత్ కూడా బాగుంటుందని అన్నారు. రెండు రోజుల పాటు ఎంతో ఘనంగా జరిగిన ఈ ఉత్సవాలలో తెలుగు వైభవాన్ని ప్రతిబింబించే 12 సదస్సులు నిర్వహించారు. మూడు భాషా వేదికలపై నిర్వహించిన ఈ సదస్సులో పలువురు భాషావేత్తలు, ప్రొఫెసర్లు, సీనియర్ జర్నలిస్టులు ప్రసంగించి తెలుగు సముజ్వలంగా ప్రకాశించడానికి తీసుకోవల్సిన చర్యలను సూచించారు. తెలుగు ప్రసార మాధ్యమాలపై జరిగిన మిగతా11లో

# ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయం

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ప్రభుత్వం ఏర్పడిని వెనువెంటనే లక్షలమంది యువతకు సచివాలయం వ్యవస్థ ద్వారా ఉపాధి కల్పించాము యువత భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు చేసిందని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో వైసీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, మంత్రులు పీడిక రాజన్న దొర, బొత్స సత్యనారాయణ, అమర్నాథ్, శాషనసభ్యులు, ధర్మశ్రీ, అదీప్‌రాజ, వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి రవాణాపై టాస్క్‌ఫోర్స్ దాడి

## - ఇద్దరు అరెస్ట్ .. 4 కేజీల గంజాయి స్వాధీనం



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గంజాయి రవాణా, విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదరం మిగతా11లో

# రూటు మారుస్తున్న ఖాకీలు

## - నేరస్తులతో చెట్టాపట్టాల్- అక్రమ సంపాదనే లక్ష్యంగా సెటిల్మెంట్లు..! - రౌడీ షీటర్లతో కలిసి నేరాలు- అక్రమ వ్యాపారస్తుల నుంచి మామూళ్లు..!- పోలీస్ శాఖపై అవినీతి మరకలు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



భారతదేశానికి రాజ్యాంగానికి విధేయుడిగా ఉంటానని.. రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో నిజాయితీ వ్యవహరిస్తానని నిష్పక్షపాతంగా నిర్భయంగా, రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తానని.. రాజ్యాంగంలో పొందు పరిచిన హక్కులను గౌరవిస్తూ, అప్పగించిన విధులను, కర్తవ్యాలను సక్రమంగా నిర్వర్తిస్తానని.. మనఃపూర్వకంగా ప్రమాణం చేస్తున్నా... ఉద్యోగంలో చేరే సమయంలో ప్రతి పోలీస్ చేసే ప్రమాణం ఇది.. కానీ.. కొందరు ఖాకీలు దీనికి పూర్తి భిన్నంగా వ్యవహ రిస్తున్నారు. కొందరు అక్రమ సంపాదనే లక్ష్యంగా సెటిల్మెంట్లు నిర్వహిస్తుంటే కొందరేమో నేరస్తులతో చేతులు కలిపి డబ్బులు దండుకుంటున్నారు. మరికొందరేమో ఏకంగా నేరాల బాట పడుతున్నారు. దీంతో పోలీస్ శాఖపై ప్రజల్లో ఉన్న కాస్త నమ్మకం కూడా పోయేలా చేస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా విశాఖ నగరంలోని పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో రియల్టర్ కిడ్నాప్ కేసులో మిగతా11లో

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పరవాడ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండలపరిషత్ సర్వ సభ్య సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు ఎండిఓ హేమసుందరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మండల పరిషత్ అద్యక్షులు పైల వెంకటపద్మలక్ష్మి అద్యక్షతన ఉదయం10.30 గంటలకు జరగనుందని తప్పని సరిగా ఎంపిటిసిలు, సర్పంచ్‌లు మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

## బొడ్డేపల్లి రాజుగోపాల్‌రావు 31వ వర్ధంతి కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా పేడాడ రమణికుమారి




గాజువాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

విశాఖపట్నంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బొడ్డేపల్లి రాజుగోపాల్‌రావు 31వ వర్ధంతి సందర్భంగా 87వ వార్డులో వైసీపీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ మహిళ నాయకురాలు పేడాడ రమణికుమారి, కళింగ కార్పొరేషన్ డైరక్టర్ పైడా శ్రీనివాసరావు పాల్గొని బొడ్డేపల్లి రాజుగోపాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ శ్రీకాకుళం లోకసభ నియోజకవర్గం నుండి 1952-1984మధ్య కాలంలో ఆరుసార్లు భారత పార్లమెంట్‌కు ఎన్నికయ్యారని శ్రీకాకుళం జిల్లాలోని వ్యవసాయ శాఖకు మహానుభావుడిగా ఎత్తిపోతల పాతకాల ద్వారా వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లిన రాష్ట్రంలోని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన మహానుభావుడు రాజ్‌గోపాల్ అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, మార్పుశేషు, గోనప సన్యాసినాయుడు, పూడి ఆనంద్, డబ్బాలు సత్తిబాబు, మార్పు దానయ్య, డి.అప్పుడు, బుల్లెట్ రమణ, మార్పు గోవిందా, ఆడారి శ్రీను, సబ్బవరపు పార్వతి, అధిక సంఖ్యలో యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి అభినందనలు వెల్లువ

గాజువాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



దీర్ఘకాలికంగా గాజువాక ప్రజలు గాజువాక హౌస్ కమిటీ సమస్యతో సతమతమయ్యారు. మంగళవారం వెలువడిన జీవో నెం71తో ఊరట చెందిన స్థానికులు, నాయకులు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని అభినందించారు. ఇచ్చిన హౌస్ కమిటీ హామీని నెరవేర్చినందుకు గాజువాక వైసీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువా పూలమాలలతో సత్కరించారు. గాజువాక ప్రజల తరుపున ఎమ్మెల్యే నాగిరెడ్డికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి, గంగులూరి రోజారాణి, గొందేశి వెంకటరమణారెడ్డి, ములకలపల్లి వెంకటేశ్, ధర్మాలశ్రీనివాస్‌రెడ్డి, కాకినాడ పెంటారావు, పాముురామశాస్త్రి, మంత్రి రాజశేఖర్, బోనెల జెసెఫ్, వెంపటి అప్పారావు, గొందేశి మహేశ్‌రెడ్డి, మద్దాల అప్పారావు, ఇల్లపు ప్రసాద్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ నామినేషన్‌కు ర్యాలీగా వెళ్లిన గాజువాక నేతలు



గాజువాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

వైసీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ నామినేషన్‌కి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీతంరాజు సుధాకర్‌ను ఎమ్మెల్సీగా గెలిపించి తీరుతామని అన్నారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, కేబుల్‌మూర్తి, భూపతిరాజు సుజాత, గుడివాడ అనూష, వార్డు ఇంచార్జిలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు వంశీరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన

గాజువాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



జీవీఎంసీ 74వ వార్డు పరిధి దల్లివానిపాలెం, సిద్దేశ్వరం ప్రాం తాల్లో రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణా నికి 40లక్షల రుపాయలతో అభి వృద్ధి పనులను ఆ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వార్డుని అన్ని రంగాలలో అభివృద్ధి చేయ డం జరుగుతుందని అందులో భాగంగా ఈ రెండు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేయడం కొరకు పనులు ప్రారంభించడం జరిగిందని ఈ పనులు వేగవంతం చేయడంతో పాటు మిగిలిన అభివృద్ధి పనులు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గొందేశి సత్యారావు, దల్లి పైడికొండ, గొందేశి సత్తిరెడ్డి, అప్పారావు, గొరుసు రాములమ్మ, కోన రాము, చిన్నరెడ్డి, వార్డు వైసీపీ నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## పశుధాన్ జాగృతి అధ్యయన యువజన పశువు సంరక్షణపై అవగాహన



గాజువాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించినటువంటి పశుధాన్ జాగృతి అధ్యయన యువజన కింత పశువు సంరక్షణ కోసం లైవ్ ప్రోగ్రాం ద్వారా అవగాహన కార్య క్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి రాష్ట్రంలోనూ ప్రతి జిల్లాలోని ఉన్నటువంటి సీఎస్సీ ఆధార్ కేంద్రాల వద్ద ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విశాఖ పట్నం జిల్లాకి చెందిన కుర్మన్నపాలెం సీఎస్సీ ఆధార్ కేంద్రం వద్ద సిటిజన్స్‌కి లైవ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మేనేజర్ చదరం తులసీరాం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టే నటువంటి సంక్షేమ పథకాలు గాని ఏదైనా సరే సీఎస్సీ ద్వారా అమలు జరుగుతాయని చెప్పారు. మీ దగ్గరలో ఉన్నటువంటి సీఎస్సీ సెంటర్‌కి వెళ్లి కేంద్ర ప్రభుత్వం ఈ యొక్క స్కీమ్స్ ఏవైనా కూడా పొందాలని అలాగే తమ సెంటర్ ద్వారా ఎన్నో విషయాలు చర్చించడం ఆనందంగా ఉందని తెలిపారు.

## ఆన్‌లైన్ రుణాలు తీసుకుని మోసపోవద్దు : ఎస్ఐ షరీఫ్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ఆన్‌లైన్ రుణాలు తీసుకుని ఎవ్వరూ మోసపోవద్దని జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ అన్నారు. బుధవారం సాయంత్రం రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెంలో జరిగిన ఆన్‌లైన్ అప్పు. ప్రజలకు ముప్పుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి జరిగే నష్టాలపై ఎస్ఐ అవగాహన కల్పించారు. అనంతరం వాహన తనిఖీలను నిర్వహించి రికార్డులు లేకుండా వాహనాలు వినియోగిస్తున్న వారికి జరిమానాలను వేశారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, ఏపీఎస్పీ సిబ్బంది విధులను నిర్వహించారు.

## 24న సచివాలయం కన్వీనర్లు గృహసారథులకు సమీక్ష సమావేశం : మండల వైసీపీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ఈనెల 24 తేదీ ఉదయం 10 గంటలకు దూసరపాము గ్రామం, మధ్యాహ్నం అమీనాబాద్ గ్రామాల్లో సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులకు సమీక్ష సమావేశం జరుగుతుందని, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారని మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. దూసరపాము గ్రామంలో జరిగే సమావేశానికి దూసరపాము, రాజవొమ్మంగి..1, రాజవొమ్మంగి..2, తంటికొండ, శరభవరం, బడదనాంపల్లి, కిండ్ర, లబ్బర్తి, గడుతుర్తి సచివాలయాలవారికి సమావేశం జరుగుతుందన్నారు. అమీనాబాద్ గ్రామంలో అమీనాబాద్, జెడ్డంగి, చెరుకుంపాలెం, గడుతుర్తి, లోదొడ్డి, వాతంగి, చికిలింత, వంచంగి సచివాలయాల వారికి సమీక్ష జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కూడా హాజరు కావాలని రామకృష్ణ కోరుతున్నారు.

## మ్యాజిక్ ఆటోలపై పరిమితికి మించిన ప్రయాణం

### అనుమతి 8 మంది - ఆటోలో ఎక్కింది 30 మంది




చింతూరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

చింతూరు -భద్రాచలం జాతీయ రహదారిపై రెండు మ్యాజిక్‌ల్లో 30 మందికి పైగా కూలీలను టాప్ పైన సైతం ఎక్కించుకోని వాళ్తున్న దృశ్యం బుధవారం మిడియా కెమెరాకు చిక్కింది. కూనవరం మండలంలోని మిర్చి తోటల్లో పనులు ముంగిచుకున్న కూలీలను చింతూరు మండలం చట్టి సమీపంలోని చట్టి-కూనవరం జంక్షన్ మీదుగా చట్టి-భద్రాచలం జాతీయ రహదారిపై మిట్టమధ్యాహ్నం రైయ్యిమని వెల్తూన్న మ్యాజిక్‌లు దర్శనమిస్తాయి. కూలీలను ఆముదాలపాడు అనె గ్రామానికి తరలిస్తున్నట్టు డ్రైవర్ తెలిపాడు. వాటిలో పరిమితి 8 మంది అయితె 30 మందికి మించి ఎక్కించటం, అతిక వేగం ప్రాణాలతో చెలగాటమే. అసలే ఈ రోడ్డుపై రోజు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతుంటె భద్రత లేకుండా ఇలా చేయటం కూడా భావ్యం కాదేమో ఒకసారి ఆలోచించండి. అధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరించకుండా కాస్త అదుపుచేయాలని కోరుకుంటూ ..

## సెల్‌ఫోన్ దొంగిలించబడిన వారికి శుభవార్త

### ఫోన్‌పోయిన కొద్దిరోజులకే మీసెల్ మీజేబుల్లోకి

### పోలీసులకు మిస్‌డ్‌కాల్ ఇచ్చిన మరుక్షణం ఎంక్వయిరీ ప్రారంభం

### పోలీసుల చొరవ పట్ల ప్రశంసలు



పాయకరావుపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

సెల్‌ఫోన్‌దారులకు శుభవార్త. కొంతమంది వేలాదిరుపాయలు మరొకొందరు లక్షలరుపాయలు ఖర్చుపెట్టి సెల్‌ఫోన్లు కొంటున్నారు. ఒక్కోసారి ఫోన్లు దొంగతనానికి గురవుతుండగా మరికొంతమంది స్వయంకృపారాదంతో పోగొట్టుకుంటున్నారు. గతంలో పోయిన సెల్‌ఫోన్లుదొరికేవికావు. అయితే ప్రస్తుతం తయారవుతున్న సెల్‌ఫోన్లు లేటెస్టు టెక్నాలజీతో తయారవుతున్నాయి. ఈటెక్నాలజీకి తగ్గట్టుగా పోలీసులు ఐఎంఇఐ నెంబర్లద్వారా ఎంక్వయిరీ ప్రారంభించి అతికొద్దిరోజుల్లోనే పోయిన సెల్‌ఫోన్లు ఎక్కడ ఉన్నాయో ఇట్టేకనిపెట్టేస్తున్నారు. గతంలో సెల్‌ఫోన్‌లలో ఈటెక్నాలజీ ఉండేదికాదు. దీంతో సెల్‌ఫోన్లు పోయినవారు మళీతిరిగిదొరుకు ్తాయన్న నమ్మకం కోల్పోయేవారు. పోలీసులకు ఎన్నిపిర్యాదులు ఇచ్చినాఅవన్నీ వృదాగా ఉండేవి. అయితే ఇప్పుడు పెరిగిన ధరలకు తగ్గట్టుగానే సెల్‌ఫోన్‌తయారీదారులు కొత్తటెక్నాలజీతో సెల్‌పోన్ రూపొందించి మనపోయిన సెల్‌పోన్ ఏప్రాంతంలోఉందో తెలియచేసే విధంగా ఆధునికపరిజ్ఞానంతో సరికొత్త టెక్నాలజీని రూపొందించారు. ఈనేపధ్యంలో సెల్‌ఫోన్ పోయినవారు అనకాపల్లిజిల్లాలోని ఎస్‌పి కార్యాలయంనకుసంభందించిన వాట్సాప్‌నెంబర్ 9505200100 ఈప్రక్రియలో భాగంగా రూపొందించినవివరాలను పొందుపరస్తే వెంటనే పోలీసులు రంగంలోనికి దిగి ఎంక్వయిరీ ప్రారంభించిపోయిన సెల్‌ఫోన్‌లకు సంభందించిన సమాచారం ఈజీగా కనిపెట్టేస్తున్నారు. అయితే సెల్‌దొంగిలించిన వ్యక్తి ఆసెల్‌ను ఖచ్చితంగా వినియోగించినప్పుడే సంభందిత టెక్నాలద్వారా సెల్‌ఫోన్ దొరుకుతుంది. దొంగిలించిన సెల్‌ఫోన్‌లో వేరేవ్యక్తి వేరే నెంబర్‌సిమ్‌వేయకపోయినప్పటికీ లాక్‌తీసి ఇంటర్నెట్ కనెక్షన్‌ద్వారా వినియోగించ ుకున్నప్పటికీపోలీసులు కంటపడిపోతుంది. ఈవిధంగా ఇటీవలకాలంలో అనకాపల్లి ఎస్పీకార్యాలయంలో దొంగిలించబడిన సెల్‌ఫోన్‌లను వందలాదిమందికి పోలీసులు అందించారు. సెల్‌పోన్‌లుపోగొట్టుకున్న వ్యక్తి ఫోన్‌కొనుగోలుకు సంభందించిన ఆధారాలను పోలీసులకుచూపడంద్వారా వాస్తవాలు గుర్తించిన పోలీసులు వెంటనే సెల్‌పోన్‌లు ఇచ్చేస్తున్నారు. సెల్‌ఫోన్ విషయంలో పోలీసులు చూపిస్తున్న చొరవపట్ల పలువురు ప్రశంసలుకురిపిస్తున్నారు. కాగా దొంగిలించబడిన సెల్‌ఫోన్‌లు ఎవరు కొనుగోలుచేసినా ప్రస్తుతఉన్న అత్యాదునిక టెక్నాలజీద్వారా పోలీసులకు ఈజీగా దొరికిపోతారు. అందువల్ల బయటవ్యక్తులుఅమ్మెసెల్‌ఫోన్లు కోనుగోలు చేసేవారు ఎలాంటి బిల్లులు లేకుండా కొనుగోలు చేస్తే ఆసెల్‌దొంగతనంనకు గురైన పోలీస్ పిర్యాదులో నమోదై నట్లైతే పోలీసులు ఆసెల్‌ఫోన్‌కొనుగోలుచేసిన వ్యక్తితో పాటుగా అమ్మిన వ్యక్తిపై కూడా నిభందనలప్రకారం కేసులునమోదుచేస్తారు. అందువల్ల పాతసెల్‌ఫోన్‌లు కొనుగోలు విషయంలో తొందరపడితే కొనుగోలుదారులు పప్పులో కాలేసినట్లే. ఇకపై ప్రతివ్యక్తి బిల్లుతోకూడిన సెల్‌ఫోన్ లుకొనుగోలుచేసుకుని తగుజాగ్రత్తలు తీసుకుంటే మంచిది. ఒకవేళ పొరపాటున మీసెల్‌పోయినప్పటికీ అతితక్కువకాలంలోనే పోలీసులకు వాట్సప్‌ద్వారా ఇచ్చే వాస్తవవివరాలతో మీసెల్‌మీ చెంతకు చేరుతుంది.

## ప్రజలకు, పార్టీకి మధ్య వారధులు..నడిపించే సారథులు

### అవినీతి రహితపాలన జగన్‌తో సాధ్యం-శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి




కొయ్యూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

పార్టీకి, ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ, పార్టీని విజయపధాన నడిపించే సారధులే కన్వీనర్లు, గృహసారథులు అని పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి అభిప్రాయపడ్డారు. బుధవారం మండలకేంద్రంలోని రాజేంద్రపాలెం అల్లూరిసీతారామరాజు కళామందిరంలో ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి, వైసిపినియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు ఆధ్వర్యంలో మండలంలోని సచివాలయకన్వీనర్లు, గృహసారధులకు శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ- సంక్షేమపధకాల రూపంలో ప్రభుత్వం ప్రజలకుచేసిన మేలును వివరించడంలో ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. వైసిపిప్రభుత్వం అమలుచేసిన మేనిఫెస్టోలోని ప్రతిఅంశంపైనా గృహసారథులు, గ్రామసచివాలయ కన్వీనర్లు అవగాహన కలిగియుండాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమపథకాల లబ్ధిని గడపగడపలో గణాంకాలరూపంలో వివరించాలన్నారు. గృహసారథులు, సచివాలయకన్వీనర్లు పరిధిలోని లబ్ధిదారుల, సంక్షేమపథకాల వివరాల జాబితాను రూపొందించి, వాటిని గడపగడపలో వివరించాలన్నారు. 2024లో మరలా జగన్‌ను సిఎంచేయడానికి అంతా సమిష్టికృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న అవినీతిరహితపాలనను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, డైరెక్టర్ అచ్యుత్, మండలపార్టీఅధ్యక్షులు జల్లిబాబులు, మండలమహిళాధ్యక్షురాలు సద్దాసావిత్రి, బిసిడైరెక్టర్ నాగమణి, సచివాలయమండలకన్వీనర్ సుధాకర్, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, నేతలు గాడిసత్యనారాయణ, సుమర్లసూరిబాబు, కొయ్యూరు ఎంపిటిసి మల్లిఖార్జున్, డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, సర్పంచులు పొట్టికశ్రీను, నత్తూరుసోమన్నదొర, దడాలరమేష్, పాటిచిన్నయ్య, కిముడుసత్యనారాయణ, లక్ష్మణరావు, రాజు, సన్యాసిరావు, అలాగే బల్లాప్రసాద్, గాడిఅచ్చిరాజు, పాటిశేఖర్, పలువురు గృహసారధులు, సచివాలయకన్వీనర్లు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది తనిఖీలు చేయాలని కలెక్టర్ ఆదేశాలు : ఎంపిడిఓ బాపన్నదొర

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



సచివాలయ సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డులని సక్రమంగా నిర్వహించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ బుధవారం మధ్యాహ్నం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించారని రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర తెలిపారు. మాతా, శిశు మరణాలు నివారణకై అంగన్‌వాడీ కేంద్రాలు తనిఖీలు చేసి రికార్డులల్లో నమోదు చేయాలన్నారు. స్కూల్స్, హాస్టల్ కూడా తనిఖీ చేయాలని, రక్తహీనత పిల్లలను గుర్తించాలని ఆదేశించారన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓన కోసు బాపన్నదొర, అన్ని సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయం నుంచి తిరిగి రామాలయానికి వచ్చిన రథం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 18 తేదీన జెడ్డంగి గ్రామ పురవీధుల గుండా రథం శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి ఊరేగింపు జరిగిన తరువాత శివాలయ సన్నిదికి ఆలయం చేరుకోవడం జరిగింది, 21 తేదీ రాత్రితో ఉత్సవాలు ముగిసాయి. బుధవారం సాయంత్రం శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి ఆలయం నుండి రధాన్ని పూజలు, మేళతాళాలు బాజాబజంత్రీలతో జెడ్డంగి గ్రామ ప్రధాన రహదారిపై ఊరేగుతూ రామాలయానికి చేరుకుంది. రధంలో ఉన్న ఉత్సవమూర్తులను రామాలయంలో పెట్టి రధాన్ని ఆలయ ధర్మకర్త కొంగర బాబ్జీదొర ఇంటికి చేరింది.

## ఒక్కో కుటుంబానికి రూ.25వేల సాయం ప్రకటించిన అధికారులు

### పరామర్శించి తక్షణ ఆర్థికసాయమందించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండలంలోని అంతాడ పంచాయితీ, తాటి మానుపాలెంలో బుధవారం జరిగిన ఒకఅగ్రిప్రమాదంలో నాలుగుపూరిళ్లు దగ్ధమై, వీటిలో జీవిస్తున్న ఏడుకుటుంబాలు నిరాశ్రములుగా మారారు. వివరాలిలా ఉన్నాయి. వంటగ్యాస్ లీకవడంతో జరిగిన జరిగిన ఈ అగ్రిప్రమాదంలో గ్రామంలోని నాలుగుపూరిళ్లుకాలిపోయి అందలి గృహోపకరణ సామాగ్రి, బట్టలు, తిండిగింజలు, ఇతరత్రాలు పూర్తిగా కాలిబూడిదైపోవడంతో వీటిలో నివశిస్తున్న గ్రామానికి చెందిన కొర్రువీర్రాజు, కొర్రువెంకటేశ్వర్లు, వెలమభవాని, వెలమరాజుబాబు, పాంగినడపయ్య, పాంగిశ్రీను, పాంగిదారమ్మ కుటుంబాలు వీధినపడి లబోదిబోమంటున్నాయి. ఇదిలా ఉండగా ఈ అగ్రిప్రమాదవిషయం తెలుసుకున్న పాడేరు ఎమ్మెల్యేకొట్టగుల్లిభాగ్యలక్ష్మి హుటాహుటిన తాటిమానుపాలెంవచ్చి బాధితకుటుంబాలను పరామర్శించి, ఓదార్చారు. తక్షణ, తాత్కాళిక ఆర్థికసాయంగా రూ.10వేలు అందించారు. అలాగే ఎమ్మెల్యే వెంటవచ్చిన కెసిఎన్‌ట్రస్టు సభ్యులకు బాధితకుటుంబాలకు రూ.20వేలు తక్షణసాయం అందించారు. ప్రమాదంలో జరిగిన నష్టాన్ని అంచనావేయాలని అధికారులను ఆదేశించారు. అటుపై బాధితకుటుంబాలకు నిత్యావసరసరుకులు పంపిణీచేసారు. ఉన్నతాధికారుల దృష్టికి అగ్నిప్రమాదసంఘటనను తీసుకెళ్లి బాధితకుటుంబాలకు న్యాయంచేస్తానని ఎమ్మెల్యే హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికసర్పంచ్ సుర్లచంద్రరావు, ఎంపిపి బడుగురమేష్, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, వైస్‌ఎంపిపి అప్పవెంకటరమణ కెసిఎన్‌ట్రస్టుసభ్యులు, వైసిపినేతలు కాళ్లవనంబాబు, బల్లాప్రసాద్, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపిపి బడుగురమేష్ ఈ విషయాన్ని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తెలియచేయడంలో ఒక్కో కుటుంబానికి రూ.25వేలచొప్పున ఆర్థికసాయం విడుదలచేస్తున్నట్టు అధికారులు ప్రకటించారు. అలాగే బాధితకుటుంబాలకు ప్రభుత్వం ద్వారా పక్కాఇళ్ల మంజూరుకు హామీఇచ్చారు.

## లక్ష్మణబాబు గుడి వద్ద అన్నదాన కార్యక్రమం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా పొట్టబోయిన శ్రీనివాసుదొర ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ ఎత్తున జనాలు అన్నదానంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, ఆలయ కమిటీ పండా నరేష్, పూసం పైడియ్య, పుల్లి కొండబాబు, సొర్లం ప్రసాద్, బచ్చలి విజయకుమార్, పామి మాధవన్, దట్టెం శ్రీను, కుంజం సతీష్ పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్త మృతి - పరామర్శించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త



బుధవారం మండలంలోని కొయ్యూరు గ్రామానికిచెందిన మిడతాన కొండబాబు(34) అనారోగ్యంతో మృతిచెందాడు. దీనితో విషయాన్ని తెలుసుకున్న పాడేరు ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి కొయ్యూరుగ్రామంవెళ్లి బాధితకుటుంబాన్ని పరామర్శించి మృతికిగల కారణాలను అడిగితెలుసుకుని విచారం వ్యక్తంచేసారు. పార్టీకై శ్రమించే కార్యకర్త మృతిచెందడం పార్టీకి ఎంతో నష్టమని ఆమె విచారం వ్యక్తంచేసారు. బాధితకుటుంబాన్ని ప్రభుత్వం ద్వారా ఆదుకునేందుకు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్‌బాబు, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, ఎంపి టిసి మల్లిఖార్జున్, వైసిపినేతలు లాలంశేఖర్, బల్లాప్రసాద్, నర్సికృష్ణ, నత్తూరుసోమన్నదొర పాల్గొన్నారు.

## నాన్‌టీచింగ్, కుక్‌పోస్టుల భర్తీకై ప్రభుత్వానికి ప్రతిపాదన

### ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీచేసిన టిడబ్ల్యుడిడి కొండలరావు





కొయ్యూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఏజన్సీలోని వివిధ గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాలల్లో ఖాళీగా ఉన్న నాన్‌టీచింగ్, వంటకుక్ పోస్టుభర్తీకై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు పాడేరు గిరిజనసంక్షేమశాఖ డిప్యూటిడైరెక్టర్ కొండలరావు తెలిపారు. మంగళవారం మండలంలోని మఠంభీమవరం ఆశ్రమపాఠశాలను తనిఖీచేసిన డిడి కొండలరావు, పాఠశాలలోని నాడు-నేడు పనుల్లోభాగంగా చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండటంపై ఆరా తీసారు. వాటి నిర్మాణం పూర్తిచేయాలని, సహకారం అందిస్తానని హెచ్ఎంను ఆదేశించారు. అటుపై యు.చీడిపాలెం ఆశ్రమపాఠశాలను తనిఖీచేసిన డిడి కొండలరావు ఆ రాత్రి పాఠశాలలోనే బసచేసారు. ఉదయాన్నేలేచి విద్యార్థులతోపాటు వ్యాయామంచేసి, విద్యార్థులకు వ్యాయమంలో కొత్తమెళకువలు నేర్పించారు. పాఠశాలరికార్డులు, స్టాక్‌రూంలను తనిఖీచేసి విద్యార్థులకు అందుతున్న మెనూ, విద్యాబోధనతీరును అడిడితెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మిరియాల రాజుబాబు, ఉపాధ్యాయులు కృష్ణ, భీమలింగం, కెఎల్‌ఎన్‌రావు, తమ్మయ్య, సుబ్బారావు పాల్గొని డిడికి తగువివరాలు అందించారు. అటుపై , పలకజీడి, రాజేంద్రపాలెం, పెదమాకవరం తదితర ఆశ్రమపాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీచేసారు. పాఠశాలల్లోని మెనూ, విద్యాబోధన, సిబ్బంది తదితర వివరాలను ఆరాతీసారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో డిడి మాట్లాడుతూ-పదోతరగతి విద్యార్థులపట్ల ఉపాధ్యాయులు ప్రత్యేకదృష్టి సారించాలని సూచించారు. రానున్న పదోతరగతి పబ్లిక్‌పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు జాగ్రత్తవహించాలన్నారు. అలాగే ఏజన్సీలోని మారుమూల గ్రామాల్లో విద్యార్థులు అధికంగా ఉన్నచోట 1,2తరగతులకుగాను ప్రత్యమ్నాయపాఠశాలల ఏర్పాటుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బొడ్డేపల్లి రాజగోపాలరావుకు ఘన నివాళులు

ఆరిలోవ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మాజీ పార్లమెంట్ సభ్యులు బొడ్డేపల్లి రాజగోపాలరావు 31వ వర్ధంతిని బుధవారం స్థానిక 10వ వార్డు డైయిరీఫారంలో శ్రీముఖలింగ కళింగ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసీపీ మహిళ నాయకురాలు పేడాడ రమణికుమారి హాజరయ్యారు. అనంతరం రాజగోపాలరావు చిత్రపటానికపూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూరాజగోపాల్‌రావు సేవలు కళింగ కులస్తుల అదృష్టమని, కళింగ కులస్తుల్ని బిసిలో చేర్చడంపైఎంతో కృషి చేశారన్నారు. నాగావళి నదిపై నారాయణపురం ఆనకట్టకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, సనపల కొండలరావు, బమ్మిడి, సంగం ప్రెసిడెంట్ నంబాల అప్పారావు, వైస్ ప్రెసిడెంట్ మామిడి కన్నారావు, కార్యదర్శి బెండి నాగేశ్వరరావు, కోశాధికారి పూజారి రవి తదితరులు పాల్గొన్నారు.

## వైన్‌షాపును అడ్డుకున్న మహిళలు

### రామకృష్ణాపురం గ్రామస్తుల నిరసన




ఆరిలోవ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

స్థానిక 11వ వార్డు రామకృష్ణాపురంలో బుధవారం నూతనంగా ప్రారంభిస్తున్న వైన్‌షాపును గ్రామస్తులు అడ్డుకొని నిరసనలు తెలిపారు. వైన్‌షాపు ఏర్పాటుచేసేందుకు నిర్వహాకులు లారీతో వైన్ లోడ్ దింపేందుకు ప్రయత్నిస్తుండగా విషయం తెలుసుకున్న గ్రామస్తులు, మహిళలు అక్కడకు చేరుకుని అందోళన చేపట్టారు. ప్రశాంతంగా ఉన్న మా ప్రాంతంలో వైన్‌షాపు ఏర్పాటు చేయడం సరికాదన్నారు. చుట్టు ఇల్లులు ఉన్న ఏరియాలో ఏ విధంగా వైన్‌షాపు ఏర్పాటు చేస్తారని, ఎట్టపరిస్థితుల్లో వైన్‌షాపు మా ప్రాంతంలో పెట్టనివ్వమని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆరిలోవ పోలీసులు అక్కడకు చేరుకొని నిర్వహాకులను వెనెక్కి పంపే ప్రయత్నం చేశారు.

# కె కె రాజు ఆధ్వర్యంలో సీతంరాజు నామినేషన్‌కు భారీగా తరలివెళ్ళిన ఉత్తర నియోజకవర్గం శ్రేణులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మార్చి 13న జరగనున్న ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయనున్న సీతంరాజు సుధాకర్ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గం శ్రేణులు సత్యం జంక్షన్ నుంచి కారులు, ఆటోలు, బైకులపై భారీగా ర్యాలీ గా వెళ్లారు. ముందుగా సత్యం జంక్షన్ నుండి సంపత్ వినాయక గుడి వరకు వెళ్లి అక్కడ స్వామివారిని దర్శించుకుని అనంతరం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ నామినేషన్ కార్యక్రమంలో విశాఖ అనకాపల్లి,



విజయనగరం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీర్యాలీగా వెళ్లి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హానుక్, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద్, బర్కత్ అలీ, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్ రాజు, పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, శ్రీనివాస్, పి ఉష శ్రీ, కామేశ్వరి, వి ప్రసాదర్, రెయ్యి వెంకటరమణ, వల్లా రజని, ఈశ్వరావు కెవియస్ శశికళ, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, సీనియర్ నాయకులు దేముడు బాబు మాస్టర్ వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ నీలి రవి, కె పి రత్నాకర్, షేఖ్ జుబేర్, దుప్పలపూడి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు జి వి రమణి, బాక్సర్ రాజు, బులుసు జగదీష్, పోతు సత్యనారాయణ, సచివాలయం మండల కన్వీనర్ కృష్ణారావు, జగదీష్, పోతు సత్యనారాయణ, సచివాలయం మండల కన్వీనర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదాల నివారణ, గంజాయి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా ఎస్పీ గౌతమిశాలి

అనకాపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త




అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తీవ్రమైన, సాధారణ పెండింగ్‌కేసులు, ముఖ్యంగా గంజాయి, ఆస్తి దొంగతనాల కేసులు దర్యాప్తును సమీక్షించి పలు సూచనలు చేసారు. గంజాయి నిర్మూలనకు ప్రణాళికతో పనిచేసి గంజాయి కేసులో నిందితులుగా ఉండి తప్పించుకు తిరుగుతున్నవారిని అరెస్టుచేయాలన్నారు. గంజాయికేసులో బెయిల్‌పై ఉన్ననిందితులు, శిక్ష అనుభవించి జైలునుండి విడుదలైన వారిపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ఆస్తి దొంగతనాలు నివారించేందుకు రాత్రి, పగలుగస్తీలుముమ్మురం చేయాలని, సిసిటివి కెమెరాలు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఇప్పటికేఉన్న సిసిటివి కెమెరాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలనిఆదేశించారు. విశాఖపట్నం పిడిజి కోర్టు స్పెషల్‌సిపి వై.తారకరామారావు ఈ సమావేశంలో పోలీసు అధికారులు విధి నిర్వహనలో అరెస్టులు చేసేసమయంలో తీసుకోవాల్సిన జాగ్రతత్తలు, సూచనలు తెలియచేసి, 41ఎ నోటీసు, 448ఎ ఆర్డర్ గురించి స్పెషల్‌క్లాస్ తీసుకుని, వృత్తిపరమైన సందేహాలను అధికారులకు నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, అదనపుఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణరావు, నర్సీపట్నం సబ్‌డివిజన్ డిఎస్పీ కె.ప్రవీణ్ కుమార్, అనకాపల్లి సబ్‌డివిజన్ ఇన్‌చార్జి డిఎస్పీమళ్ళమహేశ్వరరావు, పరవాడ సబ్‌డివిజన్ డిఎస్పీ పి.శ్రీనివాసరావు, ఆర్మ్‌డ్ రిజర్వ్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు ఇన్స్‌పెక్టర్లు నరసింహారావు, చంద్రశేఖర్, లక్ష్మణ్‌మూర్తి, అప్పలనాయుడు, సతీష్, ఎస్సైలు రామారావు, రఘువర్మ, జిల్లాసిఐలు, ఎస్సైలు, సిఐలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఎండలో చిన్నారులకు చెప్పులు లేకుండా నిలబెట్టిన టీచర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

విశాఖ నగరం సీతమ్మధారలో ఒక ప్రైవేట్ స్కూల్ యాజమన్యాం చిన్న పిల్లలను ఎండలో చెప్పులు లేకుండా నిలబెట్టి క్రమశిక్షణ పేరుతో చిన్నారులను హింసిం చారని అన్నారు. ఎండలో నిల్చున్న స్కూల్ విద్యార్థుల దృశ్యాలను చిత్రీకరించిన వ్యక్తిపై స్కూల్ టీచర్ రెచ్చిపోయిన వైనం బయటపడింది. ఈ విషయంపై విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలని పలువురు డిమాండ్ చేశారు.

# నేడు వరల్డ్ మెజీషియన్స్ డే

## పాల్గొననున్న 20 మంది మెజీషియన్స్

జగదాంబ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

విశాఖ మెజీషియన్స్ అసోసియేషన్ వరల్డ్ మెజీషియన్స్ డే ఉత్సవాలను ఈనెల 23వ తేదీ సాయంత్రం 6 గంటలకు డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞానకేంద్రంలో నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీకృష్ణ యాదవ్, గౌరవ అతిథిగా శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నండూరి సుబ్రహ్మణ్యం హాజరౌతారని తెలిపారు. ఈ వంద నిమిషాల నాన్‌స్టాప్ మేజిక్‌లో 20 మంది మెజీషియన్స్ పాల్గొని ప్రేక్షకులను వారి మంత్రతంత్రాలతో అలరిస్తారని తెలిపారు.

# అలరించిన సినీ దిగ్గజాలకు సంగీత స్వరార్చన

జగదాంబ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



స్వరార్చన, యునైటెడ్ సింగర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఇటీవలే కన్నుమూసిన సినీ దిగ్గజాలు కృష్ణ,కృష్ణంరాజు, జమున, కె.విశ్వనాథ్, వాణీజయరామ్‌లకు పాటలతో స్వరార్చన అర్పించారు. గాయనీ,గాయకులు భూపతిరావు, ఎన్.రాజేశ్వరి పాడిననా జీవన సంధ్యా సమయంలో బాబ్జి,భాగ్యలక్ష్మి పాడిన వెలుగుకు ఉదయం, కృష్ణంరాజుకళ్యాణి పాడిన కనుపాక కరువై. వెంకట్, సాత్విక పాడిన స్వప్న వేణువుఏదోవంటి యుగళ గీతాలతోపాటు తెలించు కురిసింది.వెంకట్ ఏదో వంటి యుగళగీతాలతో పాటు శంకరా నాదశరీరాపర, నిదోరయే కలలన్ని, నీవుండే ఈ కొండపై , మిన్నేటి సూరీడు తదితర గీతాలు ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కీ బోర్డుపై సోమేశ్, తబలాపై చలం, ప్యాడ్స్‌పై బాబ్జి చక్కని సంగీతం అందించగా రాధారాణి వ్యాఖ్యానం చేసారు. తొలుత విశాఖ సంగీత కళాకారుల సంఘం గౌరవాధ్యక్షులుకొణతాలరాజు, ఘంటసాల క్రీడా సాంస్కృతిక సంఘం వ్యవస్థాపకుడు చెన్నా తిరుమలరావు, స్వరమాధుర్యం అధ్యక్షులు ఎంవిఆర్ నాగేశ్వరరావులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళా సంస్థల ప్రతినిధులు పుండరీ కుమార్, మెలోడి సత్యనారాయణ, ఫణిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం వర్సిటీలో ఆస్ట్రేలియన్ ఎడ్యుకేషన్ ఫెయిర్

## ట్రేడ్ కమిషనర్ మోనికా కెనడీ హాజరు

రుషికొండ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆస్ట్రేలియాలోని ప్రముఖ విద్యా సంస్థలలో ఉన్నత విద్యా అవకాశాలపై బుధవారం ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆస్ట్రేలియా ట్రేడ్ మరియు పెట్టుబడుల కమిషనర్ మోనికా కెనడీ ముఖ్యఅతిథిగా హాజరై, గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ ప్రపంచ శ్రేణి విద్యాలయంగా గీతంను తీర్చిదిద్దడానికి నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరించారు. గీతం లో బోధన పరిశోధనలు, కోర్సులు వివరాలను తెలియజేశారు. గీతం విద్యార్థులకు ఉన్నత ఉపయోగపడే విద్యాసంస్థలతో తాము మేధో సంబంధాలను నెలకొల్పడానికి ఆసక్తితో ఉన్నామని తెలిపారు. ఆస్ట్రేలియా ట్రేడ్ మరియు పెట్టుబడుల కమిషనర్ మోనికా కెనడీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భారత్ ఆస్ట్రేలియా దేశాల మధ్య మెరుగైన వాణిజ్య సంబంధాలు ఉన్నాయన్నారు. తమ దేశంలోని విశ్వవిద్యాలయాలలో భారతీయ విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గీతం కెరీర్ సర్వీసెస్ అసోసియేట్ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ మాట్లాడుతూ గీతం విద్యార్థులు ఉపాధి అవకాశాలతో పాటు విదేశీ విద్యాలయాలలో లభించే ఉన్నత విద్యా అవకాశాలపై ఎడ్యుకేషన్ ఫెయిర్ లు నిర్వహిస్తున్నామన్నారు సి శ్రీరామ్, డాక్టర్ బి రవికాంత ఆస్ట్రేలియా ఎడ్యుకేషన్ ఫెయిర్ ను నిర్వహించారు. ప్రముఖ ఆస్ట్రేలియా విద్యాలయాలు మెల్‌బోర్న్ టాస్మేనియా, జేమ్స్‌కుక్, యూనివర్సిటీ ఆఫ్ ఆస్ట్రేలియా, డెంకిన్ యూనివర్సిటీ ఫ్లిండర్స్ యూనివర్సిటీ మాక్వారి యూనివర్సిటీ బాండ్ యూనివర్సిటీ మోనాష్, యూనివర్సిటీ యు టి ఎస్ యూనివర్సిటీ ల తరుపున ప్రతినిధులు హాజరై విద్యార్థులకు వివిధ కోర్సులపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆస్ట్రేలియా మోనికా కెనడీ, సంతోష కర్ణానందలను గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ సనా ్మనించారు.

# జగన్ ఆదేశాలతో రాష్ట్రం రావణకాష్టం

అనకాపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



అరాచకత్వం, రాక్షసత్వంతో ఆంధ్రప్రదేశ్‌ను అస్తవ్యస్తంచేస్తున్న విషయం నిన్న గన్నవరంలో పోలీసులు సహకారంతో మరోసారి బట్టబయలైందని తెలుగు దేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కళంకిత పోలీస్ అధికారులు దగ్గరుండి టిడిపి కార్యాలయంపై దాడి చేయించారని జగన్‌రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ చట్టం సెక్షన్ 307 దుర్వినియోగం చేస్తున్నారని గన్నవరం టిడిపి కార్యాలయంపై వంశీ అనుచరులు రౌడీ మూకలతో విచక్షనారహింతంగాదాడి చేయించి మారణహోమం సృష్టించారని కార్యాలం ముందున్నకార్లను ధ్వంసం చేసి తగులబెట్టారన్నారు.వంశీ అండ చూసుకుని వైసిపి రౌడీ మూకలు ప్రశాంతంగా ఉన్న గన్నవరంలో అలజడి రేపారని కత్తులు, కర్రలు, ఇనుపరాడ్లు, రాళ్ళు, చేతబట్టి జాతీయ రహదారిపై స్వైరవిహారం చేశారని అక్కడున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారని నాగజగదీష్ మండిపడ్డారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిని జరిగిన సంఘటనపై అక్కడకుచేరుకున్న వెంటనే అరెస్టు చేయడం అన్యాయమనిచర్యని వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్న దొంత చిన్న ఇద్దరు పైనా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులుపెట్టడం దుర్మార్గమైన చర్యని నాగజగదీష్ ఖండిచారు. సైకోలు, రాక్షసులు, వైసిపి నేతలురూపంలో ఉన్నారన్న విషయం ఈ సంఘటన ద్వారా మరోసారి బహిర్గతమైందని రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేస్తూ ప్రతిపక్ష పార్టీలపై దాడులు విధ్వంసాలతో అరాచకపాలన కొనసాగిస్తున్నారని నాగ జగదీష్ ఘాటుగా విమర్శించారు. జగన్‌రెడ్డి విధ్వంసక సైకో మానసికతకు అద్దంపడుతుందని, ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రతిపక్ష నాయకులపై వైసిపి నేతల దమన కాండకు పాల్పడుతున్నారని నాగజగదీష్ ఆవేదన వ్యక్తం చేసారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రజలకు మీడియా ద్వారా, పత్రికల ద్వారా తెలియచేస్తునన పట్టాభిపై వ్యక్తిగత కక్ష పెట్టుకుని ఇప్పటికే పలుమార్లు అతనిపై భాతికంగా దాడి చేసారని, ఆస్తినష్టం కల్గించారని, అక్రమ కేసులుపెట్టారని నిన్నజరిగిన సంఘటనలో ప్రజా సమక్షంలో జరిగిన దానిపై సంబంధం లేని విషయాలపై అక్రమ కేసులు బనాయించరన్నారు. రోజురోజుకు వైసిపి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతను తట్టుకోలేక నారాచంద్రబాబకు వస్తున్న ప్రనజాదరణ చూసి ఒర్వలేక దాడులకుదిగబడుతున్నారని, ప్రజా క్షేత్రంలో వైసిపికి దండన తప్పదని, వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపడానికి సిద్దంగా ఉన్నారని నాగజగదీష్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి, రాష్ట్ర కార్యదర్శిదాడి ముసలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీపెయిడ్ కార్డ్ కై మాస్టర్‌కార్డ్ ఒబోపే భాగస్వామ్యం

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

సన్నకార రైతులు గ్రామీణ సంఘాల కోసం ఆర్థిక చేరిక కార్డును ప్రారంభించేందుకు మాస్టర్ కార్డ్ ఒబోపే మంగళవారం భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. మాస్టర్ కార్డు కమ్యూనిటీ పాస్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆధారితమైన ప్రీపెయిడ్ కార్డు ద్వారా రైతులుతమ పంట డబ్బును డిజిటల్ గా స్వీకరించడానికి వారి ఆదాయాన్ని తక్కువ లేదా కనెక్టివిటీ లేని మారుమూల ప్రాంతాలలో కూడా కొనుగోళ్లు చేయడానికి ఖర్చు చేయడానికి అనుకూలీకరించిన క్రెడిట్ ఎంపికలను యాక్సెస్ చేయడానికి వారి ఆదాయం వ్యయం ఆధారంగా లావాదేవీ చరిత్రను రూపొందించడానికి అనుమతిస్తుంది. స్థానిక అవుట్‌లెట్‌లలో లావాదేవీలు చేయడానికి దీనిని ఉపయోగిచుకోవచ్చు. ఫార్మ్ పాస్ అనేది మాస్టర్ కార్డ్ యొక్క విస్తృ ్త కమ్యూనిటీ పాస్ మైలిక సదుపాయాలలో భాగంగా అని ఆ సంస్థ ప్రతినిధులు చెప్పారు.

# నేడు భక్తరామదాసు జయంతి ఉత్సవం

జగదాంబ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మద్దిలపాలెంలోగల కళాభారతి ఆడిటోరియంలో ఈనెల 23 నుంచి త్యాగరాజ ఆరాధన ట్రస్టు ఆధ్వర్యంలో భక్తరామదాసు జయంతి ఉత్సవం నిర్వహిస్తున్నామని అనేక మంది కళాకారులచే రామదాసు కీర్తనల గోష్టిగానంను ఏర్పాటుచేసినట్టు కళాభారతి కార్యదర్శి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకార వాయిద్యాలను వేదవతిగణేష్ వయోలిన్, కె.విజశ్రీ వయోలిన్, ఎం.ఏడుకొండలు మృదంగం, ఎం.కామేష్ మృదంగంతో సహకరిస్తారన్నారు.

# సీతంరాజు సుధాకర్‌కు వెల్లివిరిసిన మద్దతు



7వ పేజీ తరువాయి

ఆయనకు మద్దతు తెలిపారు.ఈ నేపథ్యంలో ఆయనకు ప్రజాభిమానం వెల్లివిరిసింది. ఆపదలో ఉన్న వారికి, ప్రమాదంలో ఉన్న వారికి, సహాయం అర్థించిన వారికి సౌమ్యుడు సీతంరాజు సుధాకర్ వార్డు నాయకుల ద్వారా సమాచారం తెల్సుకుని వెంటనే తనవంతుగా సహయం చేసే మనస్తత్వం కల్గిన వ్యక్తిగా అందరి మనసులలో సీతంరాజు సుధాకర్ దోచుకున్నారు.సీతంరాజు సుధాకర్ చేస్తున్నసేవా కార్యక్రమాలను ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డి గుర్తించి ఆయనకు ఎమ్మెల్సీ అభ్యర్ి ్థగా ఎంపిక చేయడం హర్షణీయం. సీతంరాజుకు పట్టభద్రులు, విద్యార్థులు. అనుబంధ సంఘాలు భారీగా తమ మద్దతును తెలిపాయి, తదితరులు రాజకీయాలకు అతీతంగా ఆయనకు సహకరించి మద్దతు తెలుపుతున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీఅభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు సీతంరాజుసుధాకర్ జగదాంబ జంక్షన్ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బహిరంగ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆయనకు మద్దతుగా పట్టభద్రులు పాల్గొనడం మరింత ఉత్సాహాన్నిచ్చింది.అభివృద్ధి కార్యక్రమాలే ఆయనకు విజయసోపానాలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపిదే విజయం తథ్యమని రీజినల్ ఇన్‌చార్జి వై.సుబ్బారెడ్డి పేర్కొన్నారు.సిఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే రానున్న ఏ ఎని ్నకల్లోనైనా వైఎస్సార్‌సిపి విజయానికి దోహదపడుతాయని ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ధీమా వ్యక్తం చేశారు.

# ఆరిలోవలో ప్రైవేట్ బస్సు దగ్ధం

ఆరిలోవ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ఆరిలోవ శ్రీకాంతినగర్‌లో ఓ ప్రైవేట్ బస్సు అగ్నికి దగ్ధమయింది. వివరాల్లోకి వెళ్తే గత కొన్నళ్ళుగా ఓ ప్రైవేటు బస్సు శ్రీకాంత్‌నగర్‌లో ఓ ఖాళీ స్థలంలో బస్సు యాజమాని పార్కింగ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం ఆ బస్సులో ఒక్క సారిగా మంటలు చెలరేగి బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతయింది. దీంతో పరిసర ప్రాంతాల్లో ఉన్న నివాసికులు భయబ్రంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపుచేశారు. ఆకతాయిలే కారణం..! కొన్నళ్ళుగా పార్కింగ్‌లోనే ఉన్న ప్రైవేట్ బస్సులో కొంతమంది అకతాయిలు మద్యం, దూమపానం వంటి



కార్యకలాపాలు జరుపుతున్నారని ఆ ప్రాంతా వాసులు వాబొతున్నారు. అగ్ని ప్రమాదానికి కారణమైన ఆకతాయిలను, అనుమానం కలిగిన వ్యక్తులను ఆరిలోవ పోలీసులు అదుపులో తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

# మింత్ర తాజా బ్రాండ్ ప్రచారం విడుదల

అల్లిపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మింత్రా తన తాజా బ్రాండ్ క్యాంపెయన్ ప్రతీరోజు అసాధరణంగా కనిపించండి లో భాగంగా తన బ్రాండ్ అంబాసిడర్ లు తమన్నా భాటియా విజయ్ దేవరకొండలతో వరుస యాడ్ ఫిల్మలను విడుదల చేసింది మహిళల వెస్టన్ వేర్ ఎత్నిక్ వేర్‌లను తమన్నాభాటియా ప్రమోట్ చేశారు. దేశం నలుమూలల ఉన్నవారి లక్షలాది మంది అభిమానులను ఆకర్షించేలా ఫ్యాషన్ కథనాన్ని మిత్రా సమిష్టిగా రూపొందించింది. బ్రాండ్ క్యాంపెయిన్ గురించి మింత్రా తన వినియోగదారులకు 6వేల ప్రముఖ అంతర్జాతీయ దేశీయ, డీ 2 డీ బ్రాండ్‌ల విస్తృ ్త ఎంపికల నుంచి ఉత్తమమైన ఫ్యాషన్‌బ్యూటి జీవనశైలిని ఉత్తత్తులను విస్తృ ్త శ్రేణి ధరల వద్ద 17లక్షల ట్రెండ్ ఫస్ట్ స్టైల్‌లను అందిస్తోంది. ప్రతిరోజు అసాదరణంగా ఉండండి అనే ప్రధాన ఆలోచనలతో కూడిన వాగ్దానానికి అనుగుణంగా రూపొందించిన ఈ ఫ్లాట్‌ఫారమ్ తన వినియోగదారులు కోరుకునే ఇష్టమైన అంతర్జాతీయ దేశీయ బ్రాండ్‌ల విస్తృత శ్రేణి నుంచి ఉత్పత్తులను ఎంచుకునేందుకు అనుమతిస్తుంది.

# మెడ్లీమెడ్‌తో వ్యాపార నిర్వహణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఫార్మసీ, వ్యాపారాలు వర్చువల్ పేషెంట్ కేర్ సొల్యూషన్ల కోసం భారతదేశపు అతి పెద్ద డిజిటల్ ఫ్లాట్ఫరమ్ అయిన మెడ్లీమెడ్ రిటైల్ ఫార్మసీ సాఫ్ట్ వేర్, ఫార మ్సీ పాయింట్ ఆఫ్ సేల్ సిస్టమ్ మెడ్లీమెడ్ స్మార్ట్ జడ్ ఈఆర్పిని ప్రవేశపెట్టినట్లుగా ప్రకటించింది. స్మార్ట్ జడ్ ఈఆర్పి ఫార్మసీల కోసం ఎండ్-టు-ఎండ్ సొల్యూషన్లను అందిస్తుంది. క్లౌడ్ ఆధారిత డిజిటల్ సొల్యూషన్ అయిన మెడ్లీమెడ్ స్మార్టెడ్ ఫార్మసి వ్యాపార నిర్వహణ ను సులభతరం చేస్తుంది. సురక్షితమైన కార్యకలాపాలన ు నిర్వహించుకునేలా వీలు కల్పిస్తుంది. సమాచారానికి సంప్రదించడానికి 9959 154371, 9963980259.


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, RAPETI SASI KRISHNA VASUNDHARA W/o Rapeti Prabhakara Rao, R/o 1-54-7, MIG PNo.47, SEC:1, MVP Colony, Vizag changing my name from Rapeti Sasi Krishna Vasundhara to Rapeti Vasundhara W/o Rapeti Prabhakara Rao henceforth being called as RAPETI VASUNDHARA for all purposes.

(Ro.No.54912)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం. 26-15-150,

డోర్ నెం. 26-15-150, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్: 9324517291, ఇ-మెయిల్: ubin0817295@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): శ్రీ మొర్ల మోహన్ బాబు, తండ్రి: కృష్ణ మూర్తి, ఎమ్ఐజి-1, ఫ్లాట్ నెం. 16, సెక్టార్-2, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం-500017 నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తేది. 31-01-2023 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ. 30,43,022.96 పై. (అక్షరాల ముప్పై లక్షల నలభై మూడు వేల ఇరవై రెండు రూపాయలు మరియు తొంభై ఆరు పైసలు) దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 10.03.2023 న విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

| స్థిరాస్తి వివరములు | రిజర్వు ధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
|---|---|
| విశాఖపట్నం, గాజువాక ఎస్ఆర్ఓ, గాజువాక మండలం, జగ్గరాజుపేట, తుంగ్లం గ్రామం ప్లాట్ నెం. 130పి, 131పి, 132 నుండి 148,149, డి.నెం. 31-51-5/ఇ18 502, గ్రీన్‌సిటీ ప్రాజెక్ట్ నందు మొత్తం 5920 చ॥గ॥ స్థలం మరియు అందులో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 75 చ॥గ॥ లేదా 61.87 చ॥మీ॥ వాటాతో గ్రీన్ సిటీ టవర్స్, ఇ-బ్లాక్, నాలుగవ అంతస్తు నందు నిర్మాణపు ఏరియా 1361 చ॥అ॥ మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చ॥అ॥ కారు పార్కింగ్, ఉమ్మడి ఏరియాలుగల ఫ్లాట్ నెం. 502. హద్దులు: తూర్పు: 8 అ॥ ఉమ్మడి వరండా మరియు ఉత్తరం, దక్షిణం మరియు పశ్చిమం: బహిరంగ ప్రదేశం. | రిజర్వు ధర: రూ. 36,17,100/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల పదిహేడు వేల వంద రూపాయలు మాత్రమే). ధరావత్తు: రూ. 3,61,710/- (అక్షరాల మూడు లక్షల అరవై ఒక్క వేల ఏడు వందల పది రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల: రూ. 40,000/- (అక్షరాల నలభై వేల రూపాయలు మాత్రమే) |

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 22-02-2023
స్థలం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం. 26-15-150,

డోర్ నెం. 26-15-150, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ఫోన్ నెంబర్: 0891-2537792 / 0891-2537782, మొబైల్: 9324517291, ఇ-మెయిల్: ubin0817295@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే భౌతికంగా / సూచనప్రాయంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తి ఋణగ్రహీత: 1) M/s. శ్రీ రత్నజ్యోతి ఎంటర్‌ప్రైజెస్, డి.నెం. 43-5-37, శ్రీ సాయి రెసిడెన్సీ-II, రైల్వే న్యూ కాలనీ, టిఎస్ఎన్ కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016 మరియు సహ-ఋణగ్రహీత/హామీదారు: 2) శ్రీమతి తీగల రత్నజ్యోతి, భర్త: శ్రీ టి.వి. అప్పయ్య, డి.నెం. 43-5-37, శ్రీ సాయి రెసిడెన్సీ-II, జిఎఫ్-2, రైల్వే న్యూ కాలనీ, టిఎస్ఎన్ కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016, 3) శ్రీ టివి తిమ్మయ్య, డి.నెం. 7-20ఎ, గాయత్రినగర్, కొత్తవలస, విజయనగరం జిల్లా, 4) టి. సూర్యారావు, డి.నెం. 7-20కె, గాయత్రినగర్, కొత్తవలస, విజయనగరం జిల్లా 5) టి. వరలక్ష్మి, డి.నెం. 7-20ఎ, గాయత్రినగర్, కొత్తవలస, విజయనగరం జిల్లా, 6) శ్రీ టి.వి అప్పయ్య, డి.నెం. 43-5-37, శ్రీ సాయి రెసిడెన్సీ-II, జిఎఫ్-2, రైల్వే న్యూ కాలనీ, టిఎస్ఎన్ కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016 వారి నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తేది.31.01.2023 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ.1,31,18,680/- (అక్షరాల ఒక కోటి ముప్పై ఒక్క లక్షల పద్దెనిమిది వేల ఆరు వందల ఎనభై రూపాయలు) దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 10.03.2023 న విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

| స్థిరాస్తి వివరములు | రిజర్వు ధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
|---|---|
| గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా మరియు ద్వారకానగర్ సబ్-రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, రైల్వే న్యూ కాలనీ, అల్లీపురం వార్డు (దొండపర్తి ఏరియా), బ్లాక్ నెం. 20 మరియు 21, ఎస్.నెం. 320, 321, 322 మరియు 325, ప్లాట్ నెంలు. 130 పార్టు, టి.పి.నెం. 5/59, డోర్ నెం. 43-5-37/2, మొత్తం 395 చ॥గ॥ లేదా 330.25 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 30 చ॥గ॥ లేదా 25.08 చ॥మీ॥ వాటాతో "శ్రీ సాయి రెసిడెన్సీ-II" గ్రౌండ్‌ఫ్లోర్‌లో 900 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం: జిఎఫ్-2 శ్రీమతి తీగల రత్నజ్యోతి పేరునగలదు. హద్దులు: తూర్పు: శ్రీ పాణిగ్రహి స్థలం, దక్షిణం: 33 అ॥ రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 17, ఉత్తరం: టి.ఎస్ నెం. 324 ఆస్తి. "శ్రీ సాయి రెసిడెన్సీ-II" లోని ఫ్లాట్ నెం. జి-2 ఆస్తికి హద్దులు : తూర్పు: డి.నెం 43-5-38 గల రెసిడెన్షియల్ బిల్డింగ్, దక్షిణం: ఫ్లాట్ నెం. జి1, పడమర: డి.నెం. 43-5-36 గల రెసిడెన్షియల్ బిల్డింగ్, ఉత్తరం: డి.నెం. 43-34-50 గల రెసిడెన్షియల్ బిల్డింగ్. | రిజర్వు ధర: రూ. 34,80,000/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల ఎనభై వేలు రూపాయలు మాత్రమే) ధరావత్తు: రూ.3,48,000/- (అక్షరాల మూడు లక్షల నలభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల: రూ. 1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు మాత్రమే) |

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 22-02-2023
స్థలం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం

## విద్యార్థుల మనస్తత్వాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలి

### ఈఎండిపి జిల్లా మేనేజర్ కాకర నరేష్



భీమునిపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఎస్ఈఆర్టీ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎంటర్‌ప్రెన్యూరల్ మైండ్ సెట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా 9వ తరగతి విద్యార్థులకు వారి సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు సృజనాత్మక నైపుణ్యంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం అలవర్చుకోవాలని ఈఎండిపి జిల్లా మేనేజర్ కె.నరేష్ విద్యార్థులకు సూచించారు. బుధవారం భీమునిపట్నం ఆంధ్రప్రదేశ్ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా మేనేజర్ కె.నరేష్ పాఠశాలలో జరుగుతున్న ఈఎండిపి ప్రోగ్రాంను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఫెసిలిటేటర్ అయిన పాఠశాల ఉపాధ్యాయులు వి.సాయిలక్ష్మి విద్యార్థులకు 18వ సెషన్ లో భాగంగా సమస్య పరిష్కార పరిశోధన అనే అంశంపై బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడి రాంబాబు మాట్లాడుతూ ఈఎండిపి ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశ్యం, మార్చ్ నెలలో జరగబోయే ప్రాజెక్ట్ ఎక్స్‌పో గురించి విద్యార్థులకు వివరించారు.

## పోరాటం ద్వారా వసతిగృహాలలో ఆరోగ్య కార్యకర్తలను నియమించుకొందాము

### గిరిజన సంఘం అధ్యక్షుడు చిన్నయ్యపడాల్



చింతపల్లి ఫిబ్రవరి22 ప్రభాతవార్త

పిల్లల భవిష్యత్తు కోసం పోరాడైన ఆశ్రమ హాస్టల్లో ఆరోగ్య కార్యకర్తలుగా తిరిగి నియమించుకుందామని గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. బుధవారం చింతపల్లి గూడెం మండలాల వసతి గృహాలలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలతో చింతపల్లి గిరిజన ఉద్యోగుల సంఘం భవనంలో యూనియన్ నాయకులు కిముడు రాజబాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో పిల్లల ఆరోగ్యం సంరక్షణ పట్టించుకోనే హెల్త్ వాలంటీర్ లేకపోవడంతో విద్యార్థుల మరణాలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. గజ్జి దురదల వ్యాధులతో పిల్లలు ఇంటి బాట పడుతున్నారని తెలిపారు. దయలేని ప్రభుత్వం పట్టించుకోలేని ఐటిడిఏ అధికారులు ఉన్నారని, ఇది గిరిజన విద్యార్థుల దుస్థితి, అని అందుకోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడైన తిరిగి హెల్త్ వాలంటీర్లుగా నియమించుకొని పిల్లలకు ఆరోగ్య సేవలు అందించాలని అన్నారు. సాగిన బుజ్జి సుందర్, కృష్ణంరాజు, శాంతి, ధరణి పాల్గొన్నారు.

## 24న జంపెనలో మెగా వైద్య శిబిరం



మాడుగుల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మాడుగుల మండలం జంపెన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో 24న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. కింతలి గాదిరాయి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి అర్జునరావు, జోన్ చైర్మన్ శ్రీనాదు కన్నయ్య శెట్టి, ఆలయ కమిటీ చైర్మన్ పుట్ట మోహన్ రావు బుధవారం తెలిపారు. విశాఖ మహారాణిపేట చెందిన అనూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూరో సైన్సెస్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించే శిబిరానికి డా. స్టాలిన్, డా.భవాని శంకర్, డా.సుకువర్ వర్మ వారి సిబ్బంది హాజరై గుండెతో పాటు వివిధ దీర్ఘకాలిక వ్యాధులకు ఉచిత చికిత్సలు నిర్వహిస్తారన్నారు. అలాగే రూ.1500 విలువ గల వివిధ మెడికల్ చెకప్ కూడా నిర్వహిస్తారని తెలిపారు. కాబట్టి మాడుగుల మండలంలో గల ప్రజలంతా ఈ మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

## విజయవంతమైన నేత్ర వైద్య శిబిరం



మాడుగుల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మాడుగుల భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే బుధవారం మాడుగుల పాల కేంద్రంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. మాడుగుల గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. మొత్తం 220 మంది నేత్ర రోగులు కంటి సమస్యతో బాధపడే వారికి కంటి పరీక్షలు చేసి వారిలో 70 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేసి విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యశాలకు తరలించారు. ఈ శిబిరంలో ట్రస్ట్ సభ్యులు కుక్కర మోదకొండ, సిహెచ్ మధు, మణికంత, జాగాని ఈశ్వరరావు, పసగడుగుల సూరిబాబు, పేలూరి కృష్ణ కుంచా మధు, ఎస్ చందు, కొప్పాక రాంకీ, గోవింద్, శ్యామ్, గౌరీపట్టపు మహేష్ కుమార్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఆప్తమాలజిస్ట్ అసిస్టెంట్ నాగలక్ష్మి, హరిచందన క్యాంప్ ఆర్గనైజర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



మాడుగుల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మాడుగుల మండలం జి.అగ్రహారం జిల్లా పరిషత్ ముందు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చోడవరంనకు చెందిన 4జిఆర్ జాయినింగ్ హాండ్స్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో బుధవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. సంస్థ అధ్యక్షురాలు ఈవీఎస్ అన్నపూర్ణ, చేతుల మీదుగా 26 మంది విద్యార్థులకు ఉచితంగా ఎస్ఎస్‌సీ స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సకురు కోటేశ్వరరావు, తలారి కిషోర్ కుమార్, శివ, సతీష్, అశోక్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎ.లక్ష్మి, సిబ్బంది అనిల్ కుమార్, అప్పారావు, వరలక్ష్మి, షమీబేగం తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు కోరికను నేరవేర్చిన ముఖ్యమంత్రి



నక్కపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఒకే సామాజిక వర్గానికి 4 ఎమ్మెల్సీలు ఇచ్చిన నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని జాతీయ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు కొవిరి వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణను రాజ్య సభకు పంపిస్తే ప్రస్తుతం మత్స్యకార సామాజిక వర్గంలో వాడ బలిజల్లోని కోలా గురువులు, కర్రి పద్మశ్రీ, వడ్డీల సామాజిక వర్గం నుంచి జయమంగళ వెంకటరమణ, వన్నె కులక్షత్రియవర్గం నుంచి డా.సిపాయి సుబ్రహ్మణ్యంలను ఎమ్మెల్సీలకు ఎంపిక చేయటం మత్యకారులకు ఎప్పుడు నుండో ఎమ్మెల్సీ ఇవ్వాలన్న డిమాండ్ నేరవేరిందన్నారు. మత్యకారులను ఎస్.టి జాబితాలో చేర్చే ప్రతిపాదనను పరిశీలించన్నారు. మత్స్యకారులను గుర్తించినందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## శిశు మరణాల నియంత్రణకు సచివాలయ సిబ్బంది కృషి చెయ్యాలి

### గ్రామాభివృద్ధిలో సచివాలయాల సిబ్బందిదే కీలక పాత్ర : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

జిల్లాలో శిశు మరణాల నియంత్రణకు సచివాలయాల సిబ్బంది కృషి చెయ్యాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ నుండి మండల అధికారులు, సచివాలయాల సిబ్బందితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలక్టర్ మాట్లాడుతూ పిల్లలకు వేక్సినేషన్ క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని, 50 శాతం పిల్లలు వేక్సినేషన్‌కు దూరం అవుతున్నట్లు గుర్తించటం జరిగిందని, అదేవిధంగా తల్లిపాలపై అవగాహన లేకపో వటం, ఇతర కారణాల వల్ల శిశు మరణాలు జరుగుతున్నందున, సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామ పరిధిలో ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడీ, మహిళా పోలీస్, తదితర ఏడుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నప్పటికీ శిశు మరణాలు సంభవించటం బాధాకరమన్నారు. జిల్లాలో ఏటా 20 వేల ప్రసవాలు జరిగితే 500 పైగా పిల్లలు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్త పరిచారు. పేద గిరిజనులకు అవగాహన ఉండదని, వారికి అవగాహన కల్పించి చైతన్య పరచాల్సిన బాధ్యత సచి వాలయ సిబ్బంది తీసుకోవాలన్నారు. గ్రామంలో నెలకు ఆరేడు మించి ప్రసవాలుండవని, వారిని ట్రాక్ చేసి తల్లిపాలపై అవగాహన కల్పించటంతో పాటు ఇమ్యునైజేషన్ ప్రకారం వేక్సిన్ తీసుకునేలా చూడా లన్నారు. అందుకు సంబంధించి ప్రతి సచివాలయంలో బిడ్డ జనన తేదీ, తల్లి, తండ్రి పేరు, మొబైల్ నంబరు, వేక్సినేషన్ షెడ్యుల్ ప్రకారం వేక్సిన్లు వేస్తున్నది లేనిది మొదలగు వివరాలతో వేక్సినేషన్ రిజిస్టర్, హైరిస్క్ గర్భిణులకు సంబంధించి హైరిస్క్ కారణం, గర్భిణి భర్త లేదా బంధువుల మొబైల్ నం బర్, డెలివరీ అంచనా తేదీ, అంబులెన్స్ డ్రైవర్ మొబైల్ నంబరు మొదలగు వివరాలతో హై రిస్క్ గర్భి ణుల వివరాల రిజిస్టర్ తప్పనిసరిగా నమోదు చేయాలని, ఎంపిడిఓలు పర్యవేక్షించాలని ఆదేశించారు. కలెక్టర్ సచివాలయ సందర్శనలో కూడా సంబంధిత రిజిస్టర్లు తనిఖీ చేయటం జరుగుతుందని, రిజి స్టర్లు నమోదు చేయకపోయినా, గర్భిణులను సందర్శించకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ప్రతి పాఠశాల, వసతిగృహాలలో డ్రాపవుట్ల వివరాలు, తాగునీటి ట్యాంకులు, క్లీనింగ్, బ్లీచింగ్ వివరాలుతో కూడిన రిజిస్టర్లు కుడా నిర్వహించాలని ఆదేశించారు. అన్ని రిజిస్టర్లు 15 రోజుల లోగా ప్రారంభించాలని ఆదేశించారు. సచివాలయాల ద్వారా కేవలం సేవలు అందించటమే కాదని, గ్రామాభివృద్ధి జరగాలని కలెక్టర్ సూచించారు. ఈ చర్యలతో ఆరు నెలలలో మార్పు తప్పనిసరిగా వస్తుందని కలెక్టర్ విశ్లేషించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు, మండలాల నుండి ఎంపిడిఓలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పి.ఎఫ్.ఆర్.ఎస్. ఆధారిత హాజరు బాధ్యత డి.డి.ఓ.లదే : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగుల ఏ.పి.ఎఫ్.ఆర్.ఎస్. (ముఖ గుర్తింపు వ్యవస్థ) ఆధారిత హాజరు బాధ్యత డి.డి.ఓ. లదేనని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. ఏ.పి.ఎఫ్.ఆర్.ఎస్. అమలు తీరుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సాధారణ పరిపాలన అధికారి ముత్యాలరాజు, సి.ఎఫ్.ఎమ్.ఎస్. అధికారి సునీల్ రెడ్డి బుధవారం వర్చువల్ విధానంలో సమావేశమయ్యారు. ప్రతి ఉద్యోగి ఏ.పి.ఎఫ్.ఆర్.ఎస్.లో రిజిస్ట్రేషన్ అయ్యేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులంతా తప్పనిసరిగా ఎఫ్.ఆర్.ఎస్.లోనే హాజరు వేసేలా డి.డి.ఓ.లు బాధ్యత వహించాలన్నారు. జి.పి.ఎస్. ఆధారంగా ఉద్యోగుల ఎఫ్.ఆర్.ఎస్. నమోదు ఉంటుందన్నారు. విధులలో ఉండే ఉద్యోగులు ఓ.డి.కింద హాజరు వేస్తే జి.పి.ఎస్. ఆధారంగా సంబంధిత ఉద్యోగి హాజరును డి.డి.ఓ.లు ధృవీకరించాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల కలక్టర్ల అనుమానాలను నివృత్తి చేశారు. కలెక్టర్ సుమిత్ కుమార్ స్పందిస్తూ, మిగిలిన జిల్లాలలో లేని విధంగా ఈ జిల్లాలో అనేక సచివాలయాలలో ఇంటర్నెట్ కనెక్టివిటీ లేనందున ఎఫ్.ఆర్.ఎస్. నమోదు త్వరితగతిన కావటం లేదని చెప్పారు. సచివాలయ సిబ్బందికి వేరే యాప్ ఉన్నందున వారిని ఎఫ్.ఆర్.ఎస్. నుండి మినహాయించవచ్చని, అదేవిధంగా ప్రజా రవాణా వ్యవస్థ, పోలీస్ సిబ్బందికి ప్రత్యేకే యాప్‌లు ఉన్నాయని సి.ఎఫ్.ఎమ్.ఎస్. అధికారి సునీల్ రెడ్డి వివరించారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సమీక్షిస్తూ, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో సహా ప్రతి ఉద్యోగి ఎఫ్.ఆర్.ఎస్. నమోదు కావల్సిందేనని, సమయానికి హాజరు నమోదు వేయాల్సిందేనని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 70 శాతం మాత్రమే ఎఫ్.ఆర్.ఎస్. నమోదు అయినందున మిగిలిన వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఎఫ్.ఆర్.ఎస్. నమోదును వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.అంబేద్కర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విలీన ప్రక్రియను ఉపసంహరణ చేసుకోవాలి

### స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబల్ చైర్మన్ డా.కుంభ రవిబాబుకు గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స ప్రతినిధి బృందం వినతి



పాడేరు, ఫిబ్రవరి22,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలో 20 మందికి తక్కువ మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాల రాష్ట్ర వ్యాప్తంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని అమలు చేస్తే అల్లూరి సీతారామ రాజు జిల్లాలో సుమారు 82 ప్రాథమిక పాఠశాలలు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో విలీనం జరిగి అవకాశం ఉందని ఫలితంగా సుమారు 900 మంది గిరిజన విద్యార్థులు ప్రాథమిక విద్యకు దూరం అవుతారని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యా మరింత అస్థవ్యస్తమవుతుంది. జి.వి.వి కె విద్య కేంద్రం కాన్సెప్ట్‌ను గుర్తించి ప్రతి ఒక కిలోమీటర్స్ దూరంలో ఒక పాఠశాలలను ఏర్పాటు చేశారు. అందుకే కనీసం రాష్ట్రంలో 49 శాతం అక్షాస్యత గిరిజనుల్లో ఉంది. విద్య అందించే బడులు రద్దు చేస్తే గిరిజనుల్లో డ్రాఫ్ట్ పెరిగి బడి ఈడు పిల్లలు గా మారుతారు. ఇది గిరిజన సమగ్ర అభివృద్ధికి విఘాతంగా మారుతుందన్నారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్డు, వాహనాలు అందుబాటు లేని మారుమూల గ్రామాలు ఉన్నాయి. ఖాళీగా ఉన్న టీచర్స్ పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల ఉపాధ్యాయ కొరత వలన పాఠశాలలో విద్యార్థులు తక్కువ ఉన్నారు. టీచర్స్ నిత్యం అందుబాటులో ఉండే కొన్ని గ్రామాలల్లో విద్యార్థులు 20 మందికిపైన ఉన్నారు. కొండ, వాగులు మధ్య దాటుకుంటూ విద్యాబోధన కోసం కృషి చేస్తున్న టీచర్లు ఉన్న స్కూల్స్ విద్యార్థుల సంఖ్య చాలా ఎక్కువగా మంది ఉంటున్నారు. భౌతిక పరిస్థితులను అనుగుణంగా గిరిజన ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువఉన్నప్పటికీ వాటిని కారణంగా చూపించి గిరిజన ప్రాంతాల్లో 82 పాఠశాల విలీనంకు సిఫార్స్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక పాఠశాల విలీన ప్రక్రియ ను ఉపసంహరణ చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేకతను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స, గిరిజన ఉద్యమ సలహా దారులు కె.లోకనాధం, డా.బి. గంగరావు, జగ్గునాయుడు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాయపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నంవారి ఆదేశాల మేరకు రహదారి పైన అడ్డంగా ఉన్న లైన్లను తొలగించడం, లైన్ల కింద వున్న చెట్లను తొలగించే నిర్వహణ పనులు గురువారం నిర్వహించబడతాయని భీమిలి ఎ.ఇ.యు.సకరయ్య తెలిపారు. గతంలో తిమ్మాపురం నుండి చిట్టివలస బొగ్గు రోడ్ వరకు వున్న హెచ్.టి. 11 కేవీ రోడ్‌కు అడ్డంగా వున్న లైన్స్‌ను 21 చోట్ల తొలగించడం జరిగిందని ఇంకా మిగిలి వున్న 11 కేవీ క్రాసింగ్లను అతి త్వరలో తొలగించడం జరుగుతుందని అన్నారు. కింది పంచాయితీలకు గురువారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు సరఫరాలో అంతరాయం రాయపాలెం, రేఖవానిపాలెం, మహాలక్ష్మిపురం, ఏళ్ళంపేట, బ్యాంక్ కాలనీ, రాజలింగంపేట, డెక్కట్టిపాలెం, చినబజార్, తోటవీది, రెల్లివీధి, బర్మా కాలనీ, అప్పికొండవీధి, కొంకివీధి, కృష్ణాకాలనీ, మూలకుద్దు, మరడపాలెం, కిటీన్ పేట, పారిశ్రామిక, వ్యవసాయ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## చిన్నారికి ఆర్థిక సాయం



ఆనందపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం బోయపాలెంకు చెందిన ఓఎస్‌జి ఫౌండేషన్ మూడు నెలల చిన్నారికి ఆర్థిక సాయం బుధవారం రూ.25 వేలు ఆర్థిక సాయం అందించారు. శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం గొనప పుట్టుగ గ్రామానికి చెందిన లండ సంతోష్ 3 నెలల పాపకి గుండె ఆపరేషన్ చెయ్యాలని అందుకు సుమారుగా రూ.5లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలపడంతో పేద కుటుంబం కావున దాతల సహాయం ఎంతో అవసరమని పలు స్వచ్ఛంద సంస్థలను అర్థించగా స్పందించి సోషల్ మీడియా వాట్సాప్ నందు పాప పరిస్థితి అలానే తల్లిదండ్రుల నిస్స హాయతను అందరికీ తెలియజేసి అక్షరాల రూ.25 వేలు రావడంతో తండ్రి సంతోష్ కి అందించారు. అదేవిధంగా మామిడి దిలీప్ కుమార్, జై జవాన్ ఫౌండేషన్, బెస్ట్ టీం, కూడా తమవంతుగా ఈ కార్యక్రమానికి చేయూతనిచ్చారు. ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా వాట్సాప్ స్టేటస్ చూసి ఈ సహాయానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కదాతకి ఓఎస్‌జి ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు. సంస్థ ప్రతినిధి శివ దళాయి మాట్లాడుతూ గతంలో ఈ పాపకి సర్జరీ చేయడం అది వికటించడంతో మళ్ళీ సర్జరీ చేశారని ప్రస్తుతం పాప ఐసీయూలో ఉన్నదని ప్రాణాపాయం లేదని డాక్టర్లు తెలిపారు. కానీ ఆర్థికంగా సహాయం కావాలి కనుక స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహాయం చేయగలరని వేడుకున్నారు.

## శ్రీ అనంత పద్మనాభ స్వామి కళ్యాణ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పద్మనాభం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం, పద్మనాభంలో వెలసి ఉన్న శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి కళ్యాణోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ పద్మనాభం ఎంపీపీ కే. రాంబాబు చేతుల మీదుగా నిర్వహించారు. 3న స్వామివారి కళ్యాణోత్సవం మొదలు, 8న స్వామి వారి శ్రీ పుష్పయాగంతో కళ్యాణ మహోత్సవాలు ముగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం జడ్పిటిసి ఎస్.గిరిబాబు, పద్మనాభం ఎంపీటీసీ కే.లక్ష్మి, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నూతన కార్యవర్గం ఎన్నిక



భీమునిపట్నం ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

భీమిలి మండలం, టి.నగరపాలెం గ్రామంలో తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా దువ్వి సురేష్, జనరల్ సెక్రెటరీగా పోట్నూరు చిన్న రాము, వైస్ ప్రెసిడెంట్‌గా సుగాసి అవినాష్, కోశాధికారి గారి శంకర్, మెంబర్ పల్ల చిరంజీవి, పల్ల నాగరాజు, ఇదదాసరి శ్రీను, గోడ్డుశ్రీను, సుఖాసి రామక్రిష్ణ, తెలుగు యువత అధ్యక్షుడుగా పోతిన సాయికుమార్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోట్నూరు రాము, తమ్మిన వెంకటరమణ పాత్రుడు, పోట్నూరు చిట్టి బాబు, పూసర్ల రామారావు యాదవ్, కోరాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మార్గమధ్యంలో అంబులెన్స్‌లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

### ఏఎన్ఎం, ఆశ సహాయంతో ప్రసవం అనంతరం ఆసుపత్రికి తరలింపు



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం కోతిగొంది గ్రామానికి చెందిన సింగు భార్య దేవకి(20)కి పురిటి నొప్పులు రావడంతో అంబులెన్స్‌కు సమాచారం అందించారు. స్పందించిన అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పుట్టినప్పులు ఎక్కువ కావడంతో మార్గమధ్యంలోనే ఏఎన్ఎం, ఆశ వర్కర్ సహాయంతో బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం ఆస్పత్రికి తరలించగా తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్టు వైద్యులు నిర్ధారించారు.

## ఆదివాసి బాలింతను మూడు కిలోమీటర్ల డోలిమోత.. హాస్పిటల్లో బిడ్డ మరణం



నర్సీపట్నం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం ఆర పంచాయితీ పెదగరువు కొండ శిఖర గ్రామంలో 15 కుటుంబాలు 80మంది జనాభా కలదు. పీటీజీ చెందిన ఆదివాసి గిరిజన కుటుంబానికి చెందిన కిల్లో కమల(20) మొదటి కానుపు నిన్న సాయంత్రం ఇంటి వద్ద బిడ్డను జన్మించింది. ఉదయం ఏడు గంటల సమయంలో బిడ్డకు ఆరోగ్యం బాగోలేదని బుచ్చింపేట పిహెసికి తీసుకొచ్చేందుకు డోలి కట్టుకొని మూడు కిలోమీటర్లు ఎత్తైన కొండల మధ్య రాళ్లు రప్పలు దాటుకుంటూ, కుదుపులో అనేక ఇబ్బందులు పడుతూ బాలింత బిడ్డ అడవితల్లికి తన గోషను వినిపిస్తూ డోలీలు మోసుకొచ్చి ఆర్ల గ్రామం వరకు అక్కడి నుంచి 108 ఫోన్ చేయగా బుచ్చింపేట పీహెచ్సీ తీసుకెళ్లారు. ఉదయం 9:30 సమయంలో హాస్పిటల్లో బిడ్డ మరణించింది. నేటికీ స్వతంత్రం వచ్చి 75సం.లు అవుతున్న ఆదివాసులకు కనీసం రోడ్డు సౌకర్యం కల్పించకుండా పాలకులు నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలపై దృష్టి పెట్టకపోవడం తీవ్రమైన అన్యాయమని అనకాపల్లి జిల్లాలో విఎంఆర్డి పరిధిలో ఉన్న మైనింగ్ కంపెనీలు,రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కోసం రోడ్లు వేస్తారు తప్ప ఆదివాసి గిరిజన గ్రామాలను కనీసం పట్టించుకొనే నాధుడే కరువయ్యాడని ఇటువంటి పరిస్థితుల్లో 2020సం.లో గిరిజనులే సొంతంగా డబ్బులు వేసుకొని శ్రమదాసు రోడ్డు నిర్మాణం చేసుకున్నారు. ఈ రోడ్డు భారీ వర్షాలు కారణంగా కొట్టుకుపోవడంతో నేడు ఆదివాసులు కనీసం గర్భిణులను తీసుకెళ్లడానికి డోలు మోసుకొని వెళ్ళలేని పరిస్థితి నెలకొందని నేటికీ ఈ గ్రామానికి అంగన్వాడీ సెంట్రల్ లేదని, స్కూలు లేదని నేటికైనా రోడ్డు సౌకర్యం కల్పించి డోలు కష్టాలు నుంచి గట్టు ఎక్కించాలని అనకాపల్లి జిల్లా ఏర్పడి మొదటిసారిగా డోలీలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేసి కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. కనీసం జిల్లా కలెక్టర్ నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలపై దృష్టి పెట్టకపోవడం చాలా అన్యాయమని ప్రభుత్వ విప్పు నియోజకవర్గంలో ఇటువంటి డోలికష్టాలు పరిస్థితి ఉందంటే అభివృద్ధి అనేది ఏ విధంగా ఉందో అర్థం కావాలని ఇప్పటికైనా రోడ్డు సౌకర్యం కల్పించకపోతే వచ్చే ఎన్నికల్లో మేమందరం ఓట్లు వేయడానికి కూడా వెనకడుగు వేసే పరిస్థితి వస్తుందని పెదగరు గ్రామ పెద్ద కిల్లో నరసయ్య, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


## ఏపియుడబ్ల్యుజే డైరీ ఆవిష్కరణ



నక్కపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఏపీ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఏపియుడబ్ల్యుజే-2023 సం. డైరీని జిల్లా కలెక్టర్ రవిసుభాష్, జిల్లా ఎస్పీ గౌతమ్‌శాలిని చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు సిహెచ్.ఎల్.బి. స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబుల ఆధ్వర్యంలో అనకాపల్లిలోని ఒక కార్యక్రమం వద్ద వారిరువురు చేతుల మీదుగా ప్రారంభించారు. జిల్లా ఎస్పీ గౌతమ్‌శాలినిచే వాహనాల స్టిక్కర్స్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి ప్రారంభించారు. ఏపీయుడబ్ల్యుజే సంఘం, చేపట్టే కార్యక్రమాలు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. పాత్రికేయులకు సంబంధించిన ఇండ్లస్థలాలు విషయాలు, హెల్త్ స్కీం వంటి వివరాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి కిషోర్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి జగదీష్, అనకాపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శేఖర్, వెలగా రమణ, మోహన్‌బాబు, ఎడి బాబు, రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు మళ్లా భాస్కరరావులు ఉన్నారు.

## చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి



నక్కపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

చెట్టుపై నుంచి కాలుజారి పడిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన. మండలంలోని ఉపమాక శివారు కొత్రవాని పాలెంకి చెందిన దుంగల దాదమ్మ (53) కల్లు తీయుటకు చెట్టుపైకి వెళ్లగా కాలుజారడం తో ఒక్కసారిగా క్రింద పడిపోయాడు. ఆ సమయంలో దాదమ్మ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తి కాకినాడ జిల్లా తుని ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ శిరీష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కోలాగురువులకు అభినందనల వెల్లువ



నక్కపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

విశాఖ నుంచి ఎమ్మెల్యేగా ఎంపికైన దక్షిణ నియోజకవర్గానికి చెందిన మత్స్యకార నాయకులు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులకు (ఎమ్మెల్సీ) అభిమానులు, పార్టీ శ్రేణులు, పాత్రికేయుల నుంచి పెద్ద ఎత్తున అభినందనలు అందుకుంటున్నారు. ఈ మేరకు సీనియర్ పాత్రికేయులు రామచంద్రరావు, బంగారు చిట్టిలు కలిసి కోలా గురువులను ఘనంగా సత్కరించారు.

## ప్రజలకు సేవలందిద్దాం... నిర్లక్ష్యంగా ఉండవద్దు..

### రోగులకు ధైర్యాన్ని కల్పించండి... వైద్యులను కోరిన ఎండివో, వీసం నానాజీ

నక్కపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు మనోధైర్యాన్ని కల్పించే విధంగా వైద్యులు, సాటి సిబ్బంది కల్పిస్తే, ఏ అనారోగ్యంతో వస్తారో అనారోగ్యం నుంచి కొంత ఉపశమనం పొందుతారని ఎండివో దెందుకూరి సీతారామరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలు వారికి సూచించారు. బుధవారం సాయంత్రం స్థానిక 50 పడకల ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు వైద్యులతో మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ హోదాలో సాక్షాత్తు స్థానిక ఎమ్మెల్యే గొల్లబాబూరావు వస్తే ఆయనకు అందుబాటులో ఉండకపోవడం మంచిది కాదని వారు అన్నారు. ఇదే కాకుండా మండల పరిషత్ ఉపాధ్యక్షులు కమిటీలో ఒక సభ్యులు ఆయనకు సమాచారం లేకపోతే ఎలాఅని ప్రశ్నించారు. ఆసుపత్రిలో సిబ్బంది పని తీరులో మార్పు రావాలని, రాకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాల్సి వస్తోందని ఎండివో అన్నారు. ఆసుపత్రికి వచ్చిన వారికి సాధ్యమైనంత మేరకు సేవలందించాలని ధైర్యం కోల్పోయేటట్లు వ్యవహరించవద్దని సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్య రంగానికి పెద్దపీట వేశారని, ఆ విధంగా ప్రభుత్వానికి పేరు తెచ్చేటట్టు ఉండాలే తప్ప ఆసుపత్రికి వెళితే వైద్యం అందదు అన్నట్లు వ్యవహరించవద్దని వైద్యులను కోరారు. వీరితో పాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు (అదనపు) వెలగా ఈశ్వరరావు, ఇవోపి ఆర్టీ వెంకటనారాయణ, నక్కపల్లి వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు, కొల్నాటి నానాజీ తదితరులు ఉన్నారు.







మండలంలోని రేబాకా గ్రామంలో జరిగిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు నిరసన తెలిపిన దృశ్యం. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

# నామినేషన్ల పరంపర...

**7వ పేజీతరువాయి**

వెంకటరెడ్డి, పైడి రమణ నీలి రవి, కె పి రత్నాకర్, షేఖ్ జుబేర్, దుప్పలపూడి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, జి వి రమణి, బాక్సర్ రాజు, బులుసు జగదీష్, పోతు సత్యనారాయణ, సచివాలయం మండల కన్వీనర్ కృష్ణారావు, జగదీష్, పోతు సత్యనారాయణ, సచివాలయం మండల కన్వీనర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా వేపాడ చిరంజీవిరావు

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా వేపాడ చిరంజీవిరావు నామినేషన్ వేయుటకు విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి పందిమెట్ట జంక్షన్ జడ్పిసర్కిల్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు భారీగా ఊరేగింపుగా వెళ్ళుటకు ఉత్తరాంధ్ర జిల్లాల నియోజకవర్గం ఇంచార్జిలు ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు జీవీఎంసీ కార్పొరేటర్ అనుబంధ సంఘాల నాయకులు, డివిజన్ కమిటీ నాయకులు, మండల కమిటీ నాయకులు క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాధవ్ నామినేషన్

అట్టహాసంగా మాధవ్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన బీజేపీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యాలయం నుంచి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ కోసం ర్యాలీగా వచ్చి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ మల్లికార్జున వద్ద నామినేషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు నుంచి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానాన్ని బీజేపీ గెలుచుకుంటు వస్తుంది. మరల పార్టీ ఆదేశాలు మేరకు మరోసారి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే ఎన్నికలలో జనసేన పార్టీతో కలిసి ముందుకు వెళ్తాము ఉత్తరాంధ్ర పట్టభద్రులు తమ ప్రాధాన్యత ఓటును వేయాల్సిందిగా ప్రార్థిస్తూ ఉన్నాను. ఉత్తరాంధ్రలో కేంద్ర ప్రభుత్వం సహాయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసాము అని గత ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో పెట్టుకున్న ఆశయాలను 100 శాతం పూర్తి చేశాం. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్‌ను సాధించుకున్నామని అన్నారు. రైల్వే జోన్‌ను సాధించుకున్నాం. మాధవ్ నామినేషన్ వేసిన తరువాత బహిరంగ ర్యాలీలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, ఎంపీ రాజ్యసభ, దక్షిణాధి రాష్ట్రాల పార్లమెంట్ చీఫ్ విప్ జీవిఎల్ నరసింహారావు, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. విష్ణుకుమార్‌రాజు బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం రవీంద్ర, జిల్లా ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని, ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయానందరెడ్డి, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రమోహన్, అనకాపల్లి ఇంచార్జి ప్రకాష్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సుజాత తదితర నాయకులు, అభిమానులు,పైడా కృష్ణమోహన్, పైడం వేణుగోపాల్ అప్పారావు, వి నారాయణరెడ్డి నాయకులు, జే పృధ్వీరాజ్ తదితరలు పాల్గొన్నారు.

# ఉపమాక వెంకన్న పెండ్లిరాట మహోత్సవం

**7వపేజీతరువాయి**

అప్పలచారి, మీగడ ఈశ్వరరావు కిరణ్, జగదీశ్వరరావు డీవీఎస్ రావు, గోర్స శ్రీను, సింహాద్రి ఆచంట రామకృష్ణ శ్రీపాద ప్రణవ్ రామ్, గట్టెం వెంకటరమణ నరిశే హరిబాబు టి.రవి తదితరులు పాల్గొన్నారు.మార్చి 2 నుంచి కల్యాణోత్సవాలకు అంకుర్పారణ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు మాట్లాడుతూ మార్చి నె 2వ తేదీ నుంచి కల్కి వేంకటేశ్వరస్వామి వారి తిరు వార్షిక కల్యాణోత్సవాలు ప్రారంభమవుతాయని, ఆ రోజు హంస వాహనంపై తిరువీధి సేవ జరుగుతుందన్నారు. 3వ తేదీన దర్శనాలు, స్వామి వారి ఎదురు సన్నాహ మహోత్సవం, రథోత్సవం, తదుపరి రాత్రి స్వామి వారి వార్షిక కల్యాణోత్సవం జరుగుతుందన్నారు. కల్యాణోత్సవాల్లో భాగంగా 7వ తేదీన చక్రస్నానం, రాత్రి రథోత్సవం కూడా వుంటుందని చెప్పారు. ఆలయ ఆచార వ్యవహారాలు, సంప్రదాయాల మేరకు పాంచరాత్ర ఆగమశాస్త్రం ప్రకారం స్వామి వారి వార్షిక కల్యాణోత్సవాలు జరుగుతాయని భక్తులు, ప్రజలంతా స్వామి వారి ఉత్సవాలను జయప్రదం చేయడంలో భాగస్వాములు కావాలని ప్రసాదాచార్యులు కోరారు.

# అభివృద్ధి కార్యక్రమాలే విజయ సోపానాలు

**7వపేజీ తరువాయి**

అమర్నాధ్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రభుత్వ విప్ ధర్మశ్రీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్ మేయర్ హరివెంకటకుమారి తదితరులు మీడియాతో మాట్లాడుతూ 4ఏళ్ల జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని సుబ్బారెడ్డి అన్నారు. జగన్మోహన్‌రెడ్డి పై ఉన్న అభిమానాన్నిఈ ఎన్నికల్లో ఓట్ల రూపంలో వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ఓటు వేసి ఆ అభిమానాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. మంత్రి బోత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాలకి అన్ని విధాలుగా ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి విజయానికి సహకరించాలని కోరార. అంతకు ముందు బీచ్ రోడ్డులోని తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వరస్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలను స్వామివారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడినుంచి ఊరేగింపుగా కలెక్టర్ కార్యాలయం చేరుకుని నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

# రుషికొండ వెంకటేశ్వర స్వామి, సంపత్ వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు

**7వపేజీతరువాయి**

ఘనత సీతంరాజుదే నని అన్నారు.ఆ దిశలో ఆయన విజయభావుటా ఎగరవేస్తారని తెలిపారు.నామినేషన్ వేసేందుకు భారీ ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి బైలిదేరిన సుధాకర్... ర్యాలీలో మూడు జిల్లా ఇంచార్జి టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, మంత్రులు బొత్స సత్యనారాయణ, చెల్లబోయిన వేణు, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, మంత్రి అమర్నాధ్, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణాపై టాస్క్‌ఫోర్స్ దాడి

**7వపేజీ తరువాయి**

మోపుతున్నారు. పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూనే ఉన్నారు. తాజాగా టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి, లలిత జ్యుయలర్స్ ప్రాంతంలో గంజాయి రవాణా జరుగుతున్నట్టు స్పెషల్ బ్రాంచ్ సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఈమేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా, డుంబ్రిగుడ మండలానికి చెందిన గొల్లోరి బాబురావు (43) బంధాల రమేష్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి 4 కేజీల గంజాయి, 2 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి విచారణ నిమిత్తం టూ టౌన్ పోలీసులకు అప్పగించారు.

# విజయసాయిరెడ్డికి ప్రతిష్టాత్మక (పార్లమెంట్ రత్న) సన్సద్ రత్న అవార్డు

**7వపేజీ తరువాయి**

గ్రహీత ఉన్నారు. ప్రధాని మోదీ పారలమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అవార్డును ఎంపికైన సహచర పార్లమెంట్‌రియన్‌కు అభినందనలు తెలుపుతూ బుధవారం ప్రకటనలో విడుదల చేశారు.ఎంపికైన సభ్యులు కమిటీలు పార్లమెంట్ ప్రొసీడింగ్స్ మరింత ఆర్థవంతంగా సుజావుగా సాగేలా సహకిరస్తారని భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. సన్సద్ రత్న అవార్డుపై స్పందించిన రావాణా పర్యాటకం సాంస్కృతిక వ్యవహారాలు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ విజయసాయిరెడ్డి ఈ అవార్డువ కమిటీ సభ్యులందరిదీ అలాగే కమిటీ పూర్వపు చైర్మన్ ది కూడా అని అన్నారు. ప్రజలకు ప్రయోజనం కల్గించేలా కమిటీ ఉత్తమ పనీతీరును కొనసాగిస్తున్నాని ఆయన అన్నారు.

# రూటు మారుస్తున్న ఖాకీలు

**7వపేజీతరువాయి**

నేరస్తులుగా ఇద్దరు కానిస్టేబుల్స్ కూడా ఉండడంతో చర్చనీయాంశంగా మారింది.

## నేరస్తులతో పోలీసుల చెట్టాపట్టాల్...!

విశాఖపట్నం, అనకాపల్లి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న కొందరు అధికారలు, సిబ్బంది అక్రమ సంపాదనే లక్ష్యంగా నేరస్తులతో చేతులు కలుపుతున్నట్టు తెలుస్తుంది... ముఖ్యంగా రౌడీ షీటర్లు, దొంగలు, గంజాయి స్మగ్లర్లు, మత్తు పదార్థాల విక్రయదారులు, అక్రమ వ్యాపారస్తులు, మీడియా పేరిట దందాలు చేసే వాళ్ళలో పొత్తు పెట్టుకొని నేరాలకు సహకారం అందిస్తున్నట్టు ఆరోపణలు లేకపోలేదు. ఈ తరహా నేరస్తులతో సంబంధాలు పెట్టుకొని అక్రమార్జనకు అలవాటు పడిన కొందరు ఖాకీలను గుర్తించి అరెస్ట్ చేసిన దాఖలాలు లేకపోలేదు. జల్లెడేసి వెతికితే ఒక్కో పోలీస్‌స్టేషన్లో ఉన్న నేరాల బాట పట్టిన ఖాకీల వ్యవహారం బయటపడుతుందని సర్వత్రా అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజలను రక్షించాల్సిన పోలీసులే నేరాలకు పాల్పడితే ప్రజల్లోకి చాలా తప్పుడు సందేశం వెళ్తుందని మేధావి వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రౌడీ షీటర్స్‌తో చేతులు కలిపి డబ్బు కోసం విశాఖలో ఓ రియల్టర్‌ని కిడ్నాప్ చేసిన వారిలో ఇద్దరు కానిస్టేబుల్స్ కూడా ఉండడం ఇందకు ఉదాహరణగా చెప్పొచ్చు.. ఇలాంటి అవినీతి, నేర ఖాకీల వలన యావత్ పోలీస్ శాఖపై మచ్చపడకపోతే ఏమౌతుందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉన్నతాధికారలు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి నుండి సిబ్బంది వ్యవహారాలపై నిఘా ఉంచి నేరస్తులకు సహకారం అందిస్తున్న వారిపై చర్యలు తీసుకొన్నట్లయితే పోలీస్ శాఖపై పడుతున్న అవినీతి మరకలను తొలగించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## అక్రమ వ్యాపారస్తులు నుండి మామూళ్లు..!

నిజాయితీ నిబద్ధతకు మారుపేరుగా ఉండే పోలీస్‌శాఖలో పని చేసే కొందరు పోలీస్ అధికారులు వై సిబ్బంది అక్రమార్జన బాట పట్టారు ప్రభుత్వం నుండి ప్రతి నెల జీతం తీసుకొంటున్నా పాపం ఆ జీతం సరిపోకో లేదా ఇంకా సంపాదించాలనే అత్యాశతోనో కొందరు ఖాకీలు ఏకంగా రూటు మారుస్తున్నారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిని టార్గెట్ చేసుకొని బెదిరించో లేదా సహకారాలు అందిస్తామనో ఒప్పందాలు చేసుకొని వసూళ్లకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా విశాఖ నగరంలో కొందరు ఖాకీలు అక్రమ వ్యాపారులతో చేతులు కలిపినట్టు తెలుస్తుంది. స్క్రాప్ దుకాణాలు, పీడీఎస్ రైస్, ఆయిల్ మాఫియా, గట్కా, ఖైనీ, అక్రమ మద్యం, కల్తీ మద్యం పేకాట స్థావరాలు, వ్యభిచార గృహాలు, గంజాయి విక్రయాలు, మత్తు మాత్రలు, ఇంజక్షన్ల విక్రయాలు, నైట్ సెల్ వ్యాపారాలకు సహకారం అందిస్తూ మామూళ్లు అందుకొంటున్నట్టు సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నప్పకీ అందరికి తెలిసిన బహిరంగ సత్యమే. దీంతో విశాఖలో అక్రమ వ్యాపారాలు పెరిగిపోవడంతో పాటుగా నేరాలు సంఖ్య కూడా గణనీయంగా పెరిపోతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారలు ఈ వ్యవహారాలపై దృష్టి పెట్టి అక్రమ వ్యాపారాలకు అండదండలు అందిస్తున్నా అవినీతి ఖాకీలపై కొరడా ఝుళిపించాలని ప్రజలకు అభిప్రాయం వక్తం చేస్తున్నారు.

## పోలీస్ శాఖపై అవినీతి మరకలు

కొందరు ఖాకీలు చేస్తున్న అవినీతి, నేరాల వలన మొత్తం పోలీస్ శాఖపైనే అవినీతి మరకలు పడుతున్నాయి సెటిల్మెంట్లే లక్ష్యంగా కొందరు ఖాకీలు చక్రం తిప్పుతుంటే మరి కొందరు ఏకంగా రూటు మార్చి నేరాల బాట పడుతున్నారు. కేసులు నమోదు చేయాలన్నా, స్టేషన్ బెయిల్ కావాలన్న, పెట్టీ కేసుల్లో స్వాదీనం చేసుకొన్న సెల్‌ఫోన్లు, వాహనాలను ఇవ్వాలన్నా, డ్రంక్ డ్రైవ్‌లో వదిలేయాలన్నా, లేదా వేటికైనా అనుమతులు ఇవ్వాలన్నా, అవసరం ఉన్న ప్రతీ చోటా కొందరు ఖాకీలు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ కారణాలు ఆరోపణలు నేపథ్యంలో పోలీస్ శాఖపై అవినీతి పడుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారలకు తెలియదన్నట్టు వ్యవహరిస్తుండటంతో అవినీతి ఖాకీలు పేట్రేగిపోతున్నారు.

# మాతృభాషా పరిరక్షణకు అందరూ కదలాలి

**7వపేజీతరువాయి**

సదస్సులో వార్త అసోసియేట్ ఎడిటర్ ఎవివి ప్రసాద్, ఇండియా టూడే మాజీ ఎడిటర్ ఎస్‌విఎస్ ప్రకాశరావు, ఇందు రమణ ప్రసంగించారు. తెలుగు భాషా బోధన, పుస్తక ప్రచురణలు, భాషా పరిశోధన తీరు తెన్నులు తదితర భాషా సంబంధ అంశాలపై సదస్సులు నిర్వహించారు. ముగింపు సదస్సులో ఉత్సవాల సమన్వయ కర్త, ఇస్రో సైంటిస్ట్ అయిన మూర్తి రేమెళ్ల మాట్లాడుతూ సైన్స్ కాంగ్రెస్ తరహాలో ప్రతి సంవత్సరం మాతృ భాషా దినోత్సవాలను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నట్టు తెలిపారు. మరో ఆరు నెలల్లో భాషా పరిశోధనపై అంతర్జాతీయ స్థాయిలో ఇదే విధంగా సదస్సులు నిర్వహించనున్నట్టు తెలిపారు. ముగింపు సమావేశంలో విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావుతో పాటు రెక్టార్ కె.సుజాత, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ కిషోర్‌బాబు, పి.కన్నయ్య, యోహాన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులు తెలుగు భాషా చైతన్యం పెంచడానికి దోహదం చేశాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# మహా కాలబైరవ స్వామి దర్శనం.. పవిత్రం

విశాఖపట్నం, ప్రభాతవార్త

సింహాచలంలో భైరవకోనలో కాలభైరవస్వామి దర్శనం సర్వ పాప నాశినిగా భక్తులు భావిస్తారు. కాలభైరవా నమోస్తుతే... కాశీ విశ్వేశ్వరా నమో స్తుతే... ఈ కాలభైరవ స్వామి పుట్టుకకు సంబంధించిన ఆసక్తికరమైన కథ శివపురాణం ద్వారా తెలియవచ్చినది.

### కాలభైరవ ఆవిర్భావం...

ఒకసారి శివుడు బ్రహ్మలు మాట్లాడుకుంటున్నారు. ఆ మాటలు కాస్తా వాదోపవాదాలుగా మారాయి. బ్రహ్మ దేవుడు నేను సృష్టికర్తను... పరబ్రహ్మ స్వరూపుడను.. నేను చెప్పినట్లుగానే మీరంతా నడుచుకోవాలి... అన్నాడు. దానికి శివుడు సమ్మతించలేదు. దాంతో వారి మధ్య వాదం పెరిగింది. బ్రహ్మదేవుడు శివుని తూలనాడడం ప్రారంభించాడు. శివుడి కోపం పట్టలేక హూంకరించాడు. ఆ హూంకారం నుంచి ఒక భయంకరమైన రూపం ఆవిర్భవించింది. మహోన్నత కాయముతో మూడు నేత్రాలతో, త్రిశూలము, గద, ఢమరుకం వంటి ఆయుధాలను చేతులతో ధరించి కనిపించిన ఆ మహోన్నత రూపమే శ్రీ కాలభైరవుడు. హూంకారంతో జన్మించిన కాలభైరవుడు తన జననానికి కారణం చెప్పమిన శివుడ్ని కోరాడు. శివుని ఆజ్ఞ మేరకు కాలభైరవుడు బ్రహ్మదేవుని ఐదు శిరస్సులలో మధ్యన ఉన్న ఐదవ శిరస్సును ఖండించాడు. దీనితో బ్రహ్మదేవుని గర్వం అణిగిపోయింది. తిరిగి కాలభైరవుడు శివుని చెంత నిలిచాడు. నీవు బ్రహ్మదేవుని శిరస్సును ఖండించడం వల్ల నీకు బ్రహ్మహత్యాపాతకం సోకింది. కనుక నీవు బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి తీర్థయాత్రలు చేయు... అని శివుడు సలహా ఇచ్చాడు. నీవు బ్రహ్మదేవుని శిరస్సును ఖండించడం వల్ల నీకు బ్రహ్మ హత్యాపాతకం సోకింది. కనుక నీవు బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి తీర్థయాత్రలు చేయి అని శివుడి సలహా ఇచ్చాడు.

### కాలభైరవుడు కాశీ క్షేత్రపాలకుడు..

కాలభైరవుడు బ్రహ్మ హత్యాపతకాన్ని తొలగించుకోవడం కోసం బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి క్షేత్ర పర్యటన ప్రారంభించాడు. ఎన్ని క్షేత్రాలు పర్యటించినా తనకు సోకిన పాతకం విడవనందున మహావిష్ణువు వద్దకు వెళ్లి ఆయన్ను ప్రార్థించుతాడు. అందుకు కాలభైరవా నీవు శివుని పుత్రుడివి. కనుక శివునితో సమానం. బ్రహ్మదేవుని గర్వం అణచడానికి జన్మించిన వాడవు. నీవు ఎన్ని యాత్రలు చేసినా ఉపయోగం ఉండదు. నీవు కాశీ క్షేత్రానికి వెళ్లు, కాశీక్షేత్రంలో అడుగు పెట్టినంతనే నీ బ్రహ్మహత్యాపాతకం భస్యమైపోతుంది. అని సలహా మహావిష్ణువు ఇచ్చాడు. దీంతో కాలభైరవుడు కాశీ చేరుకున్నాడు. ఆయన బ్రహ్మహత్యాదోషం పోయింది. బ్రహ్మ కపాలాన్ని కాశీలో పూడ్చి పెట్టాడు. బ్రహ్మ కపాలం పూడ్చి పెట్టిన చోట ఏర్పడిన తీర్థమే నేటి కాశీలోని కపాల మోక్ష తీర్థం. తర్వాత కాలభైరవుని చూసి శివుడు కాలభైరవా... నీవు ఇక్కడే కొలువుదీరి క్షేత్రపాలకుడిగా బాధ్యతలు చేపట్టు. ముందుగా నీకే పూజలు జరుగుతాయి. నీ తరువాతనే నాకు పూజలు జరుగుతాయి అని శివుడు పలికాడుప. దీనితో కాలభైరవుడు కాశీ క్షేరంలో కొలువు దీరి క్షేత్రపాలకునిగా పూజలందుకొంటున్నాడు.

### కాలభైరవ ఆరాధన

కాశీ క్షేత్రాన్ని దర్శించినవారు శ్రీ కాలభైరవ స్వామిని దర్శించడంతో పాటుగా కాశీ నుంచి వచ్చిన వారు కాశీ సమారాధన చేయడం ఆచారం అయింది. కాశీ క్షేత్రానికి వెళ్లి వచ్చిన వారు కాశీ విశ్వేశ్వరస్వామి వారిని పూజించడంతోపాటు మ ఇనప వడలతో మాలను తయారు చేసే పూజానంతరం ఒక శునకమును కాలభైరవస్వామిగా భావించి పసుపు కుంకుమలు పెట్టి ఆ మాలను దాని మెడలో వేసే నమస్కారం చేస్తారు. ఈ ఏడాది డిసెంబర్ 15వ తేదీన కాలభైరవాష్టమి నాడు శ్రీ కాలభైరవస్వామి విగ్రహం లేదా చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకొని గణపతిని పూజించిన తరువాత షోడశోపచారాలతోను, అష్టోత్తరాలతోను శ్రీ కాలభైరవ స్వామిని పూజిస్తారు. మినపవడలను నైవేద్యంగా సమర్పిస్తారు. ఒకపూట ఉపవాసం చేస్తారు.

### భైరవుని రూపాలు...

కాలభైరవ, అసితాంగ భైరవ, సంహార భైరవ, రురు భైరవ, క్రోధ భైరవ, కపాల భైరవ, రుద్ర భైరవ, ఉన్మత్త భైరవ, ఇవే కాక భీష్మ భైరవ, స్వర్ణాకర్షణ భైరవ, శంబర భైరవ, మహా భైరవ, చండ భైరవ అనే రూపాలు కూడా ఉన్నాయి. స్వర్ణాకర్షణ భైరవునిపై సహస్రనామాలు కూడా ఉండడం విశేషం.. ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసీలో ఉన్న కాలభైరవ ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది.

### కాలభైరవాష్టకం పఠించడం పుణ్యప్రదం

జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యుల వారు రాసిన శ్రీ కాలభైరవాష్టకం కూడా ఎంతో ప్రసిద్ధి చెందింది. ఇలా కాలభైరవాష్టమి నాడు శ్రీ కాలభైరవ స్వామిని స్మరించడం, పూజించడం వల్ల సకల పుణ్యఫలాలు కలుగుతాయి. శ్రీ కాలభైరవ స్వామిని పూజించడం వల్ల స్వప్న భయాలు దూరమవుతాయి. గ్రహదోషాలు తొలగిపోతాయి. కాలభైరవుడు అనగానే చాలా మంది కుక్క అని తేలిగ్గా అనేస్తారు. కాని ఆయనకు చాలా విశిష్టత ఉంది. కాలాన్ని జయించడం సాధ్యం కాకున్నా దాన్ని అనుకూలంగా మార్చుకోవచ్చు. గ్రహ బలాలను అధిగమించి అదృష్టజీవితాన్ని సంకల్ప సిద్ధిని పొందడం భైరవ ఉపాసనతో సాధ్యమని శాస్త్రాలు చెబుతున్న ఈ కాల భైరవుడిని కాశీ క్షేత్రపాలకుడిగా కీర్తించారు. ఏది సాధించాలన్నా ముందుగా ఆయన అనుమతి తీసుకోవాలని కాశీ క్షేత్ర మహిమ చెబుతుంది. సాక్షాత్తు శివుడే కాల భైరవుడే సంచరించాడని శాస్త్రాలు చెబుతున్నాయి. హోమ కార్యాలలో అష్టభైరవులకు ఆహుతులు వేసిన తర్వాతే ప్రధాన హోమం చేస్తారు. భక్తులకు అనుగ్రహాన్ని, అతింద్రమైన శక్తులని ఆయన ప్రసాదిస్తారు. దేవాలయంలో ఆయనకి గారెలతో మాల వేస్తారు. కొబ్బరి బెల్లం నైవేద్యం పెడతారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి



ఆనందపురం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఆనందపురం పెందుర్తి రోడ్‌లో దుక్కవానిపాలెం టోల్‌గేట్ సమీపంలో విఆర్ఎల్ ట్రాన్స్‌పోర్ట్ ఎదురుగా హైవే రోడ్‌పై గుర్తుతెలి యని వ్యక్తి మృతి చెందారు. సుమారు 40-45 సంవత్సరాల గల వ్యక్తి నీలం రంగు షర్టు ధరించి హైవే రోడ్డు పక్కనే ఉన్న సిమెంట్ రోడ్డు మధ్యన మృతి చెంది ఉండడం స్థానికులు గమనించి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలం చేరు కొని మృత దేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి తరలించి మృతుడి వివరాల కొరకు ఆరా తీస్తున్నారు.

# బడాయాత్ర బందోబస్తుకు ఏర్పాట్లు



మోతుగూడెం, ఫిబ్రవరి22 ప్రభాతవార్త

సోమవారం జరిగే మన్యం కొండ(బడాయాత్ర) జాతరకు బందోబస్తు ఏర్పాట్లను ఆ సమయంలో భక్తులు అమ్మవార్ని సందర్శించే పోల్లూరు పరిసరాలను ఎ.ఎస్పి కేవి మహేశ్వర్ రెడ్డి తన సిబ్బందితో బుధవారం పర్యవేక్షించారు. సీలేరు నది వద్ద అమ్మవారు పడవ దాటే ప్రదేశాన్ని, పొల్లూరులో అమ్మవారు గద్దెలను వుంచి పూజ కార్యక్రమం నిర్వహించే ప్రదేశాన్ని, అలాగే అమ్మవారికి మంగళ స్నానాలు పొల్లూరు జలపాతాన్ని జరిపే సమయంలో సందర్శించటానికి వచ్చే వేలాది మంది భక్తుల భద్రతకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించేలా చర్యలు చేపడతున్నామని ఏఎస్.పి తెలిపారు. చింతూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మజ్జి అప్పలనాయుడు, సబ్ ఇన్‌స్పెక్టర్ వాసంశెట్టి సత్తిబాబు, యాదగిరికి తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్తిబాబు జాతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దారమఠం మహాశివరాత్రి ఆదాయం రూ.3,27,992

గొలుగొండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



దారమఠం శ్రీ ఉమా మల్లేశ్వర స్వామి దేవస్థానంకు మహాశివరాత్రి ఉత్సవాలకు మూడు లక్షల 27 వేల 992 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉత్సవ నిర్వహణ అధికారి ఎన్ వెంకటాద్రి తెలిపారు. బుధవారం హుండీలను తెరిచి లెక్కింపు నిర్వహించారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఉత్సవాలకు భక్తులు కానుకల ద్వారా హుండీ ఆదాయం లక్ష 5వేల 402 రూపాయలు, సైకిల్ పాట ద్వారా లక్ష ఒక వెయ్యి, దర్శనం టిక్కెట్ల అమ్మకం ద్వారా లక్షా ఇరవై ఒక్క వెయ్యి 590 రూపాయలు ఆదాయం వచ్చినట్లు వివరాలు వెల్లడించారు. ఈ ఉత్సవాలు అంతా ప్రశాంతంగా జరిగాయని ఈవో మురళీకృష్ణ తెలిపారు. మొత్తం దేవదాయ శాఖ అకౌంట్లో జమ చేస్తామని అన్నారు. ఉత్సవాల నిర్వహణకు ఖర్చు జరిగిందని వీటిని మొత్తం ఉత్సవ కమిటీ ద్వారా ఖర్చు చేశామని అన్నారు. ఉత్సవ కమిటీకి రూ.10,5000, పూజారి ద్వారా రూ.35,500 ఖర్చు జరిగినట్లు వివరాలు తెలియజేశారు. కమిటీ చైర్మన్ అల్లు సత్యనారాయణ, సభ్యులు, ఉండి లెక్కించడానికి శ్రీహరి భజన మండలి, పెద్దలు పూజారి మణి పాల్గొన్నారు.

# చోరీ కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

మండలంలోని రేఖపల్లి, వడ్డిగూడెం కాలనీ, సీతంపేట గ్రామాలలో చోరీలకు పాల్పడిన ముగ్గురు నిందితులను బుధవారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐటి దుర్గాప్రసాద్ వెల్లడించారు. శివరాత్రి సందర్భంగా పలువురు మహిళలు ఆభరణాలు ధరించటం కోసం బీరువాలు తెరిచి చూడగా, వారి ఆభరణాలు కనిపించకపోవటంతో, బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీస్ సిబ్బందితో దర్యప్తు చేపట్టగా, రేఖపల్లి గ్రామానికి చెందిన కల్లి గంగరాజు, కల్లి రవికుమార్, ముసురు నవీన్‌లు చోరీలకు పాల్పడినట్లు తమ విచారణలో వెల్లడైందని, వారి వద్ద నుండి 40గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలి

## డివిజనల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్

చింతపల్లి ఫిబ్రవరి 22ప్రభాతవార్త




గిరిజనులకు రక్షిత మంచినీటి సరఫరా చేయడం ద్వారా వ్యాధులు ప్రభలకుండా చూడాలని డివిజినల్ పంచాయితీ అధికారి కుమార్ అన్నారు. బుధవారం ఆయన పంచాయితీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమం పథకాల అమలుతోపాటు ప్రసూతి మరణాలు, శిశు మరణాల నివారణకు కూడా కృషి చేయాలని ఆదేశించారు. నవజాత శిశువులకు 16 వారాలు వయసు వరకు నిర్ణీత వ్యవధిలో వాక్సినేషన్ చేయాలని, సచివాలయ పరిధిలో గర్భిణుల వివరాలు నమోదు చేసుకుని, హైరిస్క్ కేసుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎఎన్ఎంలకు సూచించారు. పాఠశాలలో, వసతి గృహాల్లో డ్రాప్ అవుట్స్ వివరాలు సేకరించి, తల్లిదండ్రులతో మాట్లాడి వారిని తిరిగి రప్పించాలని పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు సూచించారు. త్రాగునీటి వనరులు శుభ్రపరచడం, క్లోరినేషన్ చేయడం ద్వారా రక్షిత మంచినీటి సరఫరా చేయాలని ఆదేశించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలైన ఆరోగ్యకరమైన గ్రామాలు, రక్షిత మంచినీటి సరఫరా నాణ్యమైన విద్య కోసం సచివాలయ సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎం.పి.డి.ఓ సీతయ్య మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు మధ్య సమన్వయం ఉండాలని, సచివాలయ సిబ్బంది పనితీరును కార్యదర్శులు సమీక్షించాలని, అవసరమైన రిజిష్టర్లు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఈ.ఓ.ఆర్.డి కే.శ్రీనివాస్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి

## గ్రామాలలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించి విద్యార్థులకు నోట్ పుస్తకాలు, గ్రామస్తులకు ఎఫ్‌ఎం రేడియోలు పంపిణీ -సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సచ్చితానంద్ పాత్ర





గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం పెదవలస సిఆర్పిఎఫ్ అవుట్ పోస్ట్ పరిధిలో కొత్త వలస, తూరుమామిడి, నేరెళ్ల బందా, పెదవలస గ్రామాలలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సచ్చితానంద పాత్ర ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించి విద్యార్థులకు నోట్ పుస్తకాలు, గ్రామస్తులకు ఎఫ్ఎం రేడియోలు, క్రీడా సామాగ్రిని పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ సచ్చితానంద పాత్ర మాట్లాడుతూ గిరిజనులు చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని మావో యిస్టులకు సహకరిస్తూ, గ్రామాలలో మావోయిస్టులు వస్తే భోజన కార్యక్రమాలు నిర్వహించి మావోయిస్టులకు సదుపాయాలు కల్పించవద్దని అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు అనే ఆలోచనతో గంజాయి సాగు చేసి జీవితాలు జైలు పాలు కావద్దని సాంప్రదాయ పంటలకు ప్రాధాన్యమిచ్చి గ్రామాలలో మద్యం నాటుసారా వంటివి సేవించడం, విక్రయించడం వలన అనవసరమైన తగాదాలు ఏర్పడడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాంటి సంఘటనలకు తావు లేకుండా గ్రామాలలో ప్రశాంతమైన వాతావరణంతో అందరూ కలిసికట్టుగా జీవించాలని సలహాలు సూచనలు ఇచ్చారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా కల్మషం లేకుండా ప్రేమా, ఆప్యాయతతో అందరూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల ప్లాస్టింగ్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం లక్కవరపుపేట పంచాయితీ పరిధిలో ఎర్ర చెరువుల గ్రామంలో పాఠశాల ప్లాస్టింగ్ పనులను లక్కవరపుపేట సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నాడు-నేడు పనులలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పాఠశాలలను రూపుదిద్దుకునేలా చేసిందని అన్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న పద్ధతులతో అందరికీ లాభం చేకూరుతుందని దేశంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంచిపాలన అందుతుందని భవిష్యత్తులో మరింత మంచి జరగాలంటే రాబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత అందరిపై ఉందని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ఐదుగురు మృతి





పార్వతీపురం (కొమరాడ), ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం వోల్డపదం గ్రామ సమీపంలో భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. వోల్డపదం శివాలయం వద్ద లారీ ఆటోను ఢీ కొనడంతో ఆటోలో ఉన్న ఐదుగురు చనిపోగా నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. వివరాల్లోకి వెళితే.. ఆటోలో కొమరాడ మండలం దేవకోన పంచాయతీ అంటివలస గ్రామానికి చెందిన తొమ్మిది మంది తుమ్మలవలస గ్రామానికి వివాహ శుభ కార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. పార్వతీపురం నుంచి రాయగడ వెళుతున్న లారీ వీరు ప్రయాణిస్తున్న ఆటోను ఢీ కొనడంతో భారీ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో సిపిఎం పార్టీ నాయకులు ఈశ్వర వెంకటేష్ ఉన్నట్లు సిపిఎం నాయకులు కొల్లి సాంబమూర్తి తెలిపారు. ఈ సంఘటనతో ఒక్కసారిగా గ్రామంలో విషాదం అలుముకుంది. గాయాల పాలైన వారిలో చిన్నారులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ సంఘటన జరిగిన వెంటనే కొమరాడ పోలీస్ సిబ్బంది స్పందించి చనిపోయిన వారిని క్షతగాత్రులను సంఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బందితో కలసి పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## నేడు ఉత్తరాంధ్ర పౌరాణిక పద్య నాటిక పోటీలు



విజయనగరంటౌన్, ఫిబ్రవరి 22 (ప్రభాత వార్త): కీర్తిశేషులు బొద్దుల గురునాయుడు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ద్వారపూడి గ్రామంలో గురువారం ఉత్తరాంధ్ర పౌరాణిక నాటకాలు నిర్వహిస్తున్నామని బొద్దుల గురునాయుడు కుమారులు బొద్దుల నర్సింగరావు, బొద్దుల రమణ, బొద్దుల ఆనంద్ తెలియజేశారు. బుధవారం వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 23వ తేదీన ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పౌరాణిక పద్య నాటిక పోటీలు, బహుమతి ప్రధానోత్సవం, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తమ తండ్రికి పౌరాణిక పద్య నాటికలు అంటే ప్రాణమని, అందుకే ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి విభాగంలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు, ఐదు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామన్నారు. పోటీలో పాల్గొనే కళాకారులందరికీ అన్నిరకాల సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. అలాగే పోటీలో పాల్గొనే కళాకారులందరికీ సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరినీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బొద్దుల శివప్రసాద్, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నవజీవన్ హస్టల్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం



సాలూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: సాలూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న నవజీవన్ నిరాశ్రిత పేద పిల్లల వసతి గృహంలో ఆర్గనైజర్ చిన్నమ్మలు ఆధ్వర్యంలో విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది ఉచిత కంటి చికిత్స వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో సుమారు 118 మంది కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అంతేకాకుండా కంటి ఆపరేషన్ అవసరమైన వారికి పుష్పగిరి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్ చిన్నమ్మలు మాట్లాడుతూ తిరుపతి నవజీవన్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ కె. శ్రీధర్ ఆచార్య ఆర్థిక సహాయముతో ఇంకా ఐ. ఆర్.డి.ఎస్ ఆధ్వర్యంలో ఈ నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. దీని ద్వారా ఎందరో చూపును కోల్పోయిన పేదలకు చూపు రావడం ఆనందంగా ఉందన్నారు. ఐ.ఆర్.డి.ఎస్ ఎన్జీవో చిత్రాల స్వాతి పుష్పగిరి ఆసుపత్రి క్యాంపు కోఆర్డినేటర్ పి.సురేష్, వర్ధిని పాల్గొన్నారు.

## 24న సత్యన్నారాయణ స్వామి ఆలయ పునఃప్రతిష్ట



విజయనగరం రూరల్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: పట్టణ పరిధిలోని గాజులరేగలోని ముత్యాలమ్మ గుడి సమీపంలో ఈ నెల 24న శ్రీ రమా సత్యనారాయణ స్వామి వారి ఆలయ పునః ప్రతిష్ట జరగనుంది. ఇందులో భాగంగానే బుధవారం స్వామి వారి విగ్రహాలను ఊరేగించారు. మేళతాళాలతో ముత్తైదువులతో స్వామి వారి విగ్రహాలను గాజులరేగ పురవీధుల్లో ఊరేగించారు. 24న విగ్రహ ప్రతిష్టతో పాటు స్వామి వారి కళ్యాణం, సామూహిక సత్యనారాయణ స్వామివారి వ్రతాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా శ్రీలక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట



శృంగవరపుకోట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : ఎస్.కోటలోని దేవిబొమ్మజంక్షన్ వద్ద దుర్గాఆలయం ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మీ గణపతి సహిత వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యంస్వామి, రమా సత్యనారాయణస్వామి వారి విగ్రహ ప్రతీష్ఠ కార్యక్రమం బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ప్రతీష్ఠా కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సతీమణి సుధారాజులు ముఖ్యకర్తలుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు దొంతుకుర్తి సాయికుమార్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ గనివాడ సంతోషికుమారి దంపతులు, ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ సత్యశేఖర్ దంపతులు, వార్డమెంబర్ సూరిబాబు దంపతులు, పలువురు వైసీపీ నేతలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 27 నుంచి మూడురోజుల పాటు చినమ్మతల్లి పరస



రామభద్రపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : మండలంలోని రామభద్రపురం మేజర్ పంచాయతీలో ఈ నెల 27, 29 మార్చి 1 వరకు మూడు రోజులు చినమ్మతల్లి పండుగ జరుపతలపెట్టిన నేపథ్యంలో పోలీసు వారు ముందుగా ప్రిలెంటేషన్ పద్ధతులు గ్రామ పెద్దలతో కమిటీ వారితో బుధవారం సి.ఐ తిరుమలరావు, ఎస్.ఐ సురేంద్రనాయుడు, దిశ, నిర్దేశం చేశారు. ప్రజలందరూ పూర్తిగా సహకరించి ఎక్కడ అవాంఛనీయ చూడాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, కమిటీ మెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అక్రమ హాజరు నమోదు చేస్తే చర్యలు తప్పవు



బొబ్బిలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : అక్రమ హాజరు నమోదు చేస్తే చర్యలు తప్పవని మండల కోర్స్ డైరెక్టర్ చిన్నంనాయుడు వెల్లడించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఉపాధిహామీపథకం నిర్వహణ తీరుపై ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో నమోదైన జాబ్ కార్డుదారులందరూ పనికి హాజరు కావాలని లేని పక్షంలో హాజరు వేయడం జరగదని అన్నారు. హాజరు కాని వారికి దొంగతనంగా హాజరు వేస్తే క్షేత్ర సహాయకుడిపై వేటుపడటం ఖాయమన్నారు. వేతనం తగ్గ పని కల్పించాలన్నారు. జాబ్‌కార్డులు ఉన్నవారు వలసలు వెళితే జాబ్‌కార్డు రద్దు చేయడం జరుగుతుందన్నారు. పనులు సక్రమంగా చేయించని క్షేత్రసహాయకుడిపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ సహాయకులు ఎస్.శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి



పార్వతీపురం (సీతానగరం), ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : గృహనిర్మాణాలు వేగవంతం చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీషా అన్నారు. బుధవారం జిల్లాలో గృహ నిర్మాణాల ప్రగతిని పరిశీలించటానికి మేనేజింగ్ డైరెక్టర్ సీతానగరం మండలం ఖాసాపేటలో ఇళ్ల నిర్మాణలను పరిశీలించారు. ప్రారంభం కాని ఇళ్ల నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు వేసినప్పటికీ, విద్యుత్ కనెక్షన్ లేదని లబ్ధిదారులు తెలియజేయగా వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. రఘురాం మాట్లాడుతూ 8 గృహాలు పూర్తి అయ్యాయని, 26 గృహాలకు స్లాబ్ వేయాలని వివరించారు. మొత్తం 59 గృహాలు నిర్మాణం జరుగుతోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ సంస్థ డిఇ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం ఉన్నంత వరకు జగన్‌తోనే ఉంటా

### ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్‌బాబు



నెల్లిమర్ల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : తన ప్రాణం ఉన్నంత వరకు జగన్మోహనరెడ్డితోనే ఉంటానని, వైసిపిలోనే కొన సాగుతానని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్య నారాయణరాజు (సురేష్‌బాబు) వెల్లడించారు. ఎంఎల్‌సిగా రెండో సారి అవకాశం దక్కిన తర్వాత సీఎం జగన్‌ను కలిసి తిరిగి స్వగృహం మొయిదకు బుధవారం చేరుకున్న ఆయన స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తనకు రాజకీయంగా ఇద్దరే , ఇద్దరు తెలుసునని వారు స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి కాగా, రెండో వ్యక్తి జగన్మోహనరెడ్డి అని ఆయన స్పష్టం చేశారు. ఎంఎల్‌సిగా తనకు ఎంఎల్‌ఎ కోటాలో రెండో సారి అవకాశం కల్పించిన జగన్‌ను మరిచిపోలేనని సురేష్‌బాబు అన్నారు. జగన్ పాలనా తీరు, పదవుల్లో సామాజిక న్యాయం అమలు చేస్తున్న తీరు గొప్ప విశేషాలని ఆయన చెప్పారు. మంత్రుల్లోనూ, ఎంఎల్‌సిల్లోనూ, స్థానిక సంస్థల చైర్మన్‌లలోనూ సిఎం జగన్ సామాజిక న్యాయం పాటించారని అన్నారు. తన తండ్రి దివంగత సాంబశివరాజు సేవలు కూడా తన పదవికి కారణమయ్యాయని ఆయన అభిప్రాయ పడ్డారు. గతంలో సిఎంగా పనిచేసిన చంద్రబాబు కేవలం అగ్ర వర్ణాల వారికే పదవులు కేటాయించేవారని విమర్శించారు. ప్రస్తుతం జగన్ బడుగు, బలహీన వర్గాల వారికి, బిసిలకు, మైనారిటీలకు, ఎస్‌టిలు, ఎస్‌సిలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన వివరించారు. తాను పార్టీ పటిష్టతకు నిబద్ధత, విధేయతతో కృషి చేస్తున్నానని అన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం అమలు చేస్తున్న పధకాలను, సంక్షేమ కార్యక్రమాల గురించి ఇంటింటి తెలియజేసేందుకు మరింత కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో టిడిపి హయాంలో క్షత్రియ కులానికి సంబంధించి కేవలం అశోక్ గజపతిరాజు కు మాత్రమే పదవుల అవకాశం దక్కేదని, కాని తమ వైసిపి ప్రభుత్వంలో ఈ జిల్లా నుంచి తనతో పాటు రఘురాజుకు కూడా ఎంఎల్‌సి అవకాశం కల్పించిన సిఎం జగన్‌మోహనరెడ్డిదేనని డాక్టర్ సురేష్‌బాబు వివరించారు. తనకు రెండో సారి అవకాశం రావడం పట్ల సిఎం జగన్‌కు, మంత్రి బొత్స సత్యనారాయణ, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరబద్రస్వామి, జెడ్‌పి చైర్మన్ చిన్న శ్రీను, ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పల నాయుడులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సమావేశంలో మొయిద ఎంపీటీసీ పెనుమత్స సంతోష్‌రాజు, సర్పంచ్ అట్టాడ కృష్ణ. ఎడ్ల గోవిందరావు, ధవళ లక్ష్మణరావు, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌పై 24న కలెక్టరేట్ వద్ద నిరసన



పార్వతీపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : బీజెపీ కేంద్ర బడ్జెట్లో మన రాష్ట్రానికి ద్రోహం చేసిందని, ప్రత్యేకహోదా కాదు కదా కనీసం విభజన చట్టంలో ఏ అంశంపై ఈ ప్రజావ్యతిరేక బీజెపీ ప్రభుత్వ బడ్జెట్‌లో ప్రస్తావించలేదని, దీనికి నిరసన తెలప డానికి ప్రజలు కలసి రావాలని సిపిఎం కార్యదర్శి గొర్లి వెంకటరమణ, పాకల సన్యాసిరావు అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ బడ్జెట్లో ఉపాధిహామీకి, వ్యవసాయరంగానికి, ఎస్సీ, ఎస్టీలకు విద్య, వైద్యం రంగాలకు ప్రభుత్వ నిధులు కేటాయింపులు పెంచాలని, ఉద్యోగ ఉపాధికి నిధులు పెంచాలన్నారు. ప్రజల నెత్తిన అప్పులు చేసి కార్పొరేట్లకు పంపిణీచేసే విధంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ఉందన్నారు. దీనిపై నిరసనగా ఈ నెల 24న ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాను జయప్రదం చేయాలని పట్టణ ప్రజల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు ముట్నూరు వెంకటరమణ(బుచ్చిబాబు) పార్టీ అభిమానులు లాడె వరప్రసాద్, పల్లి గంగాధర్ ప్రజలు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకును పరిశీలించిన అధికారులు



వేపాడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : మండల కేంద్రమైన వేపాడలోని పెట్రోల్ బంకును బుధవారం సాయంత్రం రెవెన్యూ అధికారుల బృందం పరిశీలించారు. జిల్లాస్థాయి అధికారుల ఆదేశాల మేరకు పెట్రోల్ బంకు నిర్వహణపై పూర్తిస్థాయి తనిఖీలు చేపట్టినట్టు దీనిపై నివేదికను ఆన్‌లైన్‌లో అధికారులకు పంపుతామని సిఎస్‌డిటి రామకృష్ణ తెలిపారు. బంకుకు సంబందించిన రికార్డులను, పెట్రోల్ నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా వేపాడ హెచ్‌డిటి కె.సన్యాసి నాయుడు మాట్లాడుతూ వాహన చోదకులకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రామలక్ష్మి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి : జిల్లా అధ్యక్షుడు సరగడ



విజయనగరం టౌన్, ఫిబ్రవరి22 (ప్రభాత వార్త) : జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరగడ రమేష్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తానను ఏఐసీసీ కోఆప్సన్ మెంబర్‌గా పార్టీ నియమించిందని తెలియజేశారు. పార్టీ నాయకత్వానికి కృతజతలు తెలియజేశారు. పార్టీ బలోపేతామే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. రాష్ట్రానికి నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ప్రత్యేక హొదా రావాలన్నా, పోలవరం పూర్తి కావాలన్నా, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకోవడం వంటి అంశాలు సాధించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ సమావేశంలో పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
గురువారం, 23 ఫిబ్రవరి 2023

## జిల్లా ప్రజల చిరకాల కోరిక నెరవేరింది

### మెడికల్ కాలేజీ అనుమతుల మంజూరుపై సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన జెడ్పీ చైర్మన్




విజయనగరం, ఫిబ్రవరి 22 (ప్రభాత వార్త) : జిల్లా ప్రజలు చీరకాల వాంఛ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చి, వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించేందుకు అనుమతులు ఇచ్చి జిల్లా ప్రజలకు మంచి శుభవార్త చెప్పిన ముఖ్యమంత్రికి జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షులు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఓ ప్రైవేటు హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్ల ఈ ప్రాంత వాసులు కల, మెరుగైన వైద్యం కావాలని కోరికను నిజం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఉత్తరాంధ్రలో వెనుక బడిన జిల్లా విజయనగరం జిల్లా, నాడు వైయస్ రాజశేఖరరెడ్డి శ్రీకాకుళం జిల్లాకు మెడికల్ కాలేజీ, మన జిల్లాలో జెఎన్‌టియు కాలేజీ ఇచ్చారన్నారు. పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద సభలో చెప్పిన విధంగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయడం జరిగిందన్నారు. త్వరిత గతిన పనులు పూర్తి అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వం సామాజిక న్యాయం చేస్తామని చెప్పిన విధంగా మహిళలకు 50 శాతం పదవులు, నిన్నటి రోజున ఎమ్మెల్సీల అభ్యర్థుల్లో 18 మందిలో 14 మంది ఎమ్మెల్సీలు బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ సామాజిక న్యాయం పాటిస్తూ సీట్లు ప్రకటించడం జరిగిందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, మైనార్టీలకు, ఎస్సీ, ఎస్టీలకు సామాజిక న్యాయం పాటిస్తూ సీట్లు ఇవ్వడం జరిగిందన్నారు. సామాజిక న్యాయం మన విధానం అని చెప్పి, దాన్ని అమలు చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొని రావాలని, ఐటి కేంద్రాలను తీసుకొని రావాలని విశాఖలో సమ్మెట పెట్టడం జరుగుతుందన్నారు. భోగాపురం విమానాశ్రయం నిర్మాణంలో రైతులకు, అక్కడి ప్రజలకు ఇవ్వాల్సిన ఆర్ అండ్ ఆర్, పునరావాస చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అందుకు సహకరించి భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలు కోడ్ పూర్తి అయిన వెంటనే శంకుస్థాపన చేయనున్నామని తెలిపారు. విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో 61 శాతం నుంచి 72 శాతానికి విద్యార్థులు సంఖ్య పెరిగిందన్నారు. అన్ని విద్యా సంస్థలను ఆధునీక రిస్తూ విద్యార్థులకు అమ్మఒడి వంటి పథకాలు ద్వారా సహకారం అందివ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను పార్టీలు చూడకుండా అర్హులైన వారికి ఇవ్వడం జరిగిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పని చేయడం జరుగుతుందన్నారు. సాగు నీటి ప్రాజెక్టులు విషయంలో రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

## టౌన్‌ప్లానింగ్‌లో రాజ్యమేలుతున్న అవినీతి!

- అక్రమ నిర్మాణాలే ఆదాయమార్గాలు
- అవినీతిలో టీపీ'ఎస్'
- మధ్యవర్తులుగా ఎల్‌టిపిలు



విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ విభాగంలో అవినీతి రాజ్యమేలుతోంది. అక్రమ వసూళ్ల భాగోతం యథేచ్ఛగా జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ విభాగంలోకి వెళ్ళాలంటే భవన నిర్మాణ యజమానులు భయపడుతున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారుల అక్రమాలకు అడ్డుకట్ట వేసేవారు లేకపోవడంతో వీరి అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతస్థాయి అధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు కాసులు లేనిదే కనికరించడంలేదనే ప్రచారం జరుగుతోంది. ప్రతీ నిత్యం ఈ విభాగంలో అధికారులు, సిబ్బంది అందిన కాడికి దండుకుంటున్నారనే విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే చైన్‌మేన్‌లు తమకు కేటాయించిన ఏరియాలో ఇసుక కనిపిస్తే గెద్దల్లా వాలిపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా భవన నిర్మాణ అనుమతులకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఆన్‌లైన్ విధానంలో లొసుగులను ఆసరాగా తీసుకుని టౌన్‌ప్లానింగ్ అధికారులు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ వసూళ్ళకు అలవాటు పడిన సిబ్బంది భవన యజమానులను డిమాండ్ చేసి వసూళ్ళకు పాల్పడుతున్నారని కార్పొరేషన్‌లో హాట్‌టాఫిక్‌గా మారింది. భవన నిర్మాణాలను పర్యవేక్షించాల్సిన అధికారులు మడుపులు మత్తులో జోగడం వలన అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. భవన నిర్మాణాలకు సంబంధించి ప్లాన్ అప్రూవల్ కోసం లైసెన్డ్ టెక్నికల్ పర్సన్ (ఎల్‌టిపి)ల ద్వారా దరఖాస్తులు చేస్తారు. అన్ని రకాల రుసుం చెల్లించినా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారిని స్వయంగా గాని, మధ్యవర్తి ద్వారా గాని సంప్రదించి ముడుపులు ఇస్తేనే అనుమతులు ఇస్తారని ఆరోపణలను మూటగట్టుకున్నారు. ముఖ్యంగా మామూళ్ల వ్యవహారానికి సంబంధించి ఎల్‌టిపీలే మధ్యవర్తులుగా, కథనాయకులుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. చిన్న రహదారులు, నివాస ప్రాంతాల్లో సెల్లార్లకు అనుమతి లేకపోయినా సంబంధిత అధికారుల చేయి తడిపితే అనధికారికంగా సెల్లార్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నగరంలో నాలుగు అంతస్తుల భవనానికి అనుమతి తీసుకుని ఐదు, ఆరు అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నా అడిగేవారే లేరు. అదనపు అంతస్తులన్నీ అక్రమ నిర్మాణాలే అయినప్పటికీ టౌన్‌ప్లానింగ్ అధికారుల అవినీతి వల్ల వాటి జోలికి వెళ్లడం లేదు. అదేవిధంగా బహుళ అంతస్తుల చుట్టూ సెట్‌బ్యాక్ ఉండాలనే నిబంధన ఉంది. అలాగే సెల్లార్లను పార్కింగ్ కోసం కేటాయించాల్సి ఉంది. కానీ సెల్లార్లనే గదులను నిర్మిస్తున్నారు. నగరంలో యథేచ్ఛగా సెట్‌బ్యాక్, సెల్లార్ల పార్కింగ్ నిబంధనలను ఉల్లంఘన జరుగుతున్నా, అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా వాణిజ్య సముదాయాల వద్ద పార్కింగ్ తప్పనిసరిగా ఉండాలి. కానీ నగరంలో పార్కింగ్ స్థలాల్లేని సముదాయాలు ఎన్నో ఉన్నాయి. రాజకీయ సిఫార్సులంటూ బుకా యింపులు చేస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాల గురించి కనీసం పట్టించుకోవడం లేదు. లక్షలు ఇచ్చుకో.. అనుమతి లేకుండా నిర్మాణం చేసుకో అనే రీతిలో వ్యవహ రిస్తూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారనేవిమర్శలు ఉన్నాయి. తమ భవన నిర్మాణాలు సజావుగా జరిగితే చాలు అనే రీతిలో భవన యజమానులు... తమ జేబులు నిండాలని అధికారులు... ఇలా ఇరువురి తీరుతో యథేచ్ఛగా అవినీతి సాగుతోంది. నగరంలో కుప్పతెప్పలుగా జరుగుతున్న అక్రమ కట్టడాలను నిలువరించడంలో పూర్తిగా విఫలమైన టౌన్‌ప్లానింగ్ విభాగంపై ఎసిబి దృష్టిసారించినట్లు తెలిసింది. అదేవిధంగా ఇంటిలిజెన్స్ వర్గాలు కూడా ఆరా తీస్తున్నట్లు బోగట్టా.

## జాతరకు ముస్తాబవుతున్న శ్రీ పోలిపల్లి పైడితల్లమ్మ



రాజాం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కొంగు బంగారంగా పిలవబడుతున్న రాజాం శ్రీశ్రీ పోలపిల్లి పైడితల్లమ్మ 97వ జాతర మహోత్సవాలు ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 26,27,28 తేదీల్లో యాత్ర మహోత్సవాలు జరుగుతాయని కమిటీ సభ్యుడు చెప్పారు. ఈ జాతరకు ఒడిశా నుంచి ఇతర ప్రాంతాల వారు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటే యాత్రలో సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని కమిటీ సభ్యుడు తెలియజేశారు. యాత్రలో ఎటువంటి అసంఘటిత సంఘటనలు జరగకుండా పూర్తిగా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తామని స్థానిక సిఐ కె.రవికుమార్ విలేకర్లకు తెలిపారు.

# వృద్ధురాలు అనుమానాస్పద మృతి..?



**వంగర, ఫిబ్రవరి22 (ప్రభాత వార్త) :**

మండల పరిధి కొండచాకరాపల్లి గ్రామ సమీపంలో ఉన్న పంట పొలాల్లో గంట చిన్నమ్మి (62) అనే వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. వంగర పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 20వ తేదీన తన కుమార్తెలు కళావతి, పుణ్యవతి గ్రామమైన నీలయ్య వలస నుంచి స్వగ్రామం కొండచాకరాపల్లికి బయలు దేరిన ఆమె ఆచూకి అదే రోజు మధ్యాహ్నం నుండి కనిపించలేదు. బుధవారం కొండచాకరాపల్లి రావి పొలం సమీపంలో మొక్కజొన్న పొలంలో మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. మృతురాలి కుమార్తె పుణ్యవతి స్థానిక పోలీసులకు సమాచారం అందించింది. తన తల్లి మెడలో, చెవిలో ఉన్న బంగారు ఆభరణాలు పూర్తిగా గుర్తు తెలియని వ్యక్తులు దోచుకున్నట్లు గుర్తించారు. డాగ్ స్క్వాడ్ బృందం ఇక్కడికి వచ్చి ఘటన జరిగిన ప్రదేశంలో తనిఖీలు నిర్వహించాయి. మృతదేహాన్ని రాజాం సిహెచ్‌సికి తరలించారు. రాజాం రూరల్ సిఐ హెచ్.ఉపేంద్ర, వంగర ఎస్ఐ బుడుమూరు లోకేశ్వరరావు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. ఆమె మెడలో ఉన్న బంగారు వస్తువులు కోసం గుర్తు తెలియని దుండగలు హత్య చేసి ఉంటారని భావిస్తూ హత్య కేసుగా నమోదు చేశామని సిఐ తెలిపారు.

# టౌన్ పోలీస్ స్టేషన్‌లో వాహనాలు వేలం

**- ఎస్ఐ పాపారావు**



**సాలూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ ఆడిసనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ఆర్.సుధాకర్ ఆదేశాల మేరకు సాలూరు పట్టణ పరిశర ప్రాంతాలలో పలు కేసులలో పట్టుబడిన వాహనాలు వేలం వేయడం జరుగుతుందని పట్టణ ఎస్ఐ అప్పారావు స్థానిక విలేకరులకు తెలిపారు. బుధవారం ఆయన చెప్పిన వివరాల ప్రకారం ఈనెల 25న పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాలను వేలం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇందులో 4 బైకులు, 3 ఆటోలు వేలం వేస్తున్నామన్నారు. ఆసక్తిగల వారు ఆ రోజు ఉదయం 10 గంటలకు రావలసిందిగా కోరారు.

# జరజాపుపేటలో ఆగస్టులో రాష్ట్ర స్థాయి నాటక పోటీలు

**డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెల్లడి**



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

సీనియర్ నటుడు, పలు రాష్ట్ర స్థాయి కళారంగ అవార్డుల గ్రహీత, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్వర్గీయ ఆరిపాక బ్రహ్మానందం మాస్టారి స్మారకార్థం ఈ ఏడాది ఆగస్టులో జరజాపుపేటలో రాష్ట్ర స్థాయి నాటక పోటీలు నిర్వహించనున్నట్లు డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ వెల్లడించారు. బ్రహ్మానందం మాస్టారి ఐదో వర్ధంతి కార్యక్రమంలో జరజాపుపేటలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చనమల్లు వెంకటరమణ తొలుత మాస్టారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మిమ్స్ మెడికల్ కళాశాల హెచ్ఆర్ విభాగం జనరల్ మేనేజర్ ఆరిపాక శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చనమల్లు మాట్లాడుతూ బ్రహ్మానందం మాస్టారు రాష్ట్ర ,రాష్ట్రేతర ప్రాంతాల్లో జరిగిన నాటక పోటీల్లో నటించి ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్నారని గుర్తు చేశారు. అటు కళారంగంలోనూ, ఇటు ఉపాధ్యాయ రంగంలోనూ రాణించి కుటుంబానికి, గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చారని అన్నారు.మాస్టారి స్మారకార్థం రాష్ట్ర స్థాయి నాటక పోటీలు నిర్వహించడం ద్వారానే ఆయనకు ఘన నివాళులు అర్పించినట్లు అవుతుందని అన్నారు. ఈ పోటీల విజేతలకు తన వంతుగా 50 వేల రూపాయిల నగదు బహుమతులు అందజేయడానికి సిద్ధంగా ఉన్నానని వివరించారు. ఇందుకు అందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, హెచ్ఆర్ జిఎం ఆరిపాక శ్రీనివాసరావు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, రిటైర్డు ఎంఇఓ ఆరిపాక కృష్ణమాచారి,గ్రామ పెద్దలు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, ఎం.ఎం.నాయుడు, అవనాపు సత్యనారాయణ, సిపిఐ సీనియర్ నాయకుడు తాలాడ సన్నిబాబు, సిపిఎం నాయకుడు కిల్లంపల్లి రామారావు, నల్లి బంగారు చంద్రశేఖర్, నెల్లిమర్ల మాజీ సర్పంచ్ బయిరెడ్డి నాగేశ్వరరావు,రిటైర్డు ఎంఇఓ ఆరిపాక కృష్ణమాచారి, నాటక రంగ విశ్లేషకుడు బాషా, సీనియర్ నటుడు, జొన్నవలస ఉన్నత పాఠశాల హెచ్ఎం ఈపు విజయ్‌కుమార్,టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు కనకల హైమావతి, కోఆప్షన్ మెంబర్ మాత సంధ్య,రిటైర్డు ఉపాధ్యాయుడు సుంకర వాసుదేవరావు,ఉపాద్యాయులు మద్దిల సన్యాసిరావు, సత్యనారాయణ,సుంకర మోహనరావు, కడలి సత్యసాయి గణేష్,కడలి రమేష్, బాబూ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**ఆలోచింపజేసిన 'మహర్షి' నాటిక :**

ఈ కార్యక్రమంలో భాగంగా విజయనగరం నటసేవా నాటక సమాజం కళాకారులు ప్రదర్శించిన మహర్షి అనే సాంఘిక నాటక ఆద్యంతం ఆలోచింపజేసింది. పాత్రల్లో కళాకారులు రాణించి ప్రశంసలు అందుకున్నారు. ఈ నాటికలో గెద్ద వరప్రసాద్, ఎం.డి.మొహిద్దీన్, ఆశపు వినోద్, ఆశపు దేవాజ్, బత్తుల లక్ష్మి తదితరులు నటించారు. ఈ నాటికను చెరుకూరి సాంబశివరావు రచించగా,గెద్ద వరప్రసాద్ దర్శకత్వం వహించారు. మురళీధర్ సంగీత సహకారం అందించారు.

# జేజేఎం పనులను తనిఖీ చేసిన ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ



**సంతకవిటి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

మండలంలో మామిడిపల్లి తాలాడ గ్రామాల్లో జేజేఎం పథకం ద్వారా చేసిన ఇంటింటికి నీటి కొళాయి పనులు నియంత్రణ తనిఖీ బుధవారం నిర్వహించినట్లు ఆర్‌డబ్ల్యుఎస్ జెఈ సంతోష్‌కుమార్ తెలిపారు మామిడిపల్లి పంచాయతీలో 36 లక్షల రూపాయలతో 654 ఇళ్లకు తాలాడ లో 30 లక్షలు రూపాయలతో 407 ఇళ్లకు ఇంటింటా నీటి సరఫరాకు కొళాయిలు పైపులైను ద్వారా ఏర్పాటు చేశారు. పనులు నాణ్యత పనితీరుపైన ఓసీడీఈ ప్రభాత్ ఓసి జేఈ చైతన్యలతో కూడిన బృందం తనిఖీలు నిర్వహించారు. ఆ రెండు గ్రామాల్లో ఇంటింటికి నీటి సరఫరా జరుగు తుందా లేదా అంశాలను పరిశీలించడంతో పాటు నిర్వహించిన పనుల నాణ్యత ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై కులంకుశంగా తనిఖీలు నిర్వహించారు. వీటిపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి నివేదిస్తామని వారు తెలిపారు.

# మిమ్స్ వైద్య కళాశాలలో బేసిక్ లైఫ్ సపోర్ట్‌పై శిక్షణ ప్రారంభం



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

బేసిక్ లైఫ్ సపోర్ట్‌పై శిక్షణా కార్యక్రమాన్ని జూనియర్ డాక్టర్‌లు సద్వినియోగం చేసుకోవాలని మిమ్స్ వైద్య కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ వేణు గోపాల్ అన్నారు. మూడురోజుల పాటు జరుగనున్న ఈ శిక్షణా కార్యక్రమం బుధవారం లాంఛనంగా ప్రారంభమయింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించి శిక్షణా అంశాన్ని అవగాహన చేసుకోవాలన్నారు. జూనియర్ డాక్టర్‌లు ఈ శిక్షణను పౌరులకు తెలియజేసేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, అనస్థీషియా విభాగం హెచ్ఓడి డాక్టర్ డివిజి శంకరరావు, నైపుణ్య శిక్షకులు డాక్టర్ చైతన్య, డాక్టర్ భరత్, డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్య ధోరణితో ప్రాజెక్టులకు గ్రహణం

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**



**గుర్ల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

పాలకుల నిర్లక్ష్యంతో ప్రాజెక్టలకు గ్రహణం పట్టిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు.రాష్ట్రం లో పెండింగ్ ప్రాజెక్టులు పరిశీలనలో భాగంగా తారకరామా తీర్థ సాగర ప్రాజెక్టును ఆపార్టీ నేతలతో కలిసి బుధవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లడుతూ 2005లో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ నేటివరకు పూర్తి కాకపోవడం ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యం వల్ల ఈ దుస్థితి నెలకొందన్నారు. ఇందుకు ప్రభుత్వాలు సిగ్గు పడలన్నారు. ఎటువంటి ఆటంకాలు లేని ఈ ప్రాజెక్ట్‌కు నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయడానికి ఎందుకు శ్రద్ధ తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నిర్వాసితులకు 90 కోట్లు రూపాయిలు చెల్లించాల్సి ఉంటే ఈ మాత్రం నిధులు ప్రభుత్వం వద్ద లేవా అని ప్రశ్నించారు. అర్ అండ్ అర్, టెన్నల్ తదితర పనులకు 450 కోట్లు ఖర్చు చేస్తే ఈ ప్రాజెక్ట్ పనులు పూర్తి అవుతుందని ఇందుకోసం ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించి ఇక్కడ ప్రాంతరైతులును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో పనులు పురోగతి చెందితే నెల్లిమర్ల నియోజక వర్గంలో నాలుగు మండలా ల్లో 24వేల ఎకరాల్లో పంట లు పుష్కలంగా పండుతాయాన్నరు. అలాగే విజయనగరానికి త్రాగు నీరు కూడా అందు తుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఉత్తరాంధ్రకు ప్రత్యేక రాష్ట్రం కావాలన్న మంత్రి ధర్మాన ప్రసాదరావు రెండుసార్లు రెవెన్యూశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇక్కడ ప్రాజెక్టులు వెనుకబాటు తనం కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

ఉత్తరాంధ్రలో అసంపూర్తిగా ప్రాజెక్ట్‌లను చూసి మంత్రి ధర్మాన సిగ్గు పడలన్నారు. రైతులు బాగు కోరేవారైతే ఈ విధంగా ఉండే వారు కాదని అన్నారు. కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్ట విషయంలో మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. కర్ణాటకలో ఎన్నికలు రావడంతో అప్పర్ భద్ర ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తారని పరోక్షంగాకేంద్రంపై దుయ్యబట్టారు.రాష్ట్రం మొత్తం పర్యటించి పెండింగులో ఉన్న అన్ని ప్రాటోజెక్ట లకు నిధులు కేటాయించలని ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల లో ఉన్న ప్రాజెక్ట లను పూర్తి చేయాలి డిమాండ్ చేశారు. ఆయన తో పాటు రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వర రావు, జేవి సత్యనారయణ మూర్తి, కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య, ఓబులేస్, జిల్లా కార్యదర్శి బుగత అశోక్, ఆలమండ ఆనందరావు, ఒమ్మి రమణ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

**- టీనేజ్ గర్భాలను నివారించండి**

**- జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి**

**- సఖి, సహేలీ గ్రూపుల నిర్వహణపై సమీక్ష**

**- ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని పిలుపు**



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి22 (ప్రభాత వార్త) :**

జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. అవసరమైతే ప్రభుత్వ చట్టాలను వినియోగించి కఠిన చర్యలను తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, తల్లితండ్రులతోపాటు, వివాహం చేసే పురోహితులు, ఫాస్టర్లపైనా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. టీనేజ్ గర్భాలను నివారించాలని, దీనికోసం బాలికలను చైతన్య పరచాలని సూచించారు. సఖి, సహేలీ గ్రూపుల నిర్వహణపై, కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మండలాలవారీగా సమీక్షించారు. సఖి, సహేలీ సమావేశాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని సూచించారు. బాలికలు కూడా డిగ్రీవరకు చదువుకొనేలా వారిని చైతన్య పరచాలని, 21 ఏళ్లలోపు వివాహం చేసుకోకుండా చూడాలని కలెక్టర్ కోరారు. చిన్నవయసులోనే గర్భం దాల్చడం ద్వారా ఎదురయ్యే దుష్పరిణామాలను వివరించాలని చెప్పారు. ఇలాంటి గర్భాలవల్ల ఒక్కోసారి తల్లి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుందని, ఇది ఎంత మాత్రమూ శ్రేయస్కరం కాదన్నారు. బాల్య వివాహాలు ఎక్కడ జరిగినా, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతీనెలా సఖి సమావేశాలను తప్పనిసరిగా నిర్వహిస్తూ, ఆ గ్రూపు సభ్యులతో మమేకం కావడం ద్వారా, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, జరగబోతున్న బాల్య వివాహాలను తెలుసుకొనే అవకాశం కలుగుతుందన్నారు. దీనికోసం వివిధ శాఖల సిబ్బందితో గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో, మండల స్థాయిలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో, కలిసికట్టుగా పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయని స్పష్టం చేశారు. ప్రస్తుత విజయనగరం జిల్లాలోని ఆరు మండలాల్లో సుమారు 53 వేల మంది గిరిజనులు ఉన్నారని, వారి సమస్యలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. వారందరికీ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందించేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లాలో 99 శాతం ప్రసవాలు ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయని, ఇది సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రసవం అయిన మొదటి గంట లోపల తప్పనిసరిగా బిడ్డకు తల్లి పాలిచ్చేవిధంగా వారిని చైతన్య పరచాలని సూచించారు. ఈ పాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. సఖి, సహేలీ సమావేశాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. బాల్య వివాహాలను అరికట్టడం, టీనేజ్ గర్భాలవల్ల కలిగే దుష్పరిణామాలు, డ్రాపౌట్స్, సఖి, సహేలీ గ్రూపుల లక్ష్యాలు, దిశ, ఫోక్సో చట్టం తదితర అంశాలను కూడా మండల సర్వసభ్య సమావేశాల్లో చర్చించడం ద్వారా మరింత అవగాహన కల్పించవచ్చునని కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.వి.రమణకుమారి, ఐసిడిఎస్ పిడి బి.శాంత కుమారి, గిరిజన సంక్షేమశాఖ డిడి మాట్లాడుతూ తమ శాఖాపరమైన అంశాలను వివరించారు. సఖి గ్రూపులపై రూపొందించిన లఘుచిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓలు, వైద్యాధికారులు, ఐసిడిఎస్ అధికారులు, మహిళా పోలీసులు, యునెసెఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ వార్షికోత్సవం

**వేడుకల్లో పాల్గొన్న వైసీపీ నాయకులు అవనాపు విక్రమ్**



**విజయనగరం, ఫిబ్రవరి 22 (ప్రభాత వార్త) :**

నగరంలోని 20 వ డివిజన్ తూర్పు బల్జివీధి వేంచేసిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ 28వ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. స్వామి వారికి వేకువ జాము నుంచి ప్రత్యేక పూజలు, అర్చనలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. 28వ వార్షికోత్సవం సందర్భంగా వై.ఎస్ఆర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవనాపు విక్రమ్ ఆలయానికి చేరుకుని, స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహక కమిటీ ప్రతినిధులు ఆయనకు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. వేద పండితులు విశేష పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను అందజేశారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ తన కుటుంబానికి లక్ష్మిగణపతి ఆలయంతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. కోర్కెలు తీర్చే స్వామిగా, లక్ష్మీ గణపతి స్వామికి ప్రజల్లో పేరు ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి కమిటి సభ్యులు చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని విక్రమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ కె.తవిటిరాజు, ఆలయ కమిటీ అధ్యక్షులు రాయన నారాయణరావు, కమిటీ సభ్యులు, పలువురు స్థానిక పెద్దలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన షిరిడీసాయి ఆలయ ప్రతిష్ట



**రేగిడి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

మండలంలోని కొమిరి గ్రామంలో ఖండ్యాం గ్రామానికి చెందిన శ్రీవిద్యో పాసకులు, యజ్ఞ వాసిష్ట రాజహంస, సహస్ర చండీ బిరుదాంకితులు అంపోలు రుద్రకోటేశ్వర శర్మ, రామశర్మ ఆధ్వ ర్యంలో గ్రామ పురోహితులు ఆరవెల్లి నరసింహమూర్తి శర్మ, సత్యప్రకాష్‌శర్మల పర్యవేక్షణలో స్థలదాత బొత్స రమేష్, విగ్రహదాత కర్రి దాలినాయుడు షిరిడిసాయి ఆలయ కమిటీ సభ్యులు సమక్షంలో 15 మంది రుత్వికులతో శ్రీవిద్యా గణపతి జ్ఞానసరస్వతి సహిత షిరిడీసాయి ఆలయ ప్రతిష్ట మహోత్సవములు బుధవారంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రుద్రకోటేశ్వరశర్మ మాట్లాడుతూ బుధ, గురు, శుక్ర వారాలు మూడు రోజుల ఈ ప్రతిష్ట మహోత్సవం జరుగుతాయని ఆయన అన్నారు. మొదటి రోజు గణపతిపూజ, పుణ్యాహావాచనం, పరిషత్, రక్షా సూత్రధారణ, మండప ఆరాధనలు తదితర కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మహిళలు కలశలతో ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ ప్రతిష్ట ప్రారంభం రోజున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో షిరిడిసాయి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామప్రజలు, గ్రామపెద్దలు, భక్తులు, రుద్రకోటేశ్వరశర్మ శిష్య బృందం 15 మంది రుత్వికులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి సాధనకు మనసు పెట్టి పని చేయాలి

**ప్రతి అర్జీని నిర్ణీత గడువులో పరిష్కరించినందుకు అభినందనలు - రాష్ట్ర ప్రణాళికా కార్యదర్శి విజయ్ కుమార్**



**విజయనగరం, ఫిబ్రవరి 22 (ప్రభాత వార్త) :**

మానవ అభివృద్ధికి సంబంధించిన సుస్థిర అభివృద్ధి సూచీల సాధన కోసం ప్రతి ఒక్కరూ మనసు పెట్టి పని చేయాలని రాష్ట్ర ప్రణాళికా కార్యదర్శి విజయ్ కుమార్ తెలిపారు. ఏపని ఎవరి కోసం చేస్తున్నాం, ఎందుకోసం చేస్తున్నాం అని ఆత్మావలోకనం చేసుకోవాలని, నిజమైన అభివృద్ధికోసం పని చేస్తున్న అవకాశం వచ్చినందుకు అదృష్టంగా భావించి ఇష్టంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ముందుగా ఎస్‌డిజి లక్ష్యాలను ఎందుకు పెట్టవలసి వచ్చింది, వాటి ఉద్దేశ్యాలను పూర్తిగా అర్ధం చేసుకోవాలన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల అధికారులకు సుస్థిర అభివృద్ధి, స్పందన కార్యక్రమాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 17 సుస్థిర అభివృద్ధి సూచీలను ప్రధాన్యతలుగా తీసుకొని 2030 నాటికి శతశాతం సాధించే దిశగా లక్ష్యాలను నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా సామజిక, ఆర్ధిక, పర్యావరణ, పీస్ అండ్ పార్టనర్షిప్ అంశాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఈ సుఛీలను సాధించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పధకాలను వీటికి మాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. నీతి అయోగ్ అమలు చేస్తున్న 115 ఎస్.డి.జి.సూచీలలో జిల్లా స్థాయిలో 61, గ్రామ, వార్డ్ స్థాయిలో 47 ప్రభుత్వ పధకాలను మాపింగ్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్యనందించడానికి అనేక సంస్కరణలను చేపట్టడం జరిగిందని, విద్య కోసం అమలు చేస్తున్న పధకాలన్నిటినీ ఎస్.డి.జి. సూచీలకు మాపింగ్ చేయడం జరిగిందన్నారు. ఎస్.డి.జి. సూచీలను నెరవేరిస్తే కొన్ని తరాల వరకు అభివృద్ధి చేసిన వారం అవుతామని భావించి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పర్యవేక్షణ చేసేలా డాష్ బోర్డులను రూపొందించడం జరిగిందన్నారు. జాతి నిర్మాణంలో ఉద్యోగుల పాత్ర కీలకమని, మనసు పెట్టి పని చేస్తే సంతృప్తి మిగులుతుందని హితవు పలికారు.

**ప్రతి అర్జీని నిర్ణీత గడువులో పరిష్కరించినందుకు అభినందనలు :**


విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించినందుకు రెండు జిల్లాల కలెక్టర్లను, అధికారులను సెక్రటరీ అభినందించారు. ప్రజల అవసరాలను గుర్తించడంలో, వాటిని సకాలంలో నెరవేర్చడంలో ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందన్నారు. స్పందనలో వినూత్న మార్పులను తీసుకువచ్చి ప్రజలకు మరింత నాణ్యమైన సమాధానాలను అందించడానికి కృషి చేస్తోంద న్నారు. అర్జీదారు సంతృప్తి చెందే వరకు అర్జీని పర్యవేక్షించీ



విధానాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. అర్జీ సమాధానం పంపిన 24 గంటల్లో అర్జీదారు నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, అర్జీదారు ఫోటో, సమస్య ముందు, తర్వాత ఫోటోను, అర్జీదారుకు రాసిన సమాధానపు ప్రతిని సంబంధిత అధికారి అప్‌లోడ్ చేయాలన్నారు. మొదటి దశలోనే అర్జీని ట్రాక్ చేయడానికి ఆర్ధికపరమైన, కోర్ట్‌లోనున్న అంశాలను గుర్తించేలా ఫార్మటు చేయడం జరిగిందన్నారు. రీఓపెన్ కేసులను తగ్గించ డానికి ఈ నూతన విధానం ఉపకరిస్తుందన్నారు. స్పందన విచారణాధికారి అప్‌లోడ్ చేసేటప్పుడు అర్జీదారు అడిగిన సమాచారాన్ని మాత్రమే అప్లోడ్ చేయాలని స్పష్టం చేసారు. జిల్లాలో 13 శాతం రీఓపెన్ అర్జీలు ఉన్నాయని, 42 శాతం అర్జీదారులు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఎక్కువగా రెవిన్యూ, హౌసింగ్, సచివాలయ సేవలు, సిబ్బందిపై అర్జీలు అందుతున్నాయని, ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో కూడా ఎందుకు ఎక్కువగా వస్తున్నదీ పరిశీలించాలన్నారు. ఈ సందర్భంగా స్పందన వినతులపై సృజన్, గ్రామ, వార్డు వాలంటీర్ ఎస్‌డిజిలపై అనూషా, క్వాలిటీ ఎడ్యుకేషన్‌పై డా.విజయ దుర్గా, మహిళా అభివృద్ధిపై రోజారాణి, స్థానిక సంస్థల ఎస్‌డిజిలకు సంబంధించి ప్రసాద్, పట్టణాభివృద్ధి, పారిశుధ్యంపై రావీంద్రబాబు తదితరులు పవర్ పాయింట్ ద్వారా అవగాహన కలిగించారు.

**జగనన్న కాలనీలలో ఇన్ర్ఫా అభివృద్ధి : జిల్లా కలెక్టర్ సూర్యకుమారి**

తొలుత జిల్లా కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ హౌసింగ్ కాలనీలలో మౌలిక వసతుల కల్పనలో జిల్లా ముందుం దని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఎస్.డి.జి.సూచీలలో మాతా, శిశు మరణాలను తగ్గించగలిగామని తెలిపారు. అయితే రక్త హీనత ఉందని, తగ్గించడానికి కృషి చేస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లోనే తినిపించేలా ప్రయత్నం చేస్తున్నామ న్నారు. ఇప్పటికే కౌమార బాలికల కోసం సఖి బృందాలను ఏర్పాటు చేసి వారికి ఆరోగ్య పరమైన అంశాలపై అవగాహన కలిగించడం జరుగుతోందని తెలిపారు. పార్వతీపురం మన్యం జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ గిరిజన బాలికల్లో రక్త హీనత ఎక్కువగా ఉందని, తగ్గించడానికి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యకమంలో విజయనగరం సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ రిసోర్స్ పర్సన్స్ ఎస్‌డిజిలపై వివరించిన అంశాలు అత్యంత విలువైనవని, వాటిని గుర్తించి ఎస్.డి.జి సూచీల సాధనకు కృషి చేస్తామని తెలిపారు. రెండు జిల్లాల డిఆర్‌ఓలు గణపతిరావు, వెంకటరావు, ఆర్డిఓలు, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఆకట్టుకుంటున్న 'దసరా' ప్రొఫైల్ పిక్చర్

నాచురల్ స్టార్ నాని ఇటీవల మేకోవర్‌కి అసలైన అర్థం చెప్పారు.. ఒక నటుడు తాను పోషించే పాత్రలోయాప్ట్, రియల్‌గా కన్పించేలా తనను తాను మార్చుకోవాల్సిన అవసరం ఉందని అద్భుతంగా చూపించారు నాని.. తన తాజా పాన్‌ఇండియా మూవీ దసరా రోజువారీ కూలీగా తన పాత్ర కోసం అద్భుతమైన మేకోవర్ అయ్యారు. నాని ట్విట్టర్‌లో తన ప్రొఫైల్ చిత్రాన్ని



మార్చారు.. దసరాలోని ఈ ఫొటో అబ్బురపరచింది.. గజిబిజి జుట్టు, గడ్డంతో రగ్గడ్ లుక్‌లో మీసాలు తిప్పుతూకన్పించారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఎస్ఎల్‌వి సినిమాస్‌బ్యానర్‌పై సుధాకర్‌చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈసినిమాలో నాని మునుపెన్నడూ చూడని మాస్ క్యారెక్టర్‌లో కన్పించనున్నారు.. సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు. ఈచిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. మొదటి రెండు పాటలు చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి.. ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌కు అద్భుత స్పందన వచ్చింది.. ఈచిత్రంపై భారీ అంచనాలునెలకొన్నాయి.. మార్చి 30న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది. త్వరలో దేశవ్యాప్తంగా ప్రమోషన్స్‌కు సన్నాహాలు చేస్తున్నారు.

# తెలుగు చిత్రపరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వ సహకారం: మంత్రి 'తలసాని'

తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక కళా సంస్థ ఆకృతి నిర్వహణలో, వెస్ట్ మారేడ్‌పల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలంలో ప్రముఖ సినీ దర్శకుడు కె.విశ్వనాథ్ 93వ జయంతి సందర్భంగా సప్తపది చిత్ర కథానాయిక సబితను మంత్రి



శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందించారు. ఈసందర్భగా మంత్రి తలసాని మాట్లాడారు. కె.విశ్వనాథ్ తెలుగు చలనచిత్ర దశ దిశను మహోన్నత శిఖరాలకు చేర్చిన మహనీయుడు అని అన్నారు. ఎందరో కళాకారులు విశ్వనాథ్ చిత్రంలో ఒక్కసారైనా నటించాలని కలలు కంటారని, అలాగే ఒక్క చిత్రంలో నటించిన సప్తపది సబితకు ఆయనతోపనిచేసిన మధుర స్మృతులు ఎల్లకాలం గుర్తుండి పోతాయన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ చలన చిత్ర అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ,స్వతహాగా మంచి నర్తకి అయిన సబిత సప్తపది చిత్రంలో తమ సహజ నటనను ప్రదర్శించారన్నారు.. శంకరాభరణం, సప్తపది, చిత్రాల తర్వాత సంప్రదాయ కళలైన నృత్యం, సంగీతాలను కళాకారులు తమ వృత్తిగా స్వీకరించి ముందుకు వెళ్తున్నారని అన్నారు. సభకు ఆకృతి సుధాకర్ స్వాగతం పలికారు.. కళాభిమానులు పలువురు పాల్గొన్నారు.

# హార్ట్ టచింగ్ సాంగ్‌గా 'నువ్వే కావాలి అమ్మ'

మానిస్ కుఆమర్ కల్ల సంగీత సారధ్యంలో సందీప్ సన్ను దర్శకత్వంలో సీనియర్ నటి ఆమని మానస్ తల్లీకొడుకులుగా చేసిన ఎమోషనల్ హార్ట్ టచింగ్‌సాంగ్ ..నువ్వేకావాలి అమ్మ'... ఈ పాటను జ్యోతి కున్నూరు నిర్మించారు. తల్లి, కొడుకులపై చిత్రీకరించిన ఈ బ్యూటిఫుల్ ఎమోషనల్ సాంగ్‌ను మా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ శైలజ, సీనియర్ నటి ఆమని , పద్మిని నాగులపల్లి , ఈ సాంగ్ నిర్మాత జ్యోతి కున్నూరు కలిసి ఈ పాటను నివ్రితి వైబ్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదలచేశారు. వీరితోపాటు ఇంకా ఈ కార్యక్రమంలో మాదాల రవి, ఫిల్మ్‌ఛాంబర్



ప్రెసిడెంట్ బసిరెడ్డి, నిర్మాత బెక్కంవేణుగోపాల్, మ్యూజిక్ డైరెక్టర్స్ రఘు కుంచె, సుదీప్, కాసర్ల శ్యామ్ హీరోసుధాకర్, ఈసి మెంబర్ శ్రీనివాస్, కాసర్ల శ్యామ్, శ్రీని, ఇన్‌ఫ్రా శ్రీను, బిగ్‌బాస్ ఫేం హారిక, సింగర్ మధుప్రియ, హస్సాఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఫిల్మ్ చాంబర్‌ప్రెసిడెంట్ బసిరెడ్డి మాట్లాడుతూ, నువ్వే కావాలి అమ్మ పాట.. నా హార్ట్‌కు టచ్ అవ్వటమే కాకుండా ఈ పాట వింటుంటే మా అమ్మ గుర్తుకు వచ్చిందన్నారు. గజిబిజి పాటలు వస్తున్న ఈ రోజుల్లో ప్రేక్షకులకు మంచి పాటలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో నివృతి నుంచి నిర్మాత జ్యోతిగారు బిగ్‌రిస్క్ తీసుకుని ముందుకు వచ్చి అమ్మ మీ పాట చేయటం చాలా సంతోషంగా ఉదన్నారు. సందీప్ ఈ పాటను చక్కగా తెరకెక్కించాడని అన్నారు. ఈ పాట్ బిగ్ సక్సెస్‌కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలోప్రముఖ నిర్మాత బెక్కం వేణగోపాల్, నివృతి వైబ్స్ నిర్మాత జ్యోతి కున్నూరు, హీరో మానస్,సీనియర్ నటి ఆమని, దర్శకుడు సందీప్, లిరిసిస్ట్ రంజిత్ కుమార రిక్కీ, హీరోసుధాకర్, బిగ్‌బాస్ ఫేం హారిక తదితరులు మాట్లాడారు.



# ఆకట్టుకుంటున్న జంట ఫొటో

బాలీవుడ్ బ్యూటీ క్వీన్ కియారా అద్వానీ.. 'పగ్లి'మూవీతో బాలీవుడ్‌కు హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.. ఆ తర్వాత సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ హీరోగా నటించిన ఎమ్మెస్ ధోని మూవీ భారీ సక్సెస్‌తో మంచి క్రేజ్ సంపాదించుకుంది. అయితే తెలుగులో సూపర్ స్టార్ మహేష్‌బాబు వరసన భరత్ అనేనేను మూవీతో మంచి సక్సెస్ అందుకుంది.. ప్రస్తుతం ఈ భామ రామ్‌చరణ్ తాజాగా చిత్రం ఆర్‌సి 15 (వర్కింగ్ టైటిల్)లో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇదిలా ఉండగా, కియారా ఇటీవల బాలీవుడ్ యంగ్ హీరో సిద్ధార్థ మల్హోత్రాను ప్రేమించి వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.. తాజాగా ఈ జంట ట్రెడిషినల్ దుస్తుల్లో దిగిన ఒక బ్యూటిఫుల్ పిక్‌ను అభిమానులుతో షేర్‌చేసుకున్నారు.

# పవర్‌స్టార్ గెస్ట్ అప్పిరెన్స్‌లో లేటెస్ట్ ప్రాజెక్టు

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ తాజాగా పలుచిత్రాలు చేస్తున్నారు.. ఈ చిత్రాల్లో రీసెంట్‌గా అనౌన్స్ చేసిన సినిమాలు కాకుండా ఓక్విక్ ప్రాజెక్టు కూడ ఉంది.. అదే తమిళ సినిమా 'వినోదయ సీతం' రీమేక్ కాగా.. ఇందులో మెగా సుప్రీం హీరోసాయిధరమ్‌తేజ్ మెయిన్ లీడ్‌లో నటిస్తున్నారు. పవన్‌కల్యాణ్ ఓగెస్ట్ అప్పిరెన్స్‌లో కన్పించనున్నారు.. కొన్ని రోజుల నుంచి



ఈసినిమాకోసం పలు టాక్స్ విన్పిస్తున్నాయి. కాగా బుధవారం ఈసినిమాపై ఓ బిగ్ అప్‌డేట్ వచ్చింది.. ఈసినిమాను షురూచేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు.. నటుడు, దర్శకుడు సముద్ర ఖనితో కలిసి పవన్ ,సాయి ధరమ్‌తేజ ఈ అనౌన్స్‌మెంట్‌లో పాల్గొన్నారు. అదేవిధంగా ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడ ఈసినిమాలో భాగం అయినట్టు కన్ఫర్మ్ అయ్యింది.. దీంతో పాటు ఈ అనౌన్స్‌మెంట్ కార్యక్రమంలో పవన్ నుంచి వచ్చిన స్టైలిష్ లుక్స్ మరింత ఆసక్తిని రేపుతున్నాయి.. ఈసినిమాపై తాజాగా సోషల్‌మీడియాలో మరింత ఎగ్జయిటింగ్ వాతావరణం సెట్టయి వైరల్‌అవుతోంది.




# యూత్, ఫ్యామిలీకి కనెక్ట్ అయ్యే 'మిస్టర్ కింగ్'

**ప్రముఖ దర్శకురాలు, గిన్నిస్‌బుక్ రికార్డు గ్రహీత దివంగత విజయనిర్మల మనుమడు శరత్‌కుమార్ హీరోగా, శశిధర్ చావలి దర్శకత్వంలో తెరకెక్కిన యూత్‌ఫుల్‌ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్టర్ కింగ్.. హన్వీక క్రియేషన్ బ్యానర్ బిఎన్ రావు నిర్మించారు.. యశ్వీక నిష్కల, ఊర్వీ సింగ్ హీరోయిన్లుగా నటించారు. మణివర్మ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో పాటలు ఇప్పటికే సూపర్‌హిట్ అయ్యాయి.. అలాగే టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది.. ఈనెల 24న మిస్టర్ కింగ్ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో దర్శకుడు శశిధర్ చావలి ఈచిత్రం విశేషాలను తెలిపారు.**



**మీ సినీ ప్రయాణం గురించి?**

నా ఇష్టం సినిమాతో సహాయ దర్శకుడిగా సినీ ప్రయాణం స్టార్ట్‌చేశాను.. అలాగే బాహుబలి పార్ట్1కి ఎడిటింగ్ డిపార్ట్‌మెంట్‌లోపనిచేశాను. తర్వాత విరించితో కలిసిమజ్ను సినిమాకు పనిచేశాను. తర్వాత సొంతగా ప్రయత్నాలు చేసిన మిస్టర్ కింగ్ చేశాను.. మధ్యలో కరోనా కారణంగా సినిమా మొదలు కావటానికి కొంత జాప్యం జరిగింది.. అయితే ఒక్కసారి మొదలైన తర్వాత ఎక్కడా ఆగలేదు.

**మిస్టర్ కింగ్ కథ గురించి చెప్పండి?**

మంచిక్యారెక్టర్ ఉన్న ఓ కుర్రాడి ప్రయాణం .ప్రేమకు సంబంధించిన కథ ఇది.. తనికి తప్పు చేయటం రాదు.. నమ్మిన దానిపై నిలబడతాడు.. తన ప్రేమ ఎలా ఉంటుంది.. తను పడే కష్టం ఎలా ఉంటుంది? చుట్టూ ఎలాంటి పరిస్థితులు ఉంటాయి? దీన్నిబేస చేసుకుని రాసిన కథ ఇది..

**ఇలాంటి పాత్ర నిజజీవితంలో మీకు ఎదురుపడిందా?**

ఇలాంటి పాత్రలని బయట చూడలేదు. కానీ టాగ్‌లైన్ రాయమని అడిగినపుడు, ఆకలి రాజ్యంలో కమల్‌హాసన్ క్యారెక్టర్ కానీ, అంత లౌడర్‌గా ఉండదు.. జాల్సాలో పవన్ గారి లాగా అన్నిటిని కూల్‌గా తీసుకునే క్యారెక్టర్.. అలాగే డిడిఎల్జే లవ్‌స్టోరీలో ఇలాంటి క్యారెక్టర్ వుంటే ఎలా ఉంటుంది? ఇలా మిస్టర్ కింగ్ పాత్రను చెప్పొచ్చు.. అలాగే అతనికి ఒకప్రయాణం ఉంటుంది. ఏరోనాటికల్ లోకాలుష్య రహిత విమానాన్ని తయారుచేస్తాడు. అలాంటి గొప్పలక్షణాలు ఉన్న పాత్ర.. మంచి వ్యక్తిత్వం ఉన్న వాడు రాజు అదే ఈసినిమా టైటిల్ జస్టిఫికేషన్. సామాన్య ప్రేక్షకులు తనని తాను హీరోగా చూసుకునే పాత్ర ఇది.

**ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్‌గా కన్పిస్తున్నాయి నిర్మాణం గురించి?**

నిర్మాత బిఎన్‌రావుగారికి కథ చాలా నచ్చింది..ఫాదర్ డాటర్ ఎమోషన్‌స కూడ ఉంటాయి.. క్లైమాక్స్ అందరినీ హత్తుకుంటుంది.. సినిమాకు అవసరమైన ప్రతిదీ ఎక్కడా రాజీపడకుండా సమకూర్చారు.. చిన్న సినిమానా పెద్దసినిమానా అని చూడలేదు.. ఒక మంచి సినిమా తీయాలనే ఆలోచనతో ఆ క్వాలిటీ కన్పించేలా బిఎన్‌రావుగారు ఎంతగానో హెల్ప్‌చేశారు.

**యశ్వీక, ఊర్వీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఊర్వీ పాత్ర ప్రాక్టికల్‌గా ఉంటుంది.యశ్వీక సంప్రదాయ పాత్రలో తండ్రి చాటు బిడ్డలా ఉంటుంది. రెండు పాత్రలతో ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు.

**టోటల్‌గా సినిమా గురించిచెప్పండి?**

ఈచిత్రం ఫ్యామిలీ, యూత్‌కు కనెక్ట్ అయ్యే సినిమా ఇది.. యూత్ సెకండ్ హాఫ్‌లో విజల్స్ వేసి చప్పట్లు కొట్టేసన్నివేశాలు ఉంటాయి. క్లైమాక్స్ సన్నివేశాలు ఉంటాయి.. క్లైమాక్స్ ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది.. వెన్నెల కిశోర్ కామెడీ హిలేరియస్‌గా ఉంటుంది.. ఇప్పటి వరకు వేసిన స్క్రీనింగ్స్ నుంచిఅద్భుతమైన స్పందన వచ్చింది..

**కొత్తప్రాజెక్టులు ఏమైనా?**

నాపై కె.విశ్వనాథ్‌గారు, మణిరత్నంగారు, త్రివిక్రమ్ గారి ప్రభావం ఉంది.. ఆ తరహాలోయూత్, మాస్ ఎలిమెంట్స్‌తోకొన్ని కథలు ఉన్నాయి. మిస్టర్ కింగ్ విడుదల తర్వాత కొత్తసినిమా గురించిచెబుతా.

# కొత్తగా డైరెక్షన్ చేయాలని వచ్చేవారికి ధైర్యాన్ని ఇవ్వాలనే తీశా: బన్నీ వాసు

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కిన సినిమా వినరో భాగ్యము విష్ణు కథ.. సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మాతగా తెరకెక్కిన ఈ మూవీ ఫిబ్రవరి 18న విడుదలైంది.. కిరణ్ అబ్బవరం హీరోగా, కశ్మీర పర్దేశి హీరోయిన్‌గా జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌లో వచ్చిన ఈ చిత్రం సక్సెస్ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.నిర్మాత బన్నీవాసు మాట్లాడుతూ, నిర్మాతగా నేను ఈసినిమా పట్ల హ్యాపీగా ఉన్నానని అన్నారు.. నేను తీసిన అన్ని సినిమాల్లోకెల్లా త్వరగా బ్రేక్ ఈవెన్ అయ్యిందన్నారు. కొత్తవారి మీద చాలా ఎక్కువగా ఖర్చు పెట్టారా? అని అంతా అడుగుతున్నారని, అరవింద్‌గారి వద్ద ఉన్న క్రమశిక్షణ వల్లే ఖర్చు హద్దుల్లోనే ఉండగలిగిందన్నారు. అదే మా టీం



సక్సెస్ సీక్రెట్ అన్నారు. కిరణ్ అబ్బవరం ఎంతో సహకరించారని, కశ్మీర చాలా బిజీగా ఉన్నా కూడ మాకు ఎంతో టైం కేటాయించారన్నారు. నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ, ఈసినిమాచాలా కొత్తగా ఉందన్నారు. ఓటిటిలో డబ్బింగ్ వెర్షన్ సినిమాలు వచ్చాయని, అద్భుతంగా ఉంది చూశారనా అని అనేవాళ్లకు ఈ సినిమాను వచ్చినపుడు బుక్ మై షోలో బుక్ చేసుకుని చూడండి అన్నారు. అన్ని రకాల ఎలిమెంట్స్ ఉన్నాయన్నారు. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, సక్సెస్‌మీట్‌లు పెట్టినపుడు ఏం మాట్లాడాలోఅర్థం కాదు అని సినిమా ఆడకపోతే నేను బయటకు కన్పించను ..ఆడియెన్స్ ఇచ్చే రిజల్ట్‌ను నేను గౌరవిస్తానను అన్నారు. ఇప్పటి వరకు నేను ఐదు సినిమాలు చేశానని, ఏ సినిమా గురించి కూడ ఇలా మీడియాకు వచ్చి మాట్లాడలేదన్నారు. ఇండస్ట్రీలోప్రముఖులందరూ వచ్చి చూసి సినిమాను మెచ్చుకుంటున్నారని అన్నారు. హీరోయిన్ కశ్మీర పర్దేశీ మట్లాడుతూ, ఈసినిమాను ఇంత పెద్ద హిట్ చేసినందుకు ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. ఇలాంటి మంచి సినిమాలో అవకాశం ఇచ్చినందుకుమేకర్స్‌కు కృతజ్ఞతలు అని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్, దర్శకుడు మురళీ కిశోర్ అబ్బూరు తదితరులు మాట్లాడారు.

# అల్లరి నరేష్ 'ఉగ్రం' టీజర్ లాంచ్

అల్లరి నరేష్ హీరోగా విజయ్ కనకమేడల దర్శకత్వంలో రూపొందుతునన చిత్రం ఉగ్రం.. నాంది వంటి హిట్ తర్వాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్నరెండో చిత్రమిది. షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు.. సమ్మర్‌లో సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు.. కాగా మేకర్స్ తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ హీరో అక్కినేని నాగచైతన్య విచ్చేశారు.. ఈసందర్భంగా ఆయన టీజర్‌ను విడుదల చేశారు. నరేష్ ఇందులో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటించారు. అడవిలో చట్టాన్ని ఉల్లంఘిచేవారిని కొట్టటం, వంటి ఆసక్తికరమైన సన్నివేశాలతో టీజర్‌ప్రారంభమవుతుది.. ఒంటిమీద



యూనిఫామ్ ఉందనేగా ఈ పొగరు..ఈ రోజు నీదే.. నాకూ ఓ రోజు వస్తుంది అని విలన్ చెప్పగా, నాది కాని రోజు కూడ .నేను ఇలాగే నిలబడతా.. అర్థమైందా? అని నరేష్ బదులివ్వటం నరేష్ పాత్ర ఉగ్రంలో ఎంత ఫెరోషియస్‌గా ఉంటుందో తెలియజేస్తోంది. అనంతరం నాగచైతన్య మాట్లాడారు. ఉగ్రం టీజర్ చూసిన వెంటనే అదిరిపోయిందన్పించిందన్నారు. నరేష్‌గారిని చూసి స్టన్ అయ్యానని, నాంది తర్వాత నరేష్‌మళ్లీ అలాంటి ఇంటెన్స్ రోల్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. అల్లరితో మొదలుపెట్టి ఇవాళ ఉగ్రంతో వస్తున్నారని అన్నారు. ఇదొక అద్భుతమైన ప్రయాణం అని,నరేష్‌కు అభినందనలు అని పేర్కొన్నారు. అన్ని శాఖలు అద్భుతంగా పనిచేశాయన్నారు. టీం అందరికీ ఆల్‌దిబెస్ట్ అని పేర్కొన్నారు. నరేష్ మాట్లాడుతూ, చైతు నాకు ఇష్టమైన వ్యక్తి అన్నారు .ఆయన చేతులమీదుగా టీజర్‌విడుదల కావటం ఆనందంగా ఉదన్నారు. కార్యక్రమంలో విజయ్ కనకమేడల, అబ్బూరి రవి, మిర్నా తదితరులు మాట్లాడారు.

# 'పులి మేక' ఎంటర్‌టైన్ చేస్తుంది

ఇండియాలోనే వన్‌ఆఫ్‌ది బెస్ట్ ఓటిటిల్లో ఒకటైన జీ5 తమ ఆడియెన్స్ కోసం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ సహా ఇతర భాషల్లో అపరిమితమైన , కొత్తదైన వైవిధ్యమైన కంటెంట్‌ను అందిస్తోందనానరు. ఈ ఓటిటి లైబ్రరీలో ఫిబ్రవరి 24న మరో బెస్ట్ ఒరిజినల్ జాయిన్ కావటానికి సిద్ధమవుతోంది. పులి మేక ఈ ఒరిజినల్ కోసం జీ5 కోన ఫిల్మ్‌కార్పొరేషన్‌తోజాయిన్ అయ్యింది.. లావణ్య త్రిపాఠి, ఆది సాయికుమార్, సిరి హన్మంత్



ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ ఒరిజినల్ ట్రైలర్‌ను డైరెక్టర్ బాబీ, హీరో సిద్ధు జొన్నలగడ్డ రిలీజ్ చేశారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లో మీడియాలో మాట్లాడారు. డైరెక్టర్ బాబీ మాట్లాడుతూ, కోన గారి గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదన్నారు. ప్రతి ఎపిసోడ్‌ను రిచ్‌గా, ఎగ్జయిటింగ్‌గా డిజైన చేసుకుంటూ వచ్చారన్నారు.. కోనగారు ఈపాయింట్ అనుకున్నపుడు డైరెక్టర్ చక్రి పేరుని చెప్పాడని, తను ఒప్పుకుంటాడో లేదోనని అనుకున్నానని అన్నారు. కానీ తను దీన్నిమంచి విజన్‌తో అడాప్ట్ చేసుకుని తెరకెక్కించారని అన్నారు. జీ5 వారు అడిగినవన్నీ సమకూర్చారన్నారు. కోన, చక్రవర్తి గార్లు టీంకు కావాల్సింత ఫ్రీడమ్ ఇచ్చారన్నారు. ఈచిత్రం మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సిద్ధు జొన్నలగడ్డ, రైటర్ నిర్మాత కోన వెంకట్, కిరణ్ ప్రభ, డైరెక్టర్ చక్రవర్తి, లావణ్యత్రిపాఠి, జీ5 ఒరిజినల్ కంటెంట్ హెడ్ సాయితేజ్, సిరి హన్మంత్, ముక్కు అవినాష్, రాజా చెంబోలు, మాణిక్యరెడ్డి, వాసు, మయాంక్, ధరణి, సాయిశ్రీనివాస్, ఎడిటర్ చోటాకె.ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

## పాతపాడులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

కొత్తూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం మదనాపురం గ్రామపంచాయతీ పాతపాడు గ్రామం పరిధిలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ పాల్గొని పాతపాడు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతను ప్రజలకు తెలియజేసి తదుపరి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఘుతాముడి మాధవరావు, నూలు వీరభద్రస్వామి, బూరాడ నీలంనాయుడు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## వలసల నివారణకే ఉపాధి పనులు

గార, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



గ్రామంలో వలసల నివారణకే ఉపాధిహామీ పనులను డుమా పీడీ చిట్టిరాజు అన్నారు. బుధవారం వత్స వలసలోని ఉపాధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి వేతనదారులు రెండు పూటలా పని చేస్తే 275 రూపాయల వేతనం అందుతుందని అన్నారు. అలాగే పని చేసేటప్పుడు తమ సొంత పనిగా భావించి పనులు చేయాలని అన్నారు. ఈయనతో పాటు సర్పంచ్, ఎంపీటిసి, ఎపిఓ సంధ్యారాణి, జెఇ నారన్నాయుడు పాల్గొన్నారు.

## 27, 28 తేదీల్లో ఎల్లమ్మ యాత్ర

గార, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండలంలోని ప్రసిద్ధి చెందిన వమరవల్లిలోని జామియాత్ర 27, 28 తేదీల్లో జరుగునని సర్పంచ్ సుగ్గు లక్ష్మీభాయి తెలిపారు. 27న తిరువీధి, 28న యాత్ర జరుగునని గ్రామ పెద్ద సుగ్గు మధురెడ్డి తెలిపారు. భక్తులకు అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.



## మానసిక ఒత్తిడితో స్నేహ ఆత్మహత్య

మందస, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండలంలో పెద్ద దున్నూరు పంచాయతీ పరిధిలో గల కొత్త పితాలి గ్రామంలో తాళ్ల స్నేహ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇటీవల కాలంలో తరచు కడుపులో నొప్పితో బాధ పడుతున్న స్నేహ మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకుంది. కొత్త పితాలి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. స్నేహ అందరితో సంతోషంగా ఉల్లాసంగా ఉండేదని తోటి స్నేహితులు దిగ్భ్రాంతి గురయ్యారు. స్నేహకు తల్లిదండ్రులు గంగారావు, భాగ్యలక్ష్మిలు మరియు అక్క ఉన్నారు. స్నేహ భర్త ఇండియన్ నేవీలో ఉద్యోగరీత్యా కేరళలో ఉన్నారు. తల్లిదండ్రులు బాధను చూసి గ్రామస్తులందరూ కూడా కన్నీరు మున్నీరైనారు. స్నేహ మంచి నృత్య కళాకారిణి అని యువకులు గుర్తు చేసుకున్నారు. గ్రామంలో పెద్దలు మరియు పంచాయతీ సర్పంచ్ కృష్ణారావు, ఎంపీటిసి ఉమాపతి శ్రద్ధాంజలి ఘటించారు. మందస ఎస్సై వై.రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కళాశాల ప్రాంగణ ఎంపికలో సంస్కారభారతి డిగ్రీ విద్యార్థిని

సోంపేట, ఫిబ్రవరి 22 ప్రభావతార్త




సోంపేట పట్టణంలో గల స్థానిక సంస్కారభారతి డిగ్రీ కళాశాల విద్యార్థిని బుడ్డెపు వందన విప్రోకు ఎంపికైందని కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీరామ్మూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ కంచిలి మండలం ఎంఎస్‌పల్లి గ్రామానికి చెందిన వందన ఓ సాధారణ మధ్యతరగతి రైతు కుటుంబం నుంచి వచ్చినప్పటికీ విద్యాభ్యాసంలో చురుగ్గా ఉంటూ సామాన్యులు కలలు గనే ఐటి కొలువు సాధించడం పట్ల చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తపరిచారు. విప్రో సంస్థకు ఎంపికైన వందనను కళాశాల యాజమాన్యం సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ నిమ్మన దాసు, ఛైర్మన్ వై.దేవరాజు, డైరెక్టర్ శ్రీనుబాబు, ఎఓ పాపారావు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కవిబాబు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌ను పరిశీలించిన సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

మెళియాపుట్టి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్వాసిత సమస్యలపై గ్రామ సభ నిర్వహించడం జరిగిందని తహశీల్దార్ సరోజినీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్‌కలెక్టర్ టెక్కలి రాహుల్‌కుమార్‌రెడ్డి హాజరై క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలను నిర్వాసితుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఈ రిజర్వాయర్ నిర్మించడం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని కనుక ఈ రిజర్వాయర్ పనులకు ఆటంకం సృష్టించవద్దని కోరారు. మీ సమస్యలన్నీ రాత పూర్వకంగా ఇస్తే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగచూస్తానని తెలిపారు. నిర్వాసితులకు ఎటువంటి అన్యాయం జరగకుండా అందరికీ న్యాయం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. నా పరిధిలో ఉండే అంశాలన్నీ కొద్ది రోజుల్లోనే పరిష్కారం చూపిస్తానని మరికొన్ని సమస్యలను ప్రభుత్వానికి విన్నవించి పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని తెలిపారు. చీపురుపల్లి సర్పంచ్ యవ్వారి ఈశ్వరరావు మాట్లాడుతూ ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్వాసిత సమస్యల గురించి పూర్తిగా వివరించారు. ఇంతకు ముందు ఉండే అధికారులు కూడా ఇవే మాటలు చెప్పారని దయచేసి మీరైనా మాకు న్యాయం చేయాలని కోరారు. మా గ్రామంలో చాలా వరకు ఇంకా ప్యాకేజీలు రాలేదని అవి వచ్చే విధంగా చూడాలని కోరారు. గుమ్మడి బుజ్జి అనే నిర్వాసితుడు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పథకాలను అడ్డుకోవడం మా ఉద్దేశం కాదని నిజమైన అర్హులకు కొంత మందికి ఇంకా ఇల్లు పట్టాలు ప్యాకేజీలు రాలేదని వారికి న్యాయం చేయాలని వారి కోసం ప్రత్యేకమైన కమిటీ వేయాలని ఆ కమిటీ కూడా నిర్వాసితులలో సభ్యులుగా చేర్చాలని కోరారు. జైకృష్ణ అనేనిర్వాసితుడు మాట్లాడుతూ ఆర్అండ్ఆర్ కాలనీలో సరైన మౌళిక వసతులు ఇప్పటి వరకు కల్పించలేదని అధికారులకు అడుగుతుంటే అన్ని కల్పించామని చెబుతున్నారని వాస్తవ పరిస్థితిని పరిశీలించి మాకు తగు న్యాయం చేయాలని కోరారు. ఆర్అండ్ఆర్ కాలనీకి ఉండే ఖాళీ ప్రదేశంలో స్కూల్‌లో కమ్యూనిటీ భవనాలు గుడి మొదలైనవి నిర్మిస్తామని గతంలో అధికారులు తెలిపారని ఇప్పుడు ఆ ప్రదేశంలో రెవెన్యూ అధికారులు వేరే వేరే వ్యక్తులకు ఇల్లు కట్టుకోవడానికి పట్టాలిస్తున్నారని వీటిని అడ్డుకుని మాకు న్యాయం చేయాలని కోరారు. గోపాలకృష్ణ అనే నిర్వాసితుడు మాట్లాడుతూ మాకు గతంలో పదిలక్షల రూపాయలు మాత్రమే ప్యాకేజీ అని తెలిపారని అందులో ఐదు లక్షల రూపాయలు ఇంటి స్థలం కోసం మినహాయించుకుని ఇవ్వడం జరుగుతుందని అధికారులు తెలిపారని, ఇల్లు స్థలం ఇస్తే 5లక్షలు ఇవ్వడం జరగదని కేవలం 5 లక్షలు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఇల్లు స్థలం తీసుకుని వారికి మాత్రమే పది లక్షలు ఇస్తామన్నారని తెలిపారు. కానీ ఇంటి స్థలం కోరుకున్న వారికి ఐదు లక్షలు బదులుగా లక్ష నలభై వేలు మాత్రమే మినహాయించుకుని మిగిలిన డబ్బులు అన్ని నిర్వాసితుల అకౌంట్‌లో పడ్డాయని ఆ విధంగా అందరికీ ఐదు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. దీనికి బదులుగా ప్రభుత్వం ఇంటి స్థలం కోసం ఇచ్చిన డబ్బులను ప్రభుత్వానికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సరోజిని, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, చీపురుపల్లి సర్పంచ్ ఈశ్వరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాతపట్నం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

పాతపట్నం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి బుధవారం రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి ధర్మాన ప్రసాదరావుతో శ్రీకాకుళంలో తన నివాస గృహంలో భేటీ అయ్యారు. పాతపట్నం నియోజకవర్గంలో చేపట్టిన గడపగడపకు కార్యక్రమంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు పార్టీ పరిస్థితిపై తెలియజేశారు. అంతేకాకుండా పాతపట్నం నియోజకవర్గంలో ఆయా మండలాల్లో పార్టీ సింబల్‌పై గెలిచిన కొందరు వ్యక్తులు పార్టీకి వ్యతిరేక కలాపాలు చేపడుతున్నట్లు, అటువంటి వ్యక్తులు కార్యకలాపాలు గమనించి పార్టీకి నష్టం వాటిల్లకుండా చూడవల్సిన బాధ్యత అందరిపైన ఉందని అటువంటి వారిని దూరంగా ఉంచాలని మంతనాలు జరిపినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. పాతపట్నం నియోజకవర్గానికి సంబంధించిన వ్యవహారాలు ఎమ్మెల్యే స్వయంగా చూసుకోవాలని తమ వద్దకు అటువంటి వారు వస్తే అటువంటి వ్యక్తులను దూరంగా ఉంచుతానని మంత్రి భరోసా ఇచ్చారని, జిల్లాలో అందరూ కలిసి పార్టీ బలోపేతం చేయడం, తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డినే కూర్చుండబెట్టవల్సిన సమిష్టి బాధ్యత మన అందరిపై ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలిపారు.

## కోటగుడ్డి కాలనీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

పాతపట్నం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం మేజర్ పంచాయతీలో కోటగుడ్డి కాలనీలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి పాల్గొని గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్ధతను ప్రజలకు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని వివరించారు. ఈ కార్యక్రమంలో పైల లచ్చుమయ్య, పైల బాబ్జీ, సతీష్, క్రరి అప్పారావు, మద్దు రామారావు, ఉదయ భాస్కరరావు, ధనుంజయ, నల్లి లక్ష్మణరావు, ఇప్పిలి సింహాచలం, వేణుమాధవ్ పొల్లాయి, చలపతి, నరేష్, నట్టుబాబు, కన్నారావు, లోకేశ్వరరావు, వెంకటరావు, రాము, అశోక్, షన్ముఖ, ఉమాశంకర్, బుజ్జిలతో పాటు గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.˘పట్నం 2:

## ఎమ్మెల్సీ ఎన్నికలు దృష్ట్యా సరిహద్దుల్లో పోలీస్ తనిఖీలు



పాతపట్నం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని బుధవారం పాతపట్నం సిఐ వినోద ˘బాబు మరియు ఎస్సై ఎన్.కామేశ్వరరావు ఆదేశానుసారం చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. ఎఎస్సై సింహాచలం, పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేపడుతున్నారు. ఇప్పటి నుంచి ప్రతి రోజు చెక్‌పోస్టు విధులు ఉంటాయని పేర్కొన్నారు.

## పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన పరీక్షలలో విద్యార్థులు సాధించిన మార్కులను, ఏఏ విద్యార్థి ఏఏ గ్రేడ్‌లలో వున్నారో చదివి వినిపించారు. పదో తరగతి పరీక్షలకు కేవలం నెల రోజుల వ్యవధి మాత్రమే ఉందని తెలిపారు. ఈ తరుణంలో తల్లిదండ్రులు అందరు పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టవల్సిన అవసరం చాలా ఉందని తెలిపారు. ఉపాధ్యాయుల తరపున ప్రతిరోజు అదనపు తరగతులు ఉదయం సాయంత్రం నిర్వహిస్తున్నామని, రోజువారీ పరీక్షలు పెడుతున్నామని చెప్పారు. ఒక్కొక్క ఉపాధ్యాయుడు ఏడుగురు విద్యార్థులను దత్తత తీసుకుని వారి చదవు తీరును ఫోన్ చేస్తూ ఎప్పటికప్పుడు తెలుసుకుని వారికి తగు సూచనలు చేస్తున్నారని వివరించారు. అదే విధంగా ఇక నుంచి ప్రతిరోజూ రాత్రి సమయంలో మీమీ ఇండ్లను సందర్శనకు వస్తామని తెలిపారు. అదే సమయంలో మీరు కూడా టీవీ కనెక్షన్ తొలగించాలని, స్మార్ట్‌ఫోన్ పిల్లలకు ఇవ్వవద్దని, వారికి ఎటువంటి పనులు చెప్పవద్దని, మంచి ఆహారం ఇవ్వాలని, ప్రతి విద్యార్థి రాత్రి 10 గంటల వరకు చదివేటట్లు మరియు ఉదయం 4 గంటలకు నిద్రలేచి చదివేటట్లు చూడాలని తల్లిదండ్రులను కోరారు. మొత్తం 76 మంది విద్యార్థులకుగాను 47 మంది తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మికాంతం, భవాని, లక్ష్మి, సూర్యకాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, రాము, అప్పలరాజు, మార్కం డేయులు, సీఆర్‌పి గిరి, రోజా, కృష్ణవేణి, దయాసాగర్, శివ, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మరమ్మతుల కోసం భావనపాడు తీరానికి చేరిన సర్వే డ్రెజ్జింగ్ షిప్



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మూలపేటలో నిర్మించనున్న పోర్టుకి సర్వే చేస్తున్న డ్రెజ్జింగ్ షిప్ సాంకేతిక లోపంతో భావనపాడు సముద్రతీరానికి మంగళవారం చేరింది. ఆంధ్రప్రదేశ్ మారీ టైం బోర్డు ఆధ్వర్యంలో ఈ హైడ్రాలిక్ డ్రెజ్జింగ్ షిప్ పోర్టు సర్వే చేపట్టింది. మూలపేట సముద్రతీరంలో ఈ డ్రెజ్జింగ్ షిప్ గత కొన్ని నెలలుగా సర్వే చేస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. మూలపేట తీరంలో లోతు ఎంత ఉంది, రాళ్లు, కొండలు ఏమైనా ఉన్నాయా, సముద్రపు అలలు తదితర అంశాలపై హైడ్రాలిక్ డ్రెజ్జింగ్ షిప్ ద్వారా సర్వే చేస్తున్నారు. అలాగే ఇసుక శాంపిల్స్ సేకరిస్తున్నారు. ఇదిలా ఉండగా సాంకేతిక లోపం కారణంగా మరమ్మతుల కోసం అనువుగా ఉండే భావనపాడు తీరానికి ఈ హైడ్రాలిక్ డ్రెజ్జింగ్ షిప్ తెచ్చారు. మరమ్మతులు పూర్తయిన వెంటనే తిరిగి సర్వేకి మూలపేట తీరానికి వెళ్లిపోతామని సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా భావనపాడు మెరైన్ సిఐ దేముళ్లు మాట్లాడుతూ ఇది డ్రెజ్జింగ్ షిప్ అని భయపడాల్సిన పని లేదని తెలిపారు. మరమ్మతులు పూర్తయిన వెంటనే తిరిగి సర్వే కోసం వెళ్తిపోతామని డ్రెజ్జింగ్ సిబ్బంది తెలిపారని అన్నారు. ఇదిలా ఉండగా ఈ సర్వే షిప్‌ను చూడడానికి పరిసర గ్రామాల ప్రజలు భావనపాడు తీరానికి చేరుకుని తిలకిస్తున్నారు.

## సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీ



జలుమూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం డీలర్, ఎండియు ఆపరేటర్లుతో సమావేశం ఎమ్మార్వో బి.సత్యం అధ్యక్షతన జరిపారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క డీలరు సకాలంలో నిత్యావసర సరుకులు ప్రజలకు పంపిణీ చేయాలని ఆదేశించారు. డీలర్లు తమ సమస్యను బియ్యం బస్తాలలో తేడాలు ఉండటం వలన గతసారి సక్రమంగా ఇవ్వలేకపోయినట్లు తెలిపారు. వాటికి ఎమ్మార్వో బి.సత్యం స్పందించి ప్రతి ఒక్క డీలరు గొడౌన్ డిటీ లక్ష్మణరావు వద్దకు వెళ్లి తమకు కావల్సిన సరిపోయిన నిత్యావసర సరుకులను తీసుకు వెళ్లి సకాలంలో పంపిణీ చేయవలెనని ఆదేశించారు. డీలర్లు ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా జాగ్రత్త వహించవలెను. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి గణేష్, ఎండియు ఆపరేటర్లు డీలర్లు పాల్గొన్నారు.

## వెదుళ్లవలసలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ఆమదాలవలస రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఆమదాలవలస మండలం వెదుళ్లవలసలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది. బిజెపి మరియు జనసేన ఉమ్మడి అభ్యర్థి పి.వి.ఎన్ మాధవ్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయవల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ పేడాడ సూరపనాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు పాతిన గడ్డెయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మండల అధ్యక్షుడు చింతాడ అప్పారావు, అంపోలు మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## నిరంతర కృషివలుడు 'బొడ్డేపల్లి'తాత ఆశయాలు కొనసాగిస్తా

### మాజీ మున్సిపల్ ఛైర్మన్ బొడ్డేపల్లి రమేష్

ఆమదాలవలస, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



సేవా తత్పరుడు, పేదల పాలిట పెన్నిధి, నిరంతరం ప్రజల కోసం శ్రమించిన వ్యక్తి బొడ్డేపల్లి రాజగోపాలరావు అని మాజీ మున్సిపల్ ఛైర్మన్, వైకాపా నాయకులు బొడ్డేపల్లి రమేష్ అన్నారు. బుధవారం రాజగోపాలరావు 31వ వర్ధంతి అక్కుంపేట తన స్వగ్రామంలో విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ శ్రీకాకుళం లోక్‌సభ నుంచి 1952-1984 మధ్య కాలంలో ఆరుసార్లు భారత పార్లమెంట్‌కు ఎన్నికయ్యారని అన్నారు. రాజకీయ లెజండరీ బొడ్డేపల్లి రాజగోపాలరావు కారణంగానే దేశ నలుమూలలకు కళింగ జాతి ఉనికి, విశిష్టత తెలిసిందన్నారు. వ్యవసాయపరంగా పారిశ్రామికంగా జిల్లాను అభివృద్ధి చేశారన్నారు. ఆమదాలవలస షుగర్‌స ఫ్యాక్టరీ, పారిశ్రామిక శిక్షణా సంస్థల స్థాపనలో ఆయన కృషి మరువరానిదన్నారు. జిల్లాలో అధిక సంఖ్యాకులైన కాళింగుల అభివృద్ధి చెందినవాడు. జిల్లా మొత్తం అభివృద్ధి చెందుతుందని భావించి వీరికి రిజర్వేషన్లు కేటగిరిలో చేర్పించేందుకు తన వంతు కృషి చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని జిల్లా ప్రజలు గుండెలోబొడ్డేపల్లి స్థానం సుస్థిరమని అన్నారు. బొడ్డేపల్లి రాజకీయ వారసత్వాన్ని నిలబెడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు చింతాడ రవికుమార్, బొడ్డేపల్లి రమేష్‌కుమార్, మండల శ్యామలరావు, యానంపేట సర్పంచ్ బొడ్డేపల్లి గౌరిపతి, మాజీ సర్పంచ్ మల్లేశ్వరరావు, సువ్వారి నేతాజీ, బొడ్డేపల్లి కృష్ణారావు, బొడ్డేపల్లి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటి కేసుపై డిఎస్పీ విచారణ



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండలంలోని దంత గ్రామానికి చెందిన బొమ్మాళి శివ మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన సూరపు గోవిందరావుపై నమోదైన అట్రాసిటి కేసుపై కాశీబుగ్గ డిఎస్పీ శివరాంరెడ్డి బుధవారం గ్రామంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా శివకి గోవిందరావుల మధ్య జరిగిన సంఘటనపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అలాగే శివపై జరిగిన దాడి స్థలాన్ని పరిశీలించారు. ఈయనతో పాటు టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, ఎస్సై ఎస్.కె.మహమ్మద్ ఆలీ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ దువ్వాడ గ్రామాల్లో పర్యటన



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండలంలోని చీపుర్లపాడు సచివాలయం పరిధిలో గ్రామాల్లో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ బుధవారం పర్యటించారు. సర్పంచ్, ఎంపీటీసీ, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, గృహసారథుల నివాసాలకు వెళ్లి పలు విషయాలపై చర్చించారు. అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే పంచాయతీ వరహాలమ్మపేట, ఊడికలపాడు గ్రామాల్లో పలువురికి పరామర్శించారు. ఈ పర్యటనలో ఈయన వెంట పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైసీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజు, జెసిఎస్ కోఆర్డినేటర్ గడ్డవలస నాగభూషణరావు, సర్పంచ్ ప్రతినిధి నేతింటి అప్పలస్వామి తదితరులున్నారు.

## మండల ఆదర్శ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

కొత్తూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



కొత్తూరు మండలం మెట్టూరులో గల మండల ఆదర్శ ప్రాథమిక పాఠశాలను బుధవారం మండల విద్యాశాఖాధికారి బోయిన శ్రీధర్ మరియు టీం సభ్యులు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ మేరకు ఎంఇఓ పాఠశాలకు సంబంధించిన అన్ని తరగతులకు చెందిన అన్ని రకాల రికార్డులను పరిశీలించారు. అలాగే అన్ని తరగతుల విద్యార్థుల యొక్క రాయడం, చదవడంలో ఉన్న నైపుణ్యాలు మరియు ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను పరిశీలిచడం జరిగింది. ఇదిలా ఉండగా పాఠశాల తనిఖీ అనంతరం పాఠశాల రికార్డులు, విద్యార్థుల నైపుణ్యాలు మరియు ఉపాధ్యాయుల బోధన పద్ధతులపైన విద్యాశాఖాధికారి సంతృప్తి వ్యక్తం చేశారు.

## విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

మెళియాపుట్టి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలంలోని దీనబందుపురం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా హరిపురం సరస్వతి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. వారింట్లో వచ్చే ఆదివారం వారి పాప ఆఫ్‌సారి ఫంక్షన్ కోసం కొత్తబట్టలు, సామాగ్రి మొదలగు వసువులు పూరిగా మంటల్లో కాలిపోయాయి. అలాగే పక్కనే ఉన్న పడాల సోమయ్య, జన్ని సోమేష్, జన్ని కలవయ్య పశువుల శాలలు పూర్తిగా దగ్ధమయ్యాయి. హరిపురం జీవనరావు వ్యవసాయానికి ఉపయోగించే పవర్ ట్రైలర్, సుమారు మూడు లక్షలకు పైగా నష్టం జరిగిందని వారు వాపోయారు. జనసేన పార్టీ తరపున మెళియాపుట్టి మండల జనసేన పార్టీ నాయకులు దుక్క బాలరాజు, లక్ష్మీపురం కిరణ్‌కుమార్ బాధ్యుల కుటుంబంకు పరామర్శించారు.

**CHANGE OF NAME**

I, M. Kiran Prabha, spouse of JC-442134N, Rank : SUB **Madavarao Madiya,** Unit 16 Madras R/at Village : Chinnakesupuram, Post : Suvarnapuram, Mandal : Mandasa, Dist : Srikakulam, State : Andhra Pradesh, Pin : 532243. Have changed my name from **M. Kiran Prabha** to (New Name) **MADIYA KIRAN PRABHA** Vide affidavit No.86AA373694, dated: 08.02.2023 before Judicial First Class Magistrate Court, Srikakulam.

# ఐసిసి ర్యాంకింగ్స్‌లో జడేజా టాప్

## టెస్టు ర్యాంకిగ్స్‌లో భారత్ క్రికెటర్లదే హవా




**ముంబయి:** ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు దుమ్మురేపారు. ఆస్ట్రేలియాతోప్రస్తుతం జరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో సత్తా చాటుతున్న రవీంద్రజడేజా రవిచంద్రన్ అశ్విన్ ఐసిసి ర్యాంకింగ్స్‌లో పైపైకి పాకారు. అంతర్జాతీయ క్రికెట్‌మండలి బుధవారం విడుదలచేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్రజడేజా 460 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు. అశ్విన్ 376 పాయింట్లతో రెండోస్థానంలో నిలిచాడు. మరో ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్‌కూడా 283 పాయింట్లతోఐదోస్థానంలో నిలిచాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ మార్కస్ లబుషేన్ 912 పాయింట్లతో టాప్‌లో ఉంటే ఆతని తర్వాత స్టీవ్‌స్మిత్ 875 పాయింట్లతో సెకండ్‌ప్లేస్‌లో ఉన్నాడు. యాక్సిడెంట్ కారణంగా కొన్నిరోజులుగా భారత జట్టుకి దూరంగా ఉంటున్న రిషబ్‌పంత్ 781 పాయింట్లతో ఆరోస్థానంలో ఉఆన్నడు. అలాగే కెప్టెన్ రోహిత్‌శర్మ ఇటీవల నాగ్‌పూర్‌టెస్టులో శతకం సాధించడంద్వారా 777 పాయింట్లతో ఏడోస్థానంలో నిలిచాడు. ఇక విరాట్‌కోహ్లీ 665 పాయింట్లతో 16వ స్థానంలో ఉన్నాడు. ఇక బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా ఫాస్ట్‌బౌలర్ జేమ్స్ ఆండర్సన్ 866 పాయింట్లతో టాప్‌లో నిలవగా 864 పాయింట్లతోఅశ్విన్‌రెండోస్థానానికి ఎగబాకాడు. దాంతో పాట్ కమిన్స్ 858 పాయింట్లతోమూడోస్థానంలోకి వచ్చాడు. గాయంతో ఐదునెలలుగా ఆటకు దూరంగా ఉన్న జస్‌ప్రీత్‌బుమ్రా 795 పాయింట్లతో ఐదోస్థానంలో నిలిచాడు. అలాగే జడేజా కూడా తొమ్మిదోస్థానంలో బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఉన్నాడు. ఆస్ట్రేలియాతో ఢిల్లీ వేదికగా గత ఆదివారంముగిసిన రెండో టెస్టులో రెండు ఇన్నింగ్స్‌లోకలిపి పది వికెట్లు తీసిన జడేజా 2019 తర్వాత తొలిసారి బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్10లో చోటుదక్కించుకున్నాడు. భారత్ ఆస్ట్రేలియా మధ్య ఇండోర్ వేదికగా మార్చి ఒకటినుంచి మూడో టెస్టుప్రారంభం కానుంది. ఈమ్యాచ్‌లో అశ్విన్ సత్తాచాటితే ఆతను బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్‌లోకి దూసుకెళ్లే అవకావం ఉంది. జేమ్స్ ఆండర్సన్ అశ్విన్‌మధ్య పాయింట్ల వ్యత్సాయం కేవలం రెండే.

# సెమీస్‌కు చేరిన భారత ఉమన్ టి20 టీమ్!



**జోహాన్స్‌బర్గ్:** ఎనిమిదవ మహిళల టీ20 ప్రపంచకప్ చివరదశకు చేరింది. గ్రూప్‌వన్‌నుంచి ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, గ్రూప్2నుంచి ఇంగ్లండ్ భారత్ జట్లు సెమీఫైనల్‌కు చేరాయి. ఈనెల 23న జరిగే తొలతిసెమీఫైనల్‌లో గ్రూప్వన్ టాపర్ ఆస్ట్రేలియా, గ్రూప్2లో రెండోస్థానంలో నిలిచిన టీమిండియాతో తలపడనుండగా ఫిబ్రవరి 24న జరిగే రెండో సెమీస్‌లోగ్రూప్2 టాపర్ ఇంగ్లండ్ గ్రూప్వన్‌లో రెండోస్థానంలో నిలిచిన దక్షిణాఫ్రికాను ఢీకొట్టనుంది. ఈ రెండు మ్యాచ్‌ల్లో వజిఏతలు ఫిబ్రవరి 26న కేప్‌టౌన్‌లో జరిగే టైటిల్‌పోరులో అమీతుమీ తేల్చుకుంటారు. ఇదిలా ఉంటే ప్రస్తుత ప్రపంచకప్‌లో హాట్‌ఫేవరేట్లలో ఒకటైన టీమిండియా టోర్నీలో ఇప్పటివరకూ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో ఒకే ఒక్క ఓటమిని మూటగట్టుకుంది. ఫిబ్రవరి 18న ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో టీమిండియా 11పరుగుల తేడాతో ఓటమి పాలయింది. టోర్నీలో ఆడిన తొలిమ్యాచ్‌లో పాక్‌ను ఏడు వికెట్ల తేడాతో మట్టికరిపించిన భారత అమ్మాయిలు తర్వాత విండీస్ ఐర్లాండ్ జట్లను ఓడించాడు. మిగిలిన జట్ల విషయానికొస్తే సెమీస్‌లో భారత ప్రత్యర్థి ఆసీస్ టోర్నీలో ఇప్పటివరకూ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో విజయం సాధించగా గ్రూపన2 టాపర్ ఇంగ్లండ్‌కూడా నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచి అజేయ విజేతగా నిలుస్తోంది.

దక్షిణాఫ్రికా పరంగాచూస్తే సఫారీ టీమ్ టోర్నీలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో రెండు విజయాలుసాధించి రెండు అపజయాలు నమోదుచేసింది. మహిళల టి20 ప్రపంచకప్‌చరిత్రనుపరిశీలిస్తే మెగా టోర్నీలో ప్రస్తుతం ఎనిమిదవ ఎడిషన్‌కొనసాగుతోంది. 2009లో జరిగిన తొలిఎడిషన్‌లో ఇంగ్లండ్ విజేతగా నిలిచింది. 2010, 2012, 2014, ఎడిషన్లలో ఆసీస్‌విజేతగానిలిచి హ్యాట్రిక్ సాధించింది. మధ్యలో 2016లో వెస్టిండీస్ జగజ్జేతగా నిలిచింది. తర్వాత 2018,2020 ఎడిషన్లలో ఆసీస్ వరుసగా రెండుసార్లు ఛాంపియన్లగఆ నిలిచింది. ఈ వరల్డ్‌కప్‌లో విజయం సాధిస్తే ఆసీస్ డబుల్ హ్యాట్రిక్ నమోదుచేస్తుంది. 2020ఎడిషన్‌లో భారత్‌ఫైనల్‌కు చేరి ఆసీస్‌చేతిలో ఓటమి పాలయింది.



## పట్టాలెక్కుతున్న గంగూలీ బయోపిక్

**న్యూఢిల్లీ:** క్రికెట్ అభిమానులు ఎదురుచూస్తున్న టీమిండియా మాజీకెప్టెన్, బిసిసి మాజీ చీఫ్ సౌరబ్‌గంగూలీ బయోపిక్ తెరకెక్కుతోంది. బయోపిక్‌లో దాదాపాత్రలో బాలివుడ్ స్టార్ చాక్లెట్ బాయ్ రణ్‌బీర్‌కపూర్ నటించనున్నట్లు తెలుస్తోంది. గంగూలీకి అత్యంత సన్నిహితుడు ఒక వ్యక్తి ఈ సమాచారం రివీల్‌చేసినట్లుక్రికెట్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. గతంలోనూ చాలా సందర్భాల్లో ఈప్రచారం జరిగినప్పటికీ గంగూలీ, రణ్‌బీర్‌లకు సంబంధించి ఎవ్వరూ నోరుమెదపలేదు. తాజాగా గంగూలీకి అతిదగ్గరగా ఉండే ఓ వ్యక్తి ఈ సమాచారం ధృవీకరించాడు. దాదా బయోపిక్‌కు సంబంధించి గతంలో ఇరువర్గాలు చాలాసార్లు సిట్టింగ్ వేసినా రణ్‌బీర్ డేట్స్‌కుదరక ఒప్పందం జరగలేదు. ప్రస్తుతం రణ్‌బీర్ డేట్స్ కుదరడంతో డీల్ ఓకే అయిందని, గంగూలీ గురించి లోతైన సమాచారం తెలిపేందుకు మరో ముఖ్యమైన వ్యక్తితో కలిసి రణ్‌బీర్‌త్వరలోనే కోల్‌కత్తాకువెళతాడని ఆయన మీడియాకు తెలిపాడు. దర్శకుడు ఎవరన్న అంశాన్ని నిరాకరించాడు. కోల్‌కత్తాపర్యటనలో రణ్‌బీర్, ఈడెన్ గార్డెన్స్‌మైదానం, క్యాబ్ ఆఫీస్‌తోపాటు గంగూలీ ఇంటిని కూడా సందర్శించనున్నట్లు సమాచారం. రణ్‌బీర్ మాత్రం తూఝూటీ మైమక్కర్ అనే చిత్రం విడుదలకోసం ఎదురుచూస్తున్నాడు. తన బయోపిక్‌లో నటించేందుకు హృతిక్‌రోషన్; సిద్ధార్థ మల్హోత్రాలను గంగూలీ గతంలో సంప్రదించినట్లు టాక్‌నడిచింది.

# సిఎస్కేకు బెన్‌స్టోక్స్ షాక్




**చెన్నై:** ఐపిఎల్ 2023లో చెన్నై సూపర్‌కింగ్స్‌కి ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ షాకిచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. మార్చి 31నుంచి భారత్ వేదికగా ఐపిఎల్ 2023 మ్యాచ్‌లు ప్రారంబం అవుతుండ గా సిఎస్‌కె సూపర్‌కింగ్స్ టీమ్ టోర్నీ తొలిమ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్‌తో అహ్మదాబాద్ వేదికగా ఢీ కొడుతోంది. ఐపిఎల్ 2022లో కనీసం ప్లే ఆఫ్స్‌కి కూడా చేరలేకపోయిన చెన్నై టీమ్ ఈ ఏడాది పట్టుదలతో బరిలోకి దిగబోతోంది. ఈమేరకు ఐపిఎల్ 2023 ఆటగాళ్ల వేలంలో సీనియర్లతోపాటు కుర్ర హిట్టర్లని కూడా టీమ్‌లోకి తీసుకుంది. ఐపిఎల్ 2023 వేలంలో రెండు కోట్ల కనీస ధరతో వేలంలోకి వచ్చిన బెన్‌స్టోక్స్ మిగిలిన ఫ్రాంఛైజీలతోపోటీపడి మరీ 16.25 కోట్లకి చెన్నై సూపర్‌కింగ్స్ ఫ్రాంఛైజీ కొనుగోలుచేసింది. చేతివేలి గాయం కారణంగా ఐపిఎల్ 2022 మొత్తానికి దూరంగా ఉండిపోయిన బెన్‌స్టోక్స్ చివరిగా ఐపిఎల్ 2021 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున మ్యాచ్‌లు ఆడాడు. ఆ టోర్నీలోకూడా గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే జట్టునుంచి తప్పుకున్నాడు. అయినప్పటికీ బెన్‌స్టోక్స్ బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ సామర్థ్యాన్ని నమ్మిన చెన్నై సూపర్‌కింగ్స్‌వేలంలో పెద్ద మొత్తం ఆతనికోసం వెచ్చింది. ఇప్పటివరకూ 43 ఐపిఎల్ మ్యాచ్‌లాడిన బెన్‌స్టోక్స్ 902 పరుగులుచేసాడు. అలాగే 28 వికెట్లు తీసాడు. ఫీల్డింగ్‌లోనూ బెన్‌స్టోక్స్ మైదానంలో బెస్ట్ ఇస్తుంటాడు. ఓవరాల్‌గా టి20 కెరీర్‌లో 157 మ్యాచ్‌లాడిన స్టోక్స్ 3008 పరుగులు, 93 వికెట్లు తీసాడు. దాంతో బెన్‌స్టోక్స్ చేరికతో చెన్నై సూపర్‌ఇంగ్స్ టీమ్ మరింత సతమతూకంగా కనిపిస్తోంది. కానీ బెన్‌స్టోక్స్ మాత్రం ఐపిఎల్ 2023 సీజన్‌చివరి మ్యాచ్‌లను ఆడలేనంటూ కొత్తగా బాంబు పేల్చాడు. దానికి కారణం యాసెస్ సిరీస్ అని ఈ ఆల్‌రౌండర్ చెపుతున్నాడు. ఐపిఎల్‌షెడ్యూలు ఇప్పటికే బిసిసిఐ విడుదలచేసింది. మే 28 వరకూ మ్యాచ్‌లు జరుగుతాయి. ఫైనల్‌ముగిసిన నాలుగురోజులకే లార్డ్స్‌వేదికగా ఐర్లాండ్‌తో ఇంగ్లండ్ టీమ్ టెస్టుమ్యాచ్‌ని ఆడనుంది. ఈ మ్యాచ్‌లో ఆడటం ద్వారా ఇంగ్లండ్ ఆస్ట్రేలియా మధ్య జూన్ 16నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక యాషెస్ టెస్టుసిరీస్‌కి ప్రిపేర్‌కావాలని బెన్‌స్టోక్స్ ఆశిస్తున్నాడు. దాంతో ఐపిఎల్ 2023 సీజన్ లాస్ట్ మ్యాచ్‌లకు దూరంగా ఉండాలని యోచిస్తున్నట్లు బెన్‌స్టోక్స్ వెల్లడించాడు. వాస్తవానికి యాషెస్ సిరీస్‌లో ఆడే చాలామంది ఇంగ్లండ్‌ప్లేయర్లు ఐపిఎల్ 2023లో ఆడుతున్నారు. అందులో జోఫ్రా ఆర్చర్, మార్క్‌వుడ్, హారిబ్రూక్, జానీ బెయిర్‌స్టో, జోరూట్ తదితరలున్నారు. బెన్‌స్టోక్స్‌ప్రతిపాదనకు చెన్నై సూపర్‌కింగ్ అంగీకరిస్తుందోలేదో చూడాలి.

## ఉమన్ ప్రీమియర్‌లీగ్‌కు టైటిల్ స్పాన్సర్ 'టాటాగ్రూప్'!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ వుమన్‌ప్రీమియర్‌లీగ్‌కు కూడా టాటాగ్రూప్ టైటిల్‌స్పాన్సర్ హక్కుల్ని సాధించింది. ఐపిఎల్‌కు కూడా టైటిల్ స్పాన్సర్‌గా ఉంటున్న టాటాగ్రూపన తాజాగా వుమన్‌ప్రీమియర్ లీగ్‌కు కూడా టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. బిసిసిఐ టాటా గ్రూప్‌మధ్య ఒప్పందంజరిగినట్లు తెలిసింది. ఈ స్పాన్సర్ హక్కుల విలువమాత్రం ఇంకా వెలుగులోకిరాలేదు. మార్చి 4 నుంచి మార్చి 26వరకూ డబ్ల్యుపిఎల్ 2023సీజన్ మ్యాచ్‌లు జరగనున్నాయి. టోర్నీలో మొత్తం ఐదు జట్లు పోటీ పడుతుండగా ఈమ్యాచ్‌లని వయాకామ్ 18 ప్రసారంచేస్తోంది. ఈమేరకు ఇప్పటికే బిసిసిఐ ఆ హక్కుల్ని అమ్మేసింది. టోర్నీలో పోటీపడే ఐదు ఫ్రాంచైజీలను టాప్ బిజినెసన హౌస్‌కి అమ్మడంద్వారా బిసిసిఐ ఇప్పటికే 4670 కోట్లను ఆర్జించిన సంగతి తెలిసిందే. ఇటీవలే డబ్ల్యుపిఎల్ వేలంకూడా ముగిసింది.

## వైస్‌కెప్టెన్సీ రేసులో ముగ్గురు క్రికెటర్లు



**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ 2023లో ఆసీస్‌ను ఇండియా వెనక్కినెట్టింది. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో 2:0తో ఆధిక్యంలో ఉన్న జట్టులో వైస్‌కెప్టెన్‌గా కెఎల్‌రాహుల్ ఆటతీరు తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. అశ్విన్ ఝడేజా షమీలు ఆకట్టుకున్నారు. సిరాజ్ తన ఛాన్స్ పూర్తిగా వినియోగించుకోలేదు. బ్యాటింగ్‌లో రాహుల్ ఫాం ఇపుడు పూర్తి కలవరానికి గురిచేస్తోంది. మొదటిరెండు మ్యాచ్‌లకు వైస్‌కెప్టెన్‌గా బిసిసిఐ ప్రకటించింది. ఆ తర్వాతమూడు నాలుగు టెస్టులు ఆడుతున్న టీమ్‌నుప్రకటించినపుడు రాహుల్‌ను వైస్‌గా పేర్కొనలేదు. ఆతనికి జట్టులోస్థానం ఇచ్చింది. సెలక్టర్లు ఇపుడు టెస్ట్‌క్రికెట్‌టీమ్‌కు కొత్త వైస్‌కోసం కసరత్తులుచేస్తున్నారు. ఇక హార్థిక్‌పాండ్యా చాలాకాలంగా టెస్ట్‌జట్టులో ప్లేస్‌లేదు. కాబట్టి ఆతనికి ఇచ్చే ఛాజన్స్‌లేదు. మాజీ వైస్ అజింక్య రహానే ఫామ్‌లేమితో ఇబ్బందులు పడుతున్నాడు. రిషబ్‌పంత్ బెస్ట్ ఆప్షన్ అయినా ఆతడు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఇక ఛతేశ్వర్‌పుజారా పేరు వినిపిస్తోంది. టెస్ట్‌ల్లో మంచి అనుభవం ఉంది. క్రీజులో ప్రశాంతంగా కనిపిస్తాడు. గత ఏడాది బంగ్లాలోజరిగిన ఐసిసి వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌సిరీస్‌కి వైస్‌గా ప్రకటించింది కూడా. దేశవాళీ క్రికెట్‌లో సౌరాష్ట్ర కెప్టెన్‌గా ఉన్న జయదేవ్ ఉనద్కత్ మంచి ఫామ్ చూపించాడు.అయితే టీమ్‌లో ప్లేస్‌రావాలి. రవిచంద్రన్ అశ్విన్ అత్యంత తెలివైనవాడు, వ్యూహరచనలో దిట్టగా పేరుంది. ఇక జస్‌ప్రీత్‌బుమ్రా కూడా మ్యాచ్‌విన్నర్లలో ఒకడు. 2021/22లో ఆడే టెస్ట్‌సిరీస్‌లో మంచి ప్రదర్శనచేసాడు. ఐదో టెస్ట్‌మ్యాచ్‌కు బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరించాడు. బిసిసిఐ ఆతడిని దక్షిణాఫ్రికాతోజరిగిన సిరీస్‌కు వైస్‌గా పేరొనంకది. బుమ్రా లీడర్‌షిప్ లక్షణాలు కొత్తగా సెలక్టర్లు గుర్తించారు. వైస్‌గా ఆతని పేరుకూడా పరిశీలనచేసే అవకాశం ఉంది.

# వాణిజ్యం

# 3.50 లక్షల కోట్లు ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 22:** దేశీయ స్టాక్ మార్కెట్లలో బుధవారం భారీ నష్టాలు కనిపించాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు అదే ధోరణిని కొనసాగించడంతో ఇన్వెస్టర్లు లక్షల కోట్ల పెట్టుబడుల విలువను కోల్పోయారు. మార్కెట్లు పూర్తిగా బేర్ల చేతిలోకి జారుకున్నాయి. స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 927 పాయింట్లు క్షీణించింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 272 పాయింట్ల మేర నష్టపోయింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు 677 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ 345 పాయింట్ల మేర పతనమైంది. గత నాలుగు ట్రేడింగ్ సెషన్‌లో దేశీయ స్టాక్‌మార్కెట్ల సంపద దాదాపు రూ.7 లక్షల కోట్లు ఆవిరైంది. అయితే బుధవారం ఒక్కరోజు రూ.3.50 లక్షల కోట్లను ఇన్వెస్టర్లు కోల్పోయారు. మారకంలో రూపాయి విలువ రూ.82.85 వద్ద నిలిచింది. ఒక్క ఐటిసి 0.41 శాతం మాత్రమే లాభపడింది. బజాజ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి,



హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టపోయాయి. అమెరికా మార్కెట్లు 2023లో అతిపెద్ద ఒక రోజు నష్టాలను మంగళ వారం నమోదు చేశ్యాయి. ఫిబ్రవరిలో వ్యాపార కార్య కలాపాలు ఎనిమిది నెలల గరిష్టస్థాయికి చేరాయన్న గణాంకాల నేపథ్యంలో అక్కడి మార్కెట్లు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. అదేవిధంగా ఆసియా-పసిఫిక్, ఐరోపా మార్కెట్లు కూడా అదే బాటలో పయనించాయి. సెన్సెక్స్ ఒ దశలో 950 పాయింట్లకుపైగా నష్టపోయింది. బజాజ్ జంట షేర్లు, రిలయన్స్, ఎస్‌బిఐ, టాటా మోటార్స్, విప్రో, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, హెచ్‌యుఎల్ వంటి దిగ్గజ కంపెనీల షేర్లు దాదాపు 2శాతం మేర నష్టపోవడం సూచీలను కిందకు లాగాయి.

## టాప్ కంపెనీల జాబితా నుంచి అదానీ స్టాక్స్ ఔట్..

**ముంబై, ఫిబ్రవరి 22:** అంచెలంచెలుగా ఎదిగిన అదానీ గ్రూప్ ఒక్క నివేదికతో అగాధంలోకి జారుకుంటోంది. అదానీ సామ్రాజ్యం ఎదగడానికి యేళ్ల సమయం పట్టినప్పటికీ, కుప్పకూలటానికి మాత్రం రోజుల సమయం మాత్రమే పట్టిందని చెప్పుకోవాలి. తాజాగా పతనం విషయంలో అదానీ గ్రూప్ కంపెనీలు మరో చెత్త రికార్డును సృష్టించాయి. దీంతో ఇన్వెస్టర్లు ఆందోళన చెందుతున్నారు. తాజాగా అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ పవర్ షేర్లు అత్యంత విలువైన జాబితా నుంచి నిష్క్రమించాయి. దీంతో అదానీ గ్రూప్ మొత్తం మార్కెట్ క్యాప్ హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు మార్కెట్



విలువ కంటే తక్కువగా పడిపోయింది. దాదాపు 10 కంపెనీలు కలిగి ఉన్న గౌతమ్ అదానీ మార్కెట్ విలువ ఏకంగా ఒక్క బ్యాంకు కంటే తక్కువ స్థాయికి చేరుకుంది. 96,657 కోట్ల మార్కెట్ విలువతో అదానీ టోటల్ గ్యాస్ 49వ స్థానంలో నిలిచింది. అదానీ ట్రాన్స్ మిషన్ రూ.92,613.78 కోట్ల విలువతో 53వ స్థానానికి, అదానీ గ్రీన్ రూ.89,917.60 కోట్ల విలువతో 54వ స్థానంలో నిలిచింది రూ.1,78,798 కోట్ల మార్కెట్ విలువతో అదానీ ఎంటర్‌ప్రైజెస్ బిఎస్‌ఇలో 27వ అత్యంత విలువైన స్టాక్‌గా నిలిచింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ రూ.1,26,001కోట్లతో 37వ స్థానంలో ఉంది. దీంతో మొత్తంగా అదానీ కంపెనీల పతనం వల్ల దాదాపు 62 శాతం మార్కెట్ విలువను కోల్పోయాయి. అదానీ కంపెనీల విషయంలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి అసలు ఏం జరుగుతుందనే వాస్తవాలను దేశ ప్రజల ముందు ఉంచాలని రాజకీయ ఒత్తిళ్ల బిజెపి ప్రభుత్వంపై పెరుగుతున్న విషయం విదితమే. ఈ క్రమంలో స్పీడ్ పెంచిన మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి తాజాగా అదానీ కంపెనీల రుణాలు, సెక్యూరిటీల రేటింగ్ వివరాలు అందించాలని కోరింది.

## కార్మిక శాఖకు విప్రో వ్యవహారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రముఖ ఐటి సంస్థ విప్రో ఇటీవల తీసుకున్న నిర్ణయంపై ఐటి ఉద్యోగుల సంఘం మండిపడింది. ఒక ప్రోగ్రామ్ కింద ఆన్‌బోర్డింగ్ కోసం ఎదురు చూస్తున్న ఫ్రెషర్స్‌కు జీతాల ఆఫర్‌లను దాదాపు 50శాతం తగ్గించే విప్రో చర్య అన్యాయం, అంగీకార యోగ్యం కాదని ఐటి ఉద్యోగ సంఘం నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనెట్ పేర్కొంది. కంపెనీ తన నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని డిమాండ్ చేసింది. అంతేకాకుండా ఈ మేరకు విప్రోపై కార్మిక మంత్రిత్వ శాఖకు బుధవారం ఫిర్యాదు చేసింది. విప్రో ఫ్రెషర్ల జీతాన్ని అనైతికంగా తగ్గిస్తోంది. ఇది ఆఫర్ లెటర్ నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘన అని ఫిర్యాదు చేసింది. దీన్ని ఆమోదిస్తే ఇతర కంపెనీలు కూడా దీనిని అనుసరిస్తాయనే ఆందోళన వ్యక్తం చేసింది. ఇది ఉద్యోగుల దోపిడీకి ఉద్యోగభద్రత లోపానికి దారి తీస్తుందని నైట్స్ ఫిర్యాదులో పేర్కొంది. కాగా విప్రో రూ.6.5 లక్షల ఆఫర్‌తో ఫ్రెషర్లను ఉద్యోగాల్లోకి తీసుకుంది. అయితే ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, కాస్ట్ కటింగ్ లాంటి సాకులతో వార్షిక వేతనం సగానికి కోత విధించేందుకు నిర్ణయించింది. 3.5లక్షలకు పనిచేస్తారా అని ఇ-మెయిల్ ద్వారా వారిని కోరడం వివాదానికి దారి తీసింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో తమ వ్యాపార అవసరాలకు తగినట్లుగా నియామకాల్లో సర్దుబాట్లు చేసుకుంటున్నట్లు ఆ మెయిల్‌లో విప్రోపేర్కొంది. ఈ ఆఫర్‌కు అంగీకరించి వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించింది. అయితే దీనిపై ఐటి రంగ ఉద్యోగుల సంఘం నైట్స్ స్పందించింది. ఇది అన్యాయమని, ఆమోదించదగ్గ చర్య కాదంటూ తప్పుబట్టింది. ఆన్‌బోర్డ్ కోసం వేచి ఉన్న ఫ్రెషర్లకున్యాయం చేయాలని డిమాండ్ చేసింది. తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని, పరస్పర ప్రయోజనకరమైన పరిష్కారానికి యూనియన్‌తో అర్థవంతమైన చర్చలు జరపాలని డిమాండ్ చేసింది.




## హాట్‌కేక్‌ల్లా లాంబోర్గిని కార్ల సేల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ఇటాలియన్ సూపర్ కార్-మేకర్ లాంబోర్గిని ఇండియాలో రికార్డు సేల్స్ నమోదు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఖరీదైన కార్లను విక్రయిస్తున్న సంస్థ అద్భుతమైన వృద్ధిని సాధించింది. ఇండియాలో తమ టార్గెట్ రీచ్ అయిందని కంపెనీ ప్రకటించింది. 2023లో భారతదేశంలో 100 కార్లను విక్రయించాలనేది అసలు ప్లాన్. అయితే ఇంకా ఫిబ్రవరి కూడా పూర్తికాకుండానే వీటిలో 90 కార్లను ఇప్పటికే ఆర్డర్స్‌ను అల్ట్రాహై నెట్ వర్త వ్యక్తులు హాట్‌కేకులా కొనుగోలు చేస్తున్నారని లాంబోర్గిని ఆసియా-పసిఫిక్ డైరెక్టర్ ఫ్రాన్సిస్కో స్కార్డోని తెలిపారు. లాంబోర్గిని ఉరుస్ లగ్జరీ ఎస్‌యువి, అవెంటడోర్, హురాకాన్ వంటి లగ్జరీ కార్లను ఇండియాలో విక్రయిస్తోంది. భారతదేశంలో దాని అన్ని కార్ల ధరలు రూ.4 కోట్లకు పైమాటే. అయినప్పటికీ, సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలు ఈ కార్లను ఎగరేసుకుపోవడం విశేషం. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న లాంబోర్గిని మార్కెట్‌లలో ఇండియా ఒకటి. వార్షిక ప్రాతిపదికన 30శాతం అమ్మకాలను సాధిస్తోంది. 2022లో దేశంలో 90 కార్లు విక్రయించగా, చైనాలో 1000 కార్లను విక్రయించింది. మహమ్మారి కరోనా తర్వాత డిమాండ్ లాంబోర్గిని ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా విపరీతంగా పెరిగింది. గ్లోబల్ ట్రెండ్‌ల గురించి మాట్లాడుతూ 2023 యేడాదికి సంబంధించిన ఆర్డర్లు ముగిసాయి. 2024 ఆర్డర్లను తీసుకుంటున్నాం. రోజువారీ ఆర్డర్‌బుక్ ఇంత ఎక్కువగా ఉండడం ఆశ్చర్యంగా ఉందని స్కార్డోని సంతోషం వ్యక్తం చేశారు.

## రెండు వేల మంది మెకిన్సీ ఉద్యోగులకు షాక్





**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** కంపెనీలకు ఉద్యోగుల తొలగింపు ప్రణాళికను అందించే ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ మెకిన్సీ అండ్ కంపెనీ కూడా స్వయంగా తమ సిబ్బందిని తగ్గించుకునే యోచనలో ఉంది. దాదాపు 2వేల మందిని తొలగించేందుకు ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. తమ క్లయింట్లతో నేరుగా సంబంధం ఉందని సహాయక సిబ్బందిని తొలగించే యోచరలో మెకిన్సీ ఉందని ఈ వ్యవహారంతో సంబం ధం ఉన్న ఉన్నతోద్యోగులు తెలిపారు. గత దశాబ్దకాలంలో కంపెనీలో ఉద్యోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆర్థికంగా అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో సిబ్బందిని పునర్‌వ్యవస్థీకరించాలని యోచిస్తోంది. వచ్చే 2-3 వారాల్లో తొలగింపుల ప్రణాళికను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. 2012లో మెకిన్సీలో 17వేల మంది ఉద్యోగులు ఉండే వారు. ఐదేళ్ల క్రితం నాటికి ఆ సంఖ్య 28వేలకు చేరింది. ఇప్పుడు అది 45వేలుగా ఉన్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. అయితే క్లయింట్లతో నేరుగా పనిచేసే నిపుణుల నియామక ప్రక్రియ మాత్రం ఆగబోదని కంపెనీలోని ఓ ఉన్నతోద్యోగి తెలిపారు. 2021లో కంపెనీ ఆదాయం 15 బిలియన్ డాలర్లుగా నమోదైంది. 2022 ఫలితాలు ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఫైనాన్స్ నుంచి టెక్నాలజీ, రిటైల్ వరకు అన్ని రంగాల్లోని కంపెనీలు ఉద్యోగుల సంఖ్యను క్రమంగా తగ్గించుకుంటున్నాయి. ఆర్థిక మాంద్యం భయాల నేపథ్యంలో వ్యయ నియంత్రణలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నాయి. అయితే టెక్ రంగంలో తొలగింపులు అత్యధికంగా ఉన్నాయి.

## అదానీ రుణాలపై సెబి కన్ను

### ఒక్క రోజే ఇన్వెస్టర్లకు మరో 51వేల కోట్ల షాక్


**ముంబై, ఫిబ్రవరి 22:** సెబి అదానీ సంస్థల రుణాల రేటింగ్‌లపై సమాచారాన్ని కోరిందన్న ఎకనామిక్ టైమ్స్ నివేదించిన నేపథ్యంలో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతింది. తీవ్ర అమ్మకాల్లో ఇన్వెస్టర్లు సంపద ఏకంగా రూ.51వేల కోట్లు నష్టపోయారు. బుధవారం నాటి నష్టాలమార్కెట్లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు 9.55శాతం క్షీణించగా, అదానీపోర్ట్స్ షేరు 4.66 శాతం కుప్పకూలాయి. దాని గ్రీన్, అదానీ పవర్, అదానీ ట్రాన్స్‌మిషన్ వంటి షేర్లు ఒక్కొక్కటి 5శాతం పడిపోయాయి. రెండువారాల్లో అత్యంత దారుణ పతనాన్ని బుధవారం చవిచూశాయి. అదానీ గ్రూప్ సంస్థలు మ్యూచువల్ ఫండ్స్‌కు ముందస్తు చెల్లింపులు చేస్తున్నప్పటికీ స్టాక్ పతనం కొనసాగుతోంది. గత రెండు రోజు



లుగా కమర్షియల్ పేపర్‌లకు సంబంధించిన ఫిబ్రవరి బకాయిల కోసం ఎస్‌బిఐఎంఎఫ్, హెచ్‌డిఎఫ్‌సి ఎంఎఫ్ అండ్ ఎబిఎస్‌ఎల్ ఎంఎఫ్‌లకు ముందస్తు చెల్లింపులు జరిగాయి. ఇది మార్చి బకాయిలకు ముందస్తు చెల్లింపును కూడా ప్రకటించింది. అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ బాండ్ హోల్డర్‌లకు కొన్ని వారాల్లో రుణ రీఫైనాన్సింగ్ ప్లాన్‌లను ప్రకటిస్తామని అదానీ ప్రకటించింది. పలు అదానీ కంపెనీల స్టాక్ ధరలు భారీగా పతనం కావడం వల్ల లిక్విడిటీ పొజిషన్లు, రుణాలు తీసుకున్న కంపెనీల రుణ చెల్లింపు సామర్థ్యంపై ఏమైనా ప్రభావం ఉంటుందా లేదా అని నిర్ధారించడానికి సెబి ప్రయత్నిస్తోంది.

## ఏసీ కంపెనీలకు సమ్మర్ బూస్ట్

**ముంబై, ఫిబ్రవరి 22:** రూమ్ ఎయిర్ కండీషనర్ల మార్కెట్ వేడెక్కింది. వేసవి ముందే రావడం ఇందుకు కారణం. భానుడి ప్రతాపంతో కస్టమర్లు ఏసీలు, రిఫ్రిజిరేటర్ల కోసం ఎలక్ట్రానిక్స్ షాపులకు క్యూ కడుతున్నారు. ఒకప్పుడు లగ్జరీగా భావించిన ఈ ఉపకరణాలు ఇప్పుడు తప్పనిసరి జాబితాలోకి వచ్చి చేరాయని కంపెనీలు అంటున్నాయి. అధిక ఉష్ణోగ్రత కారణంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏసీలు, రిఫ్రిజిరేటర్ల విపణి కొత్త రికార్డులు నమోదు చేయడం ఖాయమని తయారీ సంస్థలు ధీమాగా ఉన్నాయి. దేశంలో రూమ్ ఎసి మార్కెట్ విస్తృత 5-7 శాతం మాత్రమే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 80లక్షల యూనిట్లు అమ్ముడవుతాయన్న అంచనాలు ఉన్నాయి. 2023 -24లో పరిశ్రమ ఏకంగా ఒక కోటి యూనిట్ల మార్కును చేరుకుంటుందని బ్లూ స్టార్ చెబుతోంది. ఇదే జరిగితే భారత రూమ్ ఏసీ మార్కెట్ ఆల్‌టైమ్ హై రికార్డులు నమోదు చేసినట్లు అవుతుంది. 2029 నాటికి పరిశ్రమ 4 కోట్ల యూనిట్ల ను తాకుతుందని డైకిన్ వెల్లడించింది. గతేడాదితో పోలిస్తే కంపెనీలు ఈ సీజన్‌లో విక్రేతల వద్ద 25శాతం అధికంగా సరుకు నిల్వ చేశాయి. అంతేకాకుండా తయారీ సామర్థ్యమూ అమ్మకాల తగ్గట్టుగా పెంచుకున్నాయి. భారీగా డిమాండ్ ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో ప్రకటనల బడ్జెట్లనూ అధికం చేశాయని తెలి పారు. కంపెనీలు ఈ సీజన్‌లో భారీ అంచనాలతో రెడీ అవుతున్నాయి. 2023 శ్రేణి మోడళ్లతో కస్టమర్లను ఆకట్టుకోవడానికి కసరత్తు చేస్తున్నాయి. బ్లూ స్టార్ ఏకంగా 75 మోడళ్లను రంగంలోకి దింపింది. రూమ్ ఏసీ రంగంలో విలువ పరంగా కంపెనీకి ప్రస్తుతం 13.5 శాతం వాటా ఉంది. 2025 మార్చి నాటికి దీనిని 15 శాతానికి చేర్చాలని లక్ష్యంగా చేసుకుంది. శామ్‌సంగ్ ఈ సీజన్ కోసం విండ్ ఫ్రీ సిరీస్‌తో పాటు మరో 38 మోడళ్లను ప్రవేశపెట్టింది. ఈ యేడాది వేసవి తీవ్రంగా, మరింత ఎక్కువ కాలం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఏసీ మార్కెట్ బలమైన డిమాండ్‌తో 30శాతం వృద్ధి చెందవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.